# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE ASSEMBLY DEBATES**

అధికార నివేదిక

OFFICIAL REPORT

,,,

Ðèþ$…VæüâæýÐéÆæÿ…, 27 íœ{ºÐèþÇ, 2001
ÐéË*Å… && II ¯èþ…ºÆæÿ$ && 4
శకసంవత్సరము – **1922,** ఫాల్గుణ – **8**

TUESDAY, THE 27th FEBRUARY, 2001
VOL-- II No. 4
8 - PHALGUN , 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# A«¨M>Ææÿ °Ðóþ¨Mæü

## ( నాల్గవ సమావేశము ః పదవ రోజు )

## మంగళవారము, 27 ఫిబ్రవరి, 2001

సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

# ÑçÙÄæý$ çÜ*_Mæü

1. çÜ¿ê M>ÆæÿÅ{MæüÐèþ$Ðèþ$$
2. ¯èþ„æü{™èþç³# Væü$Ææÿ$¢VæüË {ç³Ôèý²Ë$ & Ðé{Væü*ç³ çÜÐèþ*«§é¯èþÐèþ$$Ë$
3. Ëçœ$$ ^èþÆæÿa
   Æ>çÙ‰ {ç³¿æý$™èþÓ ÆðÿÐðþ¯èþ*Å MæüÌñý„æü¯Œþ Hf…r$V> VøÏºÌŒý {rçÜ$t »êÅ…Mæü$ Ðèþ$ÇÄæý$$ Äæý$$.sìý.I. »êÅ…Mæü$Ë¯èþ$ °Äæý$Ñ$…^èþ$r Væü$Ç…_
4. çÜ¿êçÜÐèþ$„æü…ÌZ E…_¯èþ ç³{™èþÐèþ$$
5. 2001 & 2002 ÐéÇÛMæü B§éÄæý$ ÐèþÅÄæý$ ç³sìýtMæü
   Ýë«§éÆæÿ×ý ^èþÆæÿa & I§æþÐèþÆøk

**&&&&&**

## çÜ¿ê M>ÆæÿÅ{MæüÐèþ$Ðèþ$$
## ÐéÆÿ$$§é ¡Æ>Ã¯èþÐèþ$$Ë A¯èþ$Ðèþ$† Væü$Ç…_

DR.M.V.MYSOORA REDDY (Kamakapuram) : Madam, adjournment motion..

SRI K.R.SURESH REDDY (Balkonda) : Madam, we have given notice of adjournment motion.

(Interruptions from Sri N.Raghuveera Reddy)

We are all in a state of shock.

SRI KADIAM SRIHARI: You must be in a shock only after knowing the results of the by-elections.

MADAM SPEAKER: Please resume your seats. I have received two notices for adjournment motion. The first notice of adjournment motion given by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding the State Bank of Hyderabad which is functioning as a revenue collection agent for State Government has suddenly been changed in favour of Global Trust Bank and U.T.I. Bank has been disallowed.

The second notice of adjournment motion given by Sri N.Narasimhaiah and others regarding dealings of State Government with Global Trust Bank and U.T.I. Bank instead of usual State Bank of Hyderabad has also been disallowed.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రే కల్) : అధ్యక్షా, ఈ విషయం చర్చించడంవలన పబ్లిక్ సెక్టారుకు ఉపయోగం జరుగుతుంది. ఇది చాలా ప్రాధాన్యత కల్గిన అంశం, గమనించవలసిన అవసరం ఉన్నది.

(At this juncture, the Hon'ble Members belonging to Congress Party stood in their respective seats to speak)

MADAM SPEAKER: You have so many ways to discuss.

SRI N.INDRASENA REDDY (Malakpet) : Madam, kindly take up question hour.

MADAM SPEAKER: I will take it up.

(Interruptions)

You have so many ways to discuss the subject on the Floor of the House. Let us go to question hour.

(Interruptions)

Please resume your seats. Come in another form. Question No.1643

SRI N.RAGHUVEERA REDDY (Madakasira) : The Chief Minister has become richest man in the country.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు) : అధక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. మన ముఖ్యమంత్రిగారు మన దేశంలోనే అత్యధిక ధనికుడు.

MADAM SPEAKER: Please resume your seats, you have so many ways to discuss.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఎప్పుడు పోస్టు చేస్తారు?

MADAM SPEAKER: I will look into it, I will examine it.

(Interruptions)

Let me examine it and then I will post it.

MADAM SPEAKER: You give a notice, I will post it as early as possible.

SRI K.R.SURESH REDDY: Kindly read out our notice of adjournment motion.

MADAM SPEAKER: I have already read it.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, క్వొశ్చన్ అవర్ తీసుకోండి.

(Interruption fromtreasury benches)

MADAM SPEAKER: Let us go to question hour. దయచేసి కూర్చొండి.

(Interruptions)

I will not allow any body. You come in a proper form, I will allow you to discuss.
ఉ. 8.40

DR.M.V.MYSOORA REDDY: I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

DR.M.V.MYSOORA REDDY: Under rule 67, proviso three, "Provided further that where the Speaker has refused his/her consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he/she may, if thinks it necessary, read the notice of motion and state the reasons for refusing consent or holding the motion as not being in order". దీని ప్రకారం కంటెంట్ అంతా చదవాలి.

MADAM SPEAKER: " He/she may, if thinks it necessary" అనేది ఉంది. మీకు రూల్స్ తెలుసు, అందరికీ రూల్స్ తెలుసు. అందుకనే మీకు తెలియచేసేదేమంటే మీరేదైనా ఈ హౌస్‌లో డిస్కస్ చేయాలనుకుంటే ప్రాపర్ ఫామ్‌లో రండి, I will allow you to discuss.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మీరు కంటెంట్ చదివి ఎందుకు రిజక్ట్ చేశారో రీజన్స్ చెప్పండి.

మేడమ్ స్పీకర్: ఇది క్వశ్చన్ అవర్. మీరు దీనిపైన డిస్కషన్ కావాలనుకుంటే వేరే ఫామ్‌లో రండి, అప్పుడు ఎలా చేస్తాను.

DR.M.V.MYSOORA REDDY: We have given notice. మేము రూల్ 63 క్రింద ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఆవిధంగా ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వటానికి రూల్స్‌లో ప్రొవిజన్ ఉంది కదా? మీరు రిజక్ట్ చేశామని చెబుతున్నారు. మేము ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌ను చదివి ఎందుకు రిజక్ట్ చేశారో చెప్పమని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: చదివి ఎందుకు డిజ్ఎలా చేశారో చెప్పండి, మీరు కంటెంట్ చదవండి.

(Interruptions)

MADAM SPEAKER: I will not allow anybody to speak. ప్రశ్నోత్తరాల సమయం కూడా ఇంపార్టెంట్. ఇంకొక ఫామ్‌లో రండి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మీరెందుకు రిజక్ట్ చేశారో చెప్పాలి కదా? మీరు మా రెస్క్యూకి రావాలి.

MADAM SPEAKER: I will not allow any body to speak. Please resume your seats. Please come in another form, I will allow you to discuss it on the Floor of the House.

(Interruptions)

Let us go to question hour.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు ఈ హౌస్‌లో ఒక సంప్రదాయం పాటిస్తూ వస్తున్నారు. ఏదైనా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజ్ఎలౌ చేసినప్పుడు వేరే ఫామ్‌లో వచ్చినట్లయితే ఇమ్మీడియెట్‌గా ఎలౌ చేస్తున్నారు. ప్రభుత్వం అన్నింటికీ సిద్ధంగా ఉన్నది. ఏ రూపంలో అడిమిట్ చేసినా సమాధానం చెప్పటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఇప్పటికే 15 నిమిషాలు అయినది. ప్రతిపక్ష సభ్యులను వేరే ఫామ్‌లో రమ్మనిచెప్పండి. ప్రభుత్వం ఏ చర్చకైనా సిద్ధంగా ఉన్నది, ఏ దాపరికం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) : అసలు రూల్స్ బుక్‌లో ఎడ్జర్న్‌మెంట్ అనే ఒక సిస్టమ్ ఉందా, లేదా? ఆ సిస్టమ్ ఉన్నప్పుడు, ఆ మోషన్ క్రింద నోటీస్ ఇస్తే మీరు రిజక్ట్ చేసినట్లయితే కంటెట్స్ చదవాల్సిన అవసరం ఉన్నదా, లేదా? కంటెంట్స్ పూర్తిగా చదవాలి. రిజక్ట్ చేయాల్సి వస్తే కారణం చెప్పాలి. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ సెషన్‌కు ఒక గంట ముందుగా ఇచ్చాము. మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు ఆ కంటెట్స్‌ను చదవాల్సిన అవసరం ఉంది. మీరు రిజక్ట్ చేస్తే రిజక్ట్ చేయటానికిగల కారణాలు చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఆవిధంగాకాకుండా, రూల్స్ చూడకుండా నా ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే ఎట్లా?

MADAM SPEAKER: This is House. " ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే ఎట్లా'' అనే పదాలు వాడటం సరికాదు. నేను రూల్స్ చూశానా, లేదా అనేది చెప్పేముందు, నోటీసు ఇచ్చేముందు మీరు రూల్స్ చూడండి. రూ.67లో ఏముందో చదవండి. మీరు చూడకుండా చెబితే ఎట్లా?

(Interruptions)

I have seen it. I know the rules. "The Speaker has refused his/her consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary, read the notice of motion". 'She or he thinks' అని ఉంది. మీరు చదువుకోండని చెప్పటం మంచిది కాదు.

DR.M.V.MYSOORA REDDY: ఆ రూల్ క్రిందే We request you to come to our rescue.

MADAM SPEAKER: Please come in another form, I will allow you.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మా ఓపీనియన్ కూడా వినండి. మనం ఈ సెషన్‌లో, ఇంతకుముందు సెషన్లలో చాలాసార్లు అనుకున్నాము. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ పేరు మీద క్వశ్చన్ అవర్ పోవటం సరైనది కాదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఉంది, దానిపై డిస్కస్ చేయవచ్చు. లాస్ట్ టైమ్ కూడా నేను చెప్పాను. మిలటరీ ఉంది కదా అని దానిని ప్రతి చిన్నదానికి తెచ్చినట్లయితే దానియొక్క ఇంపార్టెన్స్ పోతుంది. అదేవిధంగా ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ఉండే క్లాజస్ దానికి ఉన్నాయి. అదికాకుండా మనం డిస్కస్‌చేయటానికి వేరే స్కోప్స్ కూడా ఉన్నాయి. మీరు వేరే ఫామ్‌లో వస్తే అనుమతిస్తామని చెప్పారు. ఆవిధంగా డిస్కస్ చేద్దాం. రోజూ క్వశ్చన్ అవర్ ఈరకంగా పోతోంది. సభ్యులు కాన్‌స్టిట్యుయెన్సీకు సంబంధించి, డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించి వేసిన ఇంపార్టెంట్ ఇష్యూలు ఉన్నాయి. కాబట్టి మీరు క్వశ్చన్ అవర్ టేకప్‌చేయండి. ఈ ఇష్యూను ఇంకొకదాంట్లో తీసుకోండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the rules have to be taken in harmony. Now, if you look at the rule book in its totality, the rule 38 is very, very clear. "Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions". This is the rule.

I also brought to your attention to page 316 of the latest edition of Kaul and Shakdhar. " That the prestige of Parliament be preserved and enhanced also by conscious and dignified conformity to the

entire regime of rules of procedures and conduct of business of House and directions of the Presiding Officers relating to the orderly conduct of business, more especially by maintaining the inviolability of the question hour". Madam Speaker, parliamentary practices are extremely clear. అధ్యక్షా, రోజూ ఇదే సమస్య తీసుకువస్తున్నారు. This is the budget session. Any Member can raise any issue and the Finance Minister can reply to this issue. Further, this subject can be even accommodated and debated in the demands.
ఉ.8.50

అధ్యక్షా, రోజు ఇదే సమస్య తీసుకువస్తున్నారు. This is the Budget session. If they want to lay any special stress, they may come in some other form. But everybody violating the rules thereby losing the Question Hour is an anti-democratic stance taken by certain groups in the House. This is incorrect.

MADAM SPEAKER: Let us go to Question Hour.

Dr. M.V.MYSOORA REDDY: " Anti-democratic stance" అని మంత్రిగారు కామెంట్ చేశారు. రూల్స్ ప్రకారం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే ప్రొవిజన్ ఉన్నది. He must say sorry for that. What is this?

మేడమ్ స్పీకర్: మైసూరారెడ్డిగారూ, కూర్చోండి. మీరు రూల్ 63 ప్రకారం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవచ్చు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మాకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే హక్కు ఉన్నదా, లేదా?

MADAM SPEAKER: Yes. you have got every right to give Adjournment Motion.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఆవిధమైన హక్కు ఉన్నట్లయితే వారు "anti-democratic" అని ఎట్లా అంటారు?

మేడమ్ స్పీకర్: రూల్ 63 ప్రకారం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవచ్చు. రూల్ 67 ప్రకారం స్పీకర్ దానిని రిజక్ట్ చేయవచ్చు. మీరు దయచేసి కూర్చోండి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మీ అనుమతితో మేము రూల్ క్వోట్ చేశాము. మేమంటున్నదేమంటే ఆ రూల్ క్రిందనే మీరు కంటెంట్‌ను కంప్లీట్‌గా చదివి ఎందుకు రిజక్ట్‌చేశారో చెప్పండి.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి. నేనస ఆల్‌రెడి రీజన్ చెప్పాను. "if he/she thinks" అనేది ఉంది.

SRI K.R. SURESH REDDY: That is only for rejection, not for reading.

శ్రీ నోముల నరసింహయ్య: మెంబర్స్‌కు కనీసం మాట్లాడటానికి కూడా అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రూల్ 64 క్రింద మెంబర్స్‌కు వాయిదా తీర్మానం ఇచ్చే హక్కు ఉందనేదాంట్లో ఎటువంటి అభ్యంతరం లేదు. He has got every right to give notice under rule 64. But the Members have no right to question the authority of the Chair. Equally they have to remember it. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ ''మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు'' అనే పదం వాడారు. అది మంచి సాంప్రదాయం కాదు. మనం ఈ శాసనసభలో రెండు రకాలైన

పద్ధతులను ఫాలో అవుతున్నాము. అందులో ఒకటి ట్రెడిషన్, రెండవది రూల్స్. రూల్స్ ప్రకారం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ చదివే సాంప్రదాయం ఉండేది కాదు. మెంబర్స్‌యొక్క రిక్వెస్ట్ మేరకు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ చదివి విన్పించే సాంప్రదాయం ఉంది. మనం ట్రెడిషన్స్ చూశాము. రూల్ 66లోచాలా క్లియర్‌గా ఉన్నది. "if Speaker desires, he can give reasons" అనేది అందులోఉంది. సాంప్రదాయం ప్రకారం చూసినట్లయితే కూడా స్పీకర్‌గారు ఎడ్జర్న్‌మెంట్ నోటీస్‌లో ఉన్న విషయాలనుబట్టి చదవకుండా కూడా డిజ్‌ఎలౌ చేసిన సంప్రదాయం ఉన్నది. డిజ్‌ఎలౌ చేసిన తరువాత స్పీకర్‌గారి అథారిటీని క్వశ్చన్‌చేసే సాంప్రదాయం, హక్కు ఈ శాసనసభలో ఏ సభ్యునికీ లేదనేది గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. వారు నోటీసు ఇచ్చారు. ఇప్పుడే ముఖ్యమంత్రిగారు చాలా సుస్పష్టంగా చెప్పారు. వేరే ఫామ్ క్రింద వచ్చినట్లయితే this Government is prepared to give answer to each and every point raised by the Opposition or any member అని చాలా సుస్పష్టంగా చెప్పినప్పటికీ మనకు ఉన్న క్వశ్చన్ అవర్‌ను మానుకుని టైమ్ వృధాచేయటం అనే పద్ధతి మంచిది కాదు. మనం ఇక్కడకు డిబేట్ చేయటానికి వస్తున్నామా లేక హస్‌ను స్టాల్‌చేయటానికి వస్తున్నామా అనేది అర్థంచేసుకోవాలి. ప్రజలందరూ చూస్తున్నారు. మనం హౌస్‌ను స్టాల్‌చేయటానికంటే సబ్జక్ట్స్‌పైన డిస్కస్‌చేయటంలో దృష్టి కేంద్రీకరిద్దాం. Government is prepared to answer each and every point raised on the Floor of the House.

శ్రీ నోముల నరసింహయ్య: ఇది అప్రజాస్వామికం. హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. ఇంతకంటే అప్రజాస్వామికం ఏముంటుంది? చెప్పటానికి అవకాశం ఇవ్వాలి. ఈ హౌస్‌ను ఎవరు మిస్‌లీడ్ చేస్తున్నారు? ఈ ప్రభుత్వం హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవటంలేదు.

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫామ్‌లోరండి, తప్పకుండా అవకాశం ఇస్తాను. కూర్చోండి.

( అంతరాయం )

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: రూల్ 64 క్రింద ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవచ్చని మంత్రిగారు ఒప్పుకున్నారు. వారు సంప్రదాయాలగురించి చెబుతున్నారు. ఈ శాసనసభలో ఎప్పటినుండో మేము కూడా సభ్యులుగా ఉన్నాము. ఆ సంప్రదాయాల ప్రకారమే అడిగాము. రూల్ 67 ప్రొవిజో క్రింద చదివి చెప్పటానికి, రిజక్ట్ చేసిన రీజన్స్ చెప్పటానికి అవకాశం ఉన్నది. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌లో మేము ఏమి ఇచ్చామో అది చదివి రిజక్ట్ చేసినట్లయితే రీజన్స్ చెప్పమని అడిగాము. ఆవిధంగా అడిగే హక్కు మాకుంది. రిజక్ట్ చేయటం, చదవకపోవటం అనే హక్కులు మీకున్నాయి. మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మా రెస్క్యూకు రావాలని కోరుకుంటూ ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను చదివి, తరువాత ఎందుకు రిజక్ట్ చేస్తున్నారో చెప్పండని అడుగుతున్నాము. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ చదవలేదు, చదవమని అడుగుతున్నాము. ఇందులో ''అప్రజాస్వామికం'' లేనేలేదు. ఏ విషయంలోనైనా పారదర్శకత, జవాబుదారీతనం గురించి చెబుతారు. కాదని అనటంలేదు.

మేడమ్ స్పీకర్: మీరు కూర్చోండి. నేను క్లియర్‌గా చెప్పాను, మీరిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ రిజక్ట్ చేశాను.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: చదవటానికి ఎందుకు బాధ?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: చదవండి మేడమ్.

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫామ్‌లో రండి, నేను ఎలౌ చేస్తాను, అప్పుడు డిస్కస్ చేయండి. నేను రిజక్ట్ చేసిన తరువాత ఇంకొక ఫామ్‌లో రమ్మని చెప్పటం జరిగింది. If you come, then I will definitely allow discussion on the Floor of the House. Qustion No.1643.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం)

This is not the way. అతి ప్రధానమైన క్వశ్చన్ అవర్ వేస్ట్ అవుతోంది. దయచేసి వినండి, సహకరించండి. అరగంట అయిపోయింది. Let us go to the Question Hour.

SRI K.R. SURESH REDDY: Madam, you have to set the House in order.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధికారపక్షం వారే రచ్చ చేస్తున్నారు. మేము గమ్మున నిలబడ్డాము.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. Let us go to the Question Hour.

(INTERRUPTIONS)

కూర్చోండి.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) : మేడమ్, ...........

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: జనరల్ బడ్జెట్‌పైన కూడా డిస్కస్ చేయాల్సి ఉంది. దయచేసి కూర్చోండి. అరగంట అయిపోయింది. Let us go to the Question Hour.

(అంతరాయం)

ఉ 9.00

ïMADAM SPEAKER: Question No. 1643 is postponed at the request of the Minister concerned. Now, Question No.1642-R, Minister for Technical Education .

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్ లోకి వచ్చి నిలబడ్డారు .)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) ః హౌస్ ఆర్డర్‌లో లేదు, మీరు ఏవిధంగా క్వశ్చన్ అవర్‌ను రన్ చేస్తారు మేడమ్?

మేడమ్ స్పీకర్ః మీరంతా వెళ్లి కూర్చుంటే హౌస్ ఆర్డర్‌లో వుంటుంది, మీరు కూర్చోకపోతే హౌస్ ఎలా ఆర్డర్‌లో వుంటుంది?

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డిః రూ.2000 కోట్లు దుర్వినియోగం అయింది, ఇంతకంటె ముఖ్యమైన విషయం ఏమైనా వుందా?

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, తమరు చాలా స్పష్టంగా చెప్పారు, వేరే ఫార్మ్‌లో వస్తే ఎలౌ చేస్తాం, అప్పుడు దానిమీద డిస్కస్ చేయమని మీరు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా అదే చెప్పారు, అదేవిధంగా నేనూ చెప్పాను. నిజంగా వారికి సబ్జెక్ట్ మీద డిస్కస్ చేయాలని వుంటే, ఈ సభా సమయం వృధా కాకుండా వారి వారి సీట్లవద్దకు వెళ్లి, వేరే ఫార్మ్‌లో నోటీసు ఇవ్వమనండి, దాన్ని మీరు కూడా ఎలౌ చేయండి, దానికి సమాధానం చెప్పడానికి గవర్నమెంటు సిద్ధంగా వుంది. కావాలనే గొడవ చేయడం, హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయాలనుకోవడం మంచి పద్ధతి కాదు. కేవలం పబ్లిసిటీ కోసమే తప్ప ఇష్యూ మీద డిస్కస్ చేయాలని వారికి లేదు. ఆ ఇష్యూలో ఏవిధమైన పస లేదనే సంగతి వారికి కూడా తెలుసు . ఏవిధంగానైనా గొడవ చేయాలి, హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయాలని వాళ్లు అనుకుంటున్నారు, అది సరైన విధానం కాదు . నిజంగా ఇష్యూ మీద డిస్కస్ చేయాలని వారికుంటే, వేరే ఫార్మ్‌లో నోటీసు ఇవ్వమనండి, దాన్ని మీరు ఎలౌ చేస్తే, సమాధానం చెప్పడానికి గవర్నమెంటు సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డిః అధ్యక్షా, దయచేసి మేము ఇచ్చిన అడ్జోర్న్‌మెంటు మోషన్‌ను ఒకసారి చదివి వినిపించండి.

మేడమ్ స్పీకర్ః మీరు మరొక ఫార్మ్‌లో నోటీసు ఇవ్వండి, అప్పుడు నేను ఎలౌ చేస్తాను . మీరు చెప్పినట్లుగానే హౌస్ నడవాలనడం ఏమిటి? ఇది మంచి పద్ధతి కాదు, మనకు కొన్ని రూల్స్ వున్నాయి, కొన్ని పద్ధతులున్నాయి. వాటి ప్రకారం మనం నడుచుకోవాలి. కాని మీకు అవన్నీ అక్కర్లేదు. మీ ఇష్ట ప్రకారమే హౌస్ నడవాలనడం కరెక్ట్ కాదు. దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, రూల్స్ వున్నాయి, లేవని చెప్పడం లేదు. దయచేసి మేము ఇచ్చిన ఎడ్జోర్న్‌మెంటు మోషన్‌ను ఒకసారి చదవి వినిపించండి.

శ్రీ గద్దె బాబూరావుః రోజూ ఇదే ప నా మీకు? వేరే పనేమీ లేదా? ఈ విధంగా ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం పద్ధతి కాదు. రోజూ కావాలనే ఏదో ఒక గొడవ చేస్తున్నారు .

( పోడియం వద్దనున్న సభ్యులచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ః దయచేసి నేను చెప్పేది వినండి, మీరంతా వెళ్లి ముందు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్ .

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్ద నుంచి వెళ్లి వారి వారి సీట్లలో కూర్చున్నారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, మేము మిమ్ములను కూడా కోరాం . ఎడ్జోర్న్‌మెంటు మోషన్ డిజలౌ చేసిన తర్వాత మీరు దాన్ని మళ్లీ ఏ రూపేనా అడ్మిట్ చేసినా మేము చర్చకు సిద్ధంగా వున్నాం . ఇప్పటికే అర్థగంట వృధా అయిపోయింది. ఈరోజు అన్ని పార్టీలవారు ఇక్కడ వున్నారు, తెలుగుదేశం ప్రభుత్వం ఏవిషయంలో కూడా వెనక్కుపోయే సమస్యే లేదు. మీరు వారిని వేరే ఫార్మ్‌లో ఎలౌ చేయండి, మేము అన్నింటికీ సమాధానం చెబుతాం, దానికి సిద్ధంగా వున్నాం . మీరు ఏవిధంగా ఎలౌ చేసినా మాకు అభ్యంతరం లేదు. కాని ఎడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చామని చెప్పి సభా సమయాన్ని వృధా చేయడం, హౌస్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం మంచిది కాదు. ఇక్కడ జరుగుతున్న విషయాలన్నీ రాష్ట్రమంతటా టి .వి. ల

ద్వారా లైవ్ టెలికాస్ట్ అవుతున్నాయి, రాష్ట్ర ప్రజలంతా వాచ్ చేస్తున్నారు. సమాధానం చెప్పడానికి మేము వెనక్కు పోయేది లేదు. ఏరోజైనా, ఎప్పుడైనా సరే మేము ఆన్సర్ చేయడానికి సిద్ధంగా వున్నాం, మాకెటువంటి ఆబ్జెక్షన్ లేదని తెలియజేసుకుంటున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ మేము ఎడ్జోర్న్‌మెంటు మోషన్ ఇవ్వడమే అప్రజాస్వామికం, అన్‌డెమోక్రటిక్ అని అంటున్నారు అశోక్‌గజపతిరాజుగారు.

( అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఎడ్జోర్న్‌మెంటు మోషన్ ఇచ్చే హక్కు మాకు లేదా? ఆ హక్కు మాకుంది. ఏదైనా చాలా ముఖ్యమైన విషయమైతేనే ఎడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇస్తాం . ఈరోజు మేము ముఖ్యమంత్రిగారిని పూర్తిగా కంగ్రాచ్యులేట్ చేయాలి, ఆయనను అభినందించాలి. అధ్యక్షా, రూ.2వేల కోట్ల రూపాయలకు సంబంధించి ................( స్టేట్స్‌మెన్ న్యూస్ పేపర్‌ను గౌరవ సభాపతికి చూపిస్తూ)

( ఈ దశలో అధికార మరియు ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః నేనెవరినీ ఎలౌ చేయను. రాజశేఖర్‌రెడ్డిగారూ, మీరు మరొక ఫార్మ్‌లో నోటీసు ఇవ్వండి. నేను ఎడ్జోర్న్‌మెంటు మోషన్‌ను డిజలౌ చేసిన తర్వాత, రిజెక్ట్ చేసిన తర్వాత అదే సబ్జెక్ట్‌లోకి వెళ్లి మళ్లీ దాన్ని ఏవిధంగా చదువుతాను? కాబట్టి మీరు మరొక ఫార్మ్‌లో వస్తే ఎలౌ చేస్తాను. ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్ట్ చేసిన తర్వాత దాన్ని మళ్లీ ఏవిధంగా చదవమంటారు?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మేడమ్, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్ .

మేడమ్ స్పీకర్ః దయచేసి ఎవ్వరూ కూడా ఆ సబ్జెక్ట్‌లోకి వెళ్లకుండి. నేను ఒకసారి రిజెక్ట్ చేసిన తర్వాత దాన్ని మళ్లీ ఏవిధంగా రీడవుట్ చేయమంటారు?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః అధ్యక్షా, దీన్ని మీరు క్వశ్చన్ అవర్ అయిన తర్వాత టేకప్ చేయండి, మాకు ఏమాత్రం ఆబ్జెక్షన్ లేదు. నేను దానికి ఆన్సర్ చేస్తాను, ఆన్సర్ చేయడానికి సిద్ధంగా వున్నామని తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు మళ్లీ పోడియం ముందుకు వెళ్లి నిలబడ్డారు. )

ఉ. 9.10

మేడమ్ స్పీకర్ః మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను నేను అలౌ చేయడం లేదు. సబ్జక్ట్ పైన మాట్లాడితే నేను అలౌ చేయను. డిజెలౌ చేశాను. రిజెక్ట్ చేసిన తరువాత మరల సబ్జక్ట్‌లోకి వెళితే ఎలా? కూర్చోండి. వాటీజ్ దిస్? మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, ఐ విల్ అలౌ. మరల సబ్జక్ట్‌లోకి వెళితే ఎలా?

(కాంగ్రెస్ సభ్యులు పోడియం దగ్గర నుండి వారి వారి సీట్లకు వెళ్లి కూర్చున్నారు. )

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా క్వశ్చన్ అవర్ అయిన వెంటనే, ముఖ్యామంత్రిగారు ఈ సబ్జక్టు మీద డిస్కషన్‌కు ఒప్పుకుంటే, మేము కూడా రెడీగా ఉన్నాము.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః నా సబ్‌మిషన్ ఏమిటంటే డిస్కస్ చేయాలని. ఇటువైపు ఉన్న సభ్యులు డిస్కషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాని హౌస్ యొక్క క్వశ్చన్ అవర్‌ను వదులుకోవడానికి మాత్రం మేము సిద్ధంగా లేము. మనకు ఒక సిస్టమ్ ఉంది. ఏదైనా తీసుకోవాలంటే ఇమ్మీడియట్‌గా బిఎసి పెట్టండి, కూర్చుందాము. ఏ సెక్షన్ క్రిందకు వస్తుందో, ఆ విధంగా ఎప్పుడైనా డిస్కషన్‌కు పెట్టుకుందాము. క్వశ్చన్ అవర్ అయిన వెంటనే, ఇమ్మీడియట్‌గా మెంబర్స్‌ను పిలిచి డెసెషన్ తీసుకోండి.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఆల్ ఫ్లోర్ లీడర్సును పిలిచి, మాట్లాడి డెసెషన్ తీసుకొని, డిస్కస్ చేద్దాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ముఖ్యమంత్రిగారు క్యాటగారికల్‌గా క్వశ్చన్ అవర్ అయిన తరువాత డిస్కస్ చేద్దామని అన్నారు. ప్రధాన ప్రతిపక్షం ఒప్పుకున్న తరువాత మరల కూర్చోవలసిన అవసరం లేదు. ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్న తరువాత బిఎసి అవసరం లేదు. బిఎసికి రావడానికి మేము సిద్ధంగా లేము. ముఖ్యమంత్రిగారు చెప్పిన మేరకు ఒప్పుకున్నాము. దిస్ ఈజ్ ఎ మ్యాటర్ ఆఫ్ వెరీ వెరీ అర్జంట్ అండ్ సీరియస్ ఇంపార్టెన్స్. ఇది పబ్లిక్ మ్యాటర్.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః 45 నిమిషాలు అయింది. ఏదైనా మాట్లాడవచ్చు. ఎలా అయినా మాట్లాడవచ్చు. ప్రజలే నిర్ణయించుకుంటారు. నిన్ననే జడ్జిమెంట్ కూడా చెప్పారు. మీకేమి అనుమానం అవసరం లేదు. మీరు చెప్పిన దానిలో పస లేదు. ఇప్పుడు కూడా రెడీగా ఉన్నాము. ఎప్పుడు చేపడితే అప్పుడు మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని, క్వశ్చన్ అవర్‌లో అయినా సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను. స్పీకర్‌గారు ఒప్పుకుంటే మేము సిద్దంగా ఉన్నాము.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మరల వెనుకకు పోతున్నారు.

మేడమ్ స్పీకర్ః ఇట్ హాజ్ టు బి డిసైడ్ బై స్పీకర్. దానిని స్పీకర్ డిసైడ్ చేయాలి.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః యునానిమస్‌గా ఒప్పుకున్న తరువాత ఎందుకు?

మేడమ్ స్పీకర్ః స్పీకర్ హాజ్ టు డిసైడ్.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ప్రతిపక్ష పార్టీగా ఒప్పుకున్నాము. మరల బిఎసి అవసరం లేదు. ఇంతకుముందు ఒప్పుకున్న మేరకు క్వశ్చన్ అవర్ అయిన వెనువెంటనే డిస్కషన్ చేయవలసిన అవసరం ఉంది. నిన్న, మొన్న ఎన్నికలలోనే రుజువైంది. సింగరేణి కాలరీస్ కార్మిక సంఘాల ఎన్నికలు జరిగాయి. తెలుగుదేశం పార్టీ వారికి డిపాజిట్ కూడా దక్కలేదు. దానిని కూడా కొంచెం గుర్తుంచుకుంటే మంచిది. దౌర్జన్యంగా ....................

శ్రీ వై.రామకృష్ణుడుః మూడ్ ఆఫ్ ది హౌస్ చూశారు. ట్రెజరీ బెంచెస్ వారు కూడా డెసెషన్ చెప్పారు.క్వశ్చన్అవర్‌తరువాతడిబేట్ టేకప్ చేయమని స్పీకర్‌గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః ఇప్పుడు గౌరవ సభ్యులు రాజశేఖర్ రెడ్డిగారు, హౌస్ యునానిమస్‌గా పాస్ చేసింది, ఆల్ మోస్ట్ అనే దాని గురించి చెప్పారు. మనం ఈ హౌస్‌లో తీసుకున్న దానిని బిఎసిలో డిసైడ్ చేసి, ఇక్కడ ప్లేస్ చేస్తాము. దానిని ఈ హౌస్ యునానిమస్‌గా పాస్ చేసినట్టుగా ఉంటుంది. ఆ విధంగా చేస్తాము. ఇప్పుడు ఈ రకంగా డిస్కస్ చేసిన తరువాత అందరం సిద్ధంగా ఉన్నామని చెప్పి , ఏది తీసుకోవాలంటే అది తీసుకోవటం కాదు. వాటికి రూల్సు ఉన్నాయి. ఓటింగ్ పెట్టి తీసుకోవాలి. అప్పుడు మా ప్రొటెస్ట్ మేము చేస్తాము. హౌస్ మూడ్ వేరు, యునానిమస్ వేరు. మీరు ఇమ్మీడియట్‌గా బిఎసి కండక్ట్ చేయండి. అప్పుడు మేము కూడా చెబుతాము. మరల ఏమి అభ్యంతరం లేదు. వారు సిద్ధంగా ఉన్నారు, వీరు సిద్ధంగా ఉన్నారంటే, మా హక్కులు కాపాడవలసిన బాధ్యత మీ మీద ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా గౌరవ సభా నాయకులు ఇచ్చిన అడ్జర్‌మెంట్ మోషన్ మీద, ప్రశ్నోత్తరాల సమయం తరువాత చర్చకు సిద్ధమని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు కూడా సిద్ధమని చెప్పారు. తమరిని కోరేది, ప్రాధాన్యత కలిగిన అంశం రు.2వేల కోట్లకు సంబంధించిన అంశం..........................

మేడమ్ స్పీకర్ః సబ్జక్ట్ మాట్లాడితే అలౌ చేయను. ఏదైనా ఇష్యూ వచ్చినప్పుడు ఆయా పార్టీలకు సంబంధించిన లీడర్సు కాని, సభ్యులు కాని మీ మీ అభిప్రాయాలు చెప్పవచ్చు. అయితే డిస్కషన్‌కు అలౌ చేయాలా, వద్దా అనేది డిస్క్రిషన్ ఆఫ్‌ది ఛైర్. ఆ నిర్ణయం తీసుకోవలసింది ఛైర్. మీరు తీసుకోండి, తీసుకోవద్దు అనే విషయాన్ని క్వశ్చన్ చేసే పద్ధతి మంచి పద్ధతి కాదు. ఆ విధంగా బిహేవ్ చేయడం మంచి పద్ధతి కాదని తెలియచేస్తున్నాను. ఏదైతే ఇష్యూ ఉందో దానిని క్వశ్చన్ అవర్ అయిన తరువాత డిస్కషన్‌కు అలౌ చేస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## వరంగల్ జిల్లాలోని రామప్ప ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవనం

ప్రశ్న నెం . 82 (1642–ఆర్)

సర్వశ్రీ శ్రీరాంభద్రయ్య (మహబూబబాద్) , జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) , బి.దుర్గాప్రసాదరావు (గూడూరు) ః గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వరంగల్ జిల్లా, మెహబూబాబాద్ వద్ద ప్రస్తుతం నడుపుతున్న రామప్ప ఇంజనీరింగు కళాశాలను వాస్తవంగా ఎక్కడ నడపడానికి అనుమతినిచ్చారు?

ఆ. కానట్లయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ఇ. పౌల్ట్రీఫారంలో నడుపుతున్న సదరు కళాశాలలో ఎటువంటి సౌకర్యాలు లేనందున, విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఈ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**సాంకేతిక, విద్యా శాఖా మంత్రి (శ్రీ ఎ.రాజేంద్ర ప్రసాదు)**

(అ )(ఆ)మెహబూబాబాదు వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా నడుపుతున్న రామప్ప ఇంజనీరింగు కళాశాలను వాస్తవంగా కొరవి మండలం చింతపల్లి గ్రామం వద్ద నడపడానికి అనుమతినివ్వడం జరిగింది. అనుమతినిచ్చిన తేది నుండి రెండు సంవత్సరాల కాలంలోపు ఈ కళాశాలను తన శాశ్వత ప్రదేశానికి మార్చుకోవలసి ఉంటుంది. ఈ రెండేళ్ల కాలం 10-8-2001తో ముగియనుంది.

(ఇ)(ఈ)ఈ కళాశాలపై ఒక ఫిర్యాదు అందిన మీదట, వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఆ విషయమై విచారణ జరిపారు. గతంలో పౌల్ట్రీ షెడ్లుగా వినియోగించి నవీనీకరించినట్టి ఎసిసి షెడ్లలో ప్రస్తుతం ఈ కళాశాలను నడుపుతున్నారని, సౌకర్యాలను కల్పించడంలో ఎటువంటి తేడాలు గాని లోపాలు గాని లేవని విచారణలో కనుగొన్నారని నివేదించడమయింది.
ఉ. 9 . 20

శ్రీ శ్రీ రామ భద్రయ్య : అధ్యక్షా, రామప్ప ఇంజనీరింగు కళాశాల అనే విద్యాసంస్థకు రెండు సంవత్సరాల క్రితం కౌరవి మండలం చింతపల్లి గ్రామం వద్ద డోర్నకల్ నియోజకవర్గంలో శాంక్షన్ చేశారు . అక్కడ శాంక్షన్ ఇస్తే, మహబూబాబాదు నియోజకవర్గంలో నడుపుతున్నారు . అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు . ఎలాంటి సౌకర్యాలు లేని ఒక పౌల్ట్రి ఫారమ్‌లో ఈ కాలేజీని నడుపుతున్నారు . 120 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేక లెట్రిన్సు లేక ఇబ్బంధులకు గురి అవుతున్నారు . రైల్వేస్టేషన్ నుంచి 3 కి . మీ . అడివిలో వున్న పౌల్ట్రి ఫారమ్‌లో నడుపుతుండడం వల్ల చాలా ఇబ్బంధులకు విద్యార్థులు గురి అవుతూ బాధ పడుతున్నారు . విద్యకు సంబంధించిన విషయం . దయచేసి నాకు టైమ్ ఇవ్వాలి అధ్యక్షా . ఇప్పటికే అది శాంక్షన్ అయి రెండు సంవత్సరాలు అయింది . ఇన్ని రోజులు అయిన తరువాత కూడా ఆ కాలేజీని ఇంకొక చోట నడుపవచ్చా? స్వంత భవనాలు, స్వంత వసరులు శాంక్షన్ అయిన చోట కట్టాలి . వేరేచోట కట్టవచ్చా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి .

శ్రీ ఎ . రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, వాస్తవంగా, కౌరవి మండలం చింతపల్లి గ్రామంలో పర్మనెంటు స్ట్రక్చర్స్ కట్టాల్సిన అవసరం వుంది . తాత్కాలిక పర్మిషన్ కాలంతో మహబూబాబాదు వద్ద శాంక్షన్ చేశాము . కాలపరిమితి రెండు సంవత్సరాలు . 10 . 8 . 2001 సంవత్సరం వరకు పర్మనెంటు స్ట్రక్చర్స్ కౌరవి మండలం, చింతపల్లి గ్రామంలో కట్టవలసిన అవసరం వుంది . కట్టనియెడల ఈ విద్యాసంస్థకు అనుమతి రద్దుచేయడం జరుగుతుంది .

శ్రీ బి .దుర్గా ప్రసాదరావు : మేడమ్ స్పీకర్ , ఈ విధంగా నడపడం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మునిసిపల్ ఏరియాలో శాంక్షన్ అయిన కాలేజీని ఎక్కడో ప్రక్కన ఒక కిలో మీటరు దూరంలో గ్రామపంచాయతి లో కట్టడం జరుగుతున్నది . ఎందుకంటె, ప్లాను ఎప్రూవల్‌కు గ్రామపంచాయతిలో రు . 2 వేలు అవుతుంది . అదె మునిసిపాలిటిలో రు . 14 వేలు అవుతుంది . అదేవిధంగా ఒక ప్రదేశం నుంచి ఇంకో ప్రదేశానికి లో లయింగ్ ఏరియాలో ఇప్పుడు శాంక్షన్‌చేశారు . కోళ్లఫారమ్, ఎస్‌సి . కాంపొనెంటులో సబ్సిడీపై తీసుకున్నది, దాంట్లో కాలేజీని నడపడం ఎంతవరకు సమంజసం అనే విషయాన్ని మంత్రిగారు తెలియచేయాలని కోరుచున్నాను . ఎక్కడ అయితే శాంక్షన్ అయిందో అక్కడ నడుపకుండా వేరే చోట నడిపితే, వీరిపై శాఖపరంగా తీసుకున్న చర్య ఏమిటి? దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి పర్‌ఫెక్టుగా చేయాలి . కాలేజీ శాంక్షన్ చేసిన తరువాత ఎక్కడ భవనాలు కట్టాలి?

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, రాష్ట్రంలో ఎక్కడెక్కడ అయితే ఇంజనీరింగు కాలేజీలు శాంక్షన్ చేయబడ్డాయో ఆ కళాశాలలను నిర్వహించాలా లేక ఇతర ప్రాంతాలకు మార్చవచ్చా? అందుకు అనుమతి వుందా? తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో శాంక్షన్‌చేబడ్డ ఇంజనీరింగు కాలేజీ .....

మేడమ్ స్పీకర్ : ఇట్ ఈజ్ నాట్ కరెక్టు . డిమాండ్సులో మాట్లాడండి?

శ్రీ జి . బుచ్చయ్యచౌదరి: ఇంజనీరింగు కాలేజీలను ఎక్కడ శాంక్షన్ చేశారో అక్కడ పెట్టకుండా, మరో ప్రాంతంలో పెడుతున్నారు . కనుక ఒక చోట పెట్టిన తరువాత మరో చోట పెట్టడానికి అనుమతి ఇచ్చారు . మీరు కోళ్లఫారమ్‌లో పెట్టడానికి ఎందుకు అనుమతించారు . కోళ్లఫారమ్‌లో కోళ్లను తయారు చేయడానికా, విద్యార్థులను తయారుచేయడానికా? అలాంటి కళాశాల మీద చర్యలు తీసుకోవాలి . పర్మనెంటు స్ట్రక్చర్స్ తయారు చేసి, విద్యా ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటారా?

డా . కె . లక్ష్మణ్ (ముషీరాబాద్) : ఇంజనీరింగు కాలేజీలకు ఎన్‌వొసి ఇచ్చిన తరువాత నిర్దేశిత ప్రాంతంలో చూపించిన తరువాత ఎఐసిటియొక్క అనుమతి పొందిన తరువాత వారు వేరే చోట కళాశాలలు నడిపిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మహబూబునగర్‌లో – శాంక్షన్ చేసిన ప్రాంతంలో కాకుండా, వేరే చోట్ల నడిపించిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

మేడమ్ స్పీకర్ : వరంగల్లుకు సంబంధించినదానిని అడిగితే అడగండి? నొ .. నాట్ రిలవెంటు ....

డా . కె . లక్ష్మణ్ : 70 పర్సెంటు ఇంజనీరింగు కాలేజీలు .....

మేడమ్ స్పీకర్ : అయాం నాట్ ఎలొయింగ్ ..

డా . కె . లక్ష్మణ్ : రాష్ట్ర వ్యాప్తంగా గవర్నమెంటు పాలసి ఒక్కటే మేడమ్ .. శాంక్షన్ చేసిన చోట నడపడం లేదు . ఎఐసిటి స్కేల్సు ఇంప్లిమెంటు చేయకపోతే, రూరల్ ఏరియాస్‌కు ఇచ్చిన పర్పస్ సాల్వు కాకుండా పోతుంది . ఎన్నో కళాశాలలు ఆ స్కేల్సును ఇంప్లిమెంటుచేయడం లేదు . 70 శాతం దానిపై కూడా మంత్రిగారు తీసుకున్న చర్య ఏమిటి? ఈ విధంగా ఎఐసిటి అనుమతించిన స్థలాల్లో కాకుండా వేరేచోట్ల నడిపితే ఏమి చర్య తీసుకుంటున్నారో వివరించాలని కోరుచున్నాను .

డా. జి . చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం , రాష్ట్రవ్యాప్తంగా యూనిఫామ్‌గా డెవలప్‌మెంటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి రెవిన్యూ డిపార్టుమెంటు హెడ్‌క్వార్టర్సులో ఒక ఇంజనీరింగు కళాశాల ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది . ఇంజనీరింగు కళాశాలలను మంజూరు చేసి ఏ ఏ ప్రాంతాలలో పెట్టాలో రాష్ట్రప్రభుత్వం ప్రకటించడం జరిగింది . అలాంటి సందర్భంలో రాష్ట్రప్రభుత్వం ఎన్‌వొసి ఇస్తే ఎఐసిటి వారు అప్రూవల్ ఇస్తుంది . మహబూబ్‌నగర్ జిల్లాలో .....

మేడమ్ స్పీకర్ : స్పెసిఫిక్‌గా వరంగల్లుకు సంబంధించి అడగండి? అయాం నాట్ ఎలౌయింగు ....

డా. జి . చిన్నారెడ్డి : ఇంజనీరింగు కాలేజీకి అనుమతి ఇచ్చినప్పుడు దానిని 10 కి . మీ . లోపునే వుండాలని నిబంధన వుంది . ఆ రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టరు లో పెట్టకుండా జిల్లా హెడ్‌క్వార్టర్సులో కాలేజీలు నడుపుతున్నారు . దీనిపై ఏమి చర్య తీసుకుంటున్నారు ..

శ్రీ ఎన్ . ఆంజనేయులు (ఎల్లందు) : అధ్యక్షా, ప్రభుత్వం ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగు కాలేజీని ఇస్తున్నామని చెప్పారు . కామారెడ్డిలో ఇచ్చామని చెప్పారు . ఆ రెవిన్యూ డివిజౌన్‌లోగాని, నిజామాబాదు లోగాని ఎక్కడా ఆ కళాశాల లేదా . దయచేసి, ఎకకడ వుంది, తెలియచేస్తూ, దానిపై చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుచున్నాను . గ్రామీణ ప్రాంతంలో పెట్టాలని అంటె మొత్తం జిల్లాలోనే లేదు . ఇది ఎంతవరకు సమంజసం? కామారెడ్డిలో కనీసం కళాశాల పేరు కూడా లేదు . దయచేసి, దీనికి గౌరవమంత్రిగారు చెప్పాలి? అందుకు సరైని చర్యలు తీసుకొని, తక్షణమే ఎక్కడ అయితే శాంక్షన్ అయిందో అక్కడ పెట్టాలి.

మేడమ్ స్పీకరు : విహేవ్ టేకెన్ ఎ డెసిషన్ ....

డా . కె . లక్ష్మణ్ : ఎఐసిటి గైడ్‌లైన్సు ఆ విధంగా లేవు . స్టేటు గవర్నమెంటు పాలసి ఏమిటంటె, రెవిన్యూ డివిజన్‌లో పెడుతున్నారని వుంది . కాని ఎక్కడా లేది .

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ ....

శ్రీ ఎ . రాజేంద్ర ప్రసాద్ : గౌరవసభ్యులు అడిగిన దానికి సమాధానం -- శ్రీ దుర్గాప్రసాద్‌గారు ఇంజనీరింగు కళాశాలను ఒక పౌల్ట్రీ ఫారమ్‌లో నడుపుతున్నారని అన్నారు . అక్కడ కనీస వసతులు లేకుండా నడుపుతున్నారని అన్నారు . దీనికి పర్మనెంటు స్ట్రక్చర్, పర్మనెంటు సొల్యూషన్ ఏమైనా వుందాయని అడిగారు .

ఉ.9.30

గతంలో 11.8.99న ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకషన్ వారు రామప్ప ఇంజనీరింగ్ కళాశాలకు టెంపరరీగా పర్మిషన్ ఇస్తూ వారి చెప్పినది ఏమిటంటే వరంగల్ జిల్లా కౌరవి మండలం చింతపల్లి గ్రామం వద్ద పర్మనెంట్ స్ట్రక్చర్‌ను 10.8.2001 లోపల కట్టని ఎడల అనుమతి రద్దు చేయబడును అన్నారు. ఇంకా వారికి టైమ్ వున్నది. గౌరవ సభ్యులు బుచ్చయచౌదరి, లక్ష్మణ్ , చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా మన రాష్ట్రంలో ఇప్పటికే 107 ఇంజనీరింగ్ కళాశాలలు వున్న మాట వాస్తవమే. 107 ఇంజనీరింగ్ కళాశాలలు ఇచ్చే ముందు ఎ.ఐ.సి.టి.ఇ., వారు ఒక నోటిఫికేషన్ ఇస్తూ ఏదైనా సరే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో పాలసీ ప్లాన్‌కు అనుకూలంగా ఎన్.ఒ.సి.లు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన తరువాతనే వీరికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని మొట్టమొదటగా చెప్పడం జరిగింది. అయితే కొన్ని సందర్భాలలో కొన్ని, కొన్ని కాలేజీల విషయంలో ఎ.ఐ.సి.టి.ఇ., వారు రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనుమతి లేకుండా డైరక్ట్‌గా అనుమతి ఇవ్వడం మూలంగా ఈ విషయాలు రావడం జరిగింది. దీని

మీద మనం కోర్టుకు వెళ్లినప్పుడు కోర్టు డైరక్షన్ ఎ.ఐ.సి.టి.ఇ., పర్మిషన్ రాష్ట్ర ప్రభుత్వం మీద బైండింగ్‌గా వుంటుందని చెప్పడం కూడా జరిగింది. ఏదిఏమైనప్పటికి కూడా ఈ 107 కళాశాలల్లో ప్రస్తుతం 7 కళాశాలలు ఈ రకంగా వున్నాయి. ఈ 7 కళాశాలల మీద షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. ఈ షోకాజ్ నోటీసు జారీ చేసిన మీదట మూడు కళాశాలలకు పర్మనెంట్ బిల్డింగ్స్ కట్టడం జరుగుతూ వున్నది. మిగతా 4 కళాశాలలు నిర్ణయించిన తేదీ లోపల కట్టని ఎడల వారి అనుమతి రద్దుపరచడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ భద్రయ్య శ్రీరాం:- అధ్యక్షా, కనీస సౌకర్యాలు లేవని తరగతులు బహిష్కరించి, స్ట్రైయిక్ చేస్తున్న 30 మందిని గుర్తించి ఇప్పుడు పరీక్షలకు హాజరు కానీయకుండా మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంటున్నది. కనీస వసతులు లేవని అడిగే హక్కు విద్యార్థులకు లేదా? అడిగినందులకు వారిని పరీక్షలకు హాజరు గాకుండా చేయడమనేది న్యాయమా?

శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్:- అలాంటి సంఘటనలు ఏమైనా జరిగినట్లయితే చర్య తీసుకోవడం జరుగుతుంది.

MADAM SPEAKER: Now it is 9.32 a.m. From now onwards, single supplementaries.

## చదువుకుందాం పథకం క్రింద బి.సి. వసతి గృహాలలో వసతి

ప్రశ్న నెం. 83 (1641-టి.)

సర్వశ్రీ కె. వెంకటరావు (మల్లేశ్వరం) , ఎస్.ఎం. జియావుద్దీన్ (గుంటూరు-1) , వి. వేణుగోపాలరెడ్డి (కావలి) , జి. బుచ్చయ్యచౌదరిః గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ, మత్స్యపరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాష్ట్రంలో '' చదువుకుందాం'' పథంకం క్రింద బి.సి. హాస్టళ్లలో ప్రతి తరగతి నుండి ఎంత మంది విద్యార్థులకు వసతి కల్పించాలని ప్రతిపాదించారు?
(బి) వర్కింగు క్లాసు ప్రజలకు చెందిన ఎక్కువ మంది పిల్లలకు వసతి కల్పించడానికి వీలుగా సదరు సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?
(సి) అయితే, దానిని ఎప్పుడు చేపడతారు?

### వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి ( శ్రీ ఎస్. నరసింహారావు)

(ఎ) విద్యాశాఖ ఆరంభించిన '' చదువుకుందాం'' పథకం క్రింద బి.సి. హాస్టళ్లలో సీట్ల కేటయింపు లేదు. అయితే, నోడల్ అధికార్లు, జిల్లా కలెక్టర్ల సిఫారసులననుసరించి '' చదువుకుందాం'' పథకం క్రింద బి.సి. హాస్టళ్లలో విద్యార్థులను చేర్చుకోవడమయింది.
(బి) లేదండీ.
(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, ''చదువుకుందాం'' పథకం క్రింద గ్రామిక శాఖలో ఇప్పటి వరకు ఎంత మంది బి.సి. విద్యార్థులను తీసుకున్నారు? సంఖ్య చాలా తక్కువ అని తెలుస్తున్నది. ఎందుకు ఆ లోపం జరిగిందనేది వివరించాలి. అదే విధంగా 2000, 2001 మరియు 2002 సంవత్సరము వరకు ఈ రాష్ట్రంలో ఎంతమందిని ''చదువుకుందాం'' అనే పథకం క్రింద తీసుకోవాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు?

శ్రీ ఎన్. నరసింహారావు:- అధ్యక్షా, ఇది విద్యాశాఖ వారి కార్యక్రమం. 17.7.2000 తరువాత ఇంకా స్కూళ్లలో చేరవలసిన విద్యార్థులు, లేదా స్కూళ్లకు వెళ్లి మానివేసిన వారిని స్కూళ్లలో చేర్చవలసిన కార్యక్రమం క్రింద ఈ ''చదువుకుందాం'' పథకం ప్రారంభించడం జరిగింది. అప్పటికే నోడల్ అధికార్లు, జిల్లా కలెక్టర్లు వెనుకబడిన తరగతుల వారిని బి.సి. హాస్టళ్లలో చేర్చాలని రెకమెండ్ చేయడం జరిగింది. అలాంటి 106 మంది
విద్యార్థులను 5 జిల్లాలలో చేర్చడం జరిగింది. విద్యకు అంటూ ప్రత్యేకించి వేరే బి.సి. హాస్టళ్లలో కోటా పెట్టడం జరగలేదు. అక్షరాస్యతను అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో 1999-2000 సంవత్సరములో 1,31,000 మందిని, 2000-2001 సంవత్సరానికి 1,32,542 మందిని తీసుకోవడం జరిగింది. 1999-2000-2001 సంవత్సరాలలో 106 మందిని శ్రీకాకుళం జిల్లాలోను, 3ని తూర్పు గోదావరి జిల్లాలోను, 30 మందిని పశ్చిమ గోదావరి జిల్లాలోను, 5గురిని చిత్తూరు జిల్లాలోను ౦౦౦.

మేడమ్ స్పీకర్:- సమాచారం పంపించండి.

## ప్రభుత్వ శాఖలలో కంప్యూటర్లను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 84 (410)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, పి. జగన్మోహనరావు (బొబ్బిలి) , డి. నాగేందర్, కె.ఆర్. సురేష్‌రెడ్డి, కన్నా లక్ష్మినారాయణ (పెదకూరపాడు) , డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) , టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల) , ఆర్. వెంకట్‌రెడ్డి (సుజాతనగర్) మరియు బి. సారయ్య (వరంగల్) ః గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ ) ఏ ఏ శాఖలలో కంప్యూటర్లను ప్రవేశ పెట్టారు?
ఆ) ఏ లక్ష్యంతో వాటిని ప్రవేశ పెట్టారు?
ఇ ) ఏ లక్ష్యసాధన కోసం వాటిని ప్రవేశ పెట్టారో ఆ లక్ష్యాన్ని సాధించారా?

**ముఖ్యమంత్రిగారి తరపున ఫైనాన్స్ మినిష్టర్ ( శ్రీ వై. రామకృష్ణుడు)**

అ) కంప్యూటరీకరణ ముఖ్యముగా ఈ క్రింది శాఖలలో చేయబడినది:

1) రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ
2) రెవెన్యూ శాఖ
3) సమాచార సాంకేతిక మరియు కమ్యూనికేషన్ల శాఖ
4) వాణిజ్య పన్నుల శాఖ
5) మద్యనిషేధం మరియు ఎక్సైజ్‌ల శాఖ
6) గ్రామీణాభివృద్ధి శాఖ
7) ఉపాధి మరియు శిక్షణ శాఖ
8) ట్రెజరీల శాఖ
9) సాధారణ పరిపాలన (ఎన్నికలు) శాఖ
10) అటవీ శాఖ
11) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలి
12) సాంకేతిక విద్యాశాఖ
13) మార్కెటింగ్ శాఖ
14) పోలీసు శాఖ
15) ఫింగర్ ప్రింట్ బ్యూరో
16) రవాణా శాఖ
17) ఇంజనీర్-ఇన్-ఛీఫ్, రోడ్లు మరియు భవనాల శాఖ

ఆ) పౌరులకు సులభతరమైన సమాచారము మరియు సేవలు కల్పించుటకు, సమర్థత, జవాబుదారీ తనము మరియ పారదర్శకతను మరింతగా మెరుగుపరచుటకు వివాద ప్రభుత్వ శాఖలలో కంప్యూటర్లను ప్రవేశ పెట్టడం జరిగినది.
ఇ ) కంప్యూటర్లను ప్రవేశ పెట్టేందుకు ఉన్న ఉద్దేశ్యములు చాలా వరకు సాధించడమైనది.

SRI D.NAGENDER: Madam Speaker, to a question as to the names of Departments in which the computers have been introduced it is stated in the reply that significant computerisation projects have been taken up in the following departments and they have given the names of the respetive 17 Departments. మొన్న ఇదే సందర్భంలో కంప్యూటరైజేషన్ ఇష్యూ వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు రియాక్ట్ అవుతూ సుమారు 19 మందిని అహ్మదాబాదుకు పంపించి ట్రెయిన్ చేశామన్నారు. అయితే ఆ ట్రెయిన్ చేసిన వారిని మీరు ఇంతవరకూ ఉపయోగించుకోకుండా ఐడి ల్‌గా పెట్టినట్లు మాకు సమాచారం వుంది. ఇక్కడ మీరు కొన్ని డిపార్టుమెంట్లను కంప్యూటరైజ్ చేశామని చెబుతున్నారు గదా, మిగతా వాటిని కంప్యూ టరైజ్ చేయడానికి ఎంత కాలం పడుతుంది? ఈ డిపార్టుమెంట్లను కంపూటరైజ్ చేసేటపుడు, దానికి సంబంధించిన సాఫ్ట్ వేర్ డెవలప్‌మెంటును పూర్తిగా ప్రైవేటు వారికి ఇచ్చి చేయిస్తున్నారు కాబట్టి తద్వారా గవర్నమెంటు ట్రెజరీ మీద ఆర్థికభారం పడుతున్నదనే ఆలోచన మీకేమైనా వుందా? ఇంకా రాబోయే కాలంలో ఎన్ని డిపార్టుమెంట్లలలో కంప్యూటరైజేషన్ ఇంట్రడ్యూస్ చేస్తున్నారనే విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.
ఉ. 9.40

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం ఏదైతే 19 మంది ట్రైనింగ్ అయ్యారో వారిని అందరినీ కూడా ఉపయోగించుకుని ఈ కాంప్రెహెన్సివ్ ప్రాజెక్టులు ఎవరైతే చేస్తున్నారో వారిని అందరినీ కూడా

ఉపయోగించుకోమని హెచ్ఓడీస్ అందరికి ఆల్‌రెడీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. అందుచేత వారందరూ కూడా పూర్తిగా దీనిలో ఇన్వాల్వ్ అయి ఉంటారు. వారిని అందరినీ కూడా పూర్తిగా ఉపయోగించడం జరిగింది.

రెండవ ప్రశ్నకు సమాధానం – మిగతా డిపార్టుమెంటుల గురించి అడిగారు. మొత్తం అన్ని డిపార్టుమెంటులు కూడా మనం చూసినట్లయితే కంప్యూటరైజేషన్ మొదలు పెట్టడం జరిగింది. 17 డిపార్టుమెంటులలో కాంప్రెహెన్సివ్‌గా చేశారు. మిగతా డిపార్టుమెంటులలో కాంప్రెహెన్సివ్‌గా చేయలేకపోయారు. ఈ కరెంటు ఇయర్‌లో కాంప్రెహెన్సివ్ కంప్యూటరైజేషన్ కూడా పూర్తి చేయడం జరిగింది.

మూడవ ప్రశ్నకు సమాధానం – సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ వారికి ఇస్తున్నారు. దాని వల్ల గవర్నమెంటుకు బర్డెన్ పెరుగుతుంది అన్నారు. సాఫ్ట్‌వేర్ మనం కొంత ఎక్స్‌పర్టైజ్ కావాలి. అందుచేత సాఫ్ట్‌వేర్ ఎక్కడైతే బాగా జరుగుతున్నదో కొన్ని కొన్ని సిస్టమ్స్ గవర్నమెంట్‌లోఅడాప్ట్ చేస్తున్నాము. గవర్నమెంట్‌లో వీలు కాకపోతే బయట కూడా చేయించడం జరుగుతోంది. It is not a burden. It is a question of perfection.

శ్రీ డి. నాగేందర్:– మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రి గారు చెబుతూ 19 మెంబర్స్ యొక్క సర్వీసెస్‌ను దీనికి యుటిలైజ్ చేస్తున్నాము అన్నారు. వీరిలో కొంతమంది బయటకు పోవడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి రాలేదా? 19 మంది ఎవరైతే ట్రైనింగ్ అయి వచ్చారో వారు ఐడిల్‌గా ఉండడం వల్ల బయటకు పోవడం జరిగినట్లు సమాచారం ఉంది. అయితే గవర్నమెంట్ సుమారు ఒక్కో మెంబర్ పైన మూడు లక్షలు ఖర్చు పెట్టి మొత్తం కోటి రూపాయలు ఖర్చు చేసి వారిని ట్రైనప్ చేసిన తరువాత కూడా వారిని యుటిలైజ్ చేసుకోకుండా ఐడిల్‌గా పెడితే గవర్నమెంట్ మీద ఆర్థిక భారం పడుతున్నట్లు కాదా? అలాంటివి జరగకుండా వారి సర్వీసెస్ యుటిలైజ్ చేయండి.

శ్రీ పై. రామకృష్ణుడు:– వారికి అందిన సమాచారం మాకు అందిస్తే దాని మీద కావలసిన చర్యలు అన్నీ తీసుకోవడం జరుగుతుంది. వారికి ట్రైనింగ్ ఇచ్చింది గవర్నమెంట్‌లో యుటిలైజ్ చేసుకోవడానికే. బయటకు పోవడానికి కాదు. వారి దగ్గర ఉన్న సమాచారం మాకు పాసాన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్:– ఈ సమాచారం నిన్ననే నాకు ఫ్యాక్స్ ద్వారా వచ్చింది. దానిని మంత్రి గారికి పంపుతున్నాను. ఏమి యాక్షన్ తీసుకుంటారో తీసుకోమనండి. Kindly go through it.

మేడమ్ స్పీకర్:– ఆ సమాచారం మంత్రి గారికి పంపించండి.

( మంత్రి గారికి సమాచారం ఉన్న పేపర్లు అందచేయడమైనది)

## గిరిజన ప్రాంతాలలో పట్టుపురుగుల పెపంపకాన్ని అభివృద్ధిపర్చుట

క్వ నెం. 85 (1940)

సర్వశ్రీ రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూరు) , టి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) , మాతంగి నర్సయ్య (మైడారం) , బోడ జనార్థన్ (చిన్నూరు) , జి. నగేష్, (భోథ్) శ్రీమతి ఎస్. హైమవతి (శృంగవరపుకోట) , సర్వశ్రీ డి. శివరామ్ (కందుకూరు) , కె. హరీశ్వర్‌రెడ్డి ( పరిగి) ః గౌరవనీయులైన చిన్నతరహా, సాగునీరు, పట్టు పరిశ్రమ శాఖ మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ)రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలలో పట్టు పరిశ్రమను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉన్నదా?
(ఆ) అయితే, పట్టు పరిశ్రమ ద్వారా ఎంతమంది గిరిజనులు లబ్ది పొందారు?

**చిన్నతరహా సాగునీరు, పట్టు పరిశ్రమల శాఖామంత్రి ( శ్రీ కె.ఇ. ప్రభాకర్):-**
(అ)మరియు (ఆ) అవునండీ. వివరణను సభా సమక్షంలో వుంచడమయింది. (అనుబంధము - 1)

శ్రీ రమేష్ రాథోడ్:- మంత్రి గారు సమాధానంలో మూడు వేల మంది గిరిజనులు లబ్ధి పొందుతున్నారు అని చెప్పడం జరిగింది. పట్టుపురుగుల పెంపకం గురించి రైతులకు రుణ సౌకర్యం కల్పిస్తున్నారా? ఎంత సబ్సిడీ ఇవ్వడం జరిగింది? పట్టుపురుగుల పెంపకం గురించి గిరిజన రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగిందా? ఎన్ని రోజులు శిక్షణ ఇస్తున్నారు? గిరిజన రైతులు ఉత్పత్తి చేసిన కకూన్స్‌కు మార్కెటింగ్ సౌకర్యం ఏవిధంగా కల్పిస్తున్నారు? పట్టుపురుగుల పెంపకం వల్ల రాబడి తక్కువగా ఉన్నందున గిరిజన రైతులు సాగు విస్తీర్ణం పెంచడం లేదు. రైతుల అసంతృప్తి తొలగించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- ఎ.పి లో మల్బర్ తోటలతోబాటు తసర్ పట్టు ఉత్పత్తి కూడా చేస్తున్నాము. సుమారు మూడువేల దాకా గిరిజన కుటుంబాలు ఈ పట్టు పరిశ్రమ చేపట్టి లబ్ధి పొందుతున్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, విశాఖపట్నం జిల్లాలలో ఈ తసర్ పట్టుపురుగులు పెంచడం జరుగుతున్నది. అడవులలో ఉండే ఏరుమద్ది, నల్లమద్ది మొక్కలమీద పెంచడం జరుగుతున్నది. దాదాపు మూడు వేల మంది గిరిజన కుటుంబాల వారు లబ్ధి పొందడం జరిగింది. వీరందరికీ ట్రైనింగ్ ఇవ్వడం కూడా జరుగుతున్నది.

## ఉత్తమ పథకం క్రింద ఎస్.టి. విద్యార్థులకు సొమ్మును మంజూరు చేయుట

క్వ నెం. 86 (1470)

సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి, డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) , డా.కె. లక్ష్మణ్, ఎమ్.ఎస్. పార్థసారధి (కదిరి), జి.రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) ః
గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?
అ) బెస్ట్ ఎవైలబుల్ స్కీమ్ క్రింద ఒక్కొక్క ఎస్.సి విద్యార్థికి రు.20,000 లు చొప్పున సాంఘిక సంక్షేమ శాఖ మంజూరు చేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, అట్టి పథకం ఎస్.టి విద్యార్థులకు కూడా వర్తిస్తుందా?

**గిరిజన సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎమ్. మణికుమారి):-**

అ) అవునండి. పాఠశాలను బట్టి ఒక్కొక్క విద్యార్థికి రు.5,000 ల నుండి రు.20,000 ల వరకు బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ స్కీమ్ క్రింద 2445 స్కాలర్‌షిప్పులను సాంఘిక సంక్షేమ శాఖ మంజూరు చేస్తున్నది.
ఆ) సంవత్సరానికి ఒక్కొక్క ఎస్‌టి విద్యార్థికి రు.7,000 లు చొప్పున బి.ఏ.ఎస్ పథకం క్రింద 5,532 ఎస్‌టి విద్యార్థులకు స్కాలర్‌షిప్ మొత్తాన్ని ఇంకా పంచే విషయం పరిశీలనలో ఉన్నది.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- బెస్ట్ ఎవైలబుల్ స్కీమ్ క్రింద ఎస్‌సి లకు రు.5000 ల నుంచి రు.20,000 ల వరకు ఉంది. ఎస్‌టి లకు మాత్రం రు.7000 లు ఉంచారు. దీనిని పెంచడానికి మీరు ఏమైనా ప్రతిపాదనలు పెట్టారా? ఎస్‌సి ఎస్‌టి లు సేమ్ క్యాటగిరిలో వస్తారు. ఎస్‌టి లకు రు. 7000 ల నుంచి రు.20000 చేస్తారా?

కోరుకొండ సైనిక స్కూలులో ఎస్‌సి లకు ఈ స్కీము ఇంప్లిమెంట్ చేశారు. ఎస్‌టిలకు ఇంప్లిమెంట్ చేస్తారా? లేదా? ప్రతిభా పురస్కార్ ఏదైతే ఉన్నదో టెక్నికాలిటీస్ మీద వారికి శాంక్షన్ చేయడం లేదు. లేట్‌గా ఇచ్చారు అని 1600 అప్లికేషన్స్ పెండింగ్‌లో పెట్టారు. వాటిని ఎప్పటిలోగా శాంక్షన్ చేసి ఇస్తారు? ఈ సంవత్సరం 2445 స్కాలర్‌షిప్స్‌కు కాను ఎన్ని శాంక్షన్ చేశారు? 5532 ఎస్‌టి లకు ఇవ్వవలసిన దానిలో ఎన్ని శాంక్షన్ ఇచ్చారు?

శ్రీమతి ఎం. మణికుమారి:- గౌరవ సభ్యులు చెప్పిన దానికి రు.5000 ల నుంచి 20,000 వరకు సోషల్ వెల్ఫేర్ ఇవ్వడం జరిగింది. 2445 విద్యార్థులు మాత్రం ఉన్నారు. అదే విధంగా ఎస్‌టి లు 5532 మంది విద్యార్థులు ఉండడం వల్ల ఇది మాత్రం వారికి ఇవ్వడం జరిగింది. పెంచే ఆలోచన ఉంది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కోరుకొండ స్కూల్ గురించి సభ్యులు అడిగారు. దానిని కూడా పరిశీలించి తగు చర్య తీసుకుంటాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## దిండి ప్రాజెక్టు వద్ద వంతెన నిర్మాణం

ప్రశ్న నెం. 87 (1642-ఎ)

సర్వశ్రీ పి. రాములు (అచ్చంపేట) , జి. జయపాల్ యాదవ్ (కల్వకుర్తి) , బి. రాజయ్య (పర్కాల్) :గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) హైదరాబాదు - శ్రీశైలం రోడ్డు దిండి ప్రాజెక్టు వద్ద వాహనాల రాకపోకలకు అనువుగా లేదన్న విషయం నిజమేనా?
ఆ) అయితే, దిండి ప్రాజెక్టు సమీపాన ఒక వంతెనను నిర్మించడానికి ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

**రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ కె. విజయరామారావు):-**

అ) అవునండి. దిండి ప్రాజెక్టు సమీపాన గల రోడ్డు ఇరుకు గాను, కాజ్‌వే పల్లంగాను ఉన్నాయి. అందువల్ల, వరదల సమయంలో వాహనాల రాకపోకలకు అనువుగా లేదు.
ఆ) ఈ విషయాన్ని చిత్తశుద్ధితో పరిశీలించడమవుతున్నది.

శ్రీ పి. రాములు:- ఈ రోడ్డు హైదరాబాదు నుంచి శ్రీశైలం పుణ్య క్షేత్రానికి దాదాపు 200 కి.మీ ఉంది. ఈ మధ్యన ప్రభుత్వం రు.18 కోట్లు వ్యయం చేసి రోడ్డు వెడల్పు పనులు, బ్రిడ్జెస్ పూర్తి చేయడం జరిగింది. దిండి ప్రాజెక్టు దగ్గర వాటర్ తో నిండినప్పుడు ఓవర్ ఫ్లో అయ్యి రవాణా సౌకర్యాలకు ఇబ్బందిగా ఉంది. ప్రతి సంవత్సరం బ్రిడ్జి ఓవర్ ఫ్లో అయినప్పుడు కనీసం అందులో 5, 6 మంది చనిపోవడం జరుగుతున్నది. మంత్రి గారు ఈ యొక్క సమాధానంలో దాని ఆవశ్యకత, ప్రాధాన్యత అవసరం గమనించడం జరిగింది. కాజ్‌వే పల్లంలో ఉన్నందువల్ల వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు అనువుగా లేదు అని వారు చెప్పడం జరిగింది. ప్రతి రోజు వందల వెహికల్స్ ఆ రోడ్ పైన వెళ్లడం జరుగుతున్నది. దీనిని మంత్రి గారు రేపు వచ్చే ఆర్థిక

సంవత్సరంలో పనులు ప్రారంభించి ఆ రోడ్ పైన రవాణా సౌకర్యం కలుగజేయడానికి చర్యలు తీసుకోవాలని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.9.50

శ్రీ పి. రాములుః ఆ రోడ్డులో వెడుతుంటే ఒక ఎస్.టి.సిలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసే అధికారి జన్మభూమి కార్యక్రమంలో పని చేస్తూ చనిపోయారు. చాలా ప్రాధాన్యం గల రోడ్డు.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. కూర్చోండి.

## పురపాలక ప్రాంతాలలో వృత్తి పన్ను వసూలు

ప్రశ్న నెం . 88 (1297)

సర్వశ్రీ  ఆనం వివేకానంద రెడ్డిః గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) వాణిజ్య పన్నుల అధికారులు 1995-96 నుండి 2000-2001 వరకు గల ఆర్థిక సంవత్సరాలలో రాష్ట్రంలోని మునిసిపలు ప్రాంతాలలో వృత్తి పన్ను క్రింద ఎంత మొత్తాన్ని వసూలు చేశారు?

ఆ) వాణిజ్య పన్నుల అధికారులు 1995-96 నండ 2000-2001 వరకు గల ఆర్థిక సంవత్సరాలలో నెల్లూరు ప్రాంతంలో వృత్తి పన్ను క్రింద ఎంత మొత్తాన్ని వసూలు చేశారు?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి)**

అ) 1995-96 నుండి 2000-2001 వరకు గల సంవత్సరాలలో రాష్ట్రంలోని మునిసిపలు ప్రాంతాల నుండి వృత్తి పన్ను క్రింద వసూలైన మొత్తాలు క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | రు. కోట్లలో |
|---|---|
| 1995-96 | 42.45 |
| 1996-97 | 72.25 |
| 1997-98 | 75.53 |
| 1998-99 | 109.78 |
| 1999-2000 | 113.21 |
| 2000-2001 (31.1.2001 వరకు) | 99.58 |

ఆ) 1995-96 నుండి 2000-2001 వరకు గల సంవత్సరాలలో నెల్లూరు మున్సిపల్ ప్రాంతంలో వృత్తి పన్ను క్రింద వసూలైన మొత్తాలు క్రింది విధంగా వున్నాయి.

| సంవత్సరం | రూ. లక్షలలో |
|---|---|
| 1995-96 | 36.42 |
| 1996-97 | 84.27 |
| 1997-98 | 81.05 |
| 1998-99 | 105.79 |
| 1999-2000 | 98.40 |
| 2000-2001 (31.1.2001 వరకు) | 97.66 |

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మేడమ్, మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్ అన్నిటిలో కూడా ఆర్థిక సంక్షోభంలో ఈ రోజు ఇరుక్కుపోయినాయి. ఎలక్షన్స్ అయి దాదాపు 1 సంవత్సరం అయినప్పటికీ ఒక తట్ట మట్టి వేసే పరిస్థితి లేదు. మునిసిపాలిటీలలో సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. సెలెక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలలో అయితే కనీసం 4 నెలలుగా బకాయిలు ఉన్నాయి. స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలు అంటే ఫస్ట్, సెకెండ్, థర్డ్ గ్రేడ్ వాటిలో, నగర పాలకుయిన మునిసిపాలిటీలలో 6, 7 నెలలుగా జీతాలు బకాయి పడినాయి. ముఖ్యంగా విద్యుత్ బిల్లులు కట్టడానికి, పెరిగిన విద్యుత్ ధరల వల్ల చాలా విపరీతమైన ఇబ్బందులలో మునిసిపాలిటీలు అన్నీ కూడా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడం లేదు. స్థానిక స్వపరిపాలనా విధానం రావాలనుకునే పరిస్థితిలో, ప్రతి ఒక్క దానికీ ప్రభుత్వం మీద ఆధారపడే పరిస్థితి ఏర్పడుతున్నది. ఉదాహరణకు నెల్లూరు మునిసిపాలిటీని తీసుకుంటే, కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రొఫెషనల్ ట్యాక్స్ కలెక్ట్ చేసినది 1995-96లో రు. 36.42 లక్షలు కాగా కేవలం దాని నుండి మునిసిపాలిటీకి వచ్చింది రు. 12.75 లక్షలు మాత్రమే. వరుసగా 1996-97లో రు. 25.50 లక్షలు మాత్రమే చెందినది. 1997-98లో రు. 28.67 లక్షలు మాత్రమే చెందింది. 1998-99లో రు. 28.02 లక్షలు మాత్రమే జమ అయింది. 1999-2000లో రు. 30.50 లక్షలు మాత్రమే చేరింది. ఈ విధంగా నెల్లూరు జిల్లాకు 1.4.2000 వరకు ఇది కూడా జమ కాలేదు. టోటల్ అమౌంట్ 1995 నుంచి 2000 వరకు కలెక్ట్ చేసింది కమర్షియల్ ట్యాక్స్ ద్వారా ప్రొఫెషనల్ ట్యాక్స్ క్రింద చేరింది నెల్లూరులో రు. 503.59 లక్షలు మాత్రమే. జి.ఒ. ఎంఎస్. నెం.544 క్రింద అబ్జర్వ్ చేస్తే, రావలసిన మొత్తం రు. 465. 95 లక్షలు రావలసి ఉంది. ఇప్పటి వరకూ కేవలం రు. 125. 44 లక్షలు మాత్రమే వచ్చింది. మిగతా డ్యూ దాదాపు రు. 340.51 లక్షలు ఎప్పటి లోగా నెల్లూరు మునిసిపాలిటీకి అందుతాయి? జి.ఓ ప్రకారం 95 శాతం వరకూ కార్పొరేషన్స్‌కు, మునిసిపాలిటీలకు ఇవ్వాలని చెప్పి సంవత్సరం పైన అయింది. కానీ దానిని కమర్షియల్ ట్యాక్స్ శాఖ ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు. కారణాలు చెప్పాలి. మిగతా మునిసిపాలిటీలకు ఎప్పటి లోగా కలెక్ట్ చేస్తారు? మొత్తం బకాయిలు ఎంత?

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః అధ్యక్షా, ఎంత వసూలు చేశారు అని మాత్రమే ప్రశ్న వేశారు. దాని గురించి మాత్రమే వివరాలు ఇచ్చాను. ఇప్పుడు మొన్న ఏప్రిల్ 1వ తేదీ నుంచి 31.12.2000 వరకూ మాత్రమే కమర్షియల్ ట్యాక్స్ డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి గవర్నమెంట్ ప్రతిపాదించడం జరిగింది. దాని ప్రకారం రు. 77.7 లక్షలు వచ్చింది. దానిలో రు. 73.15 లక్షలు డిస్ట్రిబ్యూట్ చేశాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మొదటి నుంచీ ఎమౌంట్ మాకు రావడం లేదు. జి.వొ. ఎంఎస్. నెం544 ఇచ్చారు. 95 శాతం అన్ని మునిసిపాలిటీలకు ఇవ్వాలనేది నెల్లూరు మునిసిపాలిటీకే కాదు అన్ని మునిసిపాలిటీలకు రావాలి. అది ఇప్పటికీ రిలీజ్ కావడం లేదు.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః గౌరవ సభ్యులు కలెక్షన్ గురించి మాత్రమే అడిగారు. డిస్ట్రిబ్యూషన్ గురించి ఇప్పుడు అడుగుతున్నారు. మళ్లీ దాని గురించి ప్రశ్న వేస్తే వివరాలు ఇస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః జి.వొ ఆల్‌రెడీ ఇచ్చారు. ఒకటి కాదు, మూడు ఇచ్చారు. 95 శాతం మునిసిపాలిటీలకు ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారు పరిశీలించండి.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః 2000-2001 సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మాత్రమే డిస్ట్రిబ్యూట్ చెయ్యాలని ఉంది. అంతకు ముందు ఫైనాన్స్, ట్రెజరీల ద్వారా జరుగుతుండేది. ఇప్పుడు మేము ఇచ్చేది 95 శాతం డిస్ట్రిబ్యూట్ చెయ్యడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః లేదు. ఒక్క మునిసిపాలిటీకి కూడా ఇవ్వడం లేదు.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః ఇవ్వడం జరిగింది. ఇంకా వివరాలు కావాలంటే మరొక సారి అడిగితే ఇస్తాము.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః దాదాపు 1 సంవత్సరం నుంచీ జి.వొ ఇంప్లిమెంటేషన్‌కు వచ్చినా, ఒక్క క్వార్టర్ కూడా 95 శాతం ప్రకారం ఇచ్చిన దాఖలాలు లేవు.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః ప్రతి క్వార్టర్‌కు ఇస్తాము. జి.వొను ఆగస్టులో ఇచ్చారు. ఏప్రైల్ నుంచి ఇవ్వాలని ఉంది. లేటయింది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః 1999లో ఇచ్చారు.

శ్రీమతి జె. లక్ష్మీ పద్మావతిః జి. వొ మాకు 1.4.2000 నుంచి ఇవ్వాలని చెప్పి, ఆగస్టులో ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ నెం. 89(1642-ఎం) పోస్ట్‌పోన్డ్.

## ఇసుక క్వారీలలో ప్రొక్లెయినులను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 90 (2117)

సర్వశ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) , నోముల నర్సింహయ్యః గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ప్రభుత్వం ప్రొక్లెయిన్ల ప్రవేశానికి అనుమతించినందువల్ల కృష్ణా జిల్లాలో అనేక మంది ఇసుక క్వారీ వర్కర్లు ఉపాధికోల్పోయిన విషయం నిజమేనా?
ఆ) అయితే, ఈ పరిస్థితి కృష్ణా జిల్లా, తొట్లవల్లూరు మండలం, వల్లూరి పాలెం గ్రామంలో సామాజిక ఘర్షలకు దారి తీస్తుందా?
ఇ) రాష్ట్రమంతా గల ఇతర ఇసుక క్వారీలలో అట్టి ఉత్తర్వులను జారీ చేశారా?
ఈ ) అయితే, రాష్ట్రమంతటా ఇసుక లారీ వర్కర్ల జీవనోపాధిని సంరక్షించే నిమిత్తం ఏదేని చర్యను తీసుకునే విషయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలిస్తుందా?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి. శ్రీనివాస రెడ్డి)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
ఇ) లేదండీ

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు
ఉ. 10. 00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవమంత్రిగారు (ఎ) ప్రశ్నకు సమాధానం చెబుతూ '' లేదండీ'' అన్నారు. నేను క్వశ్చన్ చాలా స్పెసిఫిక్‌గా అడిగాను. ప్రభుత్వం ప్రొక్లెయిన్ల ప్రవేశానికి అనుమతించినందువల్ల కృష్ణా జిల్లాలోని అనేకమంది ఇసుక క్వారీ వర్కర్లు ఉపాధి కోల్పోయిన మాట నిజమేనా? అసలు ప్రొక్లయిన్స్ ఇచ్చినమాట నిజమా, కాదా అనేది చెప్పకుండా సమాధానం యివ్వడం అనేది '' విషం త్రాగిన వాడు బ్రతికాడా, చచ్చాడా అనేది చెప్పకుండా 'లేదండీ' అని చెప్పినట్లుగా వుంది. ఇది అన్యాయం . ఈ పరిస్థితి తొట్లవల్లూరు మండలంలోని వల్లూరిపాలెం గ్రామంలో వుంది. అక్కడ ఉద్రిక్త పరిస్థితి లేదని చెబుతున్నారు. సుమారు 25 వేలమంది లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు గత 25 సంవత్సరాలుగా ఈ క్వారీల ద్వారా జీవనం సాగిస్తున్నారు. కాంట్రాక్టర్లు మొత్తం కుమ్మక్కయి యంత్రాలను పెట్టడంవల్ల , కార్మికుల పొట్టలు కొట్టే పరిస్థితి వున్న మాట నిజమా, కాదా? లేదంటే ఎలా? ఆగస్టు 12వ తేదీ నాడు వల్లూరిపాలెం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడి 19 మంది కార్మికులు అరెస్ట్ కావడం జరిగింది. ఇంటర్‌నెట్, ఇ గవర్నెన్స్ మొదలైన వాటి ద్వారా మనం సమాచార రంగంలో ఎంతో ముందుకుపోతున్న ఈ తరుణంలో, విజన్ 2020 యుగంలో ప్రభుత్వానికి ఈ సమాచారం వుందా, లేదా అనేది తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. మంత్రిగారిని సరియగు జవాబు చెప్పమనండి. 17. 9 2000 తేదీనాడు వివరణ కోరుతూ ప్రభుత్వానికి లేఖ వ్రాశాను. 3. 11. 2000 తేదీనాడు ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లుగా చెప్పారు. ఇప్పుడు జవాబులో లేదు, కాదు, ఉత్పన్నం కాదు అని చెబితే ఎలా? పూర్తి వివరాలు యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రత్యేకంగా తొట్లవల్లూరు మండలంలోని వల్లూరిపల్లె గ్రామం గురించి ప్రశ్నించారు. ఇది ఆక్షన్ అయింది సెప్టెంబర్ 30 వ తేదీనాడు. వారు లీజుకు తీసుకున్న గడువు పూర్తయింది. తరువాత రినోటిఫికేషన్ యిచ్చారు. ఆక్షన్ వేస్తే ఎవరూ రాలేదు. అక్కడ ఆక్షన్ జరగలేదు కనుక శాండ్ క్వారీయింగ్ జరగడం లేదు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక క్వారీలలో పని చేస్తున్న లేబర్ ఉపాధి కోల్పోకుండా ఎవరయినా క్వారీ యజమానులు ఇసుక తీసుకున్న తరువాత ప్రొక్లయినర్స్ వాడకూడదని, ఈ సంవత్సరం జనవరి ఒకటవ తేదీనాడు జీవోయంయస్ నం . 1 లోని క్లాజ్ 86 క్రింద అందరికీ ఆదేశాలు యివ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో యిసుక క్వారీయింగ్ చేసినప్పుడు యంత్రాలు ఉపయోగించకుండా లేబర్‌కు ఉపాధి కల్పించాలని ఆదేశాలు యివ్వడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్య: మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు ప్రొక్లయిన్స్ వాడడానికి అనుమతించం అని అంటున్నారు. మాన్యువల్ లేబర్‌కే యిస్తామని వారు అంటున్నారు. నిన్నగాక మొన్న నూతన్‌గల్ గ్రామంలో , అంతే కాకుండా వరంగల్ బార్డర్‌లో గల మామిళ్ల మనువు దగ్గర ప్రొక్లయినర్స్ వాడి యిసుక లోడ్ చేస్తూ తమ పొట్ట కొడుతున్నట్లుగా అక్కడి లేబర్ చెబుతున్నారు. అక్కడ ఉద్రిక్తత వున్నట్లుగా పేపర్లలో కూడా వచ్చింది. కూలీల పొట్టలు కొడుతున్నారు. నోటితో పొగడుతూ నొసటితో వెక్కిరించినట్లుగా ఈ విధానం వుంది. కార్మికుల బ్రతుకులు ఏమి కావాలి? కార్మికులు పేదరికంతో అల్లాడుతున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పిన సంఘటనలకు సంబంధించి చర్యలు తీసుకుంటారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: ఉత్తర్వులు జారీ అయిన తరువాత జరిగినట్లుగా వారు స్పెసిఫిక్ యిన్సిడెంట్ చెబుతున్నారు. వివరాలు యిస్తే తగు చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వుంది.

మేడమ్ స్పీకర్: సమాచారం పంపించండి.

శ్రీ నోముల నర్సింహయ్య: దరిద్రాన్ని నిర్మూలించే బదులు దరిద్రుడిని నిర్మూలించే కార్యక్రమానికి వచ్చారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే 25 వేలమంది కార్మికులు వున్నారు. ఇసుక క్వారీయింగ్‌కు సంబంధించి కొందరు దళారులు కార్మికుల పొట్టలు కొడుతున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం) సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

MADAM SPEAKER: The Question-Hour is over. Now, let us start discussion.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: వేరే కార్యక్రమానికి పోయే ముందు జీరో అవర్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER: The matters under Rules 304 and 74 are postponed. No Zero-Hour also. I have already taken a decision.

(Interruptions)

I will not allow anybody.

## లఘు చర్చ

## రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ కలెక్షన్ ఏజంటుగా గ్లోబల్ ట్రస్టు బ్యాంకు మరియు యు.టి.ఐ. బ్యాంకులను నియమించుట గురించి

Dr.Y.S. RAJASEKHARA REDDY: Madam Speaker, thanks a lot for giving me an opportunity. మేడం స్పీకర్, వాయిదా తీర్మానం మీద చర్చకు అనుమతించినందుకు మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. దీనియొక్క ప్రాధాన్యతను గుర్తించి , క్వశ్చన్ అవర్ అయిన వెంటనే జీరో అవర్ కూడా సస్పెండ్ చేసి, ఈ చర్చ తీసుకుంటున్నందువల్ల దీని ప్రాధాన్యత ఏమిటనేది నూటికి నూరు పాళ్లు అర్థం అవుతోంది.

బేసిక్‌గా , గడచిన 53 సంవత్సరాల్లో, ఆంధ్ర రాష్ట్ర అవతరణ నుండి లెక్క వేసుకుంటే, అప్పటి నుండి యిప్పటివరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి మొత్తం రెవిన్యూ కలెక్షన్‌కు సెంటర్‌గా వుంది. ఈ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ రిజర్వ్ బ్యాంక్‌కు అనుబంధ బ్యాంక్. ఇది పూర్తిగా ప్రభుత్వ బ్యాంక్. ఈ విధంగా మొట్టమొదటి నుండి కూడా మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాలసీ ఇదే విధంగా వుంది. ప్రతి చోట గవర్నమెంట్ డిపాజిట్స్ కానీయండి, గవర్నమెంట్ ట్రాన్సాక్షన్స్ కానీయండి పూర్తిగా నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారానే చేయాలి. మరీ ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుకు ప్రత్యేకంగా అథారిటీ యివ్వడం జరిగింది, To receive all the Government collections by way of Sales Tax, Excise and Revenue. అన్ని విధాలుగా గవర్నమెంట్ కలెక్షన్స్‌కు సంబంధించి ఈ బ్యాంక్‌కు అథారిటీ యివ్వడం జరిగింది. జాతీయం చేయబడిన బ్యాంకులు తమ సాంఘిక బాధ్యతగా వీకర్ సెక్షన్స్ లోనింగ్‌కు ప్రత్యేకంగా ఒక శాతాన్ని విభాగించి ఈ శాతం తప్పకుండా గ్రామాలలోని పేదలకు, ఆర్థికంగా , సాంఘికంగా, వెనుకబడివున్న తరగతుల వారికి , హరిజనులకు, గిరిజనులకు , వెనుకబడినకులాలవారికి, తరగతుల వారికి, మైనారిటీస్‌కు అందే విధంగా చేసే బాధ్యత ఈ బ్యాంక్స్‌కు వుంది.

ఉ. 10.10

అధ్యక్షా, ఈ విధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుకు మటుకు ఇటువంటి అవకాశం రాష్ట్రప్రభుత్వం కల్పించింది. ఈ విధంగా గవర్నమెంటు నుంచి వచ్చే రెవెన్యూ కలెక్షన్సు వల్ల వచ్చే కమిషన్సు ఆ బ్యాంకుకు ఆదాయంగా ఉంది. అన్నిటికంటే, జులై 2000వ సంవత్సరంలో 'గ్లోబల్ ట్రస్టు బ్యాంకు' అనే ఒక ప్రైవేటు బ్యాంకుకు కూడా ఈ విధమైన రెవెన్యూ కలెక్షన్సు రిసీవ్ చేసుకోడానికి అధారిటీ ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ఒకవేళ కేవలం ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదుకు మటుక్కే ఎందుకివ్వాలి, ఇంకా ఒకటో రెండో బ్యాంకులకు కూడా ఇచ్చి వుంటే బాగుంటుందనే ఆలోచన పోయిన సంవత్సరం వచ్చి వుంటే, తప్పనిసరిగా ఏ విధంగా చేయాలంటే, రాష్ట్రంలో ఎక్కువ బ్రాంచీలున్న మరొక జాతీయం చేయబడిన బ్యాంకు ఏదైనా ఉందా అని ఆలోచిస్తే వెంటనే వారి ఆలోచన ఆంధ్రా బ్యాంకు మీద పడి ఉండేది. దాదాపు 23 సంవత్సరాల క్రితం జాతీయం చేయబడిన బ్యాంకు అది. ఈ ఒక్క రాష్ట్రంలోనే దానికి 1200 నుంచి 1300 బ్రాంచీలున్నాయి. అటువంటి బ్యాంకుగా స్టేట్‌బ్యాంకుతో బాటు మరొక బ్యాంకుగా ఆంధ్రాబ్యాంకుకు ఇచ్చి ఉంటే ఈ సమస్య ఉత్పన్నం అయిఉండేది కాదు. స్టేట్‌బ్యాంకుతోబాటు ఆంధ్రాబ్యాంకు గ్రామీణ ఆర్థికవ్యవస్థలో భాగం పంచుకుంటూ చాలా చోట్ల గ్రామీణ బ్యాంకులను ఎస్టాబ్లిష్ చేసి, రూరల్ లెండింగ్ విషయంలో ప్రత్యేకమైన కార్యక్రమాన్ని నిర్వర్తిస్తోంది. స్టేట్‌బ్యాంకు తర్వాత రాష్ట్రానికి సంబంధించి జాతీయ బ్యాంకుగా కన్సిడర్ చేయాల్సి వస్తే ఆంధ్రాబ్యాంకునే చేసి ఉండాల్సింది. ఆ విధంగా చేయలేదు. Our hi-tec Government headed by the Chief Executive Officer Chief Minister, has chosen to select a private bank by name Global Trust Bank. అధ్యక్షా, గ్లోబల్ ట్రస్టు బ్యాంకుకు మన ముఖ్యమంత్రి గారికి మరికొన్ని దగ్గర సంబంధాలున్నాయి. ఈ గ్లోబల్ ట్రస్టు బ్యాంకు, according to an internal memo of Reserve Bank of India issued in October, 2000, has vouched nearly Rs.35 crores, Rs.42 crores and Rs.74 crores on three occasions for periods of less than a week against overdraft payments of Andhra Pradesh Government. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ఎప్పుడెప్పుడైతే క్యాష్ స్టాల్డ్ అయిందో, వారి సాల్వెన్సీ మరీ ఇబ్బందికరమైన పరిస్థితులలోకి వచ్చిందో, అప్పుడు ఈ గ్లోబల్ ట్రస్టు బ్యాంకు అవసరమైన మేరకు రిజర్వు బ్యాంకుకు పూచీపడింది. వీరికి సంబంధించి 'ఓ.డీ 'లు గవర్నమెంటు ఆలస్యం చేస్తే మేము కడతామని చెప్పారు. మొత్తం మీద ఈ విధమైన సంబంధాల వల్ల గ్లోబల్ ట్రస్టు బ్యాంకు అధినేత రమేష్ గెల్లీ గారు మన ముఖ్యమంత్రి నాయుడు గారు మధ్య చాలా దగ్గర సన్నిహితత్వం నెలకొని ఉన్నందువల్ల ఈయన గారికి సంబంధించి ఒక ఇన్సూరెన్సు బిజినెస్‌కి కూడా హైటెక్ సిటీ వద్ద కావలసిన ల్యాండు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. మరొక ఐదెకరాల భూమి గెల్లీ గారికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ యూనిట్ యిచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

(అంతరాయం)

గౌరవ సభ్యులు అవన్నీ ఊహాగానాలు........

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః-ఊహాగానాలు కావచ్చు, నిజం తేల్చడమే ఈ హౌసు యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇవన్నీ ఎక్కడ నుంచి ఎలా బయటకు వచ్చాయంటే, నిన్నటి స్టేట్స్‌మన్ రిపోర్టు. ఆ స్టేట్స్‌మన్ రిపోర్టు కి మరో ఆధారంగా 'టెహెల్కా డాట్ కామ్' వెబ్‌సైట్. ఈ వెబ్‌సైట్ ఆషామాషీగా పుట్టుకువచ్చిన వెబ్‌సైట్ కాదు. ఇది టెహెల్కా డాట్ కామ్.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం )

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) :- అధ్యక్షా, అపోజిషన్ పార్టీ ఇచ్చిన నోటీసులో స్టేట్స్‌మన్ పేపరు గురించి గాని, టెహెల్కా డాట్ కామ్ గురించి గాని మెన్షన్ చేయలేదు. వాళ్లు వయలేట్ అవుతున్నారు. నోటీసు ఇస్తే ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయినప్పటికీ అపోజిషన్ లీడర్‌గా వుండి శాసనసభ టైము వేస్టు చేస్తున్నారు. ఉదయం నుంచి టైము వేస్టు చేస్తున్నారు. కృశ్చనవరు వన్ అవర్ వేస్టు చేశారు.

( అంతరాయం)

ప్రభుత్వానికి పారదర్శకత ఉంది. ముఖ్యమంత్రి గారు దేనికైనా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పుడొక దానికి నోటీసు ఇచ్చి, దానికి పరిమితం కమ్మనండి. కాకపోతే అన్ని విషయాలూ అపోజిషన్ వారు మాట్లాడితే, వాళ్ల బ్యాక్‌గ్రౌండు, కాంగ్రెసు వారు చేసిన అరాచకాలు చెప్పడానికి మమ్మల్ని ఎలవ్ చేయండి.

DR. Y.S.RAJASEKHARA REDDY: Please enlighten the Hon'ble Member what exactly is our adjournment motion.

ఛైర్మన్ :- దీనిలో మీరు నోటీసు ఇచ్చారా? దీనిలో ముఖ్యమంత్రి గారి మీద, రమేష్ గెల్లీ మీద ఫలానా ఛార్జీలు లెవెల్ చేస్తామని మీరు ఇవ్వడం , దానిని యాక్సెప్ట్ చేయడం జరిగిందా? ఎలిగేషన్సు చేస్తున్నామని మీ నోటీసుందా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఓ .కే. నోటీసు ఇచ్చాం.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Speaker Sir, to my understanding a notice was given in the morning. Then according to the mood of the House, this discussion was brought about. The mood of the House was based on the notice, I think. This is the thing. Now generally, the scope of the discussion is a grey area as far as the mood of the House is concerned. We generally have been confining to our rules and to our practices and etiquette. We have to keep that in mind.

Sir, a few days back in a zero hour mention, a newspaper report was quoted here and an allegation was raised. Subsequently, even the newspaper concerned said that what they published was wrong. But whatever was said went up to the people because of the television. So, it is our duty as members to verify the authenticity of document before we talk of it here. Otherwise, we will be failing in our duty. Even the members have raised issues based on newspaper reports or other documents and do not verify the authenticity of what they are talking here. That itself is against the

Parliamentary norms. So, the scope of discussion again has to be followed very carefully. This is my submission, Sir.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, Mr.Raju spoke about the scope of the discussion. నేను ఆయనకు మనవి చేయదలచుకున్నాను. ఈ ఉదయం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మీరు ఏమైనా మాట్లాడండి, దానికి నేను జవాబు చెబుతానన్నారు.

( అంతరాయం)

వినండి, అట్లా మాట్లాడితే ఎట్లా? ప్రతిపక్ష పార్టీకి సంబంధించినవారముగా మా పద్ధతి మార్చుకోము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఉదయం ఈ యొక్క డిస్‌కషను వచ్చినపుడు మీరున్నారు. అడ్జర్నుమెంటు మోషను తెచ్చినపుడు మీరు మరో ఏ రూపేణా వచ్చినా అడ్మిట్ చేస్తాననన్నపుడు సమాధానం చెబుతూ చెప్పానే తప్ప ఏదైనా మాట్లాడితే, ఎంత సేపైనా మాట్లాడితే, ప్రతిదానికీ సమాధానం చెబుతాననే యాటిట్యూడ్ చూసినపుడు చాలా బాధాకరం. హౌసులో జరిగేది రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారు. మీరు నోటీసు ఇచ్చారు. నోటీసుకు కన్‌ఫైన్ కాకుండా మొత్తం అన్ని విషయాలూ ఇక్కడే మాట్లాడతాము అంటే ఎట్లా? నోటీసుకు కన్‌ఫైన్ అయితే సంతోషం.

ఉ . 10 . 20

కాదంటే, మొత్తం మాట్లాడుతామంటే, మీరు ఉన్నారు . నేను అప్పుడు చెప్పాను, ఇప్పుడు కూడా స్పష్టంగా చెబుతున్నాను . గవర్నమెంట్ స్టీల్ చేయడంలేదు . దాపరికం లేదు . ఈ విషయంలో స్పష్టమైన సమాధానం చెబుతానని స్పష్టంగా చెప్పాను తప్ప మరేమీ కాదని నేను మీద్వారా ఈ సభకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఇచ్చిన నోటీసు ఆరిజిన్ టెహలా డాట్ కాం కు సంబంధించిన వెబ్‌సైట్ . I would like to tell something about "tehelca.com". దీని గురించి చెప్పాలంటే ఇది ఫార్మర్ మేనేజింగ్ డైరెక్టర్ ఔట్‌లుక్‌కు సంబంధించి తరుణ్ తేజ్‌పాల్, world's greatest living writer..

SRI K.VIDYADHARA RAO: Madam, I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI K.VIDYADHARA RAO: My point of order is clear. Adjournment notice given is very clear. There is no mention to discuss about dotcom , who is the author of dotcom, what is the basis and authenticity of dotcom to be discussed here. There is nothing mentioned about that. It is a clear case where they have said that the Government has withdrawn the authority from State Bank of Hyderabad and given the authority for collection of deposits to GTB-UTB. That is the discussion to be made. Let them confine to anything pertaining to it. The Government is prepared to answer. Now they talk of a subject which is not mentioned in the notice. They want to raise whatever they want to raise. Is the House open to anything they want to raise? We have decorum and we are governed by certain rules. The Leader of the Opposition is an experienced Parliamentarian. He very well knows the rules. He cannot go outside the scope of the discussion of the notice given.

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, I would like to add one more point to what my colleagues have said on the Floor of the House. ఏదన్నా పేపర్లో వచ్చినదానిని, లేకపోతే పబ్లికేషన్ ఏదన్నా వుంటే దానిని రిఫర్ చేసుకోడానికి సభ్యులకు అవకాశం ఉంది . పార్లమెంటరీ ప్రజాస్వామ్య సంప్రదాయం ప్రకారంగా దానికంటే ముందు మనం శాటిస్ఫై కావాలి . ఏదయితే పేపర్లో వచ్చిందో అది నూటికి నూరు శాతం కరక్టు అవునా కాదా అని చూచి, అది నా కున్న సమాచారం అని చెప్పాలి తప్ప ఏదో సమాచారం తెచ్చి హౌస్‌లో చెప్పడానికి అవకాశం లేదు . పేపర్లో వచ్చింది, డాట్‌కాంలో వచ్చింది అని చెప్పడానికి సభ్యులకు they have no system. Firstly, the Hon'ble Member has to confirm that it is his own information and secondly he has to satisfy himself with his own information. Then only he can raise the issue on the Floor of the House. He cannot say that he has got the hearsay information and that he is raising it. ఇది ఎక్కడా సంప్రదాయం కాదు . I am asking Sri Rajasekhara Reddy whether he satisfied himself and whether he was convinced with the statements published in various newspapers.

డా . ఎం . వి . మైసూరా రెడ్డి ః మేడమ్ స్పీకర్, మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను మీరు డిసెలౌ చేశారు . దాని గురించి వారు డిస్కషన్‌కు వచ్చి మళ్లీ మెన్షన్ చేస్తున్నారు . ఇందులో ఏమి ఇచ్చాము అంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కు ఉన్న ఎటిఎం సర్వీసును తీసి గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకుకు ఇచ్చారు . దానికి ఎందుకు ఇచ్చారు అంటే, ఆర్‌బి ఐ ఇంటర్నల్ మెమో ప్రకారం ఒకేవారంలో మూడుమార్లు రీపర్చేజింగ్ బాండ్లు తీసుకున్నారని మెమో ఇచ్చారు . డిస్కస్ చేయడానికి ఇంతకంటే మీకు ఏమి రుజువులు చూపించాలి ? ఇది టెహలా డాట్‌కాం లో వచ్చిందని సోర్స్ చెప్పాము . It is the R.B.I. memo. It is the basic fact. ఆర్‌బి ఐ ఇంటర్నల్ మెమో ప్రభుత్వం కాదంటే ఇంతకంటే ఏమి చెప్పాలి ? ఆ మెమోలో గవర్నమెంటాఫ్ ఆంధ్రప్రదేశ్ ఒకేవారంలో ఓవర్ డ్రాఫ్ట్ పర్పస్ రు 40 కోట్లు, రు 30 కోట్లు, 70 కోట్లు రీ పర్చేజింగ్ బాండ్లు వాడినట్లు చెప్పింది . దానిని టెహలా డాట్‌కాంలో ప్రచురించారు అని చెప్పడం తప్పా ? Is that not a source?

SRI K.VIDYADHARA RAO: Madam, we are not questioning the authenticity of the R.B.I. information because R.B.I. is a Government of India concern. He has every right to quote it. But quoting a private dotcom is not proper because anybody can start a dotcom, come out and give out information. Unless and until the member who is making an allegation is convinced with the information, he cannot refer to some X, Y or Z and try to justify his stand by quoting some dotcom as an hearsay evidence. That is what the Minister for Legislative Affairs says and that is what my objection also. What is the notice given? The State Bank of Hyderabad which has been functioning as a revenue collection agent for the State Government since its inception is suddenly withdrawn favouring Global Trust Bank- UTI Bank and favouring some Ramesh Gelli. First of all the Hon'ble Member should have satisfied himself witgh the information. As Leader of the Opposition he has every right for information. He should have enquired through the Government or the Chief Secretary about the authenticity and then make the allegations.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, even according Practice and Procedure of Parliament, at page 278, with regard to the presenting false, forged or fabricated documents to the House or its Committees, it is a breach of privilege and contempt of the House to present false, forged and fabricated documents to either House or to a Committee thereof with a view to deceive them. The necessity of preventing the production before the House of falise or fabricated documents was emphasized by Speaker, Mavalankar. In fact Mavalankar said that such an examination is necessary to preent the production before the House, of any documents which are not general or are fabricated and to see that no member misleads intentionally or unintentionally.

Madam, the Constitution of India has given us freedom of speech. So we are free to quote anything. But a responsible member is supposed to satisfy himself or herself with the information that he is giving to the House as authentiic, not hearsay. I brought to the notice of the Panel Speaker here

that a few days back in this House a zero hour mention was brought up by Sri Govardhan Reddy. The same newspaper on which he relied said next day that they published false information. But damage was done. Individually the Hon'ble Chief Minister was castigatged in front of the people. Madam Speaker, we are responsible legislators, not irresponsible legislators. So, we take the responsibility of the information that we give here. Hon'ble Leader of the Opposition is not taking the responsibility. He is talking about a dotcom. He is talking about some other source. He should first satisfiy himself and say. Then his responsibility will come. That is what we expect of the Hon'ble Leader of the Opposition to behave.

MADAM SPEAKER: Are you satisfied with your information?

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మొత్తం మీద ఈ రోజు హౌస్‌లో క్యాబినెట్‌కు సంబంధించిన కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీ మొట్టమొదటిసారిగా కనిపిస్తున్నది . We do not consist of a hero and all zeros. We are all one. We stand by one అనే డిఫెన్సివ్ మెకానిజంలో పడింది ఈ రాష్ట్రప్రభుత్వం . నాకేమీ అభ్యంతరం లేదు . I congratulate the Cabinet on that. You are all equal heros or you are all equal zeros.

SRI KADIAM SRIHARI: Madam, one submission.

MADAM SPEAKER: What is your submission?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, అపోజిషన్ లీడర్ వై ఎస్ ఆర్ గారు చెప్పినట్లు we are all one. There is no doubt in it. But in Congress Party, he is alone. That is the unfortunate situation.
ఉ.10.30

That is the unfortunate situation for the C.L.P. Leader.

DR.Y.S.RAJASEKHARA REDDY: Welcome Srihari and thanks a lot for the compliment. ఒకవేళ నేను ఒకడిని అవునో కాదో, నాకు సంబంధించిన 90 మంది కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మెంబర్స్ నాతోపాటు వున్నారో లేదో మీరు గమనించుకోండని మనవి చేస్తున్నాను, నేను చెప్పవలసిన పని లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులందరూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు.)

(తిరిగి అంతరాయం)

Whether we are one or not అనేది, మీ సర్టిఫికెట్ అవసరం లేదు.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తిరిగి అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడుతున్నాపుడు మాటిమాటికీ ఇంటరప్షన్ మీద్వారా జరగకూడదు, దయచేసి గమనించండి. అశోక్ గజపతిరాజుగారు మాట్లాడుతూ, మొన్న గోవర్ధన్ రెడ్డిగారు జీరో అవర్‌లో ఒక అంశాన్ని రెయిజ్ చేస్తూ, ఒక పర్టిక్యులర్

ఫొటోగ్రాఫ్‌ను చూపించారు, ఆ పర్టిక్యులర్ ఫొటోగ్రాఫ్ తప్పని మరుసటి రోజు పేపర్‌లో వచ్చింది'అని చెప్పారు. ఆ పర్టిక్యులర్ ఫొటోగ్రాఫ్ మొత్తం లొకాలిటీకి సంబంధించిన ఫొటోగ్రాఫ్, పొరపాటుగా, ఆ పేపర్లో, ఒక బిల్డింగ్ కాక, ప్రక్క బిల్డింగ్‌ను చూపించడం జరిగిందని చెప్పారు తప్ప మరొకటి కాదు.

ఏది ఏమైనా, దయచేసి ఒక విషయం గుర్తుంచుకోండి. మేము వార్తా పత్రికలనో, లేకపోతే, 'డాట్ కామ్'నో ఉటంకిస్తూ మాట్లాడితే, అది తప్పు చేసినట్లుగా మాట్లాడుతున్నారు మీరు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడెక్కడి పత్రికలనో, మ్యాగజైన్లనో తీసుకొచ్చి చూపించినా అది తప్పు కాలేదు. అప్పుడు మీ క్యాబినెట్‌కు సంబంధించిన ఏ ఒక్కరికీ కూడా ఈ రూల్ గుర్తుకు రాలేదు. దయచేసి గమనించండని కోరుతున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ రోజు ఉదయం ......

( కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులు: ఏరూల్ కిందో చెప్పాలి.......

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : రూల్ 38 నుంచి 68 దాకా ఇందులో వస్తుంది. మీరు క్వశ్చన్ అవర్‌ను ......

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : చౌదరి గారూ, ఏ రూల్ క్రిందో చెప్పండి.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను వారు రెయిజ్ చేసినపుడు, మీరు స్పెసిఫిక్ డిస్కషన్‌కు క్వశ్చన్ అవర్ తరువాత అలౌ చేసారు.

(అంతరాయం)

ప్రతిపక్ష సభ్యులు: ఏ రూల్ క్రింద మాట్లాడుతున్నారు

(అంతరాయం)

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, వినమనండి ముందు .

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ హౌజ్‌కు ఒక హుందాతనం వుంది. వారు మార్నింగ్ రెయిజ్ చేసిన విషయాలపై వివరణనిచ్చేందుకు గవర్నమెంట్ సిద్ధంగా వున్నదని మేము చెప్పాము. వారు డాట్ కామ్ గురించి మాట్లాడుతున్నారు. చాలా మందికి దాని గురించి తెలియకపోవచ్చు, నేను కొంచం చెప్పానుకుంటున్నాను. ప్రపంచం మొత్తం మీద ఎవరైనా సరే, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీతో అనుభవం వున్న వారెవరైనా సరే, డాట్ కామ్ ఓపెన్ చేసుకోవచ్చు, అందులో ఎవరు, ఏమైనా వ్రాసుకోవచ్చు, ఎక్కడ నుంచైనా ఓపెన్ చేసుకోవచ్చు. కొన్ని డాట్ కామ్‌లలో 'సెక్స్, వల్గారిటీ, క్రైమ్'ల గురించి వుంది. పి.డబ్ల్యు.జి. వారు కూడా డాట్ కామ్ పెట్టుకున్నారు. ప్రొహిబిటెడ్ ఐ.ఎస్.ఐ. వారికి డాట్ కామ్ వుంది. దానికి అడ్రస్ అవసరం లేదు, ఎవరైనా, ఎక్కడైనా పెట్టుకోవచ్చు.

అటువంటి విధంగా వున్నపుడు డాట్ కామ్‌ను లింకప్ చేసి ఆరోపణలను చేస్తున్నారు. ఇందుకు నాకు అబ్జెక్షన్ లేదు. ఇది కొత్త కాదు, ఇదే విధంగా ఇదే హౌజ్‌లో ఇంతకు ముందు కూడా మాట్లాడారు. అందుకు నేను బాధ పడడం లేదు. ఏదో ఒక డాట్‌కామ్‌ను తీసుకొచ్చి, అందులో వ్రాసారు కాబట్టి నేను మాట్లాడుతున్నాను అంటే కూడా నాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు కూడా అదే మాట్లాడితే నాకు అభ్యంతరం లేదు. కాని మనమందరం హుందాగా వుండాలి. ప్రజలందరూ చూస్తున్నారు. అపోజిషన్ పార్టీ వారు ఏ విధంగా ప్రవర్తించారో అది గమనించి మొన్న జరిగిన బై ఎలక్షన్స్‌లో ప్రజలు చాలా క్లియర్‌గా తీర్పునిచ్చారు. దానికి మనం ఏమీ బాధ పడనక్కరలేదు. రాజశేఖర రెడ్డిగారు సొంత జిల్లాలోనే ఓడిపోయి ఏ విధంగా అయినా సరే మన మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. దానికి కూడా మాకు అభ్యంతరం లేదు, ఆ బురద మనకు అంటుకునే ప్రసక్తే లేదు. వారిని చెప్పనివ్వండి, నేను ఏ విధంగా సమాధానం చెప్పాలో ఆ విధంగా చెబుతాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, డాట్‌కామ్ గురించి ముఖ్యమంత్రిగారికి తెలిసినంతగా మిగిలిన సభ్యులకు తెలియకపోయినా, ఎంతో కొంత దాదాపు అందరికీ తెలుసు. There are lot of websites. I agree hundred per cent with the Chief Minister. అదే విధంగా వే సైడ్, వెబ్‌సైట్ వున్నట్లుగానే, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌కు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా వెబ్‌సైట్స్ వున్నాయి. ఎ.పి.గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసిన విషయాలు సత్యదూరాలని ఒప్పుకుంటారా, లేకపోతే దానికి ఎంతో కొంత క్రెడిబిలిటీ వుందనే విషయాన్ని ఒప్పుకుంటారా? దయచేసి చెప్పమనండి. ఈ పర్టిక్యులర్ డాట్ కామ్‌ను బేస్ చేసిన స్టేట్స్‌మెన్ బ్యానర్ హెడ్‌లైన్ రిపోర్ట్‌ను చెప్పేటప్పుడు, అసలు ఈ డాట్ కామ్ ఏమిటో కొంత బ్యాక్‌గ్రౌండ్ చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది. This dotcom is headed by one Mr.Taruntej Pal, former Managing Director of "Outlook". The person behind this dotcom is one Mr.V.S.Naipal who is the world's greatest living writer as on today. Mr.Kushwant Singh is the other person behind this dotcom and Mr.Amitab Bachan is also present behind this dotcom. ఈ డాట్ కామ్ ద్వారానే మనోజ్ ప్రభాకర్ కేసులు బయటకు వచ్చాయి. క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు సంబంధించిన మొత్తం విషయాలను సి.బి.ఐ. పూర్తిగా ఇన్‌వెస్టిగేట్ చేసి, they have confirmed the cricket match fixing. అటువంటి డాట్ కామ్ ఇది. క్రెడిబిలిటీ వున్న డాట్ కామ్ ఇది. ముఖ్యమంత్రిగారితో సహా, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసన సభ్యులందరూ, మంత్రులందరూ – ఏ ఒక్కరూ కూడా ఈ డాట్ కామ్ గురించి సంసయించవలసిన అవసరం లేదు. As far as I am concerned, I am taking the responsibility of genuineness of this dotcom. There is no doubt about it and no one can have any doubt about it. అధ్యక్షా, ఈ రోజున డిస్కషన్ ఈ డాట్‌కామ్‌లో వెలువరించిన సబ్జక్ట్ పైన వుంటుంది. అన్నిటి కంటె ముందుగా, this will ultimately derive at the Chief Minister of Andhra Pradesh, Mr. Chandrababu Naidu is perhaps the richest politician in the country.
ఉ.10.40

An independent industry source has estimated his brand value at nearly U.S. $ 5.00 billion. ఆ వాల్యూ ఎంతయినా మాకు అభ్యంతరం లేదు. and its net value is around Rs.2000 crores. ఆయన దేశాన్ని దోచుకు సంపాదించిన ఈ రు.2,000 కోట్లు మటుకే పెండింగ్ ప్రాజెక్టులపైన పెడితే పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి అవుతాయి. ఇందులో ఏ మాత్రమూ అనుమానం లేదు.

( "Shame.. Shame" from Congress Party Members)

(Interruption from treasury benches)

MADAM SPEAKER: It is not correct.

SRI K.VIDYADHARA RAO: The notice is very clear.

SRI J.C.DIWAKAR REDDY (Tadipatri) : The notice is connected to the Chief Minister only.

SRI K.VIDYADHARA RAO: I am not yielding. The notice is very clear. The Leader of Opposition has skipped off from the subject mentioned in the notice and making allegations against the Chief Minister stating that he has amassed wealth. The same C.L.P. Leader had gone to High Court by making frivolous allegations. His own colleages know about it. After finding it to be frivolous and he will be questioned, he has withdrawn the allegations. Why did he withdraw the allegations? He had been alleged by all fronts, more especially from his own colleagues. Again, on the Floor of the House, he is making baseless allegations against the Leader of the House by quoting some paper. He has again tried and made attempt to go to the Supreme Court but they did not allow it. Then he made attempts in the Delhi High Court, they did not allow him. He has come back to the High Court of Andhra Pradesh. Let the High Court come out with a judgement then he can prove.

(Interruptions)

Knowing that he has made baseless allegations, now he has again come down by quoting some dotcom and then a paper quotation. If that is his character, the whole people are here to judge him. This is not the first time, he went with one point formula for facing the 1999 elections and attacked on the character of Chandrababu Naidu but people have given him a fitting reply. They have rejected him. Outrightly, they have rejected him. After he was rejected, he made an attempt in the court again. He withdrew the allegations in the court. Then, again in the by-elections also he was taught a lesson. In Badvel, his own native district by a massive majority the people have rejected him. Today, again he is trying to make baseless allegations. Let him realise the importance and value of time. Let us discuss the subjects of public interest.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : గౌరవ విద్యాధరరావుగారు, ఏ రూల్ క్రింద ఇవన్నీ మాట్లాడారోఅని దాని గురించి నేను అడగను. ఆయన మాట్లాడిన విషయాలకు జవాబు చెప్పే అవకాశం తప్పకుండా నాకు ఇస్తారని ఆశిస్తున్నాను. Now, Mr.Vidyadhara Rao has opened up the issue on every front. I will have to respond, I will give reply, please have patience, please bear with me. వారు చెప్పిన ప్రతి విషయానకి చెబుతాను. ఎటువంటి ఫివలస్ గ్రౌండ్స్‌లో కోర్ట్‌కి వెళ్లానో చెబుతాను. వాటికి సంబంధించి కొన్ని పిటీషన్స్ కోర్ట్‌లో డిస్‌మిస్ అయినాయి, అవి కొన్ని సుప్రీం కోర్ట్‌లో స్పెషల్ లీవ్ పిటీషన్స్‌గా శాంక్షన్ అయినాయి. మరికొన్ని పిటీషన్స్ నాకు సంబంధించిన అడ్వకేట్‌తో, లీగల్ కౌన్సిల్‌తోనే చేయించారు. ముఖ్యమంత్రిగారి ఎఫీషియన్సీ గురించి, వారి మనోవరబిలిటీస్ గురించి, ముఖ్యంగా వారు ఏ విధంగా మేనేజ్ చేస్తారనే విషయాన్ని ఏ మాత్రమూ తక్కువ అంచనా వేయడం లేదు. నాకు సంబంధించిన అడ్వకేట్‌తో నాకు తప్పుడు సలహాలు ఇప్పించి, ఆ పర్టిక్యులర్ కేసులు విత్‌డ్రా చేయించారు. నో ప్రాబ్లమ్. నేను ఇంతకుముందే ఒప్పుకున్నాను. ఈ రాష్ట్ర హై కోర్టులో కేసులు విత్‌డ్రా చేయడం, ఢిల్లీకి సంబంధించిన హైకోర్ట్, సుప్రీం కోర్ట్ న్యాయవాదులతో కన్‌సల్ట్ చేసిన తరువాత ఇది పొరపాటుగా జరిగిందన్న విషయాన్ని ఒప్పుకుంటున్నాను. If I have done some thing wrong on some wrongful advice, there is some thing wrong in it. నేను ఒప్పుకున్నానండీ. What is wrong in it? నేను డీటైల్‌గా వీటికి సంబంధించి టోటల్ డీటైల్స్ ఇస్తాను.

(Interruptions)

Thanks a lot, Mr.Vidyadhara Rao has opened up a new parameter, new point for me to reply.

(Interruptions)

వారు చేసిన ప్రతీ అలిగేషన్‌కీ నాకు జవాబు చెప్పవలసినఅవసరం ఉంది. అంతకన్నా ముందు బద్వేల్, గిద్దిలూరు ఎన్నికల గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. రైట్. రెండూ కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వెకెన్సీలు. బద్వేల్‌లో పోయినసారి ఎన్నికలలో 10,000 ఓట్లతో ఓడిపోతే, ఇప్పుడు 20,000 ఓట్లతో ఓడిపోయాము. గిద్దలూరులో పోయినసారి

ఎన్నికలలో 3,000 ఓట్లతో ఓడిపోతే, ఇప్పుడు 25,000 ఓట్లతో ఓడిపోయాము. వారికి వచ్చిన మెజారిటీ గురించి ఏ ఒక్కరో గొప్పగా అనుకోవాలంటే అసలు ఎవరు అనుకుంటారో నాకు తెలియదు. ప్రజాస్వామ్యం మటుకు పూర్తిగా సిగ్గుతో తలవంచుకుంటోంది. ప్రజాస్వామ్యం బద్వేల్‌లో 20,000 అడుగుల లోతున, గిద్దలూరులో 25,000 అడుగుల లోతున పూర్తిగా పూడ్చిపెట్టబడిందని సవినయంగా మనవిచేస్తున్నాను.

వీరికి సంబంధించిన చాలా గొప్ప ప్రజాభిప్రాయాలు ఏదయినా ఉందని అంటే, అది అదే సమయంలో జరిగిన సింగరేణి కాలరీస్‌కి సంబంధించిన కార్మిక సంఘాల ఎన్నికలు. ఆ ఎన్నికల విషయం ఒక్క క్షణం గుర్తు చేసుకోమనండి. దాదాపు ఒక లక్ష మందికి పైగా ఓటర్లు ఉన్నారు. కార్మికుల సంస్థ అది. అటువంటి కార్మిక సంస్థకి సంబంధించిన ఎన్నికలలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాకి సంబంధించిన ట్రేడ్ యూనియన్, ఏఐటియుసి గెలిచి 20,500 ఓట్లు వస్తే, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఐఎన్‌టియుసికి 20,100 వాచ్చాయి. కాంగ్రెస్ నాయకత్వంలో ఉన్న సాజాక్ అనే కార్మిక సంఘానికి 10,000 ఓట్లు, సిపిఐయంఎల్ పార్టీ సంఘానికి 10,000 ఓట్లు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన టిఎన్‌టియుసికి 9,000 పైచిలుకు ఓట్లు మాత్రమే వచ్చి డిపాజిట్ కోల్పోయారు. ఆ విషయం కొంత గుర్తు తెచ్చుకుంటే మంచిదని అంటున్నాను.

శ్రీ పై. రామకృష్ణుడుః రాజశేఖరరెడ్డిగారు సింగరేణి కాలరీస్ ఫ్యాక్టరీలో జరిగిన విషయాలు చెబుతున్నారు అంటే, వారే ఒప్పుకుంటున్నారు. నేషనల్ స్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక ఫ్యాక్టరీ స్థాయికి వచ్చిందని చాలా సుస్పష్టంగా ఒప్పుకుంటున్నారు. చాలా సంతోషం .

శ్రీ తమ్మినేని సీతారాం ః గౌరవ రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, బద్వేల్, గిద్దలూరు తీర్పు మీద ఈ రోజు ప్రజాస్వామ్యం తలవంచుకోవాలని అన్నారు. బహశా, ప్రజలు ఇచ్చిన తీర్పు మీద వారికి ఉన్న ఈఅభిప్రాయం అది. అదే ప్రజలు మరొకసారి ఇస్తారు. నేను ఏమని అంటున్నానంటే, బద్వేల్, గిద్దలూరు ఎన్నికల తీర్పు మీద వారి పార్టీ అధ్యక్షులు, రోషయ్యగారు మాట్లాడుతూ, ఇది ఈ ప్రభుత్వ పాలన మీద రెఫరెండంఅని చాలా స్పష్టంగా అన్నారు. ఈ రోజు ప్రజలు ఇచ్చిన తీర్పును రెఫరెండంగా మేము అడుగుతున్నాము. కాంగ్రెస్‌పార్టీవారు తలవంచుకొని రద్దుచేసుకొని వెళ్లిపోతారా?
ఉ.10.50

గిద్దలూరు మరియు బద్వేలలో జరిగిన ఎన్నికలు ప్రభుత్వ పాలనపై స్పష్టమైన రెఫరండంగా మేము స్వీకరిస్తామని పి.సి.సి. ప్రెసిడెంట్ శ్రీ సత్యనారాయణ రావు అన్నారు. అదే విధంగా రోషయ్య గారు కూడా అన్నారు. మీరిప్పుడు ఆ మాటకు కట్టుబడి ఉన్నారా ? అని అడుగుతున్నాను. మీకు మీ మాటలపై విశ్వాసం ఏనాడైనా ఉందా ? గత ఎన్నికలలో ఓడిపోతే ''గాంధీభవన్'' కి తాళాలు వేసుకుపోతామని, సన్యాసం పుచ్చుకొంటామని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికలకు సంబంధించి రెఫరండం అన్నారు. మీ మాటలపైన, చేతలపైనా ఏనాడు నిలబడలేదు. గతంలో ఆరోపణలు చేస్తూ, 'హిటాచీ' కుంభకోణం గురించి చెపుతూ స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి పై ఆరోపణలు చేసినప్పుడు కమీషన్ వేశారు. కమీషన్ వేస్తే, కమీషన్ ముందుకు మీరు హాజరు కాకుండా పోయారు. నిజంగా మీరు చెప్పే మాటలపై, చేతలపై నిజాయితీ, విశ్వాసం ఉంటే మీరు కోర్టులో వేసిన కేసులను ఎందుకు ఉపసంహరించుకొన్నారు. The is a question posed to you. గిద్దలూరు మరియు బద్వేలలో జరిగిన ఎన్నికలు ప్రభుత్వ పాలనపై స్పష్టమైన రెఫరండం అన్నారు కాబట్టి దానికి మీరు కట్టుబడి ఉంటారా ? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. విజయమ్మ (బద్వేలు) :- అధ్యక్షా, వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ప్రచారం చేయడం వల్లనే నాకు మరో 10 వేల ఓట్ల మెజారిటీ పెరిగింది. వారికి మరీ మరీ థ్యాంక్స్ చెప్పుకొంటున్నాను. ఇది ప్రజా విజయమని మనవి చేస్తున్నాను. చాలా ప్రశాంతంగా మా దగ్గర ఎన్నికలు జరిగాయి. కాబట్టే మాకు 20 వేల మెజారిటీ వచ్చింది.

( అంతరాయం )

శ్రీమతి వి.సునితా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) :- అధ్యక్షా, చాలా ప్రశాంతముగా ఎన్నికలు జరిగాయని ప్రస్తుతం ఎన్నికైన అభ్యర్థి విజయమ్మ చెపుతున్నారు. బద్వేలు నియోజకవర్గంలోని బైనపల్లి గ్రామానికి, మహిళా శాసనసభ్యురాలిగా వెళ్లినప్పుడు మమ్మల్ని భయభ్రాంతులను చేశారు.

(అంతరాయం)

మమ్మల్ని భయభ్రాంతులను చేసి మీరు ఈ గ్రామం నుంచి వెళ్లండి లేకపోతే గొడవచేయిస్తామని చెప్పారు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- హౌజ్ ని ఆర్డర్‌లో పెట్టండి. లైవ్ టెలికాస్ట్ ద్వారా రాష్ట్ర ప్రజానీకం మొత్తం వీక్షిస్తోంది. దయచేసి గమనించండి. బద్వేలు మరియు గిద్దలూరు ఎన్నికల గురించి ముందుగా మాట్లాడింది మేమా ? లేక వారా? కోర్టు కేసుల ఉపసంహరణ గురించి విద్యాధరరావు గారు ముందుగా ప్రస్తావించారు. వారు మాట్లాడితే మాకభ్యంతరం లేదు. వారు మాట్లాడిన అంశం మీద తప్పక క్లారిఫికేషన్ రావాలి. No problem. You have opened the box. Fine. We will answer. No problem.

(అంతరాయం)

I am not yielding. I am on legs. మొత్తం మీద ఒక అంశం ఖచ్చితంగా చెప్పాలి This Website is a very reputed and renowned one. మనోజ్ ప్రభాకరుకి సంబంధించిన క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగ్‌కి సంబంధించిన టే ప్స్‌ని బయటపెట్టింది ఈ వెబ్‌సైటే.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారు హౌజ్‌లో లేని సభ్యుల పేర్లను మెన్షన్ చేయవద్దు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- హౌజ్‌లో ఎవరెవరి పేర్లు మెన్షన్ చేయవద్దు. మనోజ్ ప్రభాకర్ పేరును మెన్షన్ చేయవద్దంటారా ? రమేష్‌గెల్లి పేరు మెన్షన్ చేయవద్దంటారా ? ఇటువంటి రూలింగ్ ఇస్తున్నారా ?

మేడమ్ స్పీకర్ :- హౌజ్‌లో లేని వారి పేర్లు ప్రస్తావిస్తే వారు వచ్చి చెప్పుకోలేరు కదండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అమ్మా, మీరు చెప్పే ప్రకారంగా చూస్తే, ఈ రాష్ట్రానికి చెందిన the corrupt practice of any officer డిస్కస్ చేయలేము.

మేడమ్ స్పీకర్ :- మాట్లాడండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మాట్లాడవచ్చు కదా. మనోజ్ ప్రభాకర్‌కి సంబంధించిన టేప్స్‌ని ఈ 'టెహల్కా' డాట్ కామ్ వెబ్‌సైట్ పెట్టింది. ప్రపంచం మొత్తంలో ఉన్న క్రికెట్ కి సబంధించిన అభిమానులు అట్టుడికి పోయారు. క్రికెట్ మ్యాచ్ ఫిక్సింగ్‌కి సంబంధించిన విషయాలు ఈ డాట్ కామ్ బయట పెట్టినప్పటి నుండే ప్రజలందరికీ తెలిశాయి. అల్టిమేట్‌లీ సి.బి.ఐ. కి ఈ మ్యాచ్ ఫిక్సింగ్ లకు సంబంధించిన పూర్తి కన్ఫర్మేషన్‌ని ఇచ్చిందనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ డాట్ కామ్ న్యూస్ ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గార్కి, 1983 వరకు తనకు సంబంధించిన సొంత ఫైనాన్షియల్ వ్యవహారాలలో, మేనేజ్‌మెంట్ లో he was not that good. 1989 వ సంవత్సరం నుంచి విపరీతమైన గొప్పతనం చూపించాడు. తనకి సంబంధించిన ఆదాయాలు పెంచుకోడానికి ప్రత్యేకమైన ప్రతిభ కన బరిచాడనే విషయాలు తేటతెల్లమౌతున్నాయి.

ఉ.11.00

(అంతరాయం )

అధ్యక్షా, ఈ సమయంలో ఈ రాష్ట్ర ముఖ్య మంత్రికి సంబంధించిన నెట్ వాల్యూ రూ.2 వేల కోట్లు. ఈయన గారు చూస్తున్న విషయాల గురించి దయచేసి ఒక్క క్షణం ఆలోచించినట్లయితే, ఈ మధ్య మనం వార్తా పత్రికలు చదివిన తరువాత, ఈనాటి ఎకనమిక్ టైమ్స్ సంబంధించిన షేర్ హోల్డర్స్...

(అంతరాయం )

SRI VADDE SOBHANADRESWARA RAO: I am submitting a point of order. Under Rule 283 I wish to bring to your notice. "The Speaker after having called the attention of the House to the conduct of a Member who persists any irrelevant or intedious reputation either of his own arguments or of the arguments used by other Members in the Debate may direct him to dis-continue his speech. "

Madam, here the notice that was given and the matter he is mentioning are quite different. I request you to kindly direct the Member to confine to the Motion that has been given.

డా. ఎమ్.వి.మైసురా రెడ్డి :- స్పీకర్ మేడమ్, ఈ విషయమై యిచ్చిన నోటీసును డిజలవ్ చేశారు. కానీ డిస్కషన్ చేయమని స్పెషల్ పర్మిషను యిచ్చారు. ఈ సమస్య ముఖ్య మంత్రి గారికి సంబంధించినది, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు ఛైర్మన్‌కు సంబంధించింది. ఈ సబ్జెక్ట్ మీద వచ్చినప్పుడు లీడరు గారు మెన్షన్ చేశారు. నేను కౌల్ అండ్ షక్దర్ మెన్షన్ చేస్తున్నాను. నా అభిప్రాయాన్ని చెపుతున్నాను. మీరు నాకు అవకాశం యిస్తున్నారు. అయితే ప్రక్కన వున్న ప్రతి ఒక్కరూ సమస్యను డైవర్ట్ చేయడం మంచిది కాదు. "It would not be right to place absolute ban on members' making such allegation as that may stand in the way of their discharging their duties as responsible Members. While a Member should be given absolute right to bring to the notice of the House any matter which on proper investigation he feels should be ventilated even though it involves the character and reputation of any person. He should in the interest of public morality and high Parliamentary decorum inform the Speaker beforehand of his intention to do so and the Minister concerned." ఇక్కడ ఫుల్ ఫిల్ చేశారు.

(INTERRUPTIONS)

అవును మంత్రి గారు రిప్లై యివ్వడానికి  అవకాశం వుంది. He owned the responsibility.  I am owning the responsibility.  Then why do you bother?  Why do you divert?  మా నోళ్లు నొక్కి వేయడం మంచిది కాదు.  భావ్యం కాదు.  మేము మాట్లాడేందుకు తప్పకుండా ఎలవ్ చేయవలసిన అవసరం వుంది.

(అంతరాయం )

శ్రీ పి.చంద్ర శేఖర్ :- పేజ్. 918 లో మైసురా రెడ్డిగారు చదివారు.  కానీ క్రింది మూడు లైన్స్ వదలి పెట్టారు.  I will read it out.

"The Minister will have the opportunity to look into the matter beforehand and to come prepared with a reply also.  At the same time the Speaker will also have an opportunity of satisfying himself that the Member has made reasonable enquiries."

There is no satisfaction to the House.  There is no satisfaction to the Chair that he is not coming forward.  The Member who is levelling some allegation against Member is not coming forward to say that he himself is satisfied out of his own genuineness and  out of his own enquiries. He is alleging something against a Member of the House and also referring from time to time about Manoj Prabhakar. Manoj Prabhakar who used the Dotcom landed in jail.  He is now accused in the Cricket Match Fixing. Whether Rajasekhar Reddy is also going to do the same thing?  What is this?

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, మొత్తంమీద ఈ మధ్య కాలములో దాదాపు ఫైనాన్షియల్ సర్కిల్స్‌లో  రమేష్ గల్లీ గారికి ముఖ్య మంత్రి గారికి ఉన్న సంబంధాలు ఎంత దూరము పోయాయో అందరికీ తెలుసు.  వారి సంబంధాల వల్ల గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు  సంబంధించిన నార్మ్స్ పర్ఫామెన్స్ ఎస్టిమేట్స్ పెరిగాయి. ఆ బ్యాంకు చాలా రకాలైన యిబ్బందులలో వుంటే, ఆ బ్యాంకు వారికి సహాయం చేసే వుద్దేశ్యంతో  ముఖ్య మంత్రి గారు యు.టి.ఐ. బ్యాంకును ఒప్పించారు.  యు.టి.ఐ. బ్యాంకుకు , ఈ బ్యాంకుల మెర్జ్ చేసే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.  అందుకుగాను ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన ఇన్‌ఫ్లూయెన్స్‌తో యు.టి.ఐ.  బ్యాంకును, గ్లోబల్ బ్యాంకును మెర్జ్ చేయడం జరుగుతోంది. ఈవేళ మీరు ఎకనమిక్ టైమ్స్ చూస్తే........

(అంతరాయం )

ఇంకా జరుగలేదు.  రిజర్వ్ బ్యాంకు అప్రూవల్  జరుగలేదు.  జరుగుతోంది.  ఎకనమిక్ టైమ్స్ ప్రకారం స్వాప్ రేష్యో  has been fixed at  9:4 రేషియో. అంటే  9 షేర్స్ యు.టి.ఐ. షేర్స్ ఈక్వెలెంట్  టు  4 షేర్స్ ఆఫ్ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్.  దీని వలన గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు మేలుగా వుంటుంది. స్వాప్ రేషియో  అంటే రెండు కంపెనీలు అమాల్గమేట్ అయ్యేప్పుడు , ఈ కంపెనీ షేర్ వాల్యూను, ఆ కంపెనీ షేర్ వాల్యూని డిసైడ్ చేయడం జరుగుతుంది.  దానినే స్వాప్ వాల్యూ అంటారు.  దీనిలో విషయం ఏమిటంటే, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు సంబంధించిన షేర్ క్యాపిటల్  కేవలం రూ. 121 కోట్లు వుంటే, యు.టి.ఐ.కి సంబంధించిన షేర్ క్యాపిటల్ రూ. 131 కోట్లకు పోతోంది  అంటే జి.టి.బి. కంటే యు.టి.ఐ. బ్యాంకుకు సంబంధించిన షేర్ వాల్యూ చాలా తక్కువగా ఎస్టిమేట్ చేయబడింది. దాదాపు రూ. 10 కోట్లు ఎక్కువగా  వుంది. జి.టి.బి. షేర్ వాల్యూ  ఎక్కువగా ఎస్టిమేట్ చేయడం జరిగింది.  అంటే  మిస్టర్ రమేష్ గల్లీ  ఎంతో గొప్ప విషయం అన్నట్లూ , గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు  చాలా రకాలుగా ఎక్స్‌పీరియన్స్ వున్నట్లు, ఇన్స్యూరెన్స్ సెక్టారులో ఎన్‌టర్ కావడం కోసం ఏర్పాట్లు చేసుకున్నారు.  దానికోసమే, ఈ మెర్జ్ చేయడ ం జరిగిందని అంటున్నారు.  ఈ డాట్ కామ్  ప్రకారం ముఖ్య మంత్రి, చంద్రబాబు నాయుడు గారికి కేంద్ర ప్రభుత్వంలో బ్రహ్మాండమైన ఇన్‌ఫ్లూయెన్స్ వుంది కనుక, ఎక్కడ ఏమి చేసినా ఏవిధమైన యిబ్బందులు రావని, ఆయన తన క్యాబినెట్ కొలీగ్స్‌తో  అన్నారు. దానిని యిది రుజువు చేస్తున్నది.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- వారు చెప్పిన దానిలో 9 షేర్స్ గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ షేర్స్ , 4 షేర్స్ యు.టి.ఐ క్రిందకు పోతున్నాయా? లేక 9 షేర్స్ యు.టి.ఐ. కి, 4 షేర్స్ గ్లోబల్ క్రిందకు పోతున్నాయా? ఒకసారి చెప్పినట్లయితే క్లారిటీ వుంటుంది. ఉ.11.10

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: 9 యు.టి.ఐ., 4 గ్లోబల్ స్వాప్ ప్రకారం వేల్యూ పెరిగిందని చెప్పాము. యు.టి.ఐ. బ్యాంక్‌కు షేర్ క్యాపిటల్ రూ.130 కోట్లు ఉన్నాయి. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు సంబంధించినంతవరకు షేర్ క్యాపిటల్ స్వాప్ రేషియోలో రూ.121 కోట్లు ఉన్నాయి. అధికమైన ధర గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్‌కు ఇవ్వటం జరిగింది. There is something very fishy about it. ఈ విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారికి సంబంధించి విపరీతమైన ఎసెట్స్ తయారయ్యాయి. ఈ ఆస్తులన్నీ గడచిన కొన్ని సంవత్సరాలుగా డాట్ కామ్ ద్వారా వెల్లడవుతున్నాయి. Mr. Naidu has bought 120 acres in the HITEC City area on the various benami names. He has also set to construct a shopping mahal in Malasia and a hotel in Singapur. Recently, he bought out 100 acres near coastal village at Gopalpuri, Orissa. He is planning to set up a nursery of synthetic pearls with the technology of Central Institute based at Visakhapatnam. Mr. Naidu has also bought out 45 acres of land on the Osur road. చంద్రబాబునాయుడుగారికి హైటెక్ సిటీవద్ద 120 ఎకరాల భూమి చాలావరకు బినామీ పేర్లతో ఉన్నది. గోపాలపురం అనే కోస్తాతీరపు విలేజ్‌వద్ద 100 ఎకరాల భూమి ఉంది. ముత్యాలు తయారుచేసే నర్సరీ ఒకటి ఉన్నది.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I am on a Point of Order. Has the Leader of the Opposition mentioned all these things in his notice given under Rule 281? He is talking about something else. If he has not mentioned all these things in his notice, you please direct him to discontinue his speech.

MADAM SPEAKER: He has mentioned the names of the Chief Minister and the Chairman of the Global Trust Bank.

శ్రీ డి. నాగేందర్: Madam Speaker, since this Government believes in the transparency, naturally we expect the same from it. Therefore, the Leader of the Opposition is mentioning those things. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్ కాబట్టి మేము అయితే సమాచారం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. ఆ సమాచారం ద్వారా మీ ట్రాన్సపరెన్సీని ప్రూవ్‌చేసుకోండి. At the same time, we are much concerned about the health of Sri K. Vidyadhar Rao and others in this House. వీరి హెల్త్ బాగోలేదు కాబట్టి, మా రిక్వెస్ట్ ఏమంటే అంబులెన్స్ తెప్పించుకోండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు: మా ఉద్దేశ్యం ఏమంటే ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ ఉండాలనేదే. నగ్నంగా నృత్యం చేస్తే అసహ్యంగా ఉంటుంది. అందువలనే బిగినింగ్‌లో నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశాను. What is the scope of the discussion. నోటీసులో ఉన్నది కాకుండా ఏదేదో మాట్లాడతామంటే న్యాయమా? తమరు రూలింగ్ ఇవ్వండి.

MADAM SPEAKER: Mr. Rajasekhar Reddy garu, please confine to the subject. Don't try to deviate from the subject.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: ముఖ్యమంత్రిగారి పేరు ప్రస్తావిస్తూ రూల్ 281 క్రింద నోటీస్ ఇవ్వటం జరిగింది. I am not doing anything irregular. ముఖ్యమంత్రిగారి గురించి మాట్లాడవలసి వస్తుందని చాలా క్లియర్‌గా తమరికి తెలియచెప్పటం జరిగింది. ఇన్ఫర్మేషన్ ప్రకారం బెంగుళూరువద్ద హోసూరు రోడ్డులో 45 ఎకరాలు భూమిని ముఖ్యమంత్రిగారు కొనటం జరిగింది.

మేడమ్ స్పీకర్: మీరు సబ్జక్ట్‌కు సంబంధించి మాట్లాడండి.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: నేను డాట్‌కామ్ గురించే మాట్లాడుతున్నాను. మరొక విషయం మాట్లాడటంలేదు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఈ సభలో ఎవరెవరి ప్రాపర్టీస్ ఎంత ఉన్నాయి, ఏమిటో డిస్కస్ చేయాలంటే ఇంకొక రూపంలో రండి, మరలా నేను ఎలౌ చేస్తాను. అందరి ఎసెట్స్‌పైన అప్పుడు మాట్లాడుకుందాం. సబ్జక్ట్‌కు రండి. మనం సబ్జక్ట్‌పైనే డిస్కస్ చేయాలనుకుంటున్నాను. 304, కాల్ ఎటెన్షన్ 74, షార్ట్ నోటీస్ క్వశ్చన్‌లు పోస్ట్‌పోన్ చేసుకుందాం. సబ్జక్ట్‌పైనే మాట్లాడండి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి: ఇప్పుడు నేను క్రొత్తగా గమనించిందేమంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు నే ను ఇంతకుముందు చెప్పినట్లు 45 ఎకరాల భూమి బెంగుళూరువద్దగల హోసూరు రోడ్డులో కొనటమేగాక అక్కడ హెరిటేజ్‌కు సంబంధించి కార్పొరేట్ ఆఫీస్ కట్టే ఏర్పాట్లు చేస్తున్నాడు. అక్కడ ఫ్రూట్, పల్ప్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తున్నారు. మరొక విషయం చంద్రబాబునాయుడుగారికి ఉన్న ఆదాయం ఎక్కడ ఇన్‌వెస్ట్ చేయాలో సరిగా ఎడ్వైజ్ చేయటానికి గ్రూప్ ఆఫ్ ఫైనాన్షియర్స్ అండ్ ఎడ్వైజర్స్ ఉన్నారు. రమేష్‌గెల్లిగారు, కార్వీ కన్‌సల్టెన్సీకి సంబంధించిన యుగంధర్‌గారు అందులో ఉన్నారు. ఈమధ్యన యుగంధర్‌గారి కార్వీ కన్‌సల్టెన్సీపైన ఇన్‌కమ్ టాక్స్ రైడ్ జరిగితే సింగిల్ ట్రాన్సాక్షన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి రూ.7 కోట్లు డబ్బులు ఇచ్చారు. ఈ విషయం తేటతెల్లంగా అర్థమైనది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, వారికి మైక్ ఇచ్చారు. నాకేమి అబ్జక్షన్ లేదు. ఇంతకుముందు కూడా ఇదే అసెంబ్లీలో ఇదే మాదిరి చర్చలు జరిగాయి. నాగేందర్‌గారు చెప్పినట్లు ఇంతకుమునుపు అసెంబ్లీలో కూడా చూశాము. అప్పటి ఫ్లోర్ లీడర్ అయితే హైటెక్ సిటి, హైటెక్ సిటీ ప్రక్కన ఉన్న ప్రాపర్టీ, హైదరాబాద్ అంతా నాదేనని చెప్పేవారు. ఇప్పుడు కూడా చూస్తుంటే భారతదేశంలో ఉన్న ప్రాపర్టీ అంతా కూడా నాదే అన్నట్లు అపోజిషన్ లీడర్‌గారు మాట్లాడుతున్నారు. నేను దానిగురించి బాధపడటంలేదు. కాని చెప్పటానికి కూడా ఒక పద్ధతి ఉండాలి . ఆ బాధ తప్ప నాకింకేమీ బాధ లేదు. నేను సమాధానం చెప్పేప్పుడు ఆ వివరాలన్నీ కూ ఇస్తాను. ఈరోజు ఏదైతే డాట్‌కామ్ గురించి చెప్పారో డాట్‌కామ్‌లో మొత్తం సెన్సేషనల్ ఇష్యూస్ మాత్రమే చూపిస్తున్నారు.

( ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక కాగితం చూపిస్తూ )

ఇది చూశారా, ఇది కూడా the same dot com is maintaining sex also. ఇందులో సెక్స్ కూడా చూపిస్తున్నారు. డాట్‌కామ్‌లో పట్టుకుని ఎందుకు అసెంబ్లీలో కావాలని, ఒక పవిత్రమై స్థానంలో మిస్‌యూజ్ చేయాలని ప్రయత్నిస్తున్నారో నాకు అర్థంకావటంలేదు. నాకు దానిపై కూడా అబ్జక్షన్ లేదు. నేను ప్రతిఒక్క తెలుగుదేశం శాసనసభ్యులను ఓపికపట్టమని కోరుతున్నాను. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే రాజశేఖరరెడ్డిగారు ఎన్నికల అప్పటి నుంచి ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో ప్రజలే చూశారు. ఎన్నో మాట్లాడారు, ఎన్నోసార్లు తిట్టాడు ఏమేమో చేశారు. ఫైనల్‌గా రాజశేఖరరెడ్డిగారికి ప్రజలు ఏ విధంగా చెప్పారో, వాళ్ల పార్టీ వాళ్లు చెప్పారు మనం బాధ పడాల్సిన అవసరం లేదు. ఈ రోజు మీరు ఏమైనా మాట్లాడవచ్చు ప్రజలు

గమనిస్తున్నారు. నేను కూడా ఏమి బాధపడడంలేదు.  నా ఆస్థుల వివరాలు, మీ ఆస్థుల వివరాలు అన్నీ స్పీకర్‌గారికి ఇచ్చాను. దాని కంటే ఎక్కడైనా ఆస్థులు వుంటే మీకే రాసి ఇస్తాను మీరే తీసుకోమని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను.  నాకు ఏమి అబ్జక్షన్ లేదు  ఊరకే బురద చల్లే కార్యక్రమం పెట్టుకుంటే  బురద అంటుకుంటుందని అనుకుంటున్నారు.    ఇదే నాయకుడ్ని మీరు చూస్తే  రాబోయే రోజుల్లో  మీరు అంతాకూడా భయపడిపోయి  ఈయన వెనకాల ఉంటే మేము మునిగిపోతామని  పరిస్థితి రాకపోతే  అప్పుడే నన్ను అడగమని చెబుతున్నాను.    అప్పుడే ఆలోచన ప్రారంభమైనది.  రేపు కూడా వస్తుంది. ఇదే మాదిరిగా మొన్న కూడా మాట్లాడారు.  మీరు లేరు కాని కొంతమంది ఎం.ఎల్.ఎలు ఉన్నారు.  ఆ రోజు మీకు బాగా తెలుసు  టి.విలో న్యూస్ ఐటమ్‌లో మాత్రమే చూపించారు.  ఆ న్యూస్ ఐటమ్‌లో  వీళ్ల ప్రవర్తన చూస్తే  అసెంబ్లీని  ఎవరైతే మిస్‌యూజ్ చేశారో వాళ్లు అందరు ఎగిరిపోయారు.  ఈ రోజు మనం ఒకటి గుర్తు పెట్టుకోవాలి.    ఇక్కడ మనం ఆలోచించాల్సింది కాంగ్రేస్ పార్టీని చూసి మనం రియాక్టు కావడం కాదు ప్రజలకు కూడా సమాధానం చెప్పవలసిన అవసరం వుంది  .  ప్రజాస్వామ్యంలో  అధికారంలో ఉన్నప్పుడు  చాలా ఓపికగా ఉండాలి . దయచేసి వాళ్లను చెప్పనీయండి  అన్నీ విషయాలు ప్రజలకు తెలయచేస్తాము.  పోయిన సంవత్సరం వారు ఏవిధంగా ప్రవర్తించారో వాళ్ల అందరికి కూడా ప్రజలే గుణపాఠం చెప్పారు దాని గురించి బాధపడనవసరం లేదు. అసెంబ్లీని   ప్రజాసమస్యల గురించి ఉపయోగిస్తున్నామా,పబ్లిసిటీ గురించి ఉపయోగిస్తున్నామా   సెన్‌సెషన్ గురించి ఉపయోగిస్తున్నామా,  బురద చల్లే కార్యక్రమానికి ఉపయోగిస్తున్నామా ప్రజలే నిర్ణయించుకుంటారు.    వాళ్లని చెప్పనీయండీ మనం కూడా సమాధానం చెబుతాము. గడిచిన మూడు సంవత్సరాల నుంచి చెప్పిన విషయాలే చెబుతున్నారు తప్ప కొత్తగా ఏమి చెప్పడం లేదు ఓపిక పట్టమని  అందరిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,  ఈ రోజు  304, కాలింగ్ అటెన్షన్ ఇవి అన్నీ  పోస్టుపోను చేసుకొని చర్చకు ఎలొ చేశారు. ఈ రోజు వర్కింగ్ లంచ్ పెట్టుకొని సాయంత్రం వరకు బడ్జెట్ మీద చర్చించాలని అనుకున్నాము.  ఈ చర్చ ఎంతసేపు ఎలొచేస్తారు? కొంచెము  క్లారిఫికేషన్ ఇస్తే   దానిని బట్టి మేము ప్రిపేర్ అయి ఉంటాము. టైము  ఫిక్సు చేశారా లేకపోతే సాయంత్రం వరకు ఈ సబ్జెక్టు మీద చర్చ జరుగుతుందా?

మేడమ్ స్పీకర్:  ఇంకొక గంట

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,  12–30వరకు క్లోజ్  చేస్తారా అండీ.

డా.వై.ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,   ఈ   హౌస్‌లో మధ్య మధ్యలో   ఇంటర్వషన్సువల్ల   ఎక్కువ సమయం తీసుకోబడుతుంది మరొకటి కాదు.  పోయిన ఎన్నికల్లో మేము గె లవలేదు. [illegible] ఆబ్క. మేము 145 సీట్లు గెలిచివుంటే  అధికారంలోకి వచ్చి ఉండేవాళ్లము.  మేము 91 సీట్లు గెలిచాము . మొత్తం భారతదేశంలోనే ఏయొక్క సింగల్ పార్టీకి రానంత    హయ్యేసు ఓట్సు పర్శంటేజి మాకే వచ్చింది.  మీకు  బి.జె.పి కలసి 49 శాతం వస్తే , అంతకు ముందు ఎన్నికల్లో బిజెపికి 18 శాతం వస్తే వారి శాతం అంతే ఉందని అనుకున్నా 18 శాతం తీసివేస్తే 31 శాతం ఓటు వచ్చి మీరు అధికారంలోకి వచ్చి కూర్చొన్నారు.  సంవత్సరన్నర క్రితం  అసెంబ్లీకి, పార్లమెంటుకు ఎన్నికలు  జరిగితే అప్పుడు యుగంధర్ was a conduit to water a lot of money to the contesting candidates of the TDP.
ఉ.11.20

అధ్యక్షా, ఇంకా జూబ్లిహిల్స్‌లో ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ఇళ్లు, బాలాయపల్లిలో 300 ఎకరాల ఆర్చేడ్, అందులో ఎక్కువ బినామీ పేర్లతో ఉన్నాయి.  ఇవికాక ఇంకా కొన్ని విషయాలు ఉన్నాయి.  ఉదాహరణకు మాదాపూర్‌లో వీరికి ఉన్న ఫామ్.  అధ్యక్షా,

తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అంతకుముందు ఇద్దరు మంత్రులు ★★[*] కూడా who were heading the loaded portfolios made bumper deals for room.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: I am expunging both the names from the records.

మొత్తం మీద తేటతెల్లంగా అర్థమౌతోంది. ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత అధినేత నారా చంద్రబాబునాయుడుగారు గడచిన కొన్ని సంవత్సరాలలో ఏవిధంగా తన సొంత ఆస్తిని పెంచుకుంటున్నారనే విషయం ప్రతిఒక్కరికీ తేటతెల్లంగా అర్థమౌతోంది. ఈ రోజు ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో కోటానుకోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఎట్లా ఖర్చు పెడుతున్నారు? I can definitely prove that only in Badvel Assembly segment మొన్న వారం రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికల్లో ఈ తెలుగుదేశం పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడటమేకాకుండా ఒక్కో నియోజకవర్గంలో రూ.3 కోట్ల వరకు ఖర్చుపెట్టింది. మూడు లారీల సారా నింపింది. ఇది ప్రతిఒక్కరికీ తెలిసిందే.

(అంతరాయం)

షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్‌ల విషయంలో విపరీతమైన అవినీతి చోటుచేసుకుంది. సుమారు రూ.10 కోట్లు చేతులు మారాయి. అన్నింటికంటే ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా, తనకుతానుగా 1989వ సంవత్సరంలో ఆంధ్రరాష్ట్ర హైకోర్టుకు ఒక sworn affidavit ఇవ్వటం జరిగింది. 1989వ సంవత్సరంలో పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి వేసిన కేసుకు సంబంధించి ఇచ్చిన అఫిడవిట్‌లో చాలా క్లియర్‌గా పేర్కొనటం జరిగింది. కర్షక పరిషత్ పెట్టి చాలాకాలం అయినది. కర్షక పరిషత్‌కు సంబంధించి పెద్దిరెడ్డి చెంగల్‌రెడ్డి ................

మేడమ్ స్పీకర్: కంప్లీట్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మమ్మల్ని చూస్తే మీకంత కోపం ఎందుకు? 1989లో కర్షక పరిషత్‌కు సంబంధించిన ఒక కేసులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు -- అప్పటికి ముఖ్యమంత్రిగారు కారు, కర్షక పరిషత్ ఛైర్మన్‌గా నామినేట్ చేయబడితే..........

మేడమ్ స్పీకర్: ఇదా సబ్జక్ట్?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: సబ్జక్టే, హండ్రెడ్ పర్సంట్ ఇది సబ్జక్టే. 1989లో ఆంధ్రరాష్ట్ర హైకోర్ట్‌లో [illegible] ఇవ్వటం జరిగింది. తనకు వ్యవసాయం తప్ప ఏ ఇతర ఆదాయం లేదని, వ్యవసాయపరంగా ఆదాయం కేవలం రూ.36,000 మాత్రమే సంవత్సరానికి వస్తుందని ఆనాడు పేర్కొనటం జరిగింది. రూ.36,000ను 12తో భాగిస్తే నెలకు ఆయనగారి ఆదాయం కేవలం రూ.3,000. ఆ రూ.3,000తోనే ఆయనగారు బ్రతుకుతున్నారు.
ఉ.11-30

1994వ సంవత్సరంలో అధ్యక్షా, హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించిన ప్రాస్పెక్టస్‌లో కంపెనీ లా బోర్డుకు మరొక స్వోర్న్ అఫిడవిట్‌ను దాఖలు చేస్తూ వ్యవసాయాదాయం తప్ప వేరే ఆదాయం లేదని చెప్పడం జరిగింది. 1999లో అసెంబ్లీ స్పీకర్‌కు డిక్లేర్

---
[*] Expunged as ordered by the Chair

చేస్తూ  తనకు, తన భార్యకు, తన మైనర్ కొడుకుకు బినామీ ఆస్తులు కాకుండా ఉన్నాయని చెప్పిన ఆస్తుల విలువ 20 కోట్ల రూపాయలు. It  is disproportionate to the known sources of income.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, వాళ్లు మార్నింగ్ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే డిజలౌ చేసి, వేరే ఫార్మ్‌లో వస్తే క్వశ్చన్ అవర్ తరువాత డిస్కషన్‌కు అలౌ చేస్తామన్నారు, అలౌ చేశారు.మరి  సబ్జెక్ట్ మీద మాట్లాడకుండా  వేరే విషయాలు మాట్లాడుతుంటే మీరు ఎలా అలౌ చేశారు. పేపర్లలో వచ్చిన స్టేట్‌మెంట్లను సోర్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ క్రింద తీసుకోవాలే కాని దాన్నే బేస్ చేసుకొని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం?

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిః  నెలకు మూడు వేల రూపాయలు సంపాదించే వ్యక్తి కేవలం పదేళ్లలో 20 కోట్ల రూపాయలు సంపాదించడం ఎలా సాధ్యం అధ్యక్షా? చాలామంది  నెలకు మూడు వేల రూపాయలు సంపాది ంచుకునేవారున్నారు.ఆ డబ్బు తమ భార్యా పిల్లలు బ్రతకడానికే సరిపోదంటున్నారు. మరి  ఆ రహస్యమేదో ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికీ చెబితే వారందరు కూడా బాగుపడతారు కదా అధ్యక్షా. కాబట్టి దయచేసి ఆ ఆలోచన చేయమని కోరుతున్నాను.  కాబట్టి ముఖ్యమంత్రి గారికి సోర్స్ ఆఫ్ ఇన్‌కం అందరికీ తెలిసిందే. ఆయనకు ఎక్కువ ఆస్తులున్నాయని అందరికీ తేటతెల్లమౌతుంది

**(అధికార సభ్యుల నుండి అంతరాయం)**

SRI T.DEVENDER GOUD:  I want one clarification.  I have every right as a Member.  I want one clarification from the Speaker.  I am not asking clarification from Rajasekhara Reddy Garu.

**(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)**

మేడమ్ స్పీకర్, మార్నింగ్ మీరు  అడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలౌ చేసినప్పటికీ వాళ్లు పట్టుపట్టడంతో వేరే ఫార్మ్‌లో డిస్కస్ చేయడానికి అంగీకరించారు. దానికి మేము కూడా సమ్మతించాము.Later on, because the Hon'ble Chief Minster was present in the House   వారు క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి మీరు అలౌ చేశారు.  Even when you were not allowing us, సమాధానం చెప్పడానికి మేమూ సిద్ధంగా ఉన్నామని   మిమ్మల్ని  రిక్వెస్ట్ చేయడం జరిగింది. After that you agreed. ఇంకా ఎంతో బిజినెస్ ఈ రోజు చేపట్టవలసివున్నప్పటికీ వాళ్లేదో ఇంపార్టెంట్ ఇష్యూ అన్నారని పట్టుపడితే డిస్కషన్‌కు అలౌ చేయడం జరిగింది. ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోకుండా సబ్జెక్ట్‌కు సంబంధం లేని విషయాలను మాట్లాడుతున్నారు. ఈ రోజున ముఖ్యమంత్రి గారిపై ఏదో రకంగా వ్యక్తిగత ఆరోపణలు చేయడానికి ఈ శాసన సభను వేదికగా చేసుకున్నారు. నిత్య అసమ్మతివాదిగా ముద్రపడ్డ వ్యక్తి  తన ఇమేజి, పార్టీ ఇమేజిని పెంచుకోవాలని  ప్రతి రోజూ సభా సమయాన్ని వృథా చేస్తూ అనవసర ఆరోపణలు లేవనెత్తుతూ  ఏదోవిధంగా తన పబ్బాన్ని గడుపుకోవాలని చూస్తూ ఈ రాష్ట్రాన్నీ ప్రజలను భ్రష్టు పట్టిస్తున్నారు.మీరు ప్రతిపక్ష నాయకుడుగా ఆయనకుమాట్లాడడానికి అవకాశ మిచ్చారు. But what type of Debate is going on?అన్నీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు.   If you are allowing him to speak, మాకు కూడా మాట్లాడడానికి అవకాశమివ్వాలి మేడమ్.  If you are allowing him to speak like that, you must also allow us to speak about his personal issues. ఆయన చేసే రౌడీయిజమ్, గుండాయిజమ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఆయనకు ఎటువంటి చరిత్ర ఉందో ఆ విషయాలన్నీ మమ్మల్ని కూడా చెప్పనివ్వండి.  ఆయన మాట్లాడిన ప్రతి విషయానికీ  మమ్మల్ని సమాధానం చెప్పనివ్వండి. Then only you can conclude

**(కాంగ్రెస్ సభ్యులందరూ తమ స్థానాల నుంచి లేచి నిలబడి అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)**

MADAM SPEAKER: What is this? What do you want to say? Please resume your seats.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులందరూ పోడియం వద్దకు వెళ్లారు హోమ్ మినిస్టర్ డౌన్, డౌన్, హోమ్ మినిస్టర్ రాజీనామా చేయాలి అంటూ నినాదాలు )

( మరోవైపు అధికార సభ్యులు కూడా తమ స్థానాల వద్ద నిలబడి మాట్లాడ ప్రయత్నించారు)

ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడితే ఎలా?What are you speaking? This is Assembly. .మీకు తోచింది మీరు మాట్లాడుతున్నారు, వాళ్లకు తోచింది వాళ్లు మాట్లాడుతున్నారు. ఇలా ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు చేస్తే ఎలా? ఇది అసెంబ్లీ అనుకున్నారా లేక మరేమనుకుంటున్నారు. మీకు బిజినెస్ వద్దా, ఏమీ వద్దు , అసెంబ్లీలో ఎలా బిహేవ్ చెయ్యాలో తెలియకుండా ప్రవర్తిస్తున్నారు.

(కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్ద నుండి నినాదాలు ఇస్తూనే ఉన్నారు, అధికార సభ్యులు కూడా తమ స్థానాల నుండిలేచి నిలబడి మాట్లాడే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు )

మ 11.40

సబ్జెక్ట్ మీద మాట్లాడకుండా డీవియేట్ అవుతూ మాట్లాడడం మంచిది కాదు. మీరంతా ఈవిధంగా పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేయడం సరైన పద్ధతి కాదు. దయచేసి అందరూ ఇక్కడి నుంచి వెళ్లిపోయి మీ మీ సీట్లలో కూర్చోండి.

(పోడియం వద్ద వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి '' హోం మినిస్టర్ డౌన్, డౌన్ – హోం మినిస్టర్ గారి అనుచిత ప్రవర్తన నశించాలి – హోం మినిస్టర్ క్షమాపణ చెప్పాలి'' అంటూ పదే పదే నినాదాలు)

(ఇదే సందర్భంలో అధికార పార్టీ సభ్యులు కూడా తమతమ సీట్లనుండి లేచి నిలబడ్డారు '' కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యం నశించాలి '' అంటూ పదేపదే నినాదాలు )

ఈ హౌస్‌లో ఏవిధంగా బిహేవ్ చేయాలో మీకందరికీ తెలియదా? ఈవిధంగా మీరు(కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) పోడియం వద్దకు వచ్చి స్లోగన్స్ చేయడం మంచి పద్ధతి కాదు. మీ ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడుతున్నారు, వారి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు. ఈవిధంగా అయితే హౌస్ నడిచేదెలా?

(ఈ దశలో పోడియం ముందున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి '' హోం మినిస్టర్‌గారి అనుచిత ప్రవర్తన నశించాలి – హోం మినిస్టర్ క్షమాపణ చెప్పాలి'' అంటూ నినాదాలు )

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, పోడియం వద్ద వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. దయచేసి హౌస్ సవ్యంగా నడవడానికి ఛైర్‌తో సహకరించమని కోరుతున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతారంటే మాకు అభ్యంతరం లేదు. ఆయన మాట్లాడుతూ ఇష్యూను డైవర్ట్ చేయడం జరిగింది. అప్పుడు కూడా మేము ఆబ్జెక్షన్ చేయలేదు. రాజశేఖర్‌రెడ్డిగారు ఆవిధంగా వేరే ఇష్యూల గురించి మాట్లాడుతున్నారు కాబట్టి మేము కూడా ఆవిధంగా మాట్లాడుతాం, మాకు కూడా అవకాశం ఇవ్వండని హోం మినిస్టర్‌గారు మిమ్ములను కోరడం జరిగింది. దానికి సంబంధించి రూల్–281 క్రింద మేము కూడా నోటీసు

ఇచ్చాం . ఎవరైతే ఎలిగేషన్స్ చేస్తారో, వారి మీద తిరిగి ఎలిగేషన్స్ చేయడానికి మాకు అనుమతి కావాలని కోరాం . హోం మినిష్టర్‌గారు చెప్పిన దాంట్లో ఎటువంటి తప్పు లేదు . మాట్లాడడానికి అనుమతించిన ఇష్యూ మీద మాట్లాడకుండా వేరే విషయాల మీద రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారు. మాకు కూడా ఆవిధంగా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఎవరి చరిత్ర ఏవిధంగా బయటపడుతుంది. రాజశేఖర్‌రెడ్డిగారిని మాట్లాడమనండి, ఆ తర్వాత మేమూ మాట్లాడతాం, వారి చరిత్ర ఏమిటో, మా చరిత్ర ఏమిటో తెలుస్తుంది. I appeal to the Hon'ble Members who are at the dais that it is the collective responsibility of all the Members to see that the House is conducted in a proper manner and to cooperate with the Chair.

( ఈ దశలో పోడియం వద్ద వున్న కాంగ్రెస్ సభ్యుల నుంచి '' ముఖ్యమంత్రి అవినీతిపై చర్చ జరగాలి – హోం మినిష్టర్ అనుచిత ప్రవర్తన నశించాలి – హోం మినిష్టర్ డౌన్, డౌన్ – హోం మినిష్టర్ క్షమాపణ చెప్పాలి'' అంటూ పదేపదే నినాదాలు )

మేడమ్ స్పీకర్ః ఛైర్‌కు ఫేస్ చేసి మాట్లాడకుండా, వెనక్కు తిరిగి మాట్లాడడం మంచి పద్ధతి కాదు. పోడియం వద్దకు వచ్చి స్లోగన్స్ ఇవ్వడం కరెక్ట్ కాదు. దయచేసి మీరంతా వెళ్లి సీట్లలో కూర్చోండి.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః అధ్యక్షా, మెంబర్స్ అందరికీ అప్పీలు చేస్తున్నాను . ఇక్కడ జరుగుతున్న విషయాలను రాష్ట్రమంతటా చూస్తున్నారు. ఇంతకుముందు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నపుడు మేమంతా ఇక్కడే వున్నాం. ఆయన చాలా ఎక్కువగానే మాట్లాడారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను, దయచేసి సీట్లకు వెళ్లి కూర్చోండి. హౌస్‌ను హుందాగా నడుపుకోవలసిన అవసరం వుంది. వారు ఇచ్చిన ఎడ్జోర్న్‌మెంట్ మోషన్‌ను మీరు రిజెక్టు చేస్తూ, దానిపై క్వశ్చన్ అవర్ తర్వాత మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. కాని వారు దానిపై మాట్లాడకుండా డీవియేట్ అయి ఏదేదో మాట్లాడారు. అయినప్పటికీ మేము ఓపిగ్గా విన్నాం . మేము ఆవిధంగా వింటున్నా, పోడియం వద్దకు వచ్చి అల్లరి చేయడం మంచిది కాదు. హౌస్‌లో హుందాతనం వుండాలి. కాబట్టి కాంగ్రెస్ పార్టీ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను, వారి వారి సీట్లలోకి వెళ్లి కూర్చుంటే హుందాగా సభ నడుస్తుందని తెలియజేసుకుంటున్నాను.

( పోడియం ముందున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి వారి సీట్లలో కూర్చున్నారు )

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ ఏమి జరుగుతోందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. హోం మినిష్టర్‌గారు పూర్తిగా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజీని వాడారు. ఇక్కడ మేము రౌడీయిజం చేస్తున్నామని అన్నారు. ట్రాన్స్‌పరెన్సీ కోసం పారదర్శకత కోసం మేము ఏదైనా ఇక్కడ మాట్లాడితే , వారు దాన్ని రౌడీయిజం అని అంటున్నారు. ప్రత్యేకంగా హోం మినిష్టర్‌గారికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. స్వయంగా మీరు, మీ ప్రభుత్వం అధికారంలో వుండగా నాపైన గడిచిన నాలుగు సంవత్సరాలలో 28 కేసులు పెట్టారు.

ఉ.11.50

నేను గవర్నమెంట్‌కు సంబంధించిన ఎలక్ట్రిసిటీ పోల్సుకు బ్యానర్స్ కట్టానంట. పెట్రోల్ బంకులలాంటి చోట మీటింగు పెడితే అవి స్పిల్ ఓవర్ అయి రోడ్ల మీదకు వచ్చాయట. మరొక చోట పది గంటల తరువాత మరొక ఐదు నిమిషాలు మీటింగ్సు కొనసాగాయంట. ఎన్నికలకు సంబంధించిన మీటింగులలో డప్పులు వాయించారట. ఈ విధమైన జటజీరొజూాఘ గ్రౌండ్సులో 28 తప్పుడు కేసులు పెట్టారు. అప్పుడు మేము అధికారంలో లేము. మీరు అధికారంలో ఉండగానే వాటికి సంబంధించి ఇన్‌వెస్టిగేషన్స్ పూర్తి అయ్యాయి. ఆ 28 కేసులు రుజువు అయ్యాయా లేదా అనే విషయం మీకూ తెలుసు. 28 కేసులకు 28 కేసులు మొత్తం పూర్తిగా తప్పుడు కేసులని కోర్టు రుజువు చేస్తే , మీ ప్రభుత్వం అప్పీలుకు కూడా పోలేని సిగ్గుమాలిన

పరిస్థితి. కనీసం ఒక్క కేసులో కూడా అప్పీలుకు పోలేదు. అటువంటి తప్పుడు కేసులు పెట్టి మేము రౌడీలమో, మరొకరమో అని చిత్రీకరించడానికి ప్రయత్నం చేయడం దురదృష్టకరం . నా స్వంత తండ్రిని తెలుగుదేశం పార్టీ హంతకులు హత్య చేస్తే Not in one case they have gone in for appeal. నా స్వంత తండ్రిని బాంబులు వేసి హత్య చేశారు. Please have some compassion, my dear colleagues. పాపం, ఒంటరిగా 75 సంవత్సరాల ముదుసలి అంబాసిడర్ కార్‌లో డ్రైవర్ ప్రక్కన కూర్చుని ప్రయాణం చేస్తూ ఉంటే హత్య చేశారు. హత్య చేసిన హంతకులు తెలుగుదేశం పార్టీకి చెందిన ........

మేడమ్ స్పీకర్ః రాజశేఖర్ రెడ్డిగారు ...........

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఉండమ్మా, నన్ను రౌడీ అనటం బాగుందా? నేను ఏదైనా ఎక్స్‌ప్లనేషన్ చెప్పుకోవలసి వస్తే అది తప్పు చేస్తున్నట్టా అని అడుగుతున్నాను . నా స్వంత తండ్రిని హత్య చేసిన హతకులు తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రుల ఇళ్లలో తలదాచుకుంటే, పోలీస్ అరెస్టులు కానివ్వకుండా తెలుగుదేశం పార్టీ మంత్రులు కాపాడుతూ ఉంటే, వారికి ముఖ్యమంత్రిగారు స్ట్రెయిట్‌గా ఇంటర్వ్యూలు ఇప్పిస్తూ ఉంటే, ఆ కేసులలో ఉన్న వారికి ఇంటర్వ్యూలు ఇప్పిస్తూ ఉంటే, అది రిపోర్టు అయితే కూడా వారితో ఏ ఒక్కరి పైనా కూడా ప్రతీకార చర్య తీసుకోవాలనే ఆలోచనకు రాలేదు. నాకు సంబంధించిన ఏ ఒక్కరికీ ఆ విధమైన ఆలోచన రాకుండా చర్య తీసుకున్నానని సవినయంగా మనవి చేస్తున్నాను. నాకు పూర్తిగా నమ్మకం ఉంది. చట్టం ఏదో ఒక రోజున తన పని తను చేసుకుపోగలగాలి, ప్రజాస్వామ్య రాజ్యంలో. ఈ రోజు కాకపోయినా, రేపైనా న్యాయం అనేది జరుగుతుంది. చట్టం తన పని తను చేసుకుపోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను. హోమ్ మంత్రిగారు రాష్ట్రం మొత్తం శాంతి భద్రతలు పరిరక్షించవలసిన వారు. మీరు హంతకులకు పోలీస్ ఎస్కార్ట్ ఇస్తున్నారు. మా వల్ల ఎంత చిన్న తప్పు జరిగినా కేసులు పెట్టండి, రుజువులు చేయండి, నడి బజారులో ఉరి తీయండి. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. కొంత మా పైన కంపాషన్ ఉంచండి. ఈ రోజు మీరు అధికారంలో ఉండవచ్చు, రేపు ఇంకొకరు అధికారంలో ఉండవచ్చు. అధికారంలో ఉన్నారని, మమ్ములను రౌడీలుగా చిత్రీకరించాలని చూస్తున్నారు. నాకు తెలుసు, అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని వేలమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రౌడీ షీటర్లుగా చూపిస్తున్నారు. అధికారం చేతిలో ఉంది కాబట్టి రౌడీ షీటర్లుగా ముద్రిస్తున్నారు. దయచేసి, శాంతిభద్రతలను పరిరక్షించవలసిన పని మీకు ఉంది. తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులను, మహా నాయకులను 302 మర్డర్ కేసులలో నుండి తీసివేసిన ఘన కీర్తి మీది మీ పార్టీది . మేము మాట్లాడితే సబ్జక్ట్ అంటారు. మీ ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడితే మాట్లాడవచ్చు. స్పీకర్‌గారికి కూడా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మేము మాట్లాడుతున్నప్పుడు ఈల్డ్ కానప్పుడు కూడా మేము మాట్లాడాలని ఒప్పుకున్నప్పుడు మా మైకులు ఎందుకు కట్ అవుతున్నాయి? హౌస్ ఆర్డర్‌లో రానప్పుడు కూడా మంత్రులకు కావాలసిన విధంగా మైకులు వస్తున్నాయి ఇది న్యాయమా? ఒకసారి ఆలోచన చేయండి. మీ గుండె మీద చేయి వేసుకొని మీ గుండెను అడగండి. మీ ఆత్మను అడగండి, మీరు చేస్తున్నది న్యాయం కాదని చెబుతుంది. నూటికి నూరు పాళ్లు మీరు చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః ఇటీజ్ నాట్ కరెక్ట్. మీరు చెప్పింది వాస్తవం కాదు. నేను అందరి సభ్యులను ఒకే విధంగా చూస్తున్నాను. ఎవరు ఆపర్చ్యునిటీ అడిగినా కూడా కాదనకుండా సాధ్యమైనంత వరకు ఇస్తున్నాను. దయచేసి ఆ విధంగా మాట్లాడడం భావ్యం కాదు. ప్లీజ్ డోంట్ స్పీక్ లైక్ దట్. స్పీకర్ పైన మోటివ్స్ అట్రిబ్యూట్ చేయవద్దని తెలియ చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మంచిది అలాగే. 1989వ సంవత్సరంలోను ముఖ్యమంత్రిగారు ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ఇచ్చిన డిక్లరేషన్‌లో తనకు నెలకు మూడు వేల రూపాయల ఆదాయం ఉందని ఇచ్చారు. 1994వ సంవత్సరంలో కంపెనీలో బోర్డుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యవసాయం తప్ప మరొక ఆదాయం లేదని డిక్లరేషన్ ఇచ్చారు. 1999వ సంవత్సరంలో కనీసం మా అందరి కళ్లకు కనపడేట్టు తనకు సంబంధించిన అఫీషియల్ ఆస్తులు రు.2000కోట్లు. Is it not the responsibility of the Chief Minister to prove that all this money which he has got is not ill-gotten money? The burden of proof lies squarely on the Chief Minister. He has definitely assets disproportionate to the known

sources of his income. తనకు ఉన్న ఆస్తులు మా అందరికీ తెలిసిన దానికి, ఉన్న వనరుల కంటే, తనకు ఉన్న జీతభత్యాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. నెలకు కేవలం రు.3వేల ఆదాయం అయితే, తనకు ఉన్న ఆస్తులు కోట్ల రూపాయలకు ఎలా పోయాయి? The burden squarely lies on the Chief Minister. విపరీతమైన ఎలిగేషన్సు ఉన్నాయి. ఒక్క పవర్ ప్రాజెక్టుల లైసెన్సింగ్‌లో పదుల, వందల కోట్ల రూపాయలు చేతులు మారాయి.

మేడమ్ స్పీకర్ః సబ్జక్ట్ ఏమిటి రాజశేఖర్ రెడ్డిగారు. ఐ విల్ నాట్ అలౌ.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః గడచిన మూడు సంవత్సరాలలో ప్రక్కన ఉన్న తమిళనాడు, కర్నాటకకు ఇచ్చిన రేట్లకంటే, మన రాష్ట్రంలో కనీసం రు.450కోట్లు అధికంగా ఇచ్చినట్లు ఆరోపణలు విపరీతంగా ఉన్నాయి. అటువంటి ఆరోపణలు ఉన్న తెహెల్ కా డాట్ కామ్ అనే వెబ్‌సైట్‌లో నూటికి నూరు పాళ్లు చెబుతున్నారు. కనీసం ముఖ్యమంత్రిగారు నెట్‌వర్క్స్ ఆస్తుల విలువ రు.2000కోట్లు ఉన్నాయని ఉంది. హైటెక్ ప్రభుత్వం ఇది. ఈ రు.2000కోట్లు నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఖర్చు పెడితే పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు పూర్తి అయిపోయేవి. ఈ రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే రిచ్చెస్ట్ పొలిటీషియన్ ఇన్ ది కంట్రీ అని చెబుతున్నారు. అటువంటి ఆరోపణలు పబ్లిక్ ఫిగర్ పైన వచ్చినప్పుడు, ఈ ఆరోపణలు నిజం కాదని రుజువు చేసుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రి పైన ఉంది. తప్పనిసరిగా రుజువు చేసుకోవాలి. దీని పైన సిబిఐ ఎంక్వైరీ వేయమని అడుగుతున్నాము. ఇంతకు ముందు కూడా దీని మీద సిబిఐ ఎంక్వైరీ వేయమని అడిగాము. ఈ విషయమై సిబిఐ ఎంక్వైరీ వేయమని ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు వెళ్లాము. కోర్టుకు వెళ్లక ముందు గవర్నరు గారి దగ్గరకు వెళ్లాము. అయ్యా గవర్నర్‌గారు, Please give permission to prosecute the Chief Minister because so many allegations are there on the Chief Minister. Please give us permission అంటే ఆయన పర్మిషన్ ఇవ్వలేదు. He has just glanced over and he kept silent మేము ఇచ్చిన రిప్రజెంటేషన్ల పైన, ఉత్తరాల పైన ఆయనగారు ఏవిధమైన చర్య తీసుకోకపోతే, మాకు తప్పనిసరై ఆంధ్రరాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు.........

మేడమ్ స్పీకర్ః స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ గురించి, యుటిఐ గురించి మాట్లాడుతానన్నారు. మీరు ఏమి మాట్లాడుతున్నారో ఏమి అర్థం కావడం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః హైకోర్టు గవర్నర్‌కు డైరెక్షన్ ఇవ్వడానికి అధికారం లేదనే టెక్నికల్ బ్యాక్‌గ్రౌండ్‌లో, మా రిట్ పిటిషన్‌ను డిస్‌మిస్ చేశారు.

మ.12 .00

ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు గవర్నరుకు డైరెక్షన్ ఇవ్వడానికి అధికారం లేదని , టెక్నికల్ గ్రౌండ్సు మీద రిట్ పిటిషన్‌ను డిస్‌మిస్ చేస్తే ......

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి ఒక నిముషం . మనం ఈరోజు డిస్కషన్ చేయాలనుకున్నది దేనిపై అంటె, స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు, యుటిఐ బ్యాంకు పై మాట్లాడాలి . ఆ సబ్జెక్టుపై మాట్లాడండి?
Then I will allow you to speak. వన్ అండ్ హాఫ్ అవర్ అయింది .

డా . వై .ఎస్ .రాజశేఖరరెడ్డి : వారు మాట్లాడినప్పుడు సబ్జెక్టుకు దూరం పోతున్నారని గమనించరు . వారు మాట్లాడారు కాబట్టి, మేము జవాబు చెప్పాల్సిన అవసరం వుంది . అవినీతికి సంబంధించిన సబ్జెక్టు కాబట్టే ఆ విధంగా

హైకోర్టు డిస్మిస్ చేస్తే, ఈ విధంగా డిస్మిస్ చేయడం అన్యాయం, తప్పు అని సుప్రీంకోర్టుకు వెళితే, స్పెషల్ లీవు గ్రాంటు చేయడం జరిగింది. అది సుప్రీంకోర్టులో పెండింగులో వుంది. ఆ మూడు కేసులకు సంబంధించి ఆ విధంగా అవబట్టే మిగతా 8 కేసులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు మేనేజ్‌మెంటు గురించి దేశం అంతా తెలుసు, ప్రపంచం అంతా తెలుసు. ఆయన ఆస్థులు స్వంత ఆస్థులు ఎంత ఎక్కువగా సంపాదించింది – రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఆస్థులు నాశనం అయినా ఎంత పోయినా, ఇబ్బంది లేదు అనేవిధంగా చేయడం గడచిన 5 – 6 సంవత్సరాలలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు చూస్తే అర్థం అవుతుంది. గడచిన 6 సంవత్సరాలలో రాష్ట్రానికి సంబంధించిన రెవిన్యూ లాసెస్ మనకు 16 వేల కోట్లు అయితే ముఖ్యమంత్రిగారి స్వంత ఆస్థులు మటుకు రెండు వేల కోట్లకు పెరిగాయి. అధ్యక్షా, ఈ విధమైన పరిస్థితిలో మరొక 8 కేసులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు మాన్యుపులేట్ చేశారు. నా స్వంత ఏడ్వకేటుతో ఈ కేసులు ఆంధ్ర హైకోర్టు కంటె, ఢిల్లీ హైకోర్టు లో చేయగలిగితే మేలు అయిన ఫలితాలు వుంటాయని చెప్పించగలిగాడు – నా ఎడ్వకేటు చెప్పిన మాట విన్నాను. కేసులు విత్‌డ్రా చేసుకోవాలని చెప్పాను. ఆ విధంగా కేసులు విత్‌డ్రా చేసుకున్న తరువాత, నా ఎడ్వకేటు, ఇద్దరం కలిసి ఇదే అసెంబ్లీలో ప్రెస్ కాన్ఫరెన్సులో ఎడ్రెసు చేయడం జరిగింది. ఆ ఎడ్వకేటు నా ప్రక్కన కూర్చుని అతని అడ్వయిజ్ వల్ల కేసులు విత్‌డ్రా చేసుకోమని చెప్పారు. ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం వుంది. విత్‌డ్రా చేసుకోవడానికి స్పెసిఫిక్‌గా కోర్టు పర్మిషన్ తీసుకోకపోవడం తప్పు. కోర్టు పర్మిషన్ తప్పకుండా వుండాలని వుంది. ఈ విధంగా ముందుకు వెళ్లాల్సి వస్తే ఈ కోర్టులో విత్‌డ్రా చేసుకోవడానికి స్పెసిఫిక్‌గా పర్మిషన్ తీసుకోకపోవడాన్ని ఢిల్లీ హైకోర్టు ఎడ్వకేట్లు చెప్పితే, ఇది ఏమయ్యా, ఈ విధంగా చేయడం అన్యాయం అంటె, పలుకడు మా ఎడ్వకేటు. ఎవరు అయినా కుడా –– ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వుండి మాన్యుపులేట్ చేయడంలో ఆయనకు ఆయనే సాటి. వీలుంటె, ఎవరిని అయినా మేనేజ్ చేయగలవాడు అనే దానికి సంబంధించి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేవలం నాలుగు రోజుల క్రితం అన్నారు – ఎవరిని అయినా ఒప్పిస్తాను – నప్పిస్తాను – బిల్ గేట్స్‌ను అయినా మోసం చేస్తాను – నిన్ను తప్ప అని అన్నారు. నన్ను స్వయంగా చేయలేదు కాని ఇటువంటి వారితో చెప్పించి నన్ను కూడా మోసం ఎక్కడో ఒకసారి చేయగలవాడు – ప్రత్యేకమైన అభినందనలు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా కేసులు విత్‌డ్రా చేయబడిన కాని, దేవుడు అనేటటువంటి వాడు వున్నాడు. అదృష్టవశాత్తూ, కోర్టు కేసులో నేను ఒక్కరినే లేను. ప్రతి కేసులో నాతోబాటు మరి కొంత మంది ఇ వున్నారు. మా అదృష్టం – దేవుడు అనేవాడు వున్నాడు. నీతి నిజాయితి నిలుకడగా తప్పకుండా తెలుస్తుంది. నాతో బాటు మరికొంతమంది పిటినర్లు వున్నారు. నేను అయితే పర్మిషన్ ఇవ్వలేదు ఎడ్వకేటుకు. ఆ కేసులు విత్‌డ్రా చేసుకోవాలని చెప్పలేదు. మా కేసులు యథాతథంగా వుంచాలని ఆంధ్ర రాష్ట్ర హైకోర్టును ఆశ్రియించడం జరిగింది. వాటికి సంబరాధించి రీకాల్‌పిటిషన్ ఆంధ్ర రాష్ట్ర హైకోర్టులో వచ్చాయనే విషయం పూర్తిగా యధార్థం. నిజం ని లుకడమీద తెలుస్తుంది. ఏ విధమైన ఇబ్బంది లేదని మనవిచేస్తున్నాను. ఒక విషయం దయచేసి గమనించాలి ––మనవి చేస్తున్నాను. ఇవాళ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రికి సబంధించి అందరికి తెలిసిని ఆస్థులు 20 కోట్లు అయితే తెలియని ఆస్థులు మొత్తం 2 వేల కోట్లు రూపాయలు. డాట్‌కామ్‌లో వచ్చిన న్యూస్‌కు సంబంధించి ఎంక్వయిరి చేస్తే నూటికి నూరు పాళ్లు నిజమని తెలిసన తరువాత దీనికి సంబంధించి చర్చకు అనుమతి ఇవ్వాలని మిమ్మల్ని కోరాము. దయచేసి, అంగీకరించి అనుమతించారు. తప్పనిసరిగా మీ అనుమతితోబాటు మేము అడిగాము. ముఖ్యమంత్రికి సంబంధించి డిస్‌ప్రపోర్షనేట్ అసెట్స్ మన అందరికి తెలిసిన వనరులు కంటె, కూడా ఎక్కువ ఆస్థులు వున్నాయి. ఇవి అవినీతిద్వారా సంపాధించిన ఆస్థులు కాబట్టి రుజువు చేసుకోవలసిని బాధ్యత – కరప్షన్ చట్టం ప్రకారం నూటికి నూరుపాళ్లు ముఖ్యమంత్రికి వుంది అని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ విధంగా రుజువు చేసుకోవడానికి సిబిఐ ఎంక్వయిరి తప్ప వేరే మార్గము లేదు – లేదు – లేదు అని మనవి చేస్తున్నాను. దయచేసి సిబిఐ ఎంక్వయిరి వేయండి? సిబిఐ ఎంక్వయిరిలో మాలాంటి వారికి సంబంధించి, మేము కూడా గడచిన 23 ఏళ్లు రాజకీయంలో వుండి, ఆఖరికి అవినీతి ద్వారా సంపాధించాము అని ఏ కొంచెం అయినా అపనమ్మికం, ఆలోచన వుంటె సిబిఐ ఎంక్వయిరి మా పై కుడా

వేయండి కట్టుబడి వుంటాము . దయచేసి, ఒప్పుకోండి? గడచిన 23 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ముఖ్యమంత్రిగారు , మీ నిజాయితిని రుజు చేసుకోండి . మా మీద ఏమైనా అనుమనాలు వుంటె, మా పై కూడా ఎంక్వయిరి వేయండి? మీరు పారదర్శకత – పారదర్శకత – పారదర్శకత అని మెద్దెలు, మేడలు ఎక్కి ప్రతి రోజూ మట్లాడతారు – పారదర్శకత – ట్రాన్సుపరెన్సి వుందో లేదో – కాని ప్రజలను మోసం చేసి కోట్లను కొళ్లగొడుతున్నారు . దేశం, ప్రపంచానికి తెలియంది కాది . దానికి సిబిఐ ఎంక్వయిరి తప్ప వేరే మార్గము లేదుని చెప్పుతున్నాను . మీరు, పారదార్శకత కోసం అయినా సిబిఐ ఎంక్వయిరి ని ఎలౌచేయండి? ఇన్స్టిట్యూట్ చేయండి? మాపై కూడా వేయండని సవినియంగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కోళ్ల అప్పల నాయుడు (ఉత్తరపల్లి) : ఇవాళ దీనిని చూసినట్లయితే దేశం నవ్వుతుంది . ప్రజలు అసహ్యాయించుకుంటారు . నేను, సంజీవరెడ్డిగారి ప్రభుత్వం దగ్గర నుంచి ఈనాటివరకు కూడా వున్నాను . కాని ఆ మధ్య వెంకగళరావుగారి పాలనలో మాత్రం లేను . అందరి పాలనలో శాసనసభ్యునిగా వున్నాను . నేను సభలో కుడా ఎంతో చాలా పెద్దవారి ఉపన్యాసాలు విన్నాను . ఎంతో పెద్దవారు ఉపన్యాసాలు ఇచ్చారు . సూచనలు చేశారు . అందరు కలిసి పనిచేశారు . రాష్ట్ర అభివృద్ధికి పని చేశారు . కాని ఇవాళ చూసినట్లయితే, వ్యక్తిగతమైన ధూషణ,భూషణలతో గౌరవ ముఖ్యమంత్రి మీద ఒక గౌరవ ప్రతిపక్ష నాయకుడు అభియోగాలు చేయడం నేను ఎన్నడూ చూడలేదని మనవిచేస్తున్నాను . ఏదైనా పరిష్కారం చేసుకోవాల్సి వచ్చినప్పుడు అవతల కమిటీలు వున్నాయి . ఆ కమిటీల్లో, సభలో మాత్రం పరిష్కరించుకోవాలి . ప్రజలను వంచించేటటువంటి, మాటలు చేతలు చేసినటువంటి పరిస్థితి వుంది . ఎందుచేతనంటె, వారి లక్షణాలు, అవలక్షణాలు ప్రజలకు తెలుసు ఎందుచేతనంటె, నిన్న గాక మొన్న బై ఎలక్షన్స్‌లో ప్రజలు ఇచ్చిన తీర్పును కూడా గుర్తు పెట్టుకోవాలి . ఆ విధంగా వ్యవహరించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

మ. 12.10

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మొదట, ఈరోజు, ఈ చర్చ మొదలు పెట్టినప్పటికి, ఏది అయితే అనవసరం అయింది వుందో దీని మీద నేను నా యొక్క వ్యతిరేకతను ఎక్సుప్రెస్ చేస్తున్నాను . బేసిక్‌గా మెనం ఈ బడ్జెట్ మీద డిస్కస్ చేస్తాము అనుకున్నాము . పేపర్లో వచ్చే ఇష్యూస్ – డాట్‌కామ్ విషయంలో వచ్చిన న్యూస్ ను కోట్ చేస్తూ చెపుతున్నారు . మామూలుగా పేపర్లో వచ్చిన దానిని కోట్‌చేస్తూ క్వశ్చన్ చేస్తున్నాము . మాట్లాడుతున్నాము . పేపరులో వచ్చిన దానికి కొంత ఆథెంటిసిటి వుంది . ఏక్షన్ తీసుకోవడానికి స్కోప్ వుంది . డాట్ కామ్ కోట్ చేస్తున్నప్పుడు ఇటువైపు సభ్యులు గాని, ఎవరు అయినా ఆరోపణ చేయడానికి ఆస్కారం వుంటుంది . ఇంతకు ముందు పేపర్లో అనేక సందర్భాల్లో చూశారు . సెక్సు దీంట్లో వచ్చినప్పుడు కూడా సినిమా ఏక్టర్సుకు తలకాయలు తీసుకొచ్చి మిగితా వాటికి పెట్టి రిలీజ్ చేసినప్పుడు, డాట్‌కామ్ కూడా చర్చకు వచ్చింది . ఆరకంగా ఎవరు అయితే రెస్పాన్సిబుల్ లేనటువంటి డాట్‌కామ్స్ లేకపోతే, ఎలక్ట్రానిక్ దాంట్లో వచ్చినా, దానికంటె, మిగతా దాని మీద చర్చించుకోవడం మంచిది . ప్రభుత్వం సైడ్ వున్న వారిపై అభియోగాలు వున్నా ఎవరిపై అభియోగాలు వున్నా చర్చించవలసిన అవసరం వుంది . అయితే దానిని ఇంకో టైమ్‌లో , వేరే సందర్భంలో డిస్కషన్ చేస్తే బాగా వుండేది . ఈరోజు సబ్జెక్టు ఓపెన్ చేశారు . ఓపెన్ చేసిన తరువాత ఏది అయితే బెసిక్‌గా నాకు అర్థం అయినంతవరకు ఆ పేపరులో చూసిన దాంట్లో ప్రభుత్వానికి సంబంధించి ఒక ఇష్యూ వుంది . గ్లోబాల్ ట్రస్టు బ్యాంకు, యుటిఐ బ్యాంకు, వీటికి సింబంధించి న బ్యాంకులో ప్రభుత్వం – దాంట్లో డబ్బులు చాలా చెందుతుంది . రెగ్యులర్‌గా వుండె స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదారాబాదులో, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన లావాదేవీలు వుండాలి . రిజర్వు బ్యాంకు యొక్క పర్మిషన్ తీసుకోకుండానే దాంట్లో చేశారని , ప్రభుత్వానికి సంబందాంచి ఇది వుంది . దీనపికి సంబంధించి మంత్రిగారు గాని, ఆర్థిక మంత్రిగారు గాని ముఖ్యమంత్రిగారు గాని దీనిపై వివరణ ఇవ్వాలి . దాని పరిస్థితులు ఎప్పుడు అయినా ఇంకో సంధర్మంలో చెప్పవచ్చు . వ్యక్తిగతమైన విషయాలలోకి పోకూడదు .

ఏది అయితే ఆథెంటిసిటి లేని విషయంలో తక్కువ డిస్కసచేసి మిగితా అలిగేషన్స్ వున్నాయో వారు చెప్పడానికి వారికి అవకాశం వుంది . వారు చెప్పాలని చెప్పుతున్నాను . ప్రతి విషయంలో టైమ్ వేస్టు చేసి ఎంక్వయిరి అని అనడం సరైని విషయం కాదని చెప్పుతున్నాను . దయచేసి, శ్రీ రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ, ఎప్పుడు, ఎక్కడ అవకాశం వచ్చినా గాని, బిజెపిని, టిడిపి ని విడగొట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి బిజెపి – టిడిపి కలిసి పని చేస్తున్నారు

( డా. ఎం . వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు .)

కలిసి వుంటామని, ఇక్కడే కాదు, కేంద్రంలో కూడా కలిసి వుంటామని మనవిచేస్తున్నాను . సమయం దొరికినప్పుడల్లా, విడదీయాలని ప్రయత్నం మాత్రం చేయకండి? మిగతా ఇష్యూస్ మీద డిస్కస్‌చేయండి? ఈ సభా సమయాన్ని వృధా చేయవద్దని – దీనికి త్వరగా ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరుచున్నాను . తరువాత బడ్జెట్ డిస్కషన్ ప్రారంభించాలని నేను మా పార్టీ తరఫున కోరుచున్నాను .

ఛైర్మన్ : ఇంద్రసేనారెడ్డిగారు, ఈ డిస్కషన్ అంతా ... without a formal motion, it has ben brought before this House. Many issues have been raised and not even a notice was given by the Hon'ble Leader of the House. మీరు అంటున్నారు . అన్నిటిమీద వాట్లాడదామని అంటున్నారు . మాట్లాడింది అంతా ఎక్సుపంజ్ చేయాల్సి వస్తుంది . Let us not take it because it creates a very bad precedent. Without formal motion we have brought so many things. We are asking the other side to confine themselves to certain relevant points. If that is the case, we have to expunge what all he said other than all those particular points. Should we do it? I request every member to take this matter very seriously because it is going to create very bad precedent.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : మీరు చెప్పింది చాలా రిలవెంటు పాయింటు . కాని, ఇంతకు ముందు వున్న అసెంబ్లి వేరు, ఇప్పుడున్న అసెంబ్లి వేరు . ఓపికతో వినిండి? ఇంతకు ముందు ఈ కల్చరు లేదు . ఇప్పుడు ఈ కల్చరు వచ్చింది . ఇంతకు మందు మనం మాట్లాడుతున్న దాంట్లో డిస్కషన్ చేసిన తరువాత ఏది అయితే డిస్కషన్ చేయగలిగిన పాయింట్సు వుంటాయో, వాటిని మాత్రమే ప్రింటు రూపంలో ప్రజలకు వెళ్లేది . రికార్డుల్లో వుండేది . ఇప్పుడు మనం మాట్లాడుతున్నటువంటిది వాంటెడ్‌గానో అన్ వాంటెడ్‌గానో ప్రజల ముందుకు పోతున్నది . తరువాత మనం ఏది అయితే రెస్ట్రిక్టు చేస్తున్నామో ఇది రికార్డులో వుండవద్దు, రికార్డుల్లో వుండాలని చెప్పుతున్నామో అది ప్రింటులోకి, రికార్డులోకి పోతుంది . ప్రజల రికార్డుల్లోకి అప్పుడే వెళ్లిపోతుంది . ఛైర్‌లో వుండేవారు అప్పటికప్పుడు కట్‌చేసి వుంటె – ఆపితే బాగా వుండేది . డిస్కషన్ బట్టి పోతుంది . మనం రూల్సు ఫ్రేమ్ చేసుకున్నాము . ఆ రకంగా ముందుకు పోవాలి .

SRI Y.RAMAKRISHNUDU: It is not good. అందుచేత ఏమి జరిగింది అని చెప్పడంతో టైమ్ వేస్టు అవుతుంది . డిబేట్‌లోకి వెళ్లడం బెటర్ . If at all anything is there a reply will be given by the Hon'ble Chief Minister. We will close it and then we will switch on to the Budget Discussion.

SRI N.INDRASENA REDDY: O.K., it is left to the Chair. Let us conlude this particular subject immediately. ఇప్పటికే ఎక్కువ టైమ్ వేస్టు చేశామండి?

CHAIRMAN: The discussion on adjournment motion should be confined to two hours. if we are to allow discussion on this. On what all Hon'ble Leader of the Opposition has said, it will take another two hours. You have said a very relevant point. We must be very cautious hereafter because the

process of expunction has become almost infructuous with the live telecast. Before we decide whether something is relevant or not and objectionable or not, it is seen outside and heard outside. So, we must be very cautious hereafter. Another thing is that there is a very tricky situation because the Hon'ble Leader of the Opposition has said so many things. He has brought many unnecessary things and on all these things the other side will take another two hours. Should we not give time to them?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నేను వారిని మాట్లాడవద్దని చెప్పడం లేదు అధ్యక్షా. మాట్లాడడానికి ఎలొచేయండి? అక్కడ మాట్లాడవద్దని నేను చెప్పలేదు. మీరు మాట్లాడేటప్పుడు we are not discussing on the adjournment motion. We are discussing on a separate subject which was allowed by the Hon'ble Speaker. దాని తరువాత వచ్చిన సీక్వెన్సెస్ ద్వారా సబ్జెక్టు మీద మాట్లాడుతున్నాము. Adjournment was disallowed, but Hon'ble Speaer allowed a particular discussion. కాబట్టి దీనికి దానికి లింకు లేదు.

మ. 12.20

SRI Y.RAMAKRISHNUDU: I have got one submission. అధ్యక్షా, ఆల్‌రెడీ నోటీసు రాజశేఖర రెడ్డి గారు, మిగతా మెంబర్సు అందరూ వారి పార్టీ తరపున ఇచ్చారు. రాజశేఖర రెడ్డి గారు సఫిషియంట్‌గా మాట్లాడడం జరిగింది. అందుచేత దానికి ముఖ్యమంత్రి గారు కూడా సమాధానం చెబుతారు. నోటీసులో కూడా రాజశేఖర రెడ్డి గారు వారి పార్టీ సభ్యులే ఇచ్చారు. వారి అందరి తరపున రాజశేఖర రెడ్డి గారు మాట్లాడారు కాబట్టి టైమ్ వృధా చేయకుండ మిగతా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. దీనితో మనం క్లోజ్ చేద్దాము.

చైర్మన్:- ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మునుగోడె) :- వన్ సబ్మిషన్ సర్ --

(అంతరాయం)

చైర్మన్:- గోవర్ధన్ రెడ్డి గారు, ప్లీజ్ వెయిట్.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- అధ్యక్షా, డ్యూరింగ్ డిస్కషన్ - ఒక విషయం చెప్పి ఒక మంత్రి గారు నా పేరు చెప్పారు. ఏమంటే గోవర్ధన్ రెడ్డి గారు రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. కాబట్టి దాని పైన ఇది కూడా అటువంటిదే అని చెప్పి అన్నారు. దానికి నేను చెప్పేది ఏమంటే ------

( గౌరవ స్పీకర్ గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. I am not allowing anybody. I will not allow anybody.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ రోజు పత్రికలలో వచ్చినటువంటి యు.టి.ఐ బ్యాంకుకు సంబంధించి, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకుకు సంబంధించి సుమారుగా కొన్ని కోట్ల రూపాయలు ఏవైతే సామాజిక సేవలకు నిర్దేశించారో వాటిని కమర్షియల్ బ్యాంకులలో కాకుండా వీటిలో పెట్టడంలో ఆంతర్యం ఏమిటి అని చెప్పి నేను అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకించి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ఎస్‌బిహెచ్ కి సంబంధించినంత వరకు కొన్ని గైడ్‌లైన్స్‌తో సామాజిక సేవలు అందిస్తున్న విషయం అందరికీ తెలుసు. దానితో కాకుండా ఈ యుటిఐ కి కాని, ఇతర బ్యాంకులకు కాని మన నిధులను తరలించడంలో

ఉన్న ఉద్దేశాలను అనేకమంది అనేక రకాలుగా భావిస్తున్న పరిస్థితి ఉంది. దానికి సంబంధించిన అనేక విషయాలు పత్రికలలో వచ్చాయి. దాని విషయంలో నేను కోరేది ఏమంటే అనేక డాక్యుమెంట్స్ whether they are right or wrong వీటి అన్నిటి గురించి మన ముందు ఉన్నాయి. If they are false documents, we can prosecute them. ఒకవేళ వాస్తవాలు అయితే ----

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- డాట్ కామ్‌లో ఇచ్చిన దానికి ప్రాసిక్యూషన్ లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నేను అనేది, పత్రికలలో వచ్చిన వార్తలకు సంబంధించి ఏవైనా తప్పులు ఉంటే డిఫమేటరీ నోటీసు ఇచ్చి you can prosecute. కాని ఈ వార్తలు తప్పు అనుకుంటే వాస్తవ విషయాలు పరిగణనలోకి తీసుకుని ఈ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకత్వంతో వ్యవహరిస్తున్నది అంటున్నందున వాస్తవ విషయాలు ఏమిటో, ఇందులో ఉన్నవి సత్యాలో, అసత్యాలో తెలియజేయవలసిన అవసరం ఉంది. సభా సమయం వృధా చేయక వాస్తవాలు పరిశీలనలోకి తీసుకుని ఎస్‌బిహెచ్‌కి ఉన్న నిధులు ఎందుకు మరలించారు? దీనికి కారణం ఏమిటి అని చెప్పాలి. ఇది దివాళా తీయడం వల్ల కమర్షియల్ బ్యాంకులు సేవా భావంతో ఉన్న బ్యాంకులు లేకుండా పోవడం వల్ల ప్రైవేటైజేషన్ బ్యాంకులకు మనం కనీసం సేవ చేసే పరిస్థితి లేకుండా పోతుంది. కాబట్టి దయచేసి పరిశీలించవలసిన అవసరం ఉంది. ఇక్కడ చేసుకున్న ఆరోపణలకు సంబంధించి తమరు ఆలోచించి ఏ రకమైన ఎవరి మీద వచ్చినా, ఎక్కడ వచ్చినా వాటిని తీసుకోవడం అవసరం. ఇంతకు ముందు మేము గవర్నరుగారి ద్వారా "Corruption through the eyes of the media" పూర్తి వివరాలతో గవర్నరు గారికి అందజేయడం జరిగింది. ఏమైనా సరే, ఎవరి మీదనైనా సరే ఉన్న వాస్తవాలను వెలుగులోకి తీసుకు రావాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, there is a saying that Ceasor's wife should be above suspicion. Here charges have been made. A charge has been made by opposition that the Chief Minister is not only Chief Minister, but also Chief Executive Officer of Andhra Pradesh incorporated.

Madam, a case was also filed in the High Court of Andhra Pradesh, but the Court said, "No, you cannot compel the Governor". The Supreme Court said that that the Governor has all the powers. It has come in the newspapers. The Chief Minister should prove his bonafides over here. He should clear his case because he is the Chief Minister of Andhra Pradesh. Madam Speaker, he is a free person. Let him give point by point or paragraph by paragraph rebuttal of whatever has appeared in the newspapers or dotcom. He can file a defamation case. He can become more rich by claiming crores of rupees as damages. He can file that. Secondly, the important point is as far as I am concerned, I find a very astonishing thing. The land value appears to be about 5 billion dollars or Rs.22,000 crores. The Chief Minister has to rebut all these allegations. Let him give a detaialed statement, Madam Speaker.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, చాలా బాధాకరమైన పరిస్థితి. ఈ మాట ఎందుకు అంటున్నాను అంటే ఇది బడ్జెటు సెషన్. బడ్జెటు సెషన్‌లో చాలా అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాలను ఉపయోగించుకుని ప్రతిపక్షం వారు ఎప్పుడూ కూడా అడగవచ్చు. పాలక పక్షం ఎప్పుడూ కూడా సమాధానం చెబుతున్నాము. నిన్నా, మొన్నా గవర్నరు గారి అడ్రస్‌లో మాట్లాడారు. అదే మాదిరిగా బడ్జెటులో మాట్లాడుతున్నారు. ఎప్పటికప్పుడు మేము కూడా సమాధానం చెబుతున్నాము. ఈ రోజు చూస్తే ఇంతకు ముందు ఒవైసీ గారు, ఇంద్రసేనా రెడ్డి గారు, నర్సింహయ్య గారు మాట్లాడారు. ఇప్పుడు చూస్తే ఒక డాట్ కామ్‌లో వచ్చిన విషయం. డాట్ కామ్ అన్నది ఎవరైనా క్రియేట్ చేసుకోవచ్చు. ఏమైనా పెట్టుకోవచ్చు. ఎవరైనా పెట్టుకోవచ్చు. లీగల్ యాక్షన్ లేదు. ఇప్పటివరకు అయితే అలాంటి ప్రొవిజన్ లేదు. ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు. డాట్ కామ్‌లో వచ్చింది అని ఎవరో చెబితే నేను కూడా చూసి రిజాయిండర్ ఇచ్చాను. అది కూడా పబ్లిష్ చేశారు. అది తేలేదు కానీ ఏవైతే ఆరోపణలు

వచ్చాయి అని చెప్పారో అది పట్టుకుని ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేశారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా మీరు చూస్తే ఇచ్చిన నోటీసు ఒక విధంగా ఇచ్చారు. ఇక్కడ రెయిజ్ చేసింది ఇంకో రకంగా చేశారు. సబ్జెక్టుకు కన్‌ఫైన్ కాకుండా రాజశేఖర రెడ్డి గారు పిసిసి ప్రెసిడెంటుగా అయినప్పటి నుంచి లేకుంటే ఆయన రాజకీయ జీవితంలో టిడిపి పైన ఎప్పటి నుంచి పోరాడుతున్నారో అప్పటి నుంచి మళ్లీ అన్నీ కూడా మాట్లాడారు. ఈ రోజు ఎంత బాధాకరమైన పరిస్థితి అంటే నేను ఎవరినీ కూడా – మీరు చూస్తున్నారు – నేను రాజకీయంగా చాలా మందితో విభేదిస్తున్నాను తప్ప వ్యక్తిగతంగా ఎక్కడా కూడా పోరాటం చేయలేదు. కొంతమంది వ్యక్తిగత పోరాటం చేస్తేనే రాజకీయ లబ్ధి పొందవచ్చు అనుకుంటారు. అపోజిషన్‌లో ఉన్నప్పుడు నేను ముఖ్య మంత్రులతో పోరాడాను. ఎప్పుడూ కూడా రాజకీయ సిద్ధాంతాల పైన విభేదిస్తున్నాము. లేకుంటే కొన్ని సమస్యల పైన విభేదిస్తున్నాము తప్ప వ్యక్తిగతంగా ఎప్పుడూ కూడా కాదు అని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఇక్కడ ఎంతో విజ్ఞులం ఉన్నాము. రాష్ట్ర ప్రజానీకం ఉన్నారు. అందరూ కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ కానీ, నోటీసు కానీ చూస్తే ఏదైతే యుటిఐ బ్యాంక్ ఉన్నదో, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ ఉన్నదో దానిని గురించి మాట్లాడారు. అది నెపం పెట్టుకుని ఒక ఫిక్షన్ ఊహా జనితం చేసి ఎన్ని ఆరోపణలు చేయాలో అన్నీ చేసి ఈరోజు మాట్లాడుతున్నారు. యుటిఐ బ్యాంక్, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ ఆ విధంగా ఎస్‌బిఐ కాకుండా కమర్షియల్ టాక్స్ కలక్టు చేసుకోవడానికి ఇచ్చాము అని చెప్పి మాట్లాడారు. ఇది మేము కూడా చేసింది కాదు. అధికారులు అందరూ కూర్చుని మాట్లాడుకుని ఒకటి ఆలోచించారు. అందులో కూడా ఈ రోజు చూస్తున్నాము. ఎస్‌బిహెచ్ ఈ రోజు సరిగా అనుకున్న సమయానికి డబ్బులు కట్టడం లేదు. ఆ విధంగా వీళ్లంతా డబ్బులు కలక్టు చేసిన తరువాత రు.250 కోట్లు హైదరాబాద్‌లో కమర్షియల్ టాక్స్‌లో ఆదాయం వస్తుంది, ఆ విధంగా రు.250 కోట్లు ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేయాలి అంటే అలాంటి మెకానిజమ్ ఎస్‌బిహెచ్‌కు లేదని అందువల్ల నెలా, రెండు నెలలు పడుతున్నది అని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఎవరైతే ఉన్నారో వారు కూడా చాలా సార్లు తప్పు పట్టారు.

మ. 12.30

ఈ ఎకౌంట్ రీకన్సైల్ కావడం లేదు. ఇది కరెక్ట్ కాదు కాబట్టి ఇవన్నీ ఆలోచించుకోవలసిన అవసరం వున్నదని నాలుగైదు సార్లు తప్పు పట్టిన తరువాత అధికారులంతా కూర్చుని ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ రోజు మిత్రులు యు.టి.ఐ. గురించి మాట్లాడుతున్నారు. యు.టి.ఐ. బ్యాంకులో 61.5 శాతం ఈక్విటీ యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాది వున్నది. 1964వ సంవత్సరములో పార్లమెంట్‌లో ఒక యాక్ట్ ద్వారా యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సబ్సిడరీగా యు.టి.ఐ. బ్యాంకు వచ్చింది. వాళ్లు ఇక్కడకు వచ్చినప్పుడు మేము మొత్తం కంప్యూటరైజ్ చేశాము. ఈ కంప్యూటరైజేషన్ వలన కొన్ని లాభాలు వున్నాయి. ఈ రోజు ఎకౌంట్స్ అన్నీ కుడా ఎప్పటికప్పుడు మేమంతా ఎకౌంట్ ఫర్ చేయగలుగుతాము, ఆ విధంగా చేసి 24 గంటలలో క్రెడిట్ తీసుకోవడం కానీ ఫుల్ ఎం.ఐ.ఎస్. మెయిన్‌టైన్ చేయడం కానీ డెడికేటెడ్ బ్రాంచెస్ నుంచి కానీ, అదే మాదిరిగా ఈ రెమిటెన్సెస్ క్రింద రాత్రింబవళ్లు చేసి మీకు ఇస్తామని వాళ్లు ఆఫర్ చేశారు. ఆ ఆఫర్‌లను గవర్నమెంట్ ఎగ్జామిన్ చేసింది. ఇంతకు మునుపే చెప్పినట్లు రూ. 250 కోట్లు కాదు రూ. 300 కోట్ల నుంచి రూ. 310 కోట్లు హైదరాబాద్‌లో కమర్షియల్ ట్యాక్సెస్ నుంచి వస్తున్నాయి. దీనికి ఒక నెలో, 15 రోజులో వాళ్లు బ్యాంకులలో డబ్బులు పెట్టుకుని గవర్నమెంట్‌కు రెమిట్ చేయకపోతే గవర్నమెంట్‌కు వచ్చే ఇంటరెస్ట్ పోతుంది. రెండవది ఈ రోజు క్రూషియల్ బ్యాలెన్స్ క్రింద డబ్బులు లేకుండా అవస్థలు పడే పరిస్థితులలో బ్యాంకులోనే 30 రోజులు పెట్టుకుని మనకు అడ్జస్ట్ అయిపోతే ఇక్కడ క్రూషియల్ బ్యాలెన్స్‌లకు కూడా ఇబ్బందులు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో వీళ్లు ఆలోచించారు. మూడు వేల అయిదు వందల కోట్ల రూపాయలు ఈ విధంగా నెలో, పదిహేను రోజులో, ఒక్కొక్కసారి ఇంకా ఎక్కువ సమయం డిలే అయ్యే పరిస్థితి వస్తున్నది. దీని వలన కాలిక్యులేట్ చేస్తే 12 కోట్ల రూపాయల నుంచి 13 కోట్ల రూపాయల వరకు ఇంటరెస్ట్ మాత్రం సేవ్ అవుతుందని ఆలోచించారు. ఆ విధంగా ఆలోచించిన తరువాత ఈ రోజు యూనిట్ ట్రస్ట్ బ్యాంకుకు ఇది ఇవ్వాలని చెప్పి ఒక ప్రొసీజర్‌ను ఎస్టాబ్లిష్ చేశారు. అది కూడా ఈ రోజు గ్లోబల్ ట్రస్ట్ బ్యాకు కానీ, యు.టి.ఐ. కానీ దీనిలో మెర్జ్ అయ్యాయి. ఈ నిర్ణయం తీసుకుని the U.T.I. Bank Limited was given permission for receiving taxes on behalf of the Commercial

Taxes Department in the twin cities vide G.O.Ms.No.485 of Revenue (C.T.(iv)), dated 21-07-2000. 21.7.2000లో యూనిట్ ట్రస్ట్ బ్యాంకు కానీ, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు కానీ కలుస్తుందని ఎవ్వరు ఊహించలేదు. ఆ రోజున నేను ఫైనాన్స్ మినిస్టర్ దగ్గరకు వెళ్లాను. మాకు 11 కోట్లు లేదా 13 కోట్ల రూపాయలు కలిసి వస్తుంది, అదీగాకుండా మాకు వేస్ అండ్ మీన్స్‌లో అడ్జస్ట్ అవుతుంది, సరిగ్గా రావడం లేదు, వారిని చేయమని మేము రెకమెండ్ చేశాము. ఇంతవరకు కూడా కాలేదు. అదీ గాకుండా ఈ రోజు చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము. ఎస్.బి.హెచ్. తీసి వేయలేదు. ఈ రోజు చూసే While issuing orders, permitting U.T.I. to receive taxes on behalf of the Commercial Tax Department, it was clearly mentioned in para 3(1) that there is no obligation on the part of the dealers to open account with the U.T.I. and they can continue their accounts with their old banks including the State Bank of Hyderabad. It was further mentioned in the para 3(4) of the order that the State Bank of Hyderabad which is located in C.C.T., Office will not be asked to vacate and they can continue there for handling Government 00(Commercial Tax Department's) transactions. అంటే స్పష్టంగా ఎస్.బి.హెచ్. ఆపరేట్ చేయవచ్చు. కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో వాళ్ల బ్యాంకులు వుండవచ్చు. వాళ్లు గాకుండా యు.టి.ఐ. కూడా ఆపరేట్ చేసి ఒక వేళ వాళ్లు బెటర్ ట్రాన్సాక్షన్ ఇవ్వమని చెప్పాము. ఈ రోజు వేస్ అండ్ మీన్స్ కోసం 13 కోట్ల రూపాయల అధిక ఆదాయం వస్తుంది కాబట్టి యు.టి.ఐ. బ్యాంకులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 62 శాతం షేర్స్ పెట్టుకుని , ఆ బ్యాంకు అధికార యంత్రాంగం ఆలోచించి కొంతవరకు ఉపయోగపడిందని అనుకుంటే దానికి కూడా ఆరోపణలు చేసే పరిస్థితిలో వారు వున్నారంటే ఇక ఏమి చెప్పాలి. దానిని ఒక ఇష్యూగా పెట్టుకుని ఈ హౌస్‌ను ఇంత సేపు స్టాల్ చేశారంటే ఎంతో బాధగా వున్నది. వారు ఇప్పుడే కాదు, ప్రతి ఇష్యూలో ఇదే మాదిరిగా అడ్డము పడి, వాస్తవాలను తెలుసుకోకుండా ఏదో పేపర్‌లో వచ్చిందనో , ఎవరో మాట్లాడుకుంటున్నారనో , కనీసం వెరిఫికేషన్ కూడా చేసుకోకుండా మాట్లాడుతున్నారంటే ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షమా అని నేను అడుగుతున్నాను. ఎంత బాధ కలుగుతున్నదంటే మంచి పని చేసినా దానిని ఏదో ఒక విధంగా వక్రీకరించాలని ఆ విధంగా మాట్లాడే పరిస్థితికి వచ్చారు.

రెండవ విషయం రిపో బాండ్స్ అంటే ఏమిటనేది వారు ఒకరిద్దరిని అడిగితే ఒక అవగాహన వచ్చేది. బ్యాంకుకు వెళ్లి అడిగితే వారైనా చెప్పి వుండే వాళ్లు. గవర్నమెంట్‌కు ఈ రిపో బాండ్స్‌తో ఏ మాత్రం సంబంధం లేదు. చాలా మంది పబ్లిక్ ఇష్యూకు వెళ్లినప్పుడు బాండ్స్ రూపేణా గవర్నమెంట్ బాండ్స్ కొంటారు. బ్యాంకులు కొంటాయి. కొన్నప్పుడు బాండ్స్ ఇష్యూ చేస్తాము. ఇవి గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ కావచ్చు, ఆంధ్రా బ్యాంకు కావచ్చు, ఎస్.బి.హెచ్. కావచ్చు, ఎవ్వరైనా కావచ్చు. వాళ్లు కొన్న తరువాత వాళ్లకు లిక్విడిటీ ప్రాబ్లం వస్తుంది. లిక్విడిటీ కోసం వారు షేర్స్‌ను, బాండ్స్‌ను అమ్ముతూ, కొంటూ వుంటారు. డబ్బు కావాలన్నప్పుడు ఈ బ్యాంక్స్ తమ షేర్స్‌ను, బాండ్స్‌ను అమ్ముకుంటూ వుంటాయి. ఒక్కొక్కసారి రిపర్చేజ్ చేసుకుంటూ వుంటాయి. బ్యాంక్స్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్‌నుండి రు. 1000 కోట్ల విలువగల బాండ్స్ కొన్నాయనుకుంటే, వేరియస్ బ్యాంక్స్ వేరియస్ టైమ్స్‌లో వివిధ విలువలు గల బాండ్స్ కొన్నాయనుకుంటే, లిక్విడిటీ ప్రాబ్లం వచ్చినప్పుడు ఆబ్యాంక్స్ తమ ట్రాన్సాక్షన్ ద్వారా కొంటూ వుంటారు. ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి డిస్కౌంట్ కూడా వుంటుంది. వీటిని రిపో బాండ్స్ అంటారు. దీనికి కూడా ఒకసారి రూ. 35 కోట్లు , ఒకసారి రూ. 42 కోట్లు, మరొకసారి రూ. 74 కోట్లు అయింది. ఇదంతా కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు గవర్నమెంట్‌కు ఇచ్చింది. వారు కొన్నారు కాబట్టి ఇన్వాల్వ్ అయిపోయారు. అమ్ముడు పోయారు. ఒక్కొక్కసారి వీళ్లు చేసే ఆరోపణలు చూస్తూ వుంటే మనుషులుగా వున్న ప్రతి ఒక్కరు కూడా సిగ్గు పడవలసిన అవసరం వున్నది. ప్రజాస్వామ్యం సిగ్గుపడిపోతుంది .

ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఒక రోజు రాత్రికి రాత్రి వెళ్లి 12 గంటల సమయంలో వున్న ఫళంగా క్రిందకు రమ్మని అడిగిన మహానాయకుడు రాజశేఖరరెడ్డిగారని తెలియజేసుకుంటున్నాను. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? ఈ విధంగా రిపో బాండ్స్‌ను గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ గవర్నమెంట్‌కు ఇచ్చింది కాబట్టి వాళ్లకు, మాకు ఏదో సంబంధాలు వున్నాయని ఈ రోజు మాట్లాడే పరిస్థితికి వచ్చారు.

ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అడ్వాన్స్ ఇచ్చిందని అంటున్నారు. అడ్వాన్స్ ఇస్తే తెలుగుదేశం పార్టీ ఎకౌంట్స్ వున్నాయి. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ అంటే చిట్‌ఫండ్ కంపెనీ కాదు. వాళ్లు కూడా ఆర్.బి.ఐ. రూల్స్ ప్రకారం పని చేయాలి. తెలుగుదేశం పార్టీకి ఒక్క రూపాయి అయినా సరే గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ అడ్వాన్స్‌గా ఇచ్చి వుంటే నేను ఏ చర్యకైనా సిద్ధంగా వున్నానని తెలియజేసుకుంటున్నాను. ఈ మూడు ఆరోపణలు వారు చేశారు. వారు చేసిన మొదటి ఆరోపణకు సంబంధించి మేము ప్రధానంగా ప్రభుత్వానికి రూ. 13 కోట్లు ఆదా చేశాము. అదే మాదిరిగా వేస్ అండ్ మీన్స్ అడ్జస్ట్ చేసుకున్నాము. అది కూడా ఆర్.బి.ఐ.ని కన్విన్స్ చేయాలని అనుకుంటున్నాము. ఆర్.బి.ఐ. ఓన్లీ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌కే ఇచ్చారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు కూడా చెప్పాము. మనకు ఎప్పటికప్పుడు డబ్బులు అడ్జస్ట్ అవుతున్నాయి. ఇది తప్పా అని వారిని అడుగుతున్నాను.

రెండవ విషయం బ్యాంకులు డబ్బులు ట్రాన్సాక్షన్ చేసుకుంటూ బాండ్స్ పర్చేజ్ చేస్తే దానిని కూడా లాలూచీ క్రింద పెట్టి అభియోగాలు చేస్తే ఎంత బాధాకరమో ఆలోచించాలని కోరుతున్నాను. మూడవ విషయం ఒక్క పైసా కూడా ఎకౌంట్ నుంచి తీసుకోకపోయినా , రూ. 13 కోట్లు ఆదా చేసినా, ఎన్నికలలో అడ్వాన్స్‌లు ఇచ్చి వేశారని వారు మాట్లాడే పరిస్థితికి వస్తున్నారంటే ఆ మాట గుండె మీద చెయ్యి వేసుకుని మాట్లాడాలి. ఆలోచించుకోవాలి. వారు చేసే ఈ గొడవ వలన ప్రజలు వారిని అప్రిసియేట్ చేస్తారా? అభినందిస్తారా? వారు ప్రజల దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని వెడతారనేది వారినే ఒకసారి ఆలోచించుకోవలసినదిగా కోరుతున్నాను. ప్రతిపక్షంవారు వాస్తవాలను బేస్ చేసుకుని మాట్లాడాలి కానీ ఇష్ట ప్రకారం మాట్లాడడం కాదు.

అదే మాదిరిగా హైటెక్ సిటీ దగ్గర 5 ఎకరాలు ఇచ్చారని అన్నారు. హైటెక్ సిటీ దగ్గర ఇవ్వలేదు. ఈ రోజు గ్లోబల్ ఇనిస్టిట్యూట్స్ ఫర్ ఇన్సూరెన్స్ అండ్ ఫైనాన్స్ క్రింద కాలేజ్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ ఫైనాన్స్ క్రింద హైదరాబాద్‌ను ఇన్సూరెన్స్ క్యాపిటల్‌గా చేయాలని ఈ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పోరాడి బాంబే తరువాత హైదరాబాద్‌ను ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ సర్వీసెస్ క్యాపిటల్‌గా చేయాలని వంద ఎకరాలు పెట్టి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను ఎస్టాబ్లిష్ చేశాము.
మ. 12.40

ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఐఆర్‌ఎ (ఇన్యూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ) ఏదయితే వుందో దాని క్యాపిటల్‌ను హైదరాబాదులో పెట్టవలసిందిగా కోరాము. దానికి ప్రధానమంత్రి సుముఖంగా వున్నారు. కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ సుముఖంగా వున్నారు. దీనికి కావలసిన కాలేజ్ కావాలని వరల్డ్ వైడ్ మంచి యిన్‌స్టిట్యూషన్ రావాలని మంచి ఎంఒయు చేశాము. ఆ ఎంఒయు ప్రకారం Global Institute of Insurance and Finance Company, either Imra or Gerogia State of U.S.A.,తో ఒక ఎగ్రిమెంట్ చేసుకోవాలని, ఎగ్రిమెంట్ చేసుకున్న తరువాత రు. 2 కోట్లు కార్పస్ ఫండ్ మొబిలైజ్ చేయాలని, ఆ రెండు ఆపరేషన్‌కు వస్తే లక్ష రూపాయలతో ల్యాండ్ యిప్పిస్తామని చెప్పాము. ఏ బ్యాంక్ అయినా, యిన్సూరెన్స్ కంపెనీ అయినా హెడ్‌క్వార్టర్స్‌ను హైదరాబాదులో పెడతామంటే 100 ఎకరాల భూమిని కేటాయించిన దానిలో నుండి కావలసిన ల్యాండ్ యివ్వడానికి సిద్ధంగా వున్నామని తెలియజేసుకుంటున్నాను. ఎవరికైనా యిన్‌ఫ్లూయెన్స్ వుంటే ఐదారు యిన్సూరెన్స్ కంపెనీలను హైదరాబాదుకు తీసుకొని రండి. కానీ వచ్చే, వచ్చే కంపెనీలను పాడుచేయవద్దని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, కొన్ని వాస్తవాలు వున్నాయి. ఇంద్రసేనారెడ్డిగారు, ఓవైసి గారు, నర్సింహయ్య గారు కొన్ని విషయాలు అడిగారు. మీరంతా శాటిస్‌ఫై అయినారని నేను అనుకుంటున్నాను. లేకపోతే ఏమీ చేయలేను. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నాను తప్ప నా స్వార్థం కోసం కాదని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ సమస్య ఒకటే. ఈరోజే కాదు, ఎన్నికలప్పటి నుండి చూస్తున్నాము. ప్రతిపక్ష నాయకుడు ఏమి మాట్లాడుతున్నారో, ఏవిధంగా మాట్లాడుతున్నారో గమనిస్తే ఒక్కొక్కసారి చాలా బాధ కలుగుతుంది అధ్యక్షా. ఎన్నికలప్పుడు ఎన్ని ఆరోపణలు చేశారనేది పత్రికలు చూస్తే తెలుస్తుంది. ''జైలు ఊచలు లెక్కపెట్టిస్తా'' '' పోలీసులు, దేశం ఏజెంట్స్, మీఅంతు చూస్తా '' చంద్రబాబుకు కటకటాలు తప్పవు -వైయస్ జోస్యం''

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, '' అధికారంలోకి వస్తే అంతు చూస్తా, పోలీసులపై నిప్పులు చెరిగిన వై. యస్. రాజశేఖర రెడ్డి గారు''. '' బాబు ఆత్మహత్య చేసుకుంటే కోటి రూపాయలు యిస్తా'' . వీటన్నింటినీ చూసి నేను ఒక మనిషిగా బాధపడుతున్నాను. ఇవన్నీ మిమ్మలను అంటే ఎలా వుంటుందో ఆలోచించండి. '' జైల్లో పెట్టి చిప్ప కూడు పెడతా '' . మనుషులుగా పుట్టిన తరువాత ఎన్నిసార్లు ఏవిధంగా మనసు చంపుకొని నిలబడవలసి వస్తుందో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. ఈరోజు యివన్నీ నేను మాట్లాడనక్కరలేదు. ప్రతి ఒక్కరోజు ఈయన ఏది మాట్లాడినా నా ఆస్థి గురించి, నా కుటుంబం గురించి , ఎన్నెన్నో మాట్లాడుతున్నారు. నేను 1978లో రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయం నాకూ వచ్చు. ఎప్పుడూ నేను కోటీశ్వరుడినని చెప్పుకోలేదు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. వారి కుటుంబం ఏవిధంగా వచ్చిందో నేను మాట్లాడదల్చుకోలేదు. ప్రపంచానికి తెలుసు. నేను వేరే వారి ఆస్థుల గురించి మరొకదాని గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. నేను ఎప్పుడూ ఒక పద్ధతి ప్రకారం బ్రతుకుతూ వచ్చాను. మా కుటుంబం పద్ధతి ప్రకారం బ్రతుకుతూ వచ్చింది. సంస్కారంతో ముందుకు పోయినాము. ఒకసారి, రెండుసార్లు కాదు. ప్రతి ఒక్కసారి, పబ్లిక్ మీటింగ్స్‌లో మాట్లాడినప్పుడు, పేపర్ వారితో మాట్లాడినప్పుడు బెదిరించడం, అసెంబ్లీలో చర్చించడం, కడకు కోర్టుకు కూడా పోయినారు. అధ్యక్షా, కోర్టు విషయం మాట్లాడారు. ఈరోజు నేను చెప్పడం కాదు అధ్యక్షా, మీరు కూడా చూస్తున్నారు. " I was no hero when I filed writs, no villain now and I am the best Judge. " నేను చెప్పింది కాదు. ఈరోజు రామచంద్రరావు మోసం చేశారని, మరొకరు మోసం చేశారని, తాను మోసపోయానని ఆయన మాట్లాడుతున్నారు. నేను కాంగ్రెస పార్టీ వారిని అడుగుతున్నాను. మీ నాయకుడు వేరే వారు చెబితే మోసపోయే నాయకుడైతే ఎందుకు అటువంటి నాయకుడిని పెట్టుకున్నారనేది ఆలోచించండి.

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు)

ఇంకా నోట్లో వేలు పెట్టుకొనే వయసులో వున్నారా వై.యస్. రాజశేఖరరెడ్డి గారు? ఇంకా వారు బాటిలోతో పాలు త్రాగుతున్నారా అని అడుగుతున్నాను.

( అధికారపార్టీ, కాంగ్రెస్ పార్టీ, రెండు వైపుల నుండి యింటరప్షన్స్)

అధ్యక్షా, యిదే నాయకుడు '' నాకు ఎవరూ చెప్పలేదు. నేనే నిర్ణయం తీసుకున్నాను. "Writs were filed wrongly .. Y.S.R." ఈ రకంగా చెబుతారు. కాంగ్రెస్ పార్టీకి తెలుసు అధ్యక్షా. అధ్యక్షా, ఏమి జరిగిందో నాకు తెలియదు. ఎవరితో ఎలా అయిందో నాకు తెలియదు. ఈరోజు కాంగ్రెస్ పార్టీలోనే ఆయన మీద విపరీతమైన వ్యతిరేకత వచ్చింది. పేపర్లలో వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ వారు కండెం చేశారు. రాజశేఖరరెడ్డి గారి ప్రహసనం అని, యిమీడియేట్‌గా హై కమాండ్‌కు పోవాలి కాబట్టి పరిగెత్తుకుంటూ వెళ్లారని, '' సోనియాతో వై.యస్. నివేదన'' అని వచ్చింది. '' వై. యస్. ఢిల్లీ యాత్ర'' '' అధిష్టాన వర్గానికి వై.యస్. ఫిర్యాదు''" ఢిల్లీలో సోనియా గాంధీకి రాజశేఖరరెడ్డి సంజాయిషీ'' '' సోనియా స్నిఫ్స్ ఫర్ వైయస్ఆర్''. '' ఉన్నమాట చెప్పక ఊబిలోకి దిగిన వై.యస్. ''. అదే మాదిరిగా సుప్రీం కోర్టుకు వెళ్లారు అధ్యక్షా. ఆయనకు వ్యతిరేక వర్గం వున్న విషయం నేను చెప్పనక్కరలేదు. ఆయన రాజకీయాలు ఆయనకు వున్నాయి. దట్ ఈజ్ డిఫరెంట్. ఆయన, ఆయన పక్షం వారు వారి వారి ఎకౌంట్స్ సెటిల్ చేసుకోవడానికి నన్ను ఒక ఆయుధంగా ఉపయోగించుకునే పరిస్థితికి వచ్చారు. రాజశేఖర రెడ్డి గారితో ఒక కమిటీ వేస్తే వారు ఒక్క కమిటీకి కూడా రాలేదు. ఆయన భార్య రేజర్, బ్రష్ యిచ్చి మీసం తీసివేయవలసిందిగా కోరినట్లుగా కార్టూన్ కూడా వచ్చింది. ఆయన ఏమి చేయాలో అర్థం కాకుండా పోరాటం సాగించారు . ఇక్కడి నుండి బై

ఎలక్షన్స్‌కు వెళ్లారు. అక్కడ ఆయన ప్రతాపం ఎంత చూపాలో అంత చూపించారు. ఆ పోరాటంలో ప్రతిపక్ష హోదాను కూడా వదిలిపెట్టి ఎంత చేయాలో అంతా చేశారు. ఎలక్షన్ రోజు కూడా గవర్నమెంట్ యిచ్చిన కారును ఎలక్షన్ ఏజెంట్‌తో ఊరూరు తిప్పి, రాజశేఖర రెడ్డి వస్తున్నారని చెప్పించారు. ఆ రకంగా ఊరూరు తిప్పించుకున్న పెద్దమనిషి రాజశేఖరరెడ్డి. అదే మాదిరిగా డెమోక్రసీలో సాయంత్రం ఆరు గంటలు దాటిన తరువాత క్యాంపయిన్ చేయకూడదు. ఆయన సాయంత్రం ఐదు గంటల తరువాత ఒక ఊరికి పోతే ఆ ఊరిలోని ఆడవారు, ముఖ్యంగా దళిత మహిళలు రాజశేఖరరెడ్డిని నిలదీసే పరిస్థితికి వచ్చారంటే ఏమనుకోవాలి? అదే నియోజకవర్గంలో వారు యంపిగా వుండి జిల్లా రాజకీయాలు చేశారు. కనీస మర్యాదలు కూడా పాటించకుండా ఒక ఊరికి పోయి ఆ ఊరిలో వుండిపోవలసిన పరిస్థితి తెచ్చుకున్న వారినిగురించి ఏవిధంగా ఆలోచించాలో మాకు అర్థం కావడంలేదు. ప్రతిరోజు ప్రతిపక్షనాయకులు మాట్లాడుతున్నారు. నేను ప్రపంచంలోని నాయకులందరిని మేనేజ్ చేస్తున్నానని, ప్రజలందరిని మేనేజ్ చేస్తున్నానని వారంటున్నారు. ప్రతిపక్షంలోని వారందరికీ తెలుసు. రాజశేఖరరెడ్డి చేస్తున్న వాటివల్ల తమందరికి నష్టం వస్తుందని ఆ పార్టీలోని ప్రతి ఒక్కరు బాధపడుతున్నారు కాని విధిలేని పరిస్థితిలో ఆయనను వారు సపోర్ట్ చేస్తున్నారు. అది వాస్తవం అధ్యక్షా. అవన్నీ జరుగుతూ వున్నాయి . వారు ఇక్కడి నుండి సుప్రీం కోర్టుకు పోయారు. సుప్రీంకోర్టులో హైకోర్ట్ రిట్స్‌కు సంబంధం ఏమిటి అని వైయస్ పిటిషన్స్‌పై ప్రత్యర్థి వర్గాలు మాట్లాడితే , వారు ఢిల్లీ హైకోర్టులో వేయడం జరిగింది. '' ఢిల్లీ హైకోర్టుకు రంగం మార్చిన వై.యస్. ఇక్కడకు ఎందుకు వచ్చారని న్యాయమూర్తి ప్రశ్న''. వారు మరలా అక్కడి నుండి యిక్కడికి పరిగెత్తారు. ఒకసారి కాదు, రెండుసార్లు కాదు చాలాసార్లు పరిగెత్తారు. '' వైయస్‌ను తప్పు పట్టిన ఢిల్లీ హైకోర్ట్''. '' పబ్లిక్ యింటరెస్టు లిటిగేషనా లేక పబ్లిసిటీ యింటరెస్టు లిటిగేషనా అని జడ్జ్ సూటి ప్రశ్న''. ఇవన్నీ కూడా మేము చేయలేదు అధ్యక్షా.

మ.12.50

అధ్యక్షా, ఈరోజు మీరాలోచిస్తే, నాకు ఏ బాధా లేదు. ఒక డాట్‌కామ్‌లో వచ్చింది పెట్టారు. అందులో కూడా రాజశేఖరరెడ్డి గారు ఎన్నికలకు ముందే ఒకసారి రూ.50కోట్లు, 100 కోట్లు, తర్వాతి వారం 500 కోట్లు, ఆ తర్వాతి వారం వెయ్యి కోట్లు, తర్వాత రెండు వేల కోట్లు అని చెప్పారని అన్నీ పేపర్లో వచ్చాయి. అందుకని ఒక వ్యక్తి మాట్లాడేటప్పుడు క్రెడిబిలిటీ ఉండాలి. వాస్తవాలు మాట్లాడాలి. అవాస్తవాలు నోటికి వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు నమ్మేస్తారు అనుకుంటే పొరబాటు. ఈ రోజు కూడా మాట్లాడేరు. సింగపూరులో, మలేషియాలో, భువనేశ్వర్‌లో, బెంగుళూరులో, చెన్నయిలో గిన్నయిలో, ఒక్క చంద్రమండలంలో పేర్లు తప్ప ప్రపంచం మొత్తం ఉన్నాయని చెప్పారు.

అధ్యక్షా, ఈరోజు ఆలోచిస్తే, బాలయ్యపల్లిలో ల్యాండ్సు ఉన్నాయని చెబుతున్నారు. జగమెరిగిన సత్యం. అందరికీ తెలుసు. కాంగ్రెసు గవర్నమెంటు ఉన్నపుడు నా మీద కావాలని డీటెయిల్డు ఎంక్వయిరీ వేయించి, మూడేళ్లు ఏమీ చేయలేక, వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పి, ఏమీచేయకుండా వదిలిపెట్టారు.ఆ విధంగా నెపాలు మోపారు. ఎంక్వయిరీ వేసి, ఆఫీసర్ని పంపించారు. ఎస్టాబ్లిష్ చేయమన్నారు. ఫోర్సు చేశారు. అక్కడ ఏమీ లేవు. తర్వాత గమ్మున కూర్చునే పరిస్థితికి వచ్చారు. దానిని మళ్లీ ఆరోపణలకు పెట్టారు. ఇవన్నీ చూస్తే ఒక్కొక్కసారి నవ్వొస్తుంది. కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీ పెట్టి 2000 ఎకరాలు డెవలప్ చేస్తున్నాము. నియోజకవర్గంలో పేదరైతులను ఆదుకుందామని చేస్తే, ఆ భూమి కూడా నాదే అంటే దీనిని కూడా సమర్థించే పరిస్థితి వస్తోంది, ఇంక ఏమనాలి? ఇంకా ఎన్నెన్నో మాట్లాడేరు. ఈరోజు చూస్తే ఆలోచించుకోవాలి. రాజశేఖరరెడ్డి గారు ఒక మాట మాట్లాడేరు. రేపు అవసరమైతే నన్ను కూడా మీ సి.ఎం. మార్చివేసి, మోసం చేసేస్తారనే పరిస్థితికి వచ్చారు. సి.ఎం. 'చీట్' అన్నారు. సీ.ఎం. గారు నన్ను మారుస్తారని అన్నారు. మోసం చేస్తారని మాట్లాడేరు.

శ్రీ డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– ఆ మాట అనలేదు. రికార్డ్సు చూద్దామా? ముఖ్యమంత్రి గారు నన్ను మారుస్తారని చెప్పలేదు. రికార్డ్సు చూద్దామా? Shall we see the records?

MADAM SPEAKER: Yes. I will verify the records.

(డా. ఎన్. జనార్ధనరెడ్డి నుండి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అన్యాయంగా మాట్లాడటం కాదు. కొంచెం సభ్యత, సంస్కారం ఉండి మాట్లాడయ్యా. ముఖ్యమంత్రి గారు - he is the biggest manipulator. అన్నానే తప్ప ముఖ్యమంత్రి గారు నన్ను మేనేజ్ చేస్తారని అనలేదు. He can manipulate anything. ముఖ్యమంత్రి గారు నన్ను మేనేజ్ చేస్తారని అనలేదు. నన్ను మేనేజ్ చేయడం ముఖ్యమంత్రి గారి చేత కాదు. కాదని ఇంతకు ముందు చెప్పాను. నా అడ్వకేట్స్‌ని మానిప్యులేట్ చేయవచ్చు. ఎవరైనా మోసగించవచ్చును గాని, ఎవరినీ నేను మోసగించలేదు. నేను మోసపోయాను. మరొక చిన్న విషయం. ఎవరెవరి ప్రైవేటు బ్రతుకులు వారి స్వంతం కాని, పబ్లిక్‌లో మాట్లాడితే ఏమైనా అంటామని శ్రీశ్రీ అన్నాడు.

MADAM SPEAKER: Let the Chief Minister complete Rajasekhar Reddy garu.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– అధ్యక్షా, జనరల్‌గా వారు మాట్లాడుతూ, అందరినీ మేనేజ్ చేస్తున్నారు, మానిప్యులేట్ చేస్తున్నామని అన్నారు. నేను 1975 నుంచి రాజకీయాలలో ఉన్నాను. అంతకుముందు స్టూడెంట్సు పాలిటిక్సులో ఉన్నాను. కాంగ్రెసు పార్టీలో 5 సంవత్సరాలు తప్ప మిగిలిన కాలం అధికారంలో ఉన్నాము. ఈరోజు చూస్తే, నేను ఎప్పుడూ ఎవరినీ కూడా దూషించడం, ఇష్టప్రకారం మాట్లాడటం గాని చేయలేదు. అంతే కాకుండా, నాకు ఉన్నది ఒక్క కొడుకు. వారు చెప్పినట్లు రెండు వేల కోట్లు, 5 వేల కోట్లు, పదివేల కోట్లు సంపాదించి ఏం చేయాలో వారే ఆలోచించుకోవాలి. అందుకనే మా పార్టీ వారికి కూడా నేను చాలా సార్లు మాట్లాడేటప్పుడు ఒక తృప్తి, సాటిస్‌ఫ్యాక్షన్ ఉండాలని,' simple way of living ఉండాలని చెప్పాను. మీరు ఆలోచిస్తే, వారి ఎక్స్‌పెండిచర్ నాకు తెలియదు కానీ, నాకు మాత్రం ప్రాక్టికల్‌గా జీవితంలో చాలా తక్కువ ఎక్స్‌పెండిచర్ అవుతుంది. నేను మనుష్యులను మేనేజ్ చేసే పని లేదు. నా నియోజకవర్గంలో కూడా పెద్దగా ఎక్స్‌పెండిచర్ లేదు. చాలా మంచి ప్రజలు ఉన్న నియోజకవర్గం నాది. రాష్ట్రం అంతా ఒక నీతివంతమైన రాజకీయం నడపాలనే ఒక మంచి ఆలోచనతో ముందుకుపోవాలని, పోజిటివ్‌గా ఆలోచించాలని కోరుకుంటున్నాను. ఎవరికైనా నెగెటివ్‌గా ఉంటే మీ మనసులో కూడా ఆ నెగెటివ్ పోవాలని కోరుకుంటున్నాను. దివాకరరెడ్డి గారూ, ఇంతకు ముందుండే మీ లీడరు గారు ఏ విధంగా చేశారు? చేతులూపేడు, కాళ్లూపేడు, గింజుకున్నాడు. ప్రజలే చివరికి చెప్పారు అసెంబ్లీలోకి పోతే ఇదే చేస్తావని ఇంటికి పంపించే పరిస్థితికి వచ్చారాయన. ఈరోజున టీవీలు వచ్చాయి. టీవీలే కాదు లైవు కూడా పెట్టాము. ఎంత త్వరగా లైవ్ పెట్టగలిగితే అంత త్వరగా పెట్టమని మేడమ్‌ను కోరాము. లేకపోతే వారిలాగే గొడవ చేస్తారు. లేనిపోని సమస్యలు తెస్తారు. వాస్తవాలు తెలియాలని కోరితే మీరు దయతో లైవ్ పెట్టారు. లైవ్ పెట్టకపోతే ఎన్ని ఘోరకృత్యాలు చేసే వారో, ఏ విధంగా మాట్లాడేవారో దేవుడికే ఎరుక.

ఈరోజు ఒక మాట వాస్తవం. ప్రజాస్వామ్యంలో ఎవరూ అతీతులము కాము. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. మీరు మాట్లాడవచ్చు, మేమూ మాట్లాడవచ్చు. ఆరోపణలు చేయవచ్చు. ప్రత్యారోపణ లు చేయవచ్చు. చివరకు ప్రజల వద్దకు వెడతాము. ఆరోజు మీ పి.సి.సి. ప్రెసిడెంటు అన్నారు. గిద్దలూరు, బద్వేలు ఎన్నికలు మాకు రిఫరెండం అని ఆ రోజు మాట్లాడేరు. అన్నీ మాట్లాడి, ఎన్నికలు అయిపోయినాక ప్లేటు ఫిరాయించేశారు. మీ నాయకుడి విషయం అయితే అన్నీ చెప్పకూడదు గానీ, ఎమ్మెల్యేలను ఏజెంట్సుగా కూర్చోబెట్టకూడదంటే, వయెలేషనుతో ఎమ్మెల్యేలను అమాయకులను చేసి, తీసుకుపోయి ఏజెంట్సుగా కూర్చోబెట్టారు. ఎలక్షను కమిషనుకి పంపిస్తే వారి పరిస్థితి ఏమవుతుందో తెలియని పరిస్థితి. ఆ విధంగా ఎమ్మెల్యేలను పోలింగ్ బూత్‌లో ఏజెంట్సుగా పెట్టారు.

ఒక విషయం మీ దృష్టికి తెస్తాను. ఈ రాష్ట్రంలో ఒక నీతివంతమైన పరిపాలన చేయాలని, రాష్ట్రంలో అందరినీ పోజిటివ్‌గా ముందుకు తీసుకుపోవాలని, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టైన్ చేయాలని, ఎక్కడ అవినీతి ఉన్నా దాని పైన చర్యలు తీసుకోవాలనీ అనుకుంటున్నాను. ఎన్నోసార్లు మీకు ఎకౌంట్సు ఇస్తున్నాము. ప్రతి ఒక్క మెంబరు ఎకౌంట్సు ఇస్తున్నారు. మీరు చూసుకుంటున్నారు. ఈ ఎకౌంట్సు కంటే ఎక్కువ ఉంటే నేను సిద్ధంగా ఉన్నాను, రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లు ఎవరికి రాసి ఇమ్మంటే వారికి రాసి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే చౌకబారు ఆరోపణలు చేసి లబ్ధి పొందకండి. హుందాగా మాట్లాడమని కోరుతున్నాను. పదే పదే కోరుతున్నాను. ఎమోషనుకు పోవద్దు. ఆరోపణలు చేసినా, సక్సెస్‌ఫుల్‌గా కన్‌విన్సు కాకపోతే మళ్లీ చెబుతాము. వాస్తవాలుంటే కరెక్టు చేసుకుంటాము. ఎవరు ఆరోపణలు చేసినా మరొక ఆరోపణ చేయడానికి సిద్ధంగా లేను. ఒకటే ఫైనల్‌గా కోరుతున్నాను. ఈరోజు మీరు చూస్తే, బడ్జెటు మీద చాలామంది మాట్లాడలేదు. అటువంటి అవకాశం 'డిస్నై' చేస్తూ, సుమారు ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి ఒంటి గంట వరకూ ఇదే కార్యక్రమం నడిపేరంటే అసెంబ్లీ మీద, ప్రజల మీద ఎంత గౌరవం ఉందో తెలుస్తుంది. దయచేసి, కోరుతున్నాను, నెగెటివ్ ఆలోచన లేకుండా పాజిటివ్‌గా ఆలోచించాలని. ఈరోజు రాష్ట్రంలో ఒక నీతివంతమైన ప్రభుత్వాన్ని , సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఇస్తామని, భారతదేశంలోనే గాక, ప్రపంచంలోనే ఈ రాష్ట్రానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేస్తామని మనవి చేస్తున్నాను. మాట్లాడితే ఇటువంటివి తగ్గించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ . 1 .00

డా . వై . ఎస్ . రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అసలు సమస్యను గురించి మాట్లాడకుండా విపరీతమైన beating around the bush గా మాట్లాడుతున్నారు . శ్రీ శ్రీ గారు అన్నారు ' ఎవరెవరి ప్రైవేటు బ్రతుకులు వారి వారి స్వంతం, పబ్లిక్‌లో నిలబడితే జవాబు చెప్పాల్సిన పరిస్థితి ఖచ్చితంగా ఉంటుంది ' . మేము వ్యక్తిగతంగా మాట్లాడామని అంటున్నారు . ఇది వ్యక్తిగతం కానే కాదు . ఆయనగారు తను ఏమి మాట్లాడినా వ్యక్తగతం కాదంటారు . ఆయన గురించి మేము ఏమి మాట్లాడినా అది వ్యక్తగతం అంటారు . అన్నింటికంటే ముఖ్యంగా మరి ఆంధ్రాబ్యాంకు లాంటి నేషనలైజ్డు బ్యాంకు ప్రజాజీవితంతో పూర్తిగా సంబంధం వున్న బ్యాంకు . ఒకవేళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు కాకుండా మరొక బ్యాంకుకు కూడా ఇవ్వాలి పార్ట్ ఆఫ్ బిజినెస్ అని అన్నప్పుడు why Andhra Bank was not chosen? అన్నదానికి సమాధానం లేదు . యుటి ఐ బ్యాంకుకు సోషల్ ఆబ్లిగేషన్స్ లేవు . అది గవర్నమెంట్‌లో వున్న బ్యాంకు కూడా కాదు . వీకర్ సెక్షన్స్‌కు ఫైనాన్స్ చేయగలిగే ఆంధ్రాబ్యాంకు లాంటిదాన్ని మీరు ఎందుకు పూర్తిగా పక్కన పెట్టారు ? ఆయనగారు చాలా చాలా విషయాలు మాట్లాడారు . ఇది మేము కేవలం రాజకీయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు . నిన్నమొన్న జరిగిన బద్వేలు, గిద్దలూరు ఉప ఎన్నికల్లో మాపార్టీ వాటిని రిఫరెండంగా తీసుకుంటుందని అన్నారు. ఇప్పుడు ఓడిపోయినవారు ప్రజలు ఓటు వేయలేదని అంటున్నారు అన్నారు . మీ గుండె మీద చేయి పెట్టుకొని చెప్పండి . రిగ్గింగ్ చేసి గెలిచారా లేదా ఈ ఎలక్షన్లలో ? డబ్బులు విపరీతంగా ఒక్కొక్క అసెంబ్లీ సిగ్మెంటుకు మూడు కోట్ల రూపాయలు చంద్రబాబు నాయుడుగారు ప్రత్యేకంగా పంపిన డబ్బు, విస్కీ, బ్రాందీ లారీలు లారీలు దిగింది .

ఎంఎల్ఏలను పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టడానికి మేము ప్రయత్నం చేసి విఫలం అయ్యామని అంటున్నారు .

(INTERRUPTIONS)

I am not yielding. I am on legs. ఎలక్షన్ కమీషన్ కూడా ఎంఎల్ఏలు without security cover వెళ్లవచ్చని చెప్పినా, వాళ్ల కాళ్ల క్రింద చెప్పులు, చెప్పుక్రింద పురుగులుగా వున్న కలక్టర్లు, సెక్యూరిటీ లేని ఎంఎల్ఏలను కూడా ఎవరిని ఎలౌ చేయలేదు . బయటివారిని ఎలౌ చేయలేదు . వారు మమ్ములను ఎవరినీ పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోడానికి అనుమతించలేదని మనవి చేస్తున్నాను .

SRI N.CHANDRABABU NAIDU:He is black-mailing. Is it the way of talking? మీరు చెప్పండి, మీరు చెప్పండి మేము ఒప్పుకుంటాము . నేను అడుగుతున్నాను రోజు ఆయన మాట్లాడే పద్ధతి, రికార్డులు చూస్తే అధికార యంత్రాంగాన్ని ఎంతనీచంగా మాట్లాడుతున్నా రు, ఎంత బాధాకరంగా మాట్లాడుతున్నారు రేపు మీకు కూడా అధికారులే గతి . ప్రజాస్వామ్యం ఇష్టప్రకారం మాట్లాడడానికి కాదు . ఇది నీచంగా మాట్లాడడం, బ్లాక్‌మెయిలింగ్‌గా మాట్లాడడం తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను . నేను దీనిని ఖండిస్తున్నాను .

మేడమ్ స్పీకర్ ః రాజశేఖర రెడ్డిగారూ వినండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మీ అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను .

మేడమ్ స్పీకర్ ః నేను చెప్పేది వినండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి ః కొంతమంది కలక్టర్లు మా కలక్టరు లాంటి కలక్టర్లు, కరీంనగర్ జిల్లా కలక్టరు లాంటి కలక్టర్లు అయితే, కాళ్ల క్రింద చెప్పుల మాదిరిగా వ్యవహరిస్తున్నారు అనే విషయం చెబుతున్నాను . మంచి కలక్టర్లు ఉంటే వాళ్లు ట్రాన్స్‌ఫర్ అవుతున్నారు . వారికి సక్రమమయిన పోస్టింగ్ రానేరాదు . ఒక విషయాన్ని దయచేసి మనవి చేయవలసి ఉంది .

మేడమ్ స్పీకర్ ః నేను చెప్పేది ఒక్క నిముషం వినండి . వినకుండా మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా ? వినండి .

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి ః ఈ ఎన్నికల్లో నామీద ఫైల్ చేసిన ఫాల్స్ కేసు గురించి మాట్లాడాలి . నేను తిరు వెంగళాపురం గ్రామానికి వెళ్లవలసిన పరిస్థితులు, ఆ గ్రామానికి బద్వేలు టౌన్ పోలీస్‌స్టేషన్ కేవలం 4 కిలోమీటర్ల దూరం ఉన్నది . ఆ గ్రామానికి మేము ఎందుకు వెళ్లామంటే, బండి హనుమంతు అని కడప సిగ్మెంటు క్యాండిడేట్ పోయిన సందర్భంలో ఆయన బంధువు అక్కడ ఎలక్షన్ ఏజెంటుగా వుంటే టిడిపి వారు బెదిరించారు అంటే ధైర్యం చెప్పడానికి వెళ్లాము . I am ready for any sort of enquiry into this. తిరు వెంగళాపురం క్యాస్ట్ రైతులు వాళ్లు టిడిపికి సంబంధించిన వాళ్లు . వీకర్ సెక్షన్లకు సంబంధించిన వారు ఎస్‌సిలకు సంబంధించిన వార్లు వీవర్స్, యాదవులు ఈ మూడు కులాలకు చెందినవారు కాంగ్రెస్‌పార్టీ వోటర్లు .

మేడమ్ స్పీకర్ ః ఒక్క నిముషం వినండి . వినకుండా ఏమి మాట్లాడుతున్నారు . ఒక్క నిముషం ......

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : గడచిన 20, 25 సంవత్సరాలుగా 38 గ్రామాలకు చెందిన ఈ వీకర్ సెక్షన్ల వారిని పోలింగ్‌కు ఎలా చేయలేదు . వారు ఆ విషయంగా బ్యానర్లు వేసి ప్రదర్శన ఇస్తే అది పత్రికలలో వస్తే దానినిగురించి పట్టించుకోలేదు జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ . నేను అక్కడకు వెళితే నా కారుకంటే ముందు ఉన్న పోలీసు జీపు ముందు ఒక 20 మంది పాకనాటి కాపు కులానికి చెందిన మహిళలు, మగవారు వారు పోలీసుజీపు ముందు కూర్చున్నారు తప్ప మరొకటి కానే కాదని మనవిచేస్తున్నాను . వారు ఆ విధంగా కూర్చున్నప్పుడు నా సంబంధిత సెక్యూరిటీవారిని కూడా వెళ్లవద్దని చెప్పడం జరిగింది . అవసరం అయితే 3, 4 గంటలు కూర్చుందాము , ముందు వున్న వాళ్లు ఫార్వర్డ్ క్యాస్ట్‌కు సంబంధించిన ఆడవారు . ఎట్టి పరిస్థితిలోనూ ఏమీ అనవద్దని చెప్పాను అని మనవిచేస్తున్నాను . దానికిగాను నాపై హరిజన హెరాస్‌మెంట్ కేసు పెట్టడం జరిగింది . కేసు పెడితే అరెస్ట్ చేయండి . చట్టం మీ చేతుల్లో ఉంది . అరెస్ట్ ఎందుకు చేయలేకపోతున్నారు అని అడుగుతున్నాను . ఈ విధమయిన పరిస్థితిలో తప్పుడు కేసులు పెట్టే కార్యక్రమాలు దయచేసి అధికారంలో వున్న మీరు చేయవద్దని కోరుతున్నాను . యన్ టి రామారావుగారు అధికారంలో వుండగా అర్ధరాత్రి 12 గంటలకు మేము అపోజిషన్ వాళ్లం వెళ్లి బలవంతంగా ఆయనను నిద్రలేపి దిగిరమ్మని బలవంతం చేసినట్లు ఆయన ఏదో చెప్పారు . అవసరమయిన మేరకు అధికారంలో వున్న ముఖ్యమంత్రి దగ్గరకు పోతే తప్పా అని అడుగుతున్నాను . ఆయన నిద్రపోతే క్రిందకు రమ్మంటే తప్పా అని అడుగుతున్నాను .

ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీలో వీడియో కెమెరాల గురించి చాలా మాట్లాడారు . అదృష్టమో దురదృష్టమో నాకు తెలియదు గానీ ఇటువంటి వీడియో కెమెరాలు వైస్రాయ్ హోటల్లో ఆరోజు లేకుండాపోవడం దురదృష్టకరం .

(అంతరాయం )

ఆ రోజు చంద్రబాబు నాయుడుగారు స్వంత మామ మీద చెప్పులు వేసిన రోజు .......

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : మిమ్ములను క్లారిఫికేషన్ అడగమంటే మీ ఇష్టం వచ్చినట్లు .....

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, మీరు 12 . 30 వరకు చర్చ ముగిస్తామని అన్నారు . ఇప్పటికి 12 . 30 దాటింది . క్లోజ్ చేయండి .

మేడమ్ స్పీకర్ : అపోజిషన్ లీడర్‌ను క్లారిఫికేషన్ అడగమంటే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే ఏమి చేయాలండీ ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : టైం అయిందని చర్చ ముగించండి, ఇంకొక డిస్కషన్‌కు వెళ్లండి .

మేడమ్‌స్పీకర్ : ఏమి కంప్లీట్ చేస్తారండీ, క్లారిఫికేషన్ అడిగేది లేదు . మీకు సబ్జక్టు అక్కడలేదు . స్పీకర్ అంటే కూడా రెస్పెక్ట్ లేదు, నో, నేను ఎలా చేయను, క్లారిఫికేషన్ మాత్రమే అడగండి .
మ.1.10

(అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : నేను సబ్జెక్ట్‌నుంచి డీవియేట్ కావలసిన అవసరం నాకు లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయానికి నేను జవాబు చెప్పకపోతే తప్పయిపోతుంది. వారు ట్రాన్స్‌పరెన్సీ గురించి మాట్లాడుతున్నారు. ఆయన నిజంగా చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని అనుకుందాం. ఎక్కడా ఒక్క చోట కూడా అవినీతి లేదనుకుందాం. ఉదాహరణకు పోయినసారి జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో షెడ్యూల్డు కులాల రిజర్వ్డ్ కాన్‌స్టిట్యుఎన్సీలో కనీసం రు.50.00 లక్షలు, రు.1.00 కోటి చొప్పున ఖర్చు పెట్టలేదని అనుకుందాం. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఏ సభ్యునికీ కూడా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా, కేవలం పాపర్స్‌లాగ ఎన్నికలలో నిలబడి గెలిచారని అనుకుందాం.

కాని ఈవాళ ఆయనకు సంబంధించిన పర్సనల్ ఆస్థులు విపరీతంగా పెరిగిపోయాయి, అంచెలంచెలుగా పెరిగిపోయాయి. అంతింతై, వటుడింతై అన్నట్లుగా, వందల వేల కోట్ల రూపాయలకు పడగలెత్తారు ముఖ్యమంత్రి. దానిపై సి.బి.ఐ. ఎంక్వైరీకి అడుగుతున్నాము. మీరు దయచేసి సి.బి.ఐ. ఎంక్వైరీకి ఒప్పుకుంటారా? లేకపోతే, మేము సి.బి.ఐ.ఎంక్వైరీకి ఒప్పుకునే పరిస్థితి లేదు, మేము పూర్తిగా కరప్టెడ్, అవినీతికి సంబంధించిన వారము, అవినీతిలో పుట్టాము, అవినీతిలో పెరుగుతున్నాము అని ప్రపంచానికి చెబుతారా అనేది తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

SRI N.INDRASENA REDDY ; Madam Speaker, I request you to close this discussion.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారిని ఈ సంవత్సరంన్నర నుంచి నేను ఈ అసెంబ్లీలో గమనిస్తున్నాను. వారు ఎప్పుడూ ఇష్యూను రెయిజ్ చేసేటపుడు చాలా అఫెన్సివ్‌గా వచ్చేస్తారు. ఏదో బ్రహ్మాండమైన ఇష్యూను, ప్రజలకు అవసరమైన ఇష్యూపై చర్చ చేస్తారనే పిక్చర్ ఇస్తారు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

వారు ఎంత అఫెన్సివ్‌గా వస్తారో, దానిని సబ్‌స్టాన్షియేట్ చేసుకోలేక, డిఫెన్స్‌లోకి వెళ్లిపోతారు, నీరుగారి పోతారు. ఆయన ఆర్‌గ్యుమెంట్స్ కాని, అప్రోచ్ కాని, యాక్షన్స్ కాని రాంగ్ సైడ్‌లోనే వుంటాయి. అందుకనే ప్రతిసారీ ఆయన ఓటమి చెందుతున్నారు, వారు దానిని గమనించడం లేదు. ఈ సందర్భంలో భర్తృహరి పద్యం ఒకటి గుర్తుకొస్తోంది.

తివిరి యిసుమున తైలమ్మును తీయవచ్చు,
దవిలి మృగతృష్ణలో నీరు త్రాగవచ్చు,
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు,
జేరి మూర్ఖుని మనసు రంజింపరాదు

ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాకపోతే, ప్రజలు ఏమనుకుంటున్నారు, రాజకీయ పార్టీలు ఏమనుకుంటున్నాయి, తన సొంతపార్టీలోనే అనుచరులు ఏమనుకుంటున్నారు అనేది గమనించలేకపోతే, అర్థం చేసుకోలేకపోతే, ఆయనకు ఆ దేవుడే కొంత జ్ఞానోదయం కలిగించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు అన్నీ ఒదిలిపెట్టి ఆంధ్రా బ్యాంకుకు ఎందుకు ఇవ్వలేదు, యు.టి.ఐ.కు ఎందుకు ఇచ్చామని అడిగారు. ఆ రోజు ప్రపోజల్స్ వారే ఇచ్చారు. ఆంధ్రా బ్యాంకు కూడా కంప్యూటరైజేషన్ చేసి, తాము కూడా పని చేస్తామంటే, వారికి కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. ఒక్క ఆంధ్రా బ్యాంకే కాదు, ఆల్ నేషనలైజ్డ్ బ్యాంక్స్ చేస్తామంటే, ఇంకా మంచి ఫెసిలిటీస్ ఇస్తామంటే, వారికి కూడా ఇస్తాము. ఇది ఒక బ్యాంకుకే పరిమితం కాదు. ఆ విధంగా ఎవరు ముందుకు వచ్చినా, అందరికీ సర్వీసెస్ చేస్తామంటే, వారందరికీ కూడా ఇస్తాము. రానురాను అందరూ ఇ–కామర్స్, ఇ–బిజినెస్ పెట్టుకుంటున్నారు కాబట్టి అన్నీ బాంకుల ద్వారా చేద్దామని అనుకుంటున్నాము. మీరు కూడా ఆంధ్రా బ్యాంకు వారికి చెప్పి, మీ ఇన్‌ఫ్లుయెన్స్ కూడా ఉపయోగించి, వారిని కూడా రమ్మనండి, వుయ్ విల్ బి హాపీ ఫర్ దట్ అని తెలియజేసుకుంటున్నాను. ఈనాడు ఆంధ్రా బ్యాంకు స్టేట్‌లో లీడ్ బ్యాంక్. కాబట్టి వారు కూడా సహకరిస్తున్నారు, ఇంకా మిగిలిన బాంకులకు కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము.

మళ్లీ బద్వేలు గురించి చెప్పారు, నేను ఎలక్షన్స్‌లో డబ్బులు ఖర్చు పెట్టానని అన్నారు. ఎవరు ఎంతెంత ఖర్చు పెట్టారో ప్రజలే చెబుతారు. నేను ఆ ఫిగర్స్ గురించి మాట్లాడడం లేదు. ఆ ఇష్యూలో వారు ఢిల్లీకి వెళ్లారు, ఎలక్షన్ కమిషన్‌ను అడిగారు. ఎలక్షన్లలో ఎం.ఎల్.ఎ.లు వెళ్లి అక్కడ ఏజంట్స్‌గా వుంటామని అడిగితే, వారు కాదని అన్నారు. అక్కడ నుంచి ఇక్కడకు వచ్చి, కోర్టుకు వెళ్లారు. కోర్టులో, ఎం.ఎల్.ఎ.లు గన్‌మెన్‌ను తీసుకువెళ్లడం కరెక్ట్ కాదు, ఓటర్లు భయభ్రాంతులవుతారు, కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ.లు కాని, తెలుగుదేశం ఎం.ఎల్.ఎ.లు కాని, వెళ్ల కూడదని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ దానిని కూడా వయొలేట్ చేసారు.

నాకు చాలా ఆశ్చర్యం కలుగుతోంది, మైండ్ ఏ విధంగా పనిచేస్తుందనేది జస్ట్ ఇన్‌ఫర్మేషన్ కోసం చెబుతున్నాను. తెలుగుదేశం వైపు నుంచి మినిస్టర్స్ కాని, ఎం.ఎల్.ఎ.లు కాని అటువంటిది చెయ్యరు. రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా వుండి, క్యాబినెట్ హోదాలో వుండే వ్యక్తి, రూల్స్ అన్నీ బాగా తెలిసిన వ్యక్తి, ఎన్నికల ఏజంట్‌గా నేను వుంటానని పదేపదే చెప్పడం చాలా బాధాకరం. చాలా స్పష్టంగా రూల్స్ వున్నాయి. అయినా కూడా నేను ఏజంట్‌గా వుండి తీరాలని లాస్ట్ మినిట్ వరకు ప్రయత్నం చేసారు, సక్సీడ్ కాలేదు. తరువాత ఊళ్లోకి వెళ్లి గొడవలు సృష్టించారు. ఆ రోజంతా అక్కడే వున్నారు. ఏ విధంగా ఎన్ని ప్రయత్నాలు చేయాలో, ఆ విధంగా అన్ని ప్రయత్నాలూ చేసారు. ప్రజలు మాత్రం తమ విజ్ఞతను చూపించారు. మీరు పోనపుడు 5,000 ఓట్లతో గెలిపిస్తే, ఇప్పుడు 19370 ఓట్లతో గెలిపించారు. ఇది మీకు ఒక ఎగ్జాంపుల్, ఒక లెసన్ కూడా.

మీరనుకుంటున్నారు, మీరు అక్కడకు వెళ్లి, మీ ఇష్ట ప్రకారం చేస్తే, ఓట్లు పడతాయని. అధ్యక్షా, ఇదంతా అయిపోయిన తరువాత వారంటున్నారు, ఈ కేసులన్నీ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెట్టామని. వీరిపైనా, వీరి కుటుంబ సభ్యులపైనా, కాంగ్రెస్ గవర్నమెంట్ హయాంలోనే కేసులను పెట్టారు. బెరైటీస్‌కు సంబంధించిన నటరాజన్ కమిషన్, వీరు అన్యాయం చేసారని రిపోర్ట్ ఇచ్చారు. వాస్తవంలో, మీరిలా చేసారంటే, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి, మీరు అధికారంలో వున్నారని అంటారు. సరేనని ఏదైనా యాక్షన్ తీసుకుంటే గవర్నమెంట్ కావాలని చేస్తోందని అంటారు. వారు ప్రతిపక్ష హోదాలో వుండి, 'లాకు అబైడ్ కావాలి, చట్టాన్ని గౌరవించాలి కాని, చట్టానికి అతీతులుగా ప్రవర్తించడం మంచిది కాదు.

అధ్యక్షా, మీద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. భగవంతుని కృపవల్ల, అనుగ్రహం వల్ల నా రాజకీయాలు ప్రజలు చాలావరకు నమ్మి ఓట్లు వేసారు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు ఇదేవిధంగా మాట్లాడుతుంటే, నేను ఏమీ మాట్లాడను. 1978 నుంచి ఈ రాష్ట్రంలో ప్రజలు అన్ని విధాలుగా సహకరించారు. ఒక్క 5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ వున్నది తప్ప, మిగతా కాలంలో తెలుగుదేశం అధికారంలో వుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, నేను అధికారంలో వుండడం, అధికార పార్టీలో జనరల్ సెక్రటరీగా వుండడం జరిగింది. నాకు ఏ వ్యామోహమూ లేదు, ఏ కోరికా లేదు. నాకు వున్నది ఒకడే కొడుకు. నా భార్య కూడా తన హెరిటేజ్ ఫుడ్స్ ఆఫీసుకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు వెళ్లి సాయంత్రం వరకూ పనిచేసుకునే పరిస్థితులలో వున్నారు. నాకు అవినీతితో డబ్బులు సంపాదించవలసిన అవసరం లేదు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల వైపు నుండి నవ్వులు)

మీరు నవ్వండి. నేను మీ కోసం చెప్పడం లేదు. నేను రాష్ట్ర ప్రజానీకం కోసం చెబుతున్నాను. మీరు చూస్తున్నారు, నేను ఉదయం 4.00 గంటలకు నిద్ర లేస్తే, 6.00 గంటలకు ఒకసారి పూజ గదిలోకి వెళ్లి భగవంతుని కోరుకునేది ఒకటే. నాకు మంచి మనసు ఇవ్వమని, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం, ప్రజలకు, ప్రతిపక్షాలకు మంచి మనసునిచ్చి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడేలా చేయమని కోరుకుంటాను. పూజ గదిలోంచి బయటకు వచ్చిన తరువాత, తిరిగి రాత్రి 9, 10 గంటలకు ఇంటికి వెళతాను.

నేను ప్రజానీకానికి ఒకటే తెలియజేస్తున్నాను. నన్ను డబ్బులు కాని, ఇంకొక వ్యసనం కాని, లేక మరొకటి కాని, ఏదీ కూడా ఇన్‌ఫ్లుయన్స్ చేయలేవు. ఏదీ కూడా నా దగ్గరకు రాదు. ఇది నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ఈ రోజే కాదు, ఇంకా మేము 4 ఏళ్లు అధికారంలో వుంటాము, మీరు అన్నీ చూస్తారు. మీరు ఒక్కటే గుర్తు పెట్టుకోండి. నాకు ఎటువంటి టెంప్టేషన్స్ లేవు. భగవంతుడు నాకు ఈ చిన్న వయసులో ఈ అవకాశం ఇచ్చినందుకు నేను ఆయనకు కృతజ్ఞుడిగా వుండి, ఈ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తయారు చేయడం కోసం, పేదరిక నిర్మూలన కోసం, బడుగు, బలహీన వర్గాల వారికి సేవ చేయడం కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను తప్ప మరొకటి కాదని తెలియజేసుకుంటున్నాను.
మ.1.20

వారికి వేరే వ్యసనాలు, ఆలోచనలు ఉండవచ్చు. అధికార వ్యామోహం ఉండవచ్చు. దానికి ప్రయత్నం చేయవచ్చుకానీ, నేను 6 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను కాబట్టి నాకు అధికార వ్యామోహం లేదు. నేను ఒకే తపనతో ఉన్నాను. ప్రతీ నిమిషం, ప్రతీ సెకెండు ఆలోచిస్తున్నాను. పేదవారికి ఒక్క సమస్య అయినా పరిష్కారం చేయగలిగితే నా జీవితం చరితార్థమవుతుందని అనుకుంటాను. అసెంబ్లీలో మాట్లాడడం కాదు. మా టి.డి.ఎల్.పి మీటింగ్‌లో మా పార్టీలో మాట్లాడేటప్పుడు బ్రహ్మకుమారి సమాజం గురించి మాట్లాడతాను. స్పిరిట్యుయల్, మారల్ వాల్యూస్ గురించి మాట్లాడుతున్నాను. ఇవన్నీ మాట్లాడుతున్నామంటే, ఈ రాష్ట్రంలో ప్రజలను పాజిటివ్‌గా తీసుకుపోవాలి. అన్ని రంగాలను అభివృద్ధి చేయాలి. నెగెటివ్ తింకింగ్ తగ్గించాలనే ఉద్దేశ్యంతప్ప ఇంకొకటి కాదు.

ఒక్కసారి అపోజిషన్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాదులోకానీ, రాష్ట్రంలోగానీ ఎక్కడయినా వేరే ఇంటికి నేను ఎప్పుడూ పోలేదు. ఎక్కడా డిన్నర్ చేయలేదు. రాష్ట్రంలో ఎక్కడికయినా హెలికాప్టర్‌లో వెళ్లినప్పుడు నా భోజనం, పండ్లూ తీసుకువెళ్లి తిని తిరిగిరావడం జరుగుతుంది. నాకసలు అర్థం కావడం లేదు, వారికి ఆ వ్యామోహం ఉంది. డబ్బులతో రాజకీయాలు వస్తాయని వారు అనుకుంటున్నారు. డబ్బులతో అన్నీ జరుగుతాయని వారనుకుంటున్నారు. డబ్బుతో రాజకీయాలు జరగవు. అలాగయితే, టాటా, బిర్లా అటువంటి కోటీశ్వరులే రాజకీయాలు చేసేవారు కానీ సామాన్య ప్రజలు,

మనందరం యం .ఎల్.ఏలము, మంత్రులము అయ్యేవారము కాదు. ఇదే ప్రజాస్వామ్య గొప్పదనం . ప్రజల కనికరం . కాబట్టి అలాంటిది ఎక్కడా ఆలోచించలేదు. ఎన్నికల్లో డబ్బులు పని చేస్తాయనే ఆలోచన లేదు.

ఈ రోజు గర్వంగా నేను చెప్పేది ఏమిటంటే, తెలుగుదేశం పార్టీ మెంబర్‌షిప్ రు. 5 కోట్లు. మా మెంబర్స్ చేసిన ఘనత ఈ రాష్ట్రంలో ఒక్క తెలుగుదేశం పార్టీకే దక్కింది. దాని వడ్డీనే రు.1 కోటి నుండి, రు. 2 కోట్లు వస్తున్నది. మా పార్టీ వేరే వారి మీద ఆధారపడవలసిన అవసరం లేదు. ఈ రోజు మా యం .ఎల్.ఏలకు చెప్పాము. 10 శాతం కాంట్రిబ్యూషన్ ఇవ్వమంటున్నాము. యం .పిలను అడిగాము. ఈ విధంగా వారు ఇచ్చే కాంట్రిబ్యూషన్, మా కార్యకర్తలు ఇచ్చే రు.35/-లతోనే మా తెలుగు దేశం పార్టీని నడిపించాలని ఆలోచిస్తున్నాము. ఈ విధంగా నీతివంతంగా, నిజాయితీగా మేము పోవాలని అనుకుంటే ఎంక్వయిరీపైన సిబిఐ, సిబిసిఐడి వేయమనండనీ లేకుంటే జైలులో పెట్టిస్తామనీ, 5 సంవత్సరాల తరువాత అది చేస్తాము, ఇది చేస్తామని ఇప్పుడు ఈ హౌస్‌లో మాట్లాడుతూ ఉన్నారు. నేను అధికార యంత్రాంగాన్ని డీమారలైజ్ చేయవద్దని కోరుతున్నాను. ఈ రోజు నేను మాట్లాడిన మాట నా నోటితో ఉచ్చరించవలసినది కాదు. ఇటువంటివి వారు మాట్లాడుతూ ఉంటే, ఒక ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉన్న నాయకుడిగా రాజశేఖరరెడ్డిగారు అనేసి నవ్వుతారుకానీ ప్రజలు జీర్ణించుకోలేరు. అధికార యంత్రాంగం జీర్ణించుకోలేదు. వారి మైండ్ ఆ విధంగా ఫిక్స్ అయిపోయింది.

నేను దేవుణ్ణి ఒక్కటే కోరుతాను. ఐదారు సంవత్సరాలు నన్ను తిట్టారు. నన్ను తిట్టినా ఫరవాలేదు. రాష్ట్రంలో ఉండే అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులను తిట్టవద్దని రాజశేఖరరెడ్డిగారికి నమస్కారం చేసి చెబుతున్నాను. గుర్తు పెట్టుకోమనండి. వారు నవ్వుతున్నారు. నేను వారి పొజీషన్‌లో ఉంటే నవ్వేవాడిని కాదు. మేము బాధపడేవారము. నేను బాధాహృదయంతో మనస్ఫూర్తిగా కోరుతున్నాను. వారిని కూడా పాజిటివ్‌గా రమ్మనమంటున్నాను. రాజకీయాల్లో పాల్గొందామని అంటున్నాను. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకుపోదాము. రాజకీయాలకు అతీతంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శ్రీరంగనీతులు చాలా బాగా చెప్పారు. మాకు అభ్యంతరం లేదు. మేము ట్రాన్సపరెన్సీ కావాలని అడుగుతున్నాము. పారదర్శకత కావాలని అంటున్నాము. రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమయితే, ముఖ్యమంత్రిగారి వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థ విపరీతంగా పుంజుకుంటోంది. వందల, వేల కోట్లాది రూపాయలకు పడగలెత్తుతున్నారు. దీనిని నిరూపించుకో మనండి. మంచి అవకాశం వచ్చింది. వీరు చెప్పిందంతా చెప్పారు. ఆనందం . దయచేసి సిబిఐతో ఎంక్వయిరి వేయించమనండి. మేము చెప్పింది పూర్తిగా తప్పుఅని రుజువు చేయమనండి. మంచి అవకాశం రోజూ రాదు. వచ్చిన అవకాశాన్ని వాడుకోండని నమస్కారం పెట్టి అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారిని దయచేసి పాజిటివ్ అప్రోచ్‌లో పొమ్మనమనండి. వారు పూర్తిగా పారదర్శకతతో వ్యవహరిస్తారని రుజువు చేసుకోమనండి. వారికి సంబంధించిన ఆర్థిక స్థితిగతులను గడచిన 25 సంవత్సరాల నుండి అంచెలంచలుగా ఏ విధంగా పెరిగారో అన్ని విషయాలను సిబిఐతో ఎంక్వయిరీ చేయించమనండి. వారికి కావాలంటే మాకు సంబంధించిన ఏ ఒక్కరి మీదనయినా అదే ఎంక్వయిరీని వే యించమనండి. మొత్తం ప్రపంచానికీ, భారత దేశానికి, ఆంధ్ర రాష్ట్రానికి ఇది అవసరం . పారదర్శకత ఉందా లేదా అనేది ప్రజలను తెలుసుకోనివ్వమనండి. పారదర్శకత ఎవరిలో ఉందో, ఎవరిలో లేదో తెలుసుకోమనండి. వారు చెప్పిందంతా ఉదాహరణకి నిజమేనని అనుకుందాము. అదంతా రుజువు చేసుకోమనండి. నిజాన్ని రుజువు చేసుకోమనండి. కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలు కాకుండా, రుజువు చేసుకోమనండి. మేము అడిగేది ఒకే ఒక్క డిమాండ్. వారి పారదర్శకతను రుజువు చేసుకోవడం కోసం సిబిఐ ఎంక్వయిరీ వేయమనండి. నమస్కారం పెట్టి (నమస్కరిస్తూ) మళ్లీ అడుగుతున్నాను. ఇది

ప్రజలకు సంబంధించింది. వ్యక్తిగత విషయం కానే కాదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు they have every right to know whether the Chief Minister is corrupt or non corrupt and whether the Chief Minister is transparent or not. ఈ విషయం తెలుసుకోవలసిన అవసరం ఉంది. సిబిఐ ఎంక్వయిరీని వేయించమనండి.

( గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి ''సిబిఐ ఎంక్వయిరీ కావాలి'', అన్న డిమాండ్)

శ్రీ నోముల నర్సింహయ్యః ముఖ్యమంత్రిగారు అన్ని కోణాలు తిరిగి బాగా ఆవేశంగా అనేక విషయాలు చెప్పారు. నేను అడిగేదేమంటే, మేము ఇంతకుముందే గవర్నర్‌గారి ప్రసంగం విషయంలో వివరంగా అన్నీ క్రోడీకరించి ఇచ్చాము. ఇప్పటికయినా ఎవిరి మీద అవినీతి ఆరోపణలు ఉన్నాయో వారిపై సిబిఐ ఎంక్వయిరీకి ఆదేశించమనండి. చివరకు కోరేదేమంటే ఎన్నికలలో, ఇతరత్రా ఏ గందరగోళం, అవినీతి పనులు చేశారన్నది, అది ఎలా ఉందంటే,' తిననేరనమ్మను తీర్థం అనచూద్దునా, తాగనేరమ్మను తాళ్లలో చూద్దునా[1] అన్నట్లు ఉంది. ఎవరు, ఎక్కడ, ఏమి పెట్టారో అందరికి తెలుసు. పర్టికులర్ హౌజ్‌ని వదిలి ప్రజలను అడగండిఅంటే ఎలా? మోసం చేసింది ప్రజలను కాదాఅని అడుగుతున్నాను. ఎవరు చేసినా దయచేసి వాస్తవాలను బయటకి తీయడానికి సిబిఐ ఎంక్వయిరీని వేయించమనండి. అవినీతి కార్యక్రమాలకు సంబంధించి ఈ ఎంక్వయిరీ అనే మాటను వారు విననందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇదే విషయం రాజశేఖరరెడ్డిగారు పిసిసి ప్రెసిడెంట్‌గా ప్రజలకు చెప్పారు. ఆరోజు వారు అన్నారు. ఆ రోజు ప్రజలు తనకు ఓట్లు వేస్తే , నన్ను జైలులో పెట్టిస్తానని ప్రజలతో అన్నారు. వారి మాటలు ప్రజలు నమ్మ లేదు. సిబిఐ ఎంక్వయిరిఅని అంటే ప్రజలు నమ్ముతారని అనుకోవడం మంచిది కాదు. కొత్త ఆరోపణలు చెప్పలేదు. గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్ విషయం చాలా స్పష్టంగా చెప్పాను. రాష్ట్ర భవిష్యత్తును గుర్తు పెట్టుకొని చేసానుతప్ప మరొకటి కాదు. యు.టి.ఐ విషయం చెప్పాము. అన్ని బ్యాంకులకు ఇస్తామని అన్నాము. అయినా ఇంకా ఇలాగే మాట్లాడితే మంచిది కాదు. ఇప్పటికీ ఈ విషయంలో రాజకీయ లబ్ది వస్తుందని అనుకుంటే అది మంచిది కాదు. నేను చెప్పేది ఒక్కటే. వారు ఎన్ని సార్లు మాట్లాడినా, ఎంత నన్ను బాధ పెట్టినా, నేను ఏ మాత్రమూ వారి చెప్పినదానికి భయపడే పరిస్థితి లేదు. బాధపడే పరిస్థితి లేదు. భగవంతుడు నాకు ఎంత శక్తి ఇస్తే అంత ఈ రాష్ట్రం కోసమే ఉపయోగిస్తాను, పేద వారికి ఉపయోగిస్తాను తప్ప, వారు బెదిరిస్తేనో, గట్టిగా మాట్లాడితేనో భయపడతానని అనుకోవద్దని చెబుతున్నాను. నా మనఃసాక్షిగా నేను పని చేస్తున్నాను. మనఃసాక్షికన్నా మంచి సాక్షి లేదు. నా మనఃసాక్షిగా ఈ రాష్ట్రానికి మంచి చేయాలనే అనుకుంటున్నాను. మంచి చేసి తీరుతానని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

మ. 1.30

(అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, సభ్యులు నోటీసు ఇచ్చి డిస్కషన్ కావాలన్నారు. డిస్కషన్‌కి అలౌ చేశారు. వారు చాలా వివరాలు చెప్పారు. ముఖ్యమంత్రి గారు చాలా సూటిగా సమాధానము చెప్పడం జరిగింది. ఇక ఆ సబ్జక్టుని వదిలేసి ఎజండా ప్రకారంగా వెళ్లాల్సిన అవసరం ఉంది. హౌజ్‌ని ఈ విధంగా స్టాల్ చేయడం మంచిది కాదు. వారు ప్రొటెస్ట్ తెలియజేయాలనుకొంటే వేరే మెథడ్స్ చాలా ఉన్నాయి. సభ సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరుతున్నాను.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు ప్రొటెస్ట్ తెలియజేశారు కదా. దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీరు సభని ఆర్డర్‌లో పెట్టండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :- సి.బి.ఐ.చే యింక్వయిరీ చేయించండి. ముఖ్యమంత్రి గారిపైన, ప్రతిపక్ష నాయకుడిపైన ఇంకెవరెవరి మీద యింక్వయిరీకి ఆదేశిస్తారో ఆదేశించండి.

మేడమ్ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు చెప్పాల్సింది చెప్పేశారు. దయచేసి సభ్యులు కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీరు సభని ఆర్డర్‌లో పెట్టండి.

మేడమ్ స్పీకర్ :- నర్సింహయ్య గారు మీరు మాట్లాడండి. If you do not want to speak, I will ask somebody else to speak. ఇప్పటికే సమయం మ. 1.30 ని.లకు పైగా అయ్యింది. నేను సాయంత్రం 5.00 గంటలకు సభని వాయిదా వేస్తాను.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీరు సభని ఆర్డర్‌లో పెట్టండి. ఆర్థిక మంత్రి సభలో బడ్జెటుని సమర్పిస్తూ అనర్గళంగా ..... ప్రధాన ప్రతిపక్షం వారు ఆర్డర్‌లో లేకపోవడం వల్ల, మన డీసెన్సీ, డెకోరం కొంత దెబ్బతింటోంది.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- ఎజండాలో ఉన్న ఏ అంశాల పైనా చర్చ మీకు అక్కరలేదా ? రూల్స్ అక్కర్లేదా ? ఏమిటండి ?

SRI D.NAGENDER: Point of clarification.

MADAM SPEAKER: No, I will not allow anybody.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మీరు సభని ఆర్డర్‌లో పెట్టండి. అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ధారాళంగా ఆంగ్లములో బడ్జెటును ప్రవేశపెట్టారు.

(అంతరాయం)

శ్రీ కె. సూర్యప్రతాపరెడ్డి (ధర్మవరం) :- వీ డిమాండ్ సి.బి.ఐ. యింక్వయిరీ.

(కాంగ్రేస్ సభ్యుల నుంచి పదే పదే సి.బి.ఐ.చే ఎంక్వయిరీ చేయించాలి అని నినాదాలు )

మేడమ్ స్పీకర్ :- సూర్యప్రతాపరెడ్డి ఇదొక్కటే మీకు వచ్చా ? హౌజ్‌లో మాట్లాడాలని మీరెప్పుడూ అనుకోరు. ఎప్పుడు చూసినా స్లోగన్స్ ఇస్తూ ఉంటారు. ఎప్పుడైనా హౌజ్‌లోకి వచ్చారంటే ఏది పగలకొడతారో అర్థము కాదు.

(అంతరాయం)

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మనమందరము ప్రజాస్వామ్యములో ఉన్నాము. నేను ఎప్పుడు ప్రజలను నమ్ముకొన్నాను. మీరు కానీ, నేను కానీ ప్రజలను నమ్ముకొని రాజకీయాలు చేస్తున్నాము. ప్రతిపక్ష పార్టీల వారు ఏదో ఒక 'డాట్ కామ్' ని తీసుకొని వచ్చి దానిని ఇక్కడ రెయిజ్ చేసి శాసనసభని స్థంభింపజేయడం జరుగుతోంది. ఈ రోజు నేను చాలా స్పష్టముగా అన్ని విషయాల గురించి చెప్పాను. వారు సి.బి.ఐ.. తో యింక్వయిరీ చేయించాలని చాలా దిక్కులా వెళ్లారు. ఇప్పుడు శాసనసభలో సి.బి.ఐ.కి యింక్వయిరీకి ఇస్తారా ? లేదా ? అని అడుగుతున్నారు. నేను ప్రజలను నమ్ముకొన్నాను. ప్రజలు ఏది చెపితే అది చేస్తానేతప్ప, మీరేది చెపితే అది చేయను.

అనవసరంగా సభని స్థంబింప జేయడం మంచిది కాదు. ప్రజలే భవిష్యత్తుని నిర్ణయిస్తారు. మీకు అధికార వ్యామోహం ఉంది. మీకు అధికారం కావాలంటే ప్రజలు ఇవ్వాలి. ఈ విధంగా అడ్డదిడ్డముగా మీరు అధికారంలోకి రాలేరు. ఈ విధంగానే సభని గతంలో స్థంభింపజేసిన చాలా మంది సభ్యులు పోయిన ఎన్నికల్లో ఓడిపోయారు. ఇదే విధంగా మీరూ స్టాల్‌చేస్తే వచ్చే ఎన్నికల్లో మీరూ గెలవరు. ప్రజలు అంతా చూస్తున్నారు. ప్రజల కోసమైనా మీ పద్ధతిని మార్చుకోండి. మీరు ప్రొటెస్ట్ తెలియజేయాలనుకొంటే అనేక మార్గాలున్నాయి. వాకౌట్ చేయవచ్చు, లేదా ఇంకేదైనా చేయవచ్చు. కాని సభని స్టాల్ చేయడం, సభలో మేమే మాట్లాడతాము, మేము చెప్పిందే జరగాలి అనే వింత ధోరణితో పట్టుపట్టడం మంచిది కాదు. సభా సాంప్రదాయాలకూ మంచిది కాదు. కాబట్టి ప్రధాన ప్రతిపక్ష పార్టీని, ఇతర పార్టీల లీడర్లను కోరేదేమంటే సభని సజావుగా జరపడానికి సహకరించాలని మీ ద్వారా కోరుతున్నాను.

**మ.1.40**

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, యిప్పుడు ప్రజాస్వామ్యంలో అన్నిటికంటే ముఖ్యమైంది ప్రజల యొక్క అభిప్రాయాన్ని మోల్డ్ చేయడం, అందుకుగాను ప్రజలకు యిటువంటి సభల ద్వారా పరిజ్ఞానాన్ని వీలైనంత ఎక్కువగా తెలియచేయాలన్న ఉద్దేశ్యంతో, మేము సాయశక్తులా ప్రయత్నాలు చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మేము పారదర్శకతను అడుగుతున్నాము. ప్రజా జీవితములో పారదర్శకత అన్నింటికంటే చాలా ఎక్కువ అవసరమైనది. ముఖ్యమంత్రి గారు ఈ అవినీతి ద్వారా నూటికి నూరు పాళ్లు సంపాదిస్తున్నారనే గొడవ జరిగింది. అది నిజం కాదని మిమ్ములను రుజువు చేసుకోవలసిందిగా కోరుతున్నాము. పోయిన ఎన్నికలలో మీరు ప్రజలను సక్సెస్‌ఫుల్‌గా మోసం చేశారు. కొంతమందిని కొంత కాలం మోసం చేయవచ్చు, అంతమందిని కొంత కాలం మోసం చేయవచ్చు. అంతమందినీ ఎల్లకాలం మోసం చేసే పరిస్థితి వుండదు. ముఖ్యమంత్రి గారిలో మోసం వుందో లేదో తెలుసుకునేందుకు గాను ఈ విషయమై సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయమని , దాని ద్వారా ప్రజలు తెలుసుకుంటారని తెలిపాము. మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయక పోయినట్లయితే ప్రజలకు మీరు నూటికి నూరు పాళ్లు అవినీతిపరులని ఒప్పుకున్నారని తెలుస్తుంది . దయచేసి అటువంటి పరిస్థితి రాకుండా చేయాలని నేను మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో మాకు అధికారం వుంది కాబట్టి మీరు క్రింద పడండి, మొత్తుకోండి , పారదర్శకత మాది

వుందని రుజయవు చేసుకోవడానికి మేము సిద్ధంగా లేమని మీరంటారా? ఆ తీర్పును మేము ప్రజలపై వదిలి పెడుతున్నాము. ప్రజలు అన్నీ చూస్తూనే వున్నారు మీ సంపాదన ఎంతన్నది వారికి తెలుసు. ప్రతి విషయంలోనూ , ప్రతి ఎలక్షన్‌లోనూ మీరు కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నారు. దానిని కూడా ప్రజలు చూస్తున్నారు. మీరు, మీ యొక్క మొండి వైఖరి, ప్రజలకు అర్థమైంది. మీరు సి.బి.ఐ. ఎంక్వయిరీ వేసినట్లయితే, మీకున్న అవినీతి పూర్తిగా బట్టబయలు అవుతుందని భయపడుతున్నారు. దేశానికి, రాష్ట్రానికి ప్రపంచానికి ఆ విషయం తెలుస్తుందన్న భయంతో మీరు ఒప్పుకోవడంలేదు. ప్రజాస్వామ్య బద్ధంగా ముఖ్యంగా యిటువంటి యాటిట్యూడ్‌ని, మీ ఆలోచనా విధానాన్ని మేము పూర్తిగా నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసుకు చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MADAM SPEAKER: The discussion is over. Now let us go to general discussion on Budget.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః- అధ్యక్షా, అపోజిషన్ పార్టీల యొక్క పరిస్థితిని ఈ రోజు మీరు చూశారు. అదేవిధంగా ఒకరిద్దరు సి.సి.ఐ. సభ్యుల పరిస్థితీ వుంది. మీరు చూసినట్లయితే ఉదయం నుంచి ఈ అసెంబ్లీని ఏవిధంగా స్టాల్ చేయాలని చేశారో అందరికీ తెలుస్తోంది. వారి ఆలోచన అదే . వారు ఆవిధంగా ప్రచారం రావాలని తప్ప, ఏవిధంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం చేయాలన్న ఆలోచన వారికి ఏమాత్రంలేదు. మీరు అడగగానే హుందాగా నేను సమాధానం చెపుతానని చెప్పాను. సమాధానం కూడా యిచ్చాను. అయితే ఈ రోజు, వారు మళ్లీ సి.బి.ఐ. కావాలని అడిగారు. కోర్టుకు వెళ్లారు. హై కోర్టు చాలా స్పష్టంగా సి.బి.ఐ. అవసరం లేదని చెప్పినా, మళ్లీ వారు ఈ డిమాండు తీసుకుని యిక్కడకు రావడం, గవర్నరుగారి వద్దకు పోవడం చేస్తున్నారు. వాళ్లకు ప్రజల సమస్యల కంటే ప్రచారమే కావాలి. తమ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేయడం ఏమంటే వారికి అధికారం తప్ప మరొకటి అవసరం లేదని మనవి చేస్తున్నాను. ప్రజలకు చెప్పేదేమంటే తెలుగు దేశం ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోసము, రాష్ట్రం కోసము అంకితమవుతుందని , వారికోసమే , ఎలాంటి యిబ్బందులను ఎవరు క్రియేట్ చేసినా ఏమాత్రం వెనుకకు పోదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## ప్రకటన

MADAM SPEAKER:I am to announce to the House that a working lunch has been arranged today, i.e. 27-2-2001 in the lobbies of the new Assembly Buildings for the Members. Press is also invited.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

MADAM SPEAKER: All papers are deemed to have been laid on the Table of the House.

A copy in each of Administration Reports of Municipal Corporation of Hyderabad for the years 1993-94, 1994-95, 1995-96, 1996-97 and 1997-98 as required under Section 18(2) of the Hyderabad Municipal Corporation Act, 1955 alongwith reasons for delay.

Now, the House is adjourned for a lunch break for ten minutes.

(Then the House was adjourned at 1.45 p.m. for a lunch break.)

---

(సభ తిరిగి 2-10 నిముషములకు సమావేశమైనది.)
( డా. ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## 2001 – 2002 వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

సాధారణ చర్చ – ఐదవరోజు

చైర్మన్: జనరల్ డిస్‌కషన్ ఆన్ బడ్జెట్, శ్రీ నోముల నరసింహయ్య,

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రిగారు బ డ్జెట్‌కు సంబంధించి ఒక గంట సేపు ధారాళంగా పదవిన్యాసాలు, పదాలకూర్పులతోటి ప్రసంగించారు. అది తెలుగులో అయితే బాగుండేది ఇంగ్లీష్ కాబట్టి ప్రజలకు వారు తిట్టినా దీవించినా ఒకటే అర్థంగా ఉంటుంది కాబట్టి తెలుగులో చదివితే బాగుండేది. తెలుగులో చదవమని అప్పుడే చెప్పాము. గత సంవత్సరం ముందు ఓట్ ఆన్ అకౌంట్ బ డ్జెట్ కొంత కాలం తరువాత జీరో బేస్డు బడ్జెట్ ప్రవేశపెట్టారు. మేము అప్పుడే చెప్పాము అయ్యా జీరో బేస్డు బ డ్జెట్ అంటే సామాజికమైనటువంటి స్పూర్తి కానిస్ట్యూషనల్ కమిట్‌మెంట్ కోసం సంబంధంలేనటువంటిది అని చెప్పి జీరో ప్రాతిపదిక బడ్జెట్ సరైనది కాదు అని చెప్పాము. ఇది విజన్ 2020 వైపుగా వెళుతున్నాము ఆ రకమైన అభివృద్ధి సాధించడం కోసం దీనిని ప్రవేశపెట్టామని చెప్పారు. ఏ రకమైనటువంటి ఫలితాలు సాధించారు మళ్లీ దాని నుంచి మరొకవైపుకు ఎందుకు తర్లినారో ఆ వివరాలు చెబితే బాగుంటుంది. అభివృద్ధి వచ్చిందని చెప్పివుంటే బాగుండేది. జీరో బేస్డు బడ్జెట్ కేటాయించిన మొత్తంలో సవరించిన అంచనాలు ఒకసారి పరిశీలన చేస్తే ఖర్చు పెట్టకుండా వుండడంవల్లనె 1800 కోట్ల రూపాయలు మిగిల్చినట్లుగా కనిపిస్తుంది . ముఖ్యమంత్రిగారు ప్రతిసారి అభివృద్ధి గురించి చెబుతావుంటారు అది మాత్రం నిజమే. ప్రతిపక్షపార్టీలు ఎప్పుడు రాజకీయం చేస్తూవుంటారని చెబుతూవుంటారు. ఈ విషయానికి వచ్చినప్పుడు మాత్రం ఆర్థిక మంత్రిగారు అప్పులు సర్వే విషయంలో పరిశీలన చేస్తే ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి అభివృద్ధి నిజం . 1999-2000 అప్పులు పరిశీలనచేస్తే 29,427 కోట్ల రూపాయలు, ఈ అభివృద్ధి 2001-2002 మన అంచనా 46,142 కోట్ల రూపాయలు పోతుంది. అందుకని ఉత్పాదకత పెరగకుండా ఉపాధి దొరకకుండా ఉన్న టువంటి అభివృద్ధిలో ఉన్నది. ఈ అభివృద్ధి ఎవరికి కనిపించనటువంటి దేవతావస్త్రాలాంటి అభివృద్ధిగా తయారు అయినది. ఇది ఏమి అభివృద్ధి అనేది వారు చెప్పవలసిన అవసరం ఉన్నది. ఆర్భాటంగా శ్వేత పత్రాలు ప్రకటిస్తున్నామని ప్రభుత్వం ముందుకు వచ్చింది. శ్వేత పత్రంలో మొత్తం అన్నీ విషయాలు ప్రకటిస్తారని అనుకున్నాము. ప్రపంచ బ్యాంకు ప్రభుత్వానికి డైరక్షన్ ఇచ్చింది. ఆ డైరక్షన్‌కు సంబంధించి ప్రపంచబ్యాంకు చేదుగుళ్ళిలను ఒక మంచి తీపిగుళ్ళిలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వీట్లో పెట్టి ప్రజలచే తే మింగించారు. దానివల్ల ఇప్పటివరకు కోలుకోలేని అటువంటి పరిస్థితి. గత సంవత్సరం 3500 కోట్ల రూపాయలు పైచిలుకు ప్రజలపైన భారం వేశారు. ఇప్పుడు బడ్జెట్‌ను మరొక రూపంలో పెట్టేసి రెగ్యులర్ బడ్జెట్‌గా చెప్పుకుంటూ దీనికి అనేక విషయాలు చెబుతున్నారు. తమరి ద్వారా ఆర్థిక మంత్రిగారిని సూటిగా ఒకటి అడుగుతున్నాను.

మ.2.20

అయ్యా, ఎ.పి. స్ట్రక్చురల్ ఎడ్‌జస్ట్‌మెంట్ లోన్ కొరకు మనమేమైనా ప్రపంచబ్యాంకు మధ్యంతర రెవ్యూలో అవగాహనకు వచ్చామా? ఒప్పందాలు చేసుకున్నామా, లేదా? ఉల్ఫెన్‌సన్‌గారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు అనేక విషయాలు చెప్పారు. నిన్న ఈ విషయాలు మా మిత్రుడు ఓవైసీగారు చెప్పారు. దాంట్లో చెప్పిన విషయం ఏమంటే ఎమ్.టి.ఇ.ఎఫ్. పేరుతో, మిడ్‌టర్మ్

ఎక్స్‌పెండిచర్ ఫ్రేమ్‌వర్క్‌గా వరల్డ్‌బ్యాంక్ అధ్యక్షుడు చెప్పినటువంటిదానిని మనం ఇంకొకరకంగా చూపిస్తున్నాము. మన రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోందని వారు ఊహించారు. అందుకనే వారు ఎక్స్‌పెండిచర్ ఫ్రేమ్‌వర్క్‌గా (ఎమ్.టి.ఇ.ఎఫ్.) చెబితే ఆర్థికమంత్రిగారేమో దానిని ఎమ్.టి.ఎఫ్.ఎఫ్.గా చూపిస్తున్నారు. ఇది కూడా ప్రపంచబ్యాంక్ ఒప్పందాల ప్రకారమే వస్తుంది తప్ప మరొకటి కాదు కదా? ఈ విషయం ముందు వారికి తెలిసింది, తరువాత మాకు తెలిసింది. ఇది కూడా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ ఎక్స్‌పెండిచర్ ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన వ్యూహా పత్రాలన్నింటిని కూడా మిమ్ములను విడుదల చేయమని ప్రపంచబ్యాంకు డైరెక్షన్ ఇచ్చిందనే వాస్తవమైన కాన్‌వర్జేషన్ ఇందులో ఉంది (ఒక పేపర్‌ను చూపిస్తూ అన్నారు). బడ్జెట్‌ద్వారా ప్రభుత్వం సంధానకర్తగా వ్యవహరిస్తుందని మీరు చెబుతున్నారు. సామాజిక బాధ్యతనుండి పూర్తిగా తప్పుకునే పరిస్థితికి ప్రభుత్వం వచ్చింది. ప్రభుత్వ సంస్థలన్నీ కారుచౌకగా అమ్మివేసే పరిస్థితి వచ్చింది. స్వతంత్ర్య భారతదేశంలో, ఆంధ్ర రాష్ట్రంలో ఒక ఆంధ్రుడు ఏరకంగా దీనిని సహించగలడో ఆలోచించాలి.

ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన విషయానికొస్తే 2001-02 సంవత్సరానికిగాను ఆర్థికమంత్రిగారు అంచనా వేసినటువంటి బడ్జెట్ రూ.8991 కోట్లు. ఇందులో కేంద్ర గ్రాంట్స్, ఇతర ఆర్థిక సంస్థలనుండి వచ్చే డబ్బు మొత్తం కలిపితే రూ.8,429 కోట్లు బయటనుండి వస్తుంది. ఈ రాష్ట్రంలోని ప్రజలపై ఎంత భారం వేసినప్పటికీ మనం సంపాదంచుకోవలసింది, మనం సాధించుకోవలసింది రూ.562 కోట్లు మాత్రమే. మనం ఖర్చుపెడితే ఇదంతా బయటనుండి వస్తుంది. మనం ఖర్చుపెట్టకుండా ఏరకంగా వదిలిపెట్టామో అనేదానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. 2001వ సంవత్సరంలో కేటాయించిన మొత్తం పరిశీలిస్తే ఇది మనకు అర్థమౌతుంది. ఈ ఊహాగానాలు సరైనవిగా లేవు. గాల్లో దీపం పెట్టినట్లుగానే ఉంది. వ్యవసాయం కోసం, గ్రామీణాభివృద్ధి కోసం రూ.894.07 కోట్లు, నీటిపారుదల కోసం రూ.1,732.56 కోట్లు, విద్యుత్ కోసం రూ.2330.32 కోట్లు మనకు వచ్చే రెవెన్యూ రిసీట్స్. మన ఆదాయం మినరల్స్ రూపంలో, ఇసుక రూపంలో కొంతమంది కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. టెండర్స్ విషయంలో కోట్లాది రూపాయలు మాయం అవుతున్నాయి. టోల్‌గేట్ల ద్వారా కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. పాలకపక్షానికి చెందిన కొంతమంది ఏజంట్స్ ఇదంతా చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రెవెన్యూ జమకావటంలేదు. ఆర్థికమంత్రిగారు కూడా గ్రామీణ ప్రాంతంనుండి వచ్చారు కాబట్టి వారికీ తెలిసి ఉంటుంది. మావద్ద ఒక నానుడి ఉంది. " నేను వచ్చే సంవత్సరం బాగా వ్యవసాయం చేస్తాను, పంట పండిస్తానని ఒకడంటే, ఎట్లా పండిస్తావురా అని వాడిని అడిగారంట. వాడు అప్పుడు దొడ్లో పడున్న ఒక ఎద్దు లేస్తే, పోయిన ఎద్దు దొరికితే, షావుకారు ఒక ఎద్దుకు అప్పు ఇస్తే, మా అత్తగారు ఒక ఎద్దు ఇస్తే మొత్తం నాలుగు ఎద్దులు అవుతాయి. వాటితో రెండు అరకలు కట్టి వ్యవసాయం చేసి అందరి బాకీలు తీరుస్తాను" అని ఊహాజనితంగా చెప్పినట్లు ఉంది. ఫైనాన్స్ మినిష్టర్‌గారి కాన్‌షస్ ఒప్పుకోవటంలేదు. అంతా అప్పుచేసి అభివృద్ధి చేస్తామంటే ఇది ఏరకంగా సరైనదని అడుగుతున్నాను.

మొత్తం రాష్ట్రానికి సంబంధించిన రెవెన్యూ ఒకసారి ఆలోచించాలి. ఫైనాన్స్ మినిష్టర్‌గారు, రెవెన్యూ మినిష్టర్‌గారు, మిగిలిన మినిష్టర్‌లు అందరూ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలని చెబుతూ ఉంటారు. ఇది వాస్తవం. హౌస్ నడిచేప్పుడు ఏ టాక్సెస్ ఇంపోజ్ చేయటంలేదు, బడ్జెట్ నామమాత్రంగా పోతోంది. హౌస్ అయిపోయిన తరువాత ప్రభుత్వానికి ఇష్టం వచ్చిన రీతిగా పన్నులు వేయటం జరుగుతోంది. గత శాసనసభ సమావేశాల తరువాత చౌకధర బియ్యం ధర రూ.2.50 పైసలనుండి రూ.3.50కు పెంచారు. హౌస్‌ను పరిగణనలోకి తీసుకోకుండా వారికి ఇష్టం వచ్చినట్లు ప్రజలపైన భారం వేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: గౌరవసభ్యులు నోముల నరసింహయ్యగారు difference between taxation and administratio తెలుసుకోవాలి. Administrative prices are different. గత సంవత్సరం బడ్జెట్‌లో ఎక్కడా టాక్సెస్ వేయలేదు. తమరు ఆవిధంగా మాట్లాడటం కరెక్ట్ కాదు.

శ్రీ నోముల నరసింహయ్య: భారం అయితే మోసారు కదా? ఎలాగైనా ప్రజల పైన భారం వేసిన విషయం గమనించాలి. ప్రజలు మా దేవుళ్లని చెబుతారు. వారే దివాళాతీసే పరిస్థితికి వచ్చారు. గత సంవత్సరం గ్రామీణాభివృద్ధి కోసం తమరు కేటాయించింది రూ.424 కోట్లయితే ఖర్చు చేసింది మాత్రం రూ.180.74 కోట్లు. సాంఘిక సేవలకు సంబంధించి తమరు గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించింది రూ.1547.86 కోట్లుకాగా ఖర్చుచేసింది రూ.1056.68 కోట్లు మాత్రమే. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు సంబంధించి కేటాయించిన ప్లాన్ ఎమౌంట్‌ను పరిశీలిస్తే కేటాయించింది రూ.491.89 కోట్లు కాగా అందులో ఖర్చుచేసింది మాత్రం రూ.279.53 కోట్లు మాత్రమే. ఈ సంవత్సరం కూడా ఖర్చుచేయటం కోసమని కేటాయించిన మొత్తం చూస్తే రూ.1212.46గా ఉంది. ఇది పేపరు మీద మాత్రమే ఉంటుంది. మీరు కేటాయించిన మొత్తాలు ఖర్చుచేయకపోవటంవల్లనే రూ.1800 కోట్లు మిగిలాయి అనేది వాస్తవమా, కాదా అని ఆర్థికశాఖామంత్రిగారిని అడుగుతున్నాను. ప్రతిసారి ప్రభుత్వం కూడా ఒక మాట చెబుతున్నది. ఉద్యోగుల జీతభత్యాలకే సొమ్ము అంతా పోతుందని చెబుతున్నారు. 1995 తరువాతగాని, అంతకుముందుగాని ఉద్యోగులు లేరా? ఆ ఉద్యోగులు ఎంతమంది? పదవీ విరమణ చేస్తున్న ఎంతమందిని మీరు భర్తీచేస్తున్నారు? గత ప్రభుత్వాలు ఏవీ ఈ రిక్రూట్‌మెంట్ చేయలేదా? అమెరికా జనాభా మనకంటే చాలా తక్కువ. అక్కడ ఉన్న జనాభాలో ఉన్నటువంటి ఉద్యోగుల శాతం మనకున్న జ నాభాలో ఉన్నటువంటి ఉద్యోగుల శాతం పరిశీలన చేయాలని ఫైనాన్స్ మినిష్టర్‌గారిని కోరుతున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఏమి మాట్లాడినా విజన్ మా లక్ష్యం, విజన్ 2020 ద్వారా ముందుకువెళుతున్నామని చెబుతున్నారు. మన దేశంలో నూటికి 70% మంది వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్నారు. మనకు ఉన్నటువంటి స్థూల ఉత్పత్తిలో మూడొంతులు వ్యవసాయం ద్వారా వస్తుందని మీరు చెప్పారు. కాని నీటిపారుదల రంగానికి సంబంధించి గతంలో పరిపాలించినవారు, ఇటువైపు కూర్చున్న మిత్రులు, తిన్నా తినకపోయినా మన రాష్ట్రానికి కొన్ని వనరులు సమకూర్చగలిగారు. వందేమాతరంలో ''సుజలాం సుఫలాం మలయజ శీతలాం సస్యశ్యామలాం'' అని పాడుకుంటాము. దేశాన్ని, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయటం కోసం వ్యవసాయం కోసం ఎస్.ఆర్.ఎస్.పి., శ్రీశైలం విద్యుచ్ఛక్తి కేంద్రం, నాగార్జునసాగర్, విజయవాడ మరియు కొత్తగూడెం విద్యుత్ కేంద్రాలు మొదలైనవి కట్టారు. ఇవన్నీ సరే. వీటన్నింటినీ ఒక ప్రక్కన ఉంచితే ఇప్పటికీ రోజుకు 18 గంటలు ప్రభుత్వం మీది. మీరు వచ్చిన తరువాత ఏమిచేశారంటే ఇంతకు మూడింతలు అప్పు చేశారు. ఏమిటి మీరు చేసింది? ఒప్పుకోవటం మాత్రం అన్నీ ఒప్పుకుంటారు. ''జన్మభూమిలో, ఆదరణలో అనేక రకాలుగా అవినీతి జరుగుతుందని మా దృష్టికి వచ్చింది, అది జరగనీయం'' అని చెబుతారు. ఇప్పటికైనా మీరు ఆలోచిస్తే, ఎక్కడైనా అభివృద్ధి కనపడుతోందా అంటే కనపడటంలేదు. ఉత్పత్తి పెరిగే పని, ఉపాధి దొరికే పని, పేదవాడి ఆదాయం పెరిగే పని కనపడటంలేదు. మొత్తం మీరు తెచ్చిన అప్పులకే సరిపోయే పరిస్థితి వచ్చింది. వీటన్నింటికీ కూడా ప్రభుత్వం ఒక మాట చెబుతోంది. విజన్ లక్ష్యంతో ముందుకు సాగిపోతున్నామని చెబుతున్నారు. గతంలో పంచవర్ష ప్రణాళికలు ఉన్నాయి. 5 సంవత్సరాలకు ఒకసారి మంచి, చెడు రెవ్యూ చేసుకోవటం కోసం ఈ పంచవర్ష ప్రణాళికలు ఉన్నాయి. మీరిప్పుడు ఒకేసారి 20 సంవత్సరాలకు ఒకసారి వేస్తున్నారు. 20 సంవత్సరాలో రూ.30 లక్షల కోట్లు ఖర్చుపెడతామని చెబుతున్నారు. సంవత్సరానికి రూ.1,50,000 కోట్లు ఖర్చుచేయాలని అనుకుంటున్నాము. మన విజన్ స్టార్ట్ అయి రెండు సంవత్సరాలైనది.

మ 2.30

రైతాంగానికి తాము పండించిన ధాన్యానికి మద్దతు ధర రాలేదు. ఒకవైపు పెట్టుబడులు కూడక, కల్తీ విత్తనాలు, కల్తీ పురుగుమందులు తదితర సమస్యలతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఈనాడు మన రాష్ట్రంలో వుంది. ఈ విషయం గురించి పాలకపక్షానికి చెందిన కొంతమంది పెద్దలు లజ్జారహితంగా మాట్లాడుతూ, మానసిక పరిస్థితి సరిగా లేకనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పే పరిస్థితి వుంది. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఆలోచిస్తున్నారు . పైకి మాత్రం రైతులను కాపాడుతున్నామని చెబుతున్నారు. పోయిన ఖరీఫ్‌కు సంబంధించి వంద లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, పది లక్షల టన్నుల ధాన్యాన్ని ఈ ప్రభుత్వం ఖరీదు చేస్తుందని చెప్పి చివరికి 91964 టన్నులు మాత్రమే ఖరీదు చేశారు. మిగిలిన

ధాన్యాన్ని మిల్లర్స్, మధ్య దళారీలు తక్కువ ధరకు తీసుకోవడం వల్ల కనీసం పెట్టుబడులు కూడక రైతులు అల్లాడుతున్న పరిస్థితి వుందని, చివరికి దయనీయమైన పరిస్థితుల్లో ఢిల్లీ మహానగరంలో కిడ్నీలు అమ్ముకుంటున్నారని మనవి చేస్తున్నాను.

ప్రభుత్వం వైపునుంచి ఏమంటున్నారంటే, కార్పోరేటు వ్యవసాయం వున్నపుడే రైతుల సమస్యలన్నీ పోతాయని చెబుతున్నారు. నేను అడుగుతున్నదేమంటే, అయ్యా, మీరు పది కోట్ల రూపాయల ఖర్చుతో కుప్పంలో కార్పోరేట్ వ్యవసాయం చేశామని అంటున్నారు, మరి చివరికి మూడు కోట్ల రూపాయల ఆదాయం మాత్రమే వచ్చిందని చెబుతున్నారు. మీకే ఆవిధంగా నష్టాలు వస్తే, పేదవాడు గనుకు ఆ కార్పోరేట్ వ్యవసాయం చేస్తే ఆత్మహత్యలు కాదు గదా కుటుంబాన్నే అమ్ముకోవలసి వస్తుంది. చేస్తే ఆరు అప్పు, చేయకపోతే మూడు అప్పు అన్నట్లుగా వుంది పరిస్థితి. మీరు వాస్తవ పరిస్థితులను ఆలోచించండి. మార్కెట్ దోపిడీని అరికట్టండి, శాస్త్రీయమైన పద్ధతులను అమలు చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా భూసంస్కరణలు కూడా అమలు చేయాలి. భూమి ఎంతో ప్రధానమైనది. ఇది ఉత్పత్తికి సంబంధించిన మూలం . ఈ విషయాలను ఆలోచించకుండా పూర్తిగా విజన్ అనీ, ప్రైవేటీకరణ అని, మొత్తానికి మొత్తంగా కార్పోరేట్ వ్యవసాయం అంటే అంతకన్న బాధాకరమైన విషయం మరొకటి లేదని మనవి చేస్తున్నాను.

విద్యుత్‌కు సంబంధించి ఒకే ఒక్క విషయం తమరిద్వారా మనవి చేస్తున్నాను. రూ.5వేల కోట్ల అప్పు కోసం రూ.60వేల కోట్ల ఆస్తిని కూడా ముక్కలు చేసిన ఘనత మీకే దక్కింది. మీరు ఈ విద్యుత్‌కు సంబంధించి సంస్కరణలు తెచ్చిన తర్వాత వున్నటువంటి అప్పులు పోయాయా? లాభాలు వచ్చాయా? మీరు అన్నటువంటి నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందించారా? లేదే . విద్యుత్ కోత ఇంతింతై వటుడింతై అన్న చందంగా రోజురోజుకూ పెరిగుతోంది. అప్పులు ఏమేరకు తగ్గాయో చెప్పాలని కోరుతున్నాను. ఇక కేటాయింపుల విషయానికొస్తే, గత సంవత్సరం కేటాయించిన దానికంటె ఈ సంవత్సరం రూ.433కోట్లు తక్కువగా కేటాయించారు. ఈ సంవత్సరం రూ. 2333.32 కోట్లు విద్యుత్ రంగానికి కేటాయించారు. గత సంవత్సరం దీనికంటె రూ.433కోట్లు ఎక్కువగా వుండేది. ఈ సంవత్సరం మరొక లాజిక్ పెట్టారు. ట్రాన్స్‌కో ఈ సంవత్సరం తన అంతర్గత వనరుల ద్వారా రూ. 72కోట్లు సమకూర్చుకోవాలని చెప్పారు. ఇదంతా ప్రజల మీద ఏరకమైన భారం వేయకుండా వుండడానికా? ఇపుడు భారం వేస్తే ప్రజలు ఎదురు తిరుగుతారు, స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఆవిధంగా భారం వేస్తే ప్రజా తీర్పు తమకు అనుకూలంగా వుండదని అనుకుంటున్నారు. రూ.72కోట్లు అంతర్గత వనరుల ద్వారా సమీకరించుకోమని చెప్పి, రూ.433కోట్లు తక్కువ ఈ సంవత్సరం విద్యుత్‌కు కేటాయించారు. అంటే భవిష్యత్తులో వీళ్లు రైతాంగం మీద, వినియోగదారుని మీద భారం వేయబోతున్నారు.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, నర్సింహయ్యగారు ఎప్పుడు మాట్లాడినా ల్యాండ్ సీలింగ్ గురించో, వరల్డ్ బ్యాంకు గురించో, ఏసియన్ బ్యాంకు గురించో మాత్రమే మాట్లాడతారు. దానికి సంబంధించి సమాధానం చెప్పడానికి మేము ఆల్‌రెడీ ప్రిపేర్ అయ్యాం. ఏదైనా కొత్త విషయం గురించి అడిగితే ప్రిపేర్ కావడానికి మాకు అవకాశం వుంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఆర్థిక శాఖామంత్రిగారు బడ్జెట్‌ను ప్రజెంట్ చేయకముందే, అందులోని విషయాలు ప్రపంచబ్యాంకు వారికి తెలిసి వుంటాయి. ప్రపంచబ్యాంకు గురించి నేను లేవనెత్తబోయే విషయాలను ముందుగానే అర్థం చేసుకున్నందుకు నేను ఆయనకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఛైర్మన్ః నర్సింహయ్యగారూ, వరల్డ్ బ్యాంకు అన్నది కేవలం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినది మాత్రమే కాదు. అది ప్రపంచం మొత్తానికి సంబంధించిన బ్యాంకు .

శ్రీ నోముల నర్సింహయ్యః  అధ్యక్షా, విద్యుత్ సంస్కరణలు తప్పని నేననడం లేదు .  దీని వల్ల రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల గురించి  ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.  మహారాష్ట్ర లోని ఎన్‌రాన్ ప్రాజెక్టును చూడండి.  యూనిట్ రూ.7.28 పైసల చొప్పున కంపెనీ వాళ్లు ఛార్జ్ చేస్తే,  యూనిట్ రూ.2.50 పైసలకే కొంటాం, ఇంతకంటె ఎక్కువ మావల్ల కాదని చెప్పి మహారాష్ట్ర గవర్నమెంటు చేతులెత్తేస్తే, మా కౌంటర్ గ్యారంటీ ఏమైందని  కంపెనీ వాళ్లు కేంద్రాన్ని అడుగుతున్నారు. ఒరిస్సాకు సంబంధించి వెయ్యి గ్రామాల్లో  ఈ సంస్కరణలు అమలుచేసిన తర్వాత  ఆ ప్రాంతమంతా చిమ్మచీకటి అయిన పరిస్థితి వుంది.  ఈరోజు వున్న పరిస్థితుల్లో, ఎవరినైతే మీరు ఆదర్శంగా తీసుకుంటున్నారో, ఆ అమెరికాలోని క్యాలిఫోర్నియా  లో చేపట్టిన సంస్కరణలు ఒకసారి చూడండి.  అక్కడ పరిస్థితి  ఏరకంగా వుందో మీకే అర్థం అవుతుంది.  సబ్బు బిళ్లకంటె ఈజీగా విద్యుత్‌ను వాడుకోవచ్చని అక్కడ ప్రజలకు చెప్పారు.  కాని సంవత్సరం తిరగక  ముందే ఆది సరైనది కాదని తేల్చి చెప్పారు. సంస్కరణలు తేవడం తప్పు అనడం లేదు.  ప్రపంచబ్యాంకు నుంచి అప్పు తెచ్చే వారు ఎందరో వున్నారు.  కాని ఆవిధంగా అప్పు తేవడం అన్నది ఉత్పత్తి పెంచేదిగా, ఉపాధి దొరికే విధంగా, రిటర్న్స్ వచ్చే విధంగా వుంటే దాన్ని అందరూ హర్షిస్తారు.  ఐదు రూపాయలు, పది రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చి అనుత్పాదక వ్యయం చేయవద్దు .  మీరు తెచ్చిన అప్పుల వల్ల  ఉత్పత్తి పెరిగే విధంగా, మెజారిటీ ప్రజల కొనుగోలు శక్తి, ఆదాయం  పెరిగే విధంగా చూడండి.  మీరు అప్పు తెచ్చిన విషయాన్ని తప్పు పట్టడం లేదు, అయితే  మీరు ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి అప్పులు తెస్తున్నారే దాన్ని మేము తప్పుపడుతున్నాం .  ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి, ప్రపంచ బ్యాంకు వద్ద అప్పులు తీసుకరావలసిన అవసరం లేదు.  వాస్తవాల గురించి మాట్లాడండి. వాస్తవాల గురించి ఆలోచించి చర్యలు తీసుకుంటేనే ఉపయోగం ఉంటుందని మనవి చేస్తున్నాను.  ప్రపంచబ్యాంకు గురించి మాట్లాడుతున్నాం కాబట్టి దానికి సంబంధించి సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నామని ఆర్థికశాఖా మంత్రిగారు అన్నారు. మధ్యంతర  సమీక్ష అయిన తర్వాత  ప్రపంచ బ్యాంకుతో మీరు చేసుకున్నటువంటి ఒప్పందము ఏమిటో  దాన్ని ఈ సభ ముందు పెడతారా?  దాన్ని ప్రజల ముందు పెడతారా? అని అడుగుతున్నాను.  ప్రజలే మా దేవుళ్లు అని మీరు అప్పుడపుడు అంటుంటారు.  నిజమే, ప్రజలే న్యాయ నిర్ణేతలు .  తాగేవాడే కట్టాలి  తాళ్ల పన్ను అనే  పద్ధతి గతంలో వుండేది.  కాని ఈనాడు ప్రజలు పన్నులు  మోస్తున్నారు,  మల్టీ మిల్లియనీర్స్  మేస్తున్నారు.  ఈ వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలని కోరుతున్నాను.

మహారాష్ట్రలో యుద్ధప్రాతిపదికన ప్రాజక్టులను పూర్తి చేసుకుంటున్నటువంటి పరిస్థితి వుంది.  తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి కాటన్ దొర ఏవిధమైన పద్ధతిలో ప్రాజెక్టును పూర్తి చేశారో  ఆలోచించమని కోరుతున్నాను. ఈరోజు ఎస్ఎల్‌బిసి ఎంతవరకు వచ్చిందంటే చెప్పలేని పరిస్థితి.  స్వర్గీయ మాధవరెడ్డిగారి సంవత్సరీకం నిన్ననే అయిపోయింది. ఆయన పేరు మీదున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి మీరు ఇచ్చిన మాట నీటి మూట అయింది.  తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీ-నీవా, ఎస్ఎల్‌బిసి ఫ్లడ్‌ఫ్లో కెనాల్, మహబూబ్‌నగర్‌కు కు సంబంధించి బీమా ప్రాజెక్టు తదితర సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేటాయించిన మొత్తాలను చూస్తే,  ఆర్థిక శాఖా మంత్రిగారు చెప్పినట్లుగా  2001 సంవత్సరానికి రూ. 1433.93కోట్లు కేటాయిస్తే, అదే  2001-2002 సంవత్సరానికి వచ్చే సరికి రూ.1732.56కోట్లు కేటాయించారు.  ఈ ఆంధ్రదేశాన్ని రక్షిస్తు న్నటువంటి రైతాంగం కోసం నిధులు ఖర్చు చేయమని కోరుతున్నాను.

ప్రజాపంపిణీ వ్యవస్థలో 1.13 కోట్ల కార్డులకు సంబంధించి  మొత్తానికి మొత్తంగా గత సంవత్సరం రూ. 1065కోట్లు కేటాయించి రూ.  865కోట్లు ఖర్చు చేశారు.  ఈ సంవత్సరానికి సంబంధించి రూ.660 కోట్ల వరకు ఖర్చు పెడతామని చెబుతున్నారు.  పేద వాళ్లకు సంబంధించి  పేపర్ల మీద, పత్రికల మీద ఒక  మిషన్ పెట్టారు.  ఈ దారిద్ర్య నిర్మూలనా మిషన్ వల్ల పేద వాళ్ల సమస్యలు తగ్గిపోతాయా?  ఈ మిషన్ ప్రజల్లోకి వెళ్లి దారిద్ర్యాన్ని నిర్మూలిస్తుందా?

మ. 2.40

శ్రీ వై.రామకృష్ణుడుః దరిద్ర నిర్మూలన కాదు, నర్సింహయ్యగారు దారిద్ర్య నిర్మూలన.

శ్రీ ఎన్.నర్సింహయ్యః సారీ, తెలంగాణాకు సంబంధించి దరిద్ర నిర్మూలన అంటారు. దారిద్ర్య నిర్మూలన అనే పదాన్ని వాడుతాను. ఎప్పుడూ తెలుగులో మాట్లాడితే ఉపయోగం ఉంటుందని కోరుతున్నాను. గత సంవత్సరం ఆరు లక్షల బోగస్ కార్డుల పేరుతో తీసివేశారు. 15 నుంచి 16 లక్షల మంది అర్హులైన వారు కార్డులు కావాలని అంటే దాని గురించి ఆలోచించడం లేదు. కూపన్సు పేరుతో ఇస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది. ఈ రోజు ఉన్న పరిస్థితి ఒకసారి ఆలోచిస్తే దారిద్ర్య నిర్మూలన కోసం రు.2.231కోట్లు ఖర్చుపెట్టాలని ప్రపంచ బ్యాంకు చెప్పింది. వారిని అన్ని రకాలుగా అప్‌లిఫ్ట్‌మెంట్ చేయాలని చెప్పింది. కాని ఇది ఎప్పుడో చెప్పిన మాట కాదు. కొత్తగా చెప్పింది లేదు. ఎన్‌టిఐఎఫ్ నుంచి ఎన్‌టిఎఫ్ఎఫ్ చేశారు. కాని మీరు పేదరిక నిర్మూలనకోసం చిత్తశుద్ధితో ఉన్నట్టా? చిత్తశుద్ధితో ఉంటే మనకు ఉన్న సహజవనరులను వినియోగించి వారికి ఉన్న కొనుగోలు శక్తి పెరగటం కోసం కొద్దో గొప్పో ప్రయత్నం జరిగేది. అది మాత్రం జరగలేదు. ఇప్పుడున్న పరిస్థితి చూసినట్లయితే ఏడుకోట్ల అరవై నాలుగు లక్షల మంది మన జనాభా. దీనిలో సుమారు రెండు లక్షల మంది చేతి వృత్తులవారున్నారు. నేత కార్మికులు, గీత కార్మికులు, గొర్రెల పెంపకందారులు, చాకలి, మంగలి, కుమ్మరి, వడ్డెర, వడ్రంగి మొదలైన వారు చేతి వృత్తులకు సంబంధించిన వారు ఉన్నారు. వీరికి సంబంధించి న వృత్తులు నాశనమై , గ్రామాలు వదిలి పెట్టి వ్యవసాయ కూలీలుగా పోయిన పరిస్థితి ఉంది. ఈ రోజు నేత కార్మికులది అరణ్యా రోదన అయింది. వారికి ఇస్తామన్న డబ్బులు పేపర్లమీద మిగిలిపోయాయి. గీత కార్మికులకు సంబంధించి , వారు కల్లును మార్కెట్ చేసుకునే పరిస్థితి లేదు. వారి సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పరిశీలించకుండా, ఎక్స్‌గ్రేషియాలు కూడా ఇవ్వకుండా, పెండింగులో ఉన్న పరిస్థితి ఉంది. గొర్రెల పెంపకం దార్లు వాటిని వదలివేశారు. అవి రోగాల బారిన పడితే వాటిని కాపాడలేకపోతున్నారు. వారికి ప్రభుత్వం భూమి ఇస్తానని ఇవ్వలేదు. హైదరాబాదులాంటి నగరంలో బర్రెలు ఉంటే ఇబ్బందని, హైదరాబాదు సుందరమైన నగరంగా ఉండాలని వాటిని బాన్ చేశారు. వాటికి మాత్రం షెల్టర్ ఇవ్వలేదు. రెండు కోట్ల మందికి ఇస్తున్న ఆదరణ గొప్పగా ఉంది. వీరికి కేటాయింపు చేసినా, సరే, మరీ దయనీయమైన పరిస్థితి ఉంది. నిన్న, మొన్న జరిగిన ఎన్నికలలో చేతివృత్తుల వారి నాయకులు వచ్చి చేతి వృత్తుల వారిని మీరే దేవుళ్లని చెబుతారు. ఎన్నికలు అయిపోయిన తరువాత వారిని పట్టించుకోరు. కూర తయారు చేసేటప్పుడు కరివేపాకు కోసం ఆదుర్దా పడతారు. కాని తినేటప్పుడు ఎవరూ చూడరు. ఆ విధంగా ఈ పెద్దలు చేతివృత్తుల వారు ప్రభుత్వానికి అనేక రకాలుగా ఉపయోగ పడుతున్నారు. ఈ విషయంలో మీరు తగిన దృష్టి పెట్టాలి.

నిరుద్యోగ సమస్య గురించి ఒకసారి ఆలోచిస్తే 2000-2001 సంవత్సరంలో మన లెక్కల ప్రకారం ముప్పై లక్షల మంది పేర్లు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌చేంజీలో నమోదు అయ్యారు. అదే ఈ సంవత్సరం వచ్చే సరికి ఏటా కోటి ఉద్యోగాలు ఇటు ప్రక్క ఉన్న పాలకులు ఇస్తామన్నారు. ఈ సంవత్సరం 31,51,666 మంది పేర్లు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో నమోదు చేసుకున్న నిరుద్యోగులు. అంటే నిరుద్యోగులు పెరుగుతున్నారా? లేక తగ్గిపోతున్నారా? ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎస్‌సి, ఎస్‌టి వారి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసే పరిస్థితి లేదు. బిసిలకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ వచ్చినప్పుడు, ఎవరి ఇంటర్‌ప్రిటేషన్సు వారివి. ఎవరి డిఫెనషన్సు వారు ఇస్తున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో అనేక రకాలుగా అడ్మిషన్లలో అన్యాయం జరుగుతున్న పరిస్థితి ఉంది. ఎంసెట్ విషయంలో నిన్ననే మంత్రిగారితో మాట్లాడాను. ఎంసెట్‌లో నాలుగువేల మందికి అన్యాయం జరిగిందని, దానిని పరిశీలిస్తానని అన్నారు. అది పరిశీలించవలసిన అవసరం ఉందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పరిశ్రమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా చెబుతుంది. ముఖ్యమంత్రిగారితో పాటు పరిశ్రమల మంత్రిగారు, ఆరోగ్యమంత్రిగారు విదేశాలకు వెళ్లి వచ్చారు. ప్రవాసాంధ్రులను రమ్మని, వారిని మా దగ్గర పరిశ్రమలు పెట్టమని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి పరిశీలన చేస్తే వచ్చిన పెట్టుబడులు ఏమిటని చూస్తే రు.6 నుంచి రు.7 కోట్లకు మించి లేదు. మరొక

వైపు మా మిత్రులు ఇటు వైపు నుంచి బెంగాల్‌కు సంబంధించి ఏమి లేదని చెబుతారు. వారు రు.55వేల కోట్లు అని అంచనా వేశారు. గత ఒక్క సంవత్సరంలోనే రు.7వేల కోట్లు వచ్చాయి. నేను ఎందుకు చెబుతున్నానంటే ఆంధ్ర దేశంలో కూడా ఆ రకమైన అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాను. వంద సంవత్సరాలలో ఎన్నడూ రాని తుఫాన్ వచ్చి బెంగాల్‌ను ముంచెత్తితే , ఆ సమయంలో మనం సహాయం చేసిన విషయం అందరికీ తెలుసు. అయినా సరే, వారి ఉత్పత్తి 4.5 శాతంపెరిగితే , మనది 1.9శాతం మాత్రమే పెరిగింది. నేను ఎందుకు చెబుతున్నానంటే, భూసంస్కరణలు చేయడం వల్ల మధ్యతరగతి ప్రజలకు, పేద ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగింది. వ్యవసాయ కూలీలకు కూడా రు.28ల నుంచి రోజు ఒక్కింటికి వేతనం రు.54లు పైన వచ్చింది. ఇటీవల ఆ రాష్ట్రంలో 12వేల కోట్ల ఉత్పత్తులను ప్రతి సంవత్సరం కొనగలుగుతున్నారు. చిన్న పరిశ్రమలకు మంచి ఎంకరేజ్‌మెంట్ ఉంది. ఆ రాష్ట్రంలో పరిశ్రమలు మూత పడకుండా ముందుకు వెళుతున్నాయి. అది గమనించకుండా వేరే రకంగా ఆలోచిస్తున్నాం తప్ప మరొకటి కాదు.

విద్యకు సంబంధించి మొత్తం హైస్కూల్ ఎడ్యుకేషన్ మాది కానే కాదని ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చెబుతుంది. ప్రాథమిక విద్య మా బాధ్యత అంటూ పాలకులు చెబుతున్నారు. అది రాజ్యాంగంలో నిర్దేశించిన అంశం . ఏమి జరుగుతుంది ఇప్పటివరకు? 1963లో ఉన్ని కృష్ణన్ కేసులో సవివరమైన వివరణ ఇచ్చింది. పాలకులు చిత్తశుద్ధితో ప్రాథమిక విద్యను నిర్బంధంగా ప్రవేశపెట్టి అందరిని అక్షరాస్యులుగా చేయాలని చెప్పింది. అది రెండు వేల సంవత్సరం వరకు చేయాలి. కాని 2005 వరకు వచ్చే పరిస్థితి వచ్చింది. పాఠశాలలో టీచర్సు కొరత, మౌలికసదుపాయాల కొరత ఉంది. కంప్యూటర్ జపం చేస్తుంది మన ప్రభుత్వం . ఒంటి మిట్ట మాజి శాసనసభ్యుడు కంప్యూటర్ ఇవ్వమని గత రెండు, మూడు సంవత్సరాల నుండి అడుగుతున్నాడు. ఇంతవరకు ఇవ్వలేదు. పిల్లలు నేర్చుకోవడంలో తప్పు లేదు. దాని కోసం స్పందించినట్లుగా లేదు. ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోలేదు. బిఇడి సమస్యలను చూడనే లేదు. కాంట్రాక్టు పద్ధతులలో ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఇది మంచిగా ఉంది. నేను పోయిన శాసన సభలో చెప్పాను, అది వెంటనే చేయమని అన్నాము. డిసెంబర్ చివరిలో చేశారు. జనవరిలో పని చేస్తున్నారు. వారి వేతనాలు మాత్రం స్కూల్ ఒపెన్ అయ్యాక వస్తాయంటున్నారు. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఇక్కడున్న పరిస్థితులలో దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిని గమనించకుండా ప్రభుత్వం నేను స్వర్ణాంధ్ర చేస్తా, విజన్ 2020 నా లక్ష్యం అంటే విజన్ కాదు మీ లక్ష్యం మిమ్మలను అప్పు ఇచ్చి అనేక రకాలు ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రపంచబ్యాంకు మేనేజర్‌ది డైరెక్షన్ తప్ప మీది కానే కాదని తెలియచేస్తున్నాను.

మ.2 .50

అందుకని ఇది ఆలోచించాలని కోరుచున్నాను . మరొక విషయం. జంటనగరాలకు మంచినీరుకు సంబంధించి ఆలోచించాలి . పోయిన సారి హైటెక్ సిటి కి చైనా నుంచి వచ్చినప్పుడు అక్కడ సమావేశమై న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు . హైదరాబాదు, సికిందరాబాదు ను మేము సైబరాబాదు ను నెలకొల్పుతామని చెప్పారు . నిజమే, వద్దు అనడం లేదు . హైదరాబాదుకు ఎంతో చరిత్ర కలదు . నైజామ్ రాజు హైదరాబాదును ఏర్పాటు చేసి ఎన్నో ఏర్పాట్లు చేశారుని . కాని, మీరు ఈరోజు కనీసం ప్రజలకు మంచినీరు ప్రతి రోజూ ఇచ్చే పరిస్థితి లేదు . ఇక్కడ అనేక ఇబ్బంధులతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి వుంది . జంటనగరాలకు సంబంధించి ఈ విషయాలను ఆలోచించాలి . చివరకు, ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటె, శాంతి భద్రలత విషయంలో హోం మంత్రిగారు శాంతి – భద్రతా అంటున్నారు . మైత్రీ సంఘాలు అంటున్నారు . పోలీసులతో అనేక రకాల కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నారు . ఇది మంచిదే . పొడిచే ఎద్దును బస్తీల్లో తిప్పుతారు ఎందుకంటె మనుష్యులో అలవాటు కావాలని . మంచిదే . మీరు చేసే తీరు చూస్తే, సభ్యసమాజానికి తలవంపులు తేచ్చే విధంగా పోలీసు వ్యవస్థ వుంది . నైజామ్ పోలీసు వ్యవస్థ కంటె దుర్మార్గమైంది . వారిని ప్రోత్సహించే విధంగా మానభంగాలు, సామూహిక మానభంగాలు జరుగుతున్నాయి . హోం మంత్రిగారి దగ్గరికి నిన్న సాయంత్రం వెళ్లాను . 25 వేల రూపాయలు ఇస్తామని మా నల్లగొండ జిల్లా జె .సి .

గారు చెప్పారు . హాస్పిటల్‌కు వెళితే చెప్పారు . 25 వేలు కాదు కదా 25 పైసలు కూడా ఇప్పటివరకు ముట్టలేదు వారికి . ఆమెకు అయిదు పైసలు కూడా రాలేదు . ఎంత మానిటర్ చేస్తున్నారు? దళితులు, గిరిజనుల యెడల వున్న చిత్తశుద్ధిని మీరు ఆలోచించాలని మిమ్మల్ని కోరుతున్నాను . శాంతి భద్రతల పేరుతో కొంతమందిని, సిటి నుండి బహిష్కరిస్తారు . కాని, మన సిటి పోలీసు కమీషనరుగారు హోం మంత్రిగారికి తెలియంది కాదు . రౌడీలను బహిష్కరించాలి . అవసరం వచ్చినప్పుడు – ఎన్నికల ముందు ఊరుకుంటారు . మంచిగా వున్నప్పుడు పనిచేస్తారు . ఇది ఏమి శాంతి భద్రతలు? ఇప్పటికైనా ఆలోచించాలి .

శ్రీ కె . విజయరామారావు : రౌడీలను పార్టీ బహిష్కరించాలి . దానికి కూడా పద్ధతి వుంది . ఎవరు అయితే మంచివారు అని చెప్పుకుంటున్నారో అతనికి సంజాయిషీ అడగడానికి నోటీసు ఇస్తారు . అతను కోర్టుకు పోతాడు . బహిష్కరణ నోటీసులు మాత్రం కమీషనరుగారు ఇచ్చారు . బహిష్కరించలేదు . నోటీసుకు జవాబు ఇచ్చినప్పుడు దాన్ని బట్టి, బహిష్కరించే అవకాశం ఆయనకు వుందని చెపుతున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : గతంలో పోలీసు పాలనా దక్షత గలవారు మీరు కాదు అనడం లేదు . ఒక విషయం ఏమిటంటె, అన్ని అయ్యాయి – ఫైనల్ నోటీసు కూడా ఇచ్చారు . నేను చెప్పేది ఒక్కటే – రౌడీలను కూడా ఎలిమినేట్ చేయండి? చట్టాల పరిధిలో శిక్షించండి? కాని రౌడీషీటర్ అని కాల్చి చంపవద్దు . చట్టాన్ని మన చేతిలో తీసుకోకూడదు . అవతల కొంత మంది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు . ఈరోజు వున్న పరిస్థితి ఒకసారి గమనిస్తే, హైదరాబాదులో పురుషోత్తంను హత్య చేశారు . నిముషాలమీద జిల్లా పోలీసు యంత్రాంగం వచ్చింది . శవపంచనామా లేదు . నొ ప్రొసీజర్ – డెడ్‌బాడీని తీసివేశారు . శాంతిభద్రతలు కాపాడాలి కనుక మంచి పనిచేశారు . కాని ప్రొసీజర్ మాత్రం ఫాలో కాలేదు . అదేరకంగా, నల్లగొండ లో, ధారుణంగా, అతి కౄరంగా ఒక హత్య జరిగింది . ఏమిటి అయ్యా అంటె, వ్యక్తిగత కక్షలు అంటున్నారు . కాదు అనడం లేదు . వారి గ్రూప్ తగాదాలు అనుకుందాము . ఆజం అలి రోజూ ఒక్కరే పోతారు . పాఠశాలకు కొంత దూరం వెళ్లి సింగిల్‌గా వస్తాడు . రాత్రిపూట వస్తాడు, అప్పుడు వ్యక్తిగత కక్ష్యలు లేవా? ఎస్‌పి . గారు హైడ్‌క్వార్టర్‌లో వున్నప్పుడే జరగాలా? ఆయన ఎందుకు అక్కడ వున్నారు . మనం ద్వేషిస్తున్నాము . మనం రాజహింస లేదని అంటున్నాము . దీని వెనకాల ఎవరు వున్నారు? దీనిని తేల్చడానికి జుడిషియల్ ఎంక్వయిరి అన్నారు . సిట్టింగు జడ్జితో వేయండి? వాస్తవాలు బయటకు వస్తాయి . ముగ్గురు జడ్జిలను వేయండి? అప్పుడు మీ ప్రభుత్వానికి ఘనకీర్తి దక్కుతుంది. శాంతి భద్రతలను పరిశీలిస్తే, ఖైదీల విషయం ఆందోళనకరంగా వుంది . ఖైదీ పారిపోతుంటె, కాల్చి చంపారు . ఎంత గొప్పగా వుంది ఇది . ఇంకా, మాఫియా చట్టాన్ని చేస్తామంటున్నారు . ఇప్పుడు వున్న వి చట్టా లు కావా? ఇప్పుడు వున్న చట్టాలను సరిచేసుకోవచ్చు . వీటిని వాడండి? ఈ చట్టాల ద్వారా శాంతిభద్రతలను , మాఫియాలను కంట్రోలు చేయండి . మీరు ఆ చట్టాన్ని తీసుకువచ్చిన తరువాత పేదవారు గుడిసెలు వేసుకున్నవారిని కూడా మీరు కేసులు పెడతారు . ప్రజల కోసం పోరాటం చేసేవారు, ప్రజాఉద్యమాలు చేసేవారి పౌరహక్కులను కాలరాచే దుస్థితి ఏర్పడుతుంది . ఈ విషయాలుకూడా ఆలోచించాల్సిన అవసరం వుంది . మిమ్మల్ని కోరేది ఒక్కటే – మహిళలమీద రోజురోజుకు హింస పెరుగుతున్నది . మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడానికి మీరు ఏమి చేస్తున్నారు? ఏరకంగా దీనిని కర్బు చేయాలి అంటున్నారు . అందుకు తగిన పోలీసు యంత్రాంగంను పెట్టండి? ఆత్మహత్యలు పెరుగుతున్నాయి . వాటిని ఏరకంగా కర్బు చేస్తారు? ఇవన్ని శాంతిభద్రతకు సంబంధించిన సమస్యలు కావా? బోగస్ చిట్‌ఫండ్సు పేరుతో తప్పించుకుని బయట దేశాలకు పోతున్నారు . వారి కుటుంబ సభ్యులు బాగా ఎంజాయి చేస్తున్నారు . డబ్బు మాత్రం ఇచ్చేది లేదు . చట్టబద్దంగా తప్పించుకుని తిరుగుతున్నారు ఈ వైట్ కాలర్ వారు . ఈ విషయం కూడా ఆలోచించండి? ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం వుంది . చివరగా, ఫైనాన్సు మినిష్టరుగారు దయచేసి ఒకసారి ఈ పేపరు కట్టింగును చూడాలి .

ఏ పేపరు వ్రాసిందో చూడాలి. ' అప్పుల బడ్జెట్ ' మీరు కోపపడతారు కాని, ఏది అయితే కంట్రిబ్యూట్ చేసిందో – ఈనాడు పత్రిక – అది ఎనలైజ్ చేసి వ్రాసింది. ఒకసారి గమనించండి? భారం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బంధులు పెరుతున్నాయి. ఈ సంస్కరణలపేరుతో కాల్చివేసే దుస్థితి రాబోతుంది. అట్లా కాకుండా .....

శ్రీ వై. రామకృష్ణుడు : ఆంధ్రప్రదేశ్ అప్పుల గురించి మాట్లాడుతున్నారు. వెస్టుబెంగాల్‌లో 2000 – 2001 సంవత్సరానికి 40 వేల కోట్లు అప్పు వుంది. కేరళలో 19 వేలు వుంది. దానిని దృష్టిలో పెట్టుకుని చూడాలి. అలాగే, ఇతర కమ్యూనిస్టు దేశాలలో కూడా అప్పులు వున్నాయి అధ్యక్షా..

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దీని గురించి ప్రత్యేకించి ఆలోచించాల్సిన అవసరం వుంది. ఆర్థిక మంత్రిగారికి అన్ని విషయాలు తెలుసు. కావాలని చెప్పుతున్నారు. ఫర్‌ది సేక్ ఆఫ్ ఆర్గుమెంటు చెప్పుతున్నారు. అప్పులు తెచ్చిన తరువాత ఇంతకు ముందు చెప్పినట్లు దానిని ఉత్పత్తి రంగంలో పెట్టండి? ఇప్పుడే చెప్పాను. 5.4 శాతం వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి ఈ సంవత్సరం. మన దగ్గర 1. 9 శాతం మాత్రమే పెరిగింది. వెస్టు బెంగాల్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భూ సేద్యం 22 పర్సెంటు అయితే ఇప్పుడు అది 64 శాతం వరకు పెరిగింది. మనం, ఇక్కడ 40 శాత కూడా చేసుకోలేని పరిస్థితి వుంది. బెంగాల్‌లో 12 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు. కౌల్దారీ రక్షణ కల్పించారు. పేదావాడికి కొనుగోలు శక్తి పెరిగింది. అందుకని 12 వేల కోట్ల రూపాయల సరుకులను పారిశ్రామికవేతలు వాడుకోవడం జరికింది.

మ. 3.00

ఆ విధంగా పెంచండి. అందుకోసం తోడ్పడండి. చైనా అప్పు చేసిన మాట నిజమే. చైనా సంస్కరణలను ప్రవేశపెట్టి, అప్పు చేసింది. ప్రపంచ బ్యాంకు అప్పులు, ఇతరత్రా అప్పులు చేసిన తరువాత, ప్రపంచంలోనే ముందుకు పోతున్న దేశం ఏదయినా ఉందంటే అది చైనా మాత్రమే అని అందరూ ఒప్పుకుంటున్నారు. మీ పాలకులు కూడా ఒప్పుకుంటున్నారు. చైనాకి బాగా ఎట్రాక్ట్ అయ్యారు. వారి పాలసీలు చెప్పడం వరకే కాకుండా వాటిని అనుసరిస్తే, మిమ్మల్ని కాదు అనేది ఉండదు. మీకు అవసరం వస్తే ఒక పాలసీ, అవసరం లేకపోతే మరొక పాలసీ. మేము అటువంటి వారం కాదు. సి.పి.ఐ నికరమైన విధానాల మీద తప్ప వ్యక్తుల కోసం, మరి కొందరికి వ్యతిరేకంగాను నిలబడేది కాదు. వ్యవస్థను రక్షించడానికి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఎవరయినా డబ్ల్యుటిఓను వ్యతిరేకించేవారు ఉన్నా, లేకపోయినా, మొదట కమ్యూనిస్ట్ పార్టీ వ్యతిరేకించింది. ఏదయినా ఇంతకు ముందు చైనా వారు కూడా చేరారు. కానీ మన లాగా ఉత్పత్తులకు కనీసం మనం ఇవ్వవలసిన సబ్సిడీని ఇవ్వకుండా చెయ్యలేదు. వాటిని చౌకగా వస్తున్నాయని ఖరీదు చేసుకుంటున్నారు. వార్త అనే దిన పత్రికలో వ్రాశారు. వ్యాసాలు బాగా వ్రాశారు. నేను చెబితే పార్టీపరంగా చెప్పినట్లు ఉంటుంది. వాటిని ప్రభుత్వం చూస్తే ఎన్‌లైటెన్ అవుతారు. ఈ బడ్జెటు ఏ రూపంగా చూసినా భారంగానే ఉంది. పుట్టబోయే వారి మీద కూడా భారం పడుతున్నది. ఇప్పటికయినా మీ విధానాలను కొంత మార్చుకోవాలి. ''ఈనాడు ''పత్రికలో కూడా ఒక వ్యాసం వచ్చింది. ముత్యంరెడ్డిగారు చెప్పారు. రోడ్డును రు. 300లకు వేస్తున్నాము అన్నారు. ఆర్ అండ్ బి వారు చేస్తున్న ప్రతి పనిని మేము 1/3వంతు ఖర్చుతో చేస్తున్నాము అని మరొక గౌరవ సభ్యుడు అన్నారు. ఎన్నో కుంభకోణాలు జరుగుతున్నాయి. ఎస్.సి రెసిడెన్షియల్ స్కూల్స్‌కు సంబంధించి రు. 80 కోట్లు దుర్వినియోగం అయింది. కాంట్రాక్టర్లు టెండర్స్ పేరుతో కోట్లాది రూపాయలు మాయం అవుతున్నాయి. రాజకీయంగా కూడా కరప్షన్ జరగడం లేదని అనడానికి వీలు లేదు. కానీ అధికారులకు బ్యాంకులలో కోట్లాది రూపాయలు ఉండడం ఎ.సి.బి వారు రెయిడ్ చేస్తే బయటకు వస్తున్న విషయం మనం ఆలోచించాలి. టోల్ గేట్స్ మీద లక్షలాది రూపాయలు మిగులుతున్నాయి. నంద్యాల, వరంగల్, నల్గొండలలో కొందరు పాలకపక్షానికి చెందిన వారి అండదండలతో లబ్ది పొందుతున్నారు. ఈ దుబారాను తగ్గిస్తే రెవెన్యూ రిసీట్స్ పెరుగుతాయి. 70 నుండి 80 శాతం వరకే

రెవెన్యూ వసూలవుతోంది. ఇదేనా మన సమర్ధత? ఎవరి కోసం వసూలు చెయ్యకుండా వదిలేశారు? వాటిని వసూలు చేసి, తద్వారా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలి. అంకెలు, స్టాటస్టిక్స్ కోసం
కాదు...

శ్రీ కె. విజయరామారావు: టోల్ గేట్స్ గురించి మాట్లాడుతున్నారు. కొంత వివరణ ఇస్తాను. ఈ ఆదాయం ఏ పార్టీ సభ్యులకూ వచ్చేది కాదు. టోల్ గేట్స్ పబ్లిక్ ఆక్షన్ వేస్తారు. సుమారుగా ప్రతి సంవత్సరం రు. 12 కోట్లు వస్తుంది. అది గవర్నమెంటు ఖజానాకు పోతుంది. జనరల్ రెవెన్యూగా వస్తుంది. యూజర్ ఛార్జెస్‌ను ఆర్ అండ్ బి , రోడ్స్ నిర్వహణకు ఇవ్వాలని అంటున్నారు. ఓపెన్ ఆక్షన్ ట్రాన్స్‌పోర్ట్ బిడ్డింగ్ ప్రాసెస్‌లో జరుగుతుంది. ఇందులో అవకతవకలు లేవు.

శ్రీ నోముల నర్సింహయ్య: నేను అనేది ఆ రూపంగా వస్తున్న ట్యాక్సెస్ కొందరికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. నేను అడిగేది ఒకటే. జాతీయ రహదారులు ఉన్నాయి, హైదరాబాదు నుంచి విజయవాడకు వెళ్లే దానికి కొందరికి ఎక్సెస్ పర్సంటేజికి ఇచ్చారు. కానీ లెస్ పర్సంటేజితో కొందరు చేస్తామంటున్నారు. దీనిలో గల సారాంశం ఏమిటి? మంత్రిగారు ఆలోచించాలి. ఎవరి పని వారు చెయ్యడం లేదు. అది సరైనది కాదు. దుబారా ఉంది. ఆర్థిక మంత్రిగారు ఎప్పుడూ సామాజిక సేవల గురించి చెబుతారు. లీగల్‌గా వారికి అన్ని విషయాలు తెలుసు. ఇప్పటి వరకు ధర్మాసుపత్రిలో మందులు ఫ్రీగా ఇచ్చేవారు. అక్కడ కూడా డబ్బులు వసూలు చేసే కార్యక్రమం పెట్టారు. రాజధానిలోని ఉస్మానియా హాస్పటల్‌లో మంత్రిగారు చూశారు. చాలా ఇబ్బందులున్నాయి. ఈ సభలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చెయ్యండి. సి..టి స్కాన్‌ల ఇతర సౌకర్యాలు డబ్బు కట్టక్కర లేకుండా కల్పించండి. ఎప్పుడు వాగ్దానం చేస్తారో, ఎప్పుడు మరచిపోతారో తెలియకుండా ఉంది. ఆరోగ్య సేవల కోసం తగిన విధంగా స్పందించాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

SRI G. BUCHAIAH CHOWDARY: An idle brain is a devil's workshop అనే సామెత ఉంది.

(అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: (బుచ్చయ్యచౌదరి గారిని ఉద్దేశించి ) నీకు ఉద్యోగం లేక నీ మైండ్ ఆ రకంగా ఉంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: డెవిల్స్ బ్రెయిన్ ఏ రకంగా వర్క్ చేస్తుందో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఈ రోజు ఉదయం ప్రజలు గమనించారు. ఉదయం గం. 8.30 నుంచీ చూసిన సంగతి తెలిసిందే. పనీపాటా లేకపోతే ప్రజల ధనం ఏ రకంగా దుర్వినియోగం చేస్తారో, సభను ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తారో చూశారు. ఆ డెవిల్స్ బ్రెయిన్ మారేది కాదు. ఇక ముందు మారదు. మారుతుందనే నమ్మకం పోయింది. వారికి బడ్జెట్ మీద, ప్రజా సమస్యల మీద సమయం ఉండదు. వారికి రాజకీయాలే ప్రధానం. పాపం, రఘువీరా రెడ్డిగారితో వారి పార్టీ వారు ఇప్పుడు ఆరుగురే ఉన్నారు. ఉదయం వారిది ఫుల్ స్ట్రెంగ్త్. ఆరోపణలకు ఫుల్ స్ట్రెంగ్త్ ఉంటారు. ఇప్పుడు బడ్జెట్ ప్రసంగాలకు ఆరుగురే మిగిలారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఈ సభలో జరిగే చర్చల మీద మాకు చాలా గౌరవం ఉంది. నమ్మకం ఉంది. కాకపోతే మా పార్టీ గం3.00లకు ఎక్స్‌పర్ట్స్‌తో సమావేశాన్ని నాలుగు రోజుల క్రితమే ఏర్పాటు చేసుకున్నాము. దానిలో మా సభ్యులు పాల్గొనడానికి వెళ్లారు. అంతే తప్ప వేరే కారణం లేదు ఇక్కడ తక్కువ మందిమి ఉండడానికి. ఐడిల్ మైండ్ డెవిల్స్ వర్క్‌షాప్ అన్నారు. అది బుచ్చయ్యచౌదరి గారికే వర్తిస్తుంది. ముఖ్యమంత్రిగారు వారిని మంత్రి సీటులో కూర్చోబెడితే ఈ ఆలోచన వదిలిపెడతారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: 1982 నుంచీ తెలుగుదేశం పార్టీ జెండా రూపకల్పన సమయం నుంచీ ఉన్నాను. పదవుల కోసం ఇక్కడ మాట్లాడడం లేదు. పదవుల కోసం కొట్లాడుకునే సంస్కారం కాంగ్రెస్‌లో ఉంది. నేను ప్రజల కోసం పని చేస్తున్నాను. I am very happy. I am working for the people.

(అంతరాయం)

బడ్జెట్ మీద అనేక పక్షాల వారు ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం అనేక అభిప్రాయాలు చెప్పారు. ఈ బడ్జెట్ మిథ్య, శూన్యం, లోటు బడ్జెటు అన్నారు. నిరాశావాదులకు చెప్పలేము. నా వరకూ నేను ఆశావాదిని. ఏదయినాట చెయ్యగలము, చేస్తాము, చెయ్యడానికి ముందుకు పోతాము.

మ 3.10

కృష్ణ భగవానుడు భగవద్గీతలో చెబుతాడు – తన భక్తులకు వారు వారు కోరిన రూపంలో వారు అన్వయించుకున్న విధంగా తాను కనిపిస్తాను అని. అదే విధంగా బడ్జెటులో కూడా మిత్రులు సిపిఎమ్ వారు, ఎమ్ఐఎమ్ వారు కాంగ్రెస్ వారు కాని వారి వారి కోణాలలో చూస్తున్నారే కాని దేశ ప్రజలతో, దేశంతో ముడిపడి ఉన్న రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర ప్రగతికి తీసుకుంటున్న విధానాల గురించి మాత్రం దీర్ఘంగా ఆలోచించకపోవడం చాలా దురదృష్టకరం. చాలా రోజుల తరువాత ఒప్పుకున్నారు. ఇప్పుడే చెప్పారు. చైనా కూడా పెద్ద ఎత్తున అప్పులు తెచ్చుకుంది అప్పులతో అభివృద్ధి సాధిస్తున్నది అని ఒప్పుకున్నారు. వారిని అభినందిస్తున్నాను. కొంచెం కళ్లు తెరిచారు. ఇంకా కొంచెం ఎక్కువ కళ్లు తెరిస్తే ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లవచ్చు అనుకుంటున్నాను. మనం అప్పులు తెచ్చిన మాట నిజమే. లోటు బడ్జెటు కూడా నిజమే. దీనిని ఎక్కడా దాచడానికి ప్రయత్నం చేయలేదు. అంకెల గారడీ చేయడానికి ప్రయత్నం చేయలేదు. ఉన్న వాస్తవ విషయాలను రాష్ట్ర ప్రజానీకానికి తెలియపరచి –రాష్ట్ర ప్రజల ఆమోదంతో, రాష్ట్ర ప్రజల సహకారంతో ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అందుకని మనం తీసుకున్న అనేక నిర్ణయాలలో భాగంగా విజన్ 2020 డాక్యుమెంట్‌ను మనం రూపుదిద్దుకున్నాము. కాంగ్రెస్ వారు విజన్ ఏమిటి, అది ఏమిటి, ఇది ఏమిటి అని మాట్లాడవచ్చు కాని – విజన్ 2020 డాక్యుమెంట్ ముందు చూపుతో ప్రణాళిగా బద్ధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో రూపు దిద్దడం జరిగింది. మేధావుల సూచనలతో, వారి యొక్క ఆలోచనా విధానంతో సరిచేసి ముందుకు తీసుకువెళ్లాలి అని ఆలోచించి ఈ మధ్య కాలంలో దానికి అనుగుణంగా వివిధ శాఖల వైట్ పేపర్స్‌ను పబ్లిష్ చేయడం జరిగింది. చాలా దురదృష్టకరం – ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ అయ్యి ఇంకు ఆరకుండానే బయటకు వచ్చిన పేపర్లు చూస్తూనే సాయంత్రానికి దాని మీద విమర్శలు చేశారు. సిపిఐ నుంచి సుధాకర్ గారు, సిపిఎమ్ నుంచి రాఘవులు గారు, కాంగ్రెస్ నాయకులు కాని . నేను అడుగుతన్నాను కనీసం వైట్ పేపర్లో ఉన్న సారాంశం చదివారా? అర్థం చేసుకున్నారా? ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానాన్ని గమనించారా అని అడుగుతున్నాను. పాపం కాంగ్రెస్ వారు ఇంకో నాలుగు అడుగులు ముందుకు వెళ్లి బ్లాక్ పేపర్, వారి ఆలోచనా విధానాలను బట్టి, వారి మనస్తత్వాలను బట్టి –––––

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, మేము ఈ విషయంలో వ్యూహ పత్రాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారికి సవివరంగా మూడు ఉత్తరాలు వ్రాశాము. దానిలో మంచి చెడులు ఏమిటి ఎటువైపు నుంచి డైరెక్షన్ ఉన్నది, ఏమి చేస్తే బాగుంటుంది అని వ్యూహ పత్రాల గురించి వ్రాశాము. సోదరుడు బుచ్చయ్య చౌదరిగారు పరిశీలించనట్లుగా భావిస్తున్నాను. వాటిని కొంచెం చూడమని బుచ్చయ చౌదరి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– చాలా సంతోషం. మీరు విలువైన సూచనలు ఇచ్చినందుకు. కాని జరిగిన యదార్థ విషయాలు రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో వైట్ పేపర్ పబ్లిష్ చేసి అందరి సూచనల కొరకు, సలహాల కొరకు చర్చకు పెట్టడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో, ప్రతి ప్రాంతంలో కూడా ఆ యా రంగాలలో ఉన్న ప్రవీణులను రప్పించి ప్రజలు, ప్రజాప్రతినిధులు దానిలో భాగస్వామ్యం వహిస్తారని ఆలోచించి వారి నిర్ణయాలు చెబితే దానిని సరిచేసి మీ ఆలోచనలు గుదిగుచ్చి మేము ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకు వెళతాము అని చెపితే దానికి భిన్నంగా ప్రతీది వాదిస్తూ ముఖ్యంగా అంతా కూడా అబద్ధం అనే విధానంలో ప్రచారం చేశారు. నల్ల ఆలోచనలతో ఉండే వారికి అంతా నల్లగానే కనిపిస్తుంది. కాంగ్రెస్ వారు నల్లటి మనస్తత్వంతో ఉన్నారు కనుక ఆ ప్రణాళిక అంతా నల్లగానే కనిపిస్తుంది.

ఒక విషయం మీ ద్వారా మనవి చేస్తున్నాను. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా సరయిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక సౌకర్యాలు లేవు అని అందరికీ తెలుసు. ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఉన్న పరిమితులలో ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలి అని ఆలోచించి ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏ విధంగా ముందుకు వెళుతున్నాయో అదే విధంగా ప్రగతి పథంలో మనం కూడా అదే పంథాలో ముందుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. వైద్య రంగానికి సంబంధించి నీటి పారుదల రంగానికి, రోడ్లు ప్రాథమిక విద్యకు సంబంధించి ఎన్నెన్నో నిధులు మనకు అవసరం అవుతాయి. మనకు ఉన్న పరిమితులలో వనరులు లేవు. ఏ విధంగా వీటిని పరిష్కరించుకోగలము? మొత్తం వీళ్లు దివాళా తీసింది అని చెబుతున్నారు. రు.35 వేల కోట్లు అప్పు తెచ్చింది అన్నారు. రు.35 వేల కోట్లు ఉన్న మాట నిజమే. పబ్లిక్‌గా ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. ఇతర రాష్ట్రాల మాట ఏమిటి అని అడుగుతున్నాను. లక్షల కోట్లు అప్పు తెచ్చిన భారత దేశ పరిస్థితి ఏమిటి? ఇవ్వాళ మీరు అంటున్నారు. అభివృద్ధి చెందుతున్న అమెరికా కాని, చైనా కాని, జపాన్ కాని, ఇటలీ కాని ఏ దేశానికి అప్పులు లేవు? ప్రతి దేశం అప్పులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సర్వీసు రంగం ద్వారా తిరిగి అప్పులు తీరుస్తున్న విధానం మర్చిపోయారా అని అడుగుతున్నాను. మీరు అడిగారు – మనమూ తెచ్చాము. కాంగ్రెస్ పార్టీ 1994 లో తిరిగి టిడిపికి అధికారం ఇచ్చేటప్పుడు రు.13 వేల కోట్ల అప్పు అప్పచెప్పారు. అది నిజం కాదా? ఇవ్వాళ రు.35 వేల కోట్లు అయ్యాయి. రు.23 వేల కోట్లు అదనంగా తెచ్చిన అప్పులు ఏమయ్యాయి అని అడుగుతున్నారు. మీరు దేనికి ఖర్చు పెట్టారు అని అడుగుతున్నారు. మీకు కళ్ల లేవా? కళ్లు కనిపించడం లేదా? వివిధ ప్రాధాన్యతా రంగాలకు రహదారులకు, ప్రాథమిక వైద్య సౌకర్యాలకు, విద్యా రంగానికి, నీటి తీరువా రంగాలకు, పవర్ సెక్టార్‌కు కాని మనం ఖర్చు పెడుతున్నాము. ఇవి అన్ని మీ ఆలోచనలోకి రావడం లేదు. ఇవ్వాళ అమెరికా అప్పు తలసరి రు.9.65 లక్షలు ఉంది. నేషనల్ డెట్ రు.5.7 ట్రిలియన్ డాలర్స్ ఉంది. అంటే రు.2,67,28,900 లు. అమెరికా అన్ని విధాల అభివృద్ధి చెంది ముందుకు వెళుతున్నప్పటికీ అప్పులో ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి కూడా 99 లో రు. 4187 లు ఎ.పి లో పర్ క్యాపిటా డెట్ ప్రతి ఒక్కరి మీద ఉంది. ఈ దేశంలో మనం 12 వ ర్యాంకులో ఉన్నాము. అప్పుల పాలయ్యాము అని విమర్శిస్తున్నారు. కేరళ రు.6100 లు 5 వ స్థానంలో ఉంది. పంజాబు రు.11297 లు, మూడవ స్థానంలో ఉంది. రాజస్థాన్ రు.5840 లు 6వ స్థానంలో ఉంది. మహారాష్ట్ర.రు.4718 లు 10 వ స్థానం, వెస్ట్ బెంగాల్ రు.5736 లు 7 వ స్థానంలో ఉంది. తలసరి యావరేజ్ డెట్ రు.4838 లు. దీనిని గురించి మిత్రులు ఎందుకు ఆలోచించడం లేదో అర్థం కావడం లేదు. ఈ రోజున మనం తీసుకున్న అప్పులు దేనికి ఖర్చు పెడుతున్నాము? ప్రాధాన్యతా రంగాలు అంటే ఏమిటి? ఇవ్వాళ మీరు చెప్పారు. రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి దివాళా తీసింది అంటున్నారు. దివాళా తీయలేదు. మనం ఉత్పాదక రంగాలకు ఖర్చు పెడుతున్నాము. అనుత్పాదక రంగాలకు దేనికి ఖర్చు పెట్టారో చెప్పండి అని సవాలు విసురుతున్నాను. విద్యా రంగానికి, రోడ్లకు, ప్రాథమిక వైద్యా రంగానికి ఖర్చు పెట్టవద్దు అం టారా? తేల్చి చెప్పండి. మనం తెచ్చింది క్లియర్‌కట్‌గా ఉంది ప్రభుత్వం ఏఏ కార్యక్రమాలకు ఎంతెంత అప్పు ఎక్కడ నుంచి తెస్తున్నదో చెప్పడం జరుగుతోంది. కాని మన మిత్రులకు వరల్డ్ బ్యాంక్ అంటే భయంకర జంతువుగా కనిపిస్తునది. సింహంలాగ కబళిస్తుంది అని ప్రజలను భయపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. చైనా తెచ్చుకుంది. జపాన్ తెచ్చుకుంది. వరల్డ్ బ్యాంక్ నుంచి మనం తెచ్చుకున్నాము. భారత ప్రభుత్వం ఇచ్చింది అప్పు కాదా? నాబార్డ్ నుంచి తెచ్చాము. అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము.

కళ్లకు కట్టినట్లు ఈ రోజున రాష్ట్రంలో ప్రగతి కనిపిస్తున్నది. గత సంవత్సరం ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న మాట యదార్థం. దీనిలో దాపరికం లేదు. కొన్ని పనులు మనం ఆశించిన స్థాయిలో పూర్తి చేసుకోలేకపోయాము. అంత మాత్రాన మొత్తం దివాళా తీసినట్లుగా ఈ రాష్ట్ర ప్రగతి కుంటుపడిపోయినట్లుగా, వెనుకబడి పోయినట్లుగా చెబుతున్న పెద్దలందరినీ ప్రశ్నిస్తున్నాను. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రగతి సాధించలేక కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారు. కేంద్ర ఆర్థిక సర్వేలో కూడా వ్యవసాయ పనులకు ఒక శాతం వచ్చిన విషయం మర్చి పోవద్దు. అయితే ఈ రాష్ట్రానికి సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వరదలతో పంటలు దెబ్బ తిన్నాయి. కొన్ని ప్రాంతాలలో వర్షాభావం వల్ల పంటలు దెబ్బ తిన్నాయి.
మ.3-20

అయినా కూడా సరైన ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం అందించింది కనుకనే మనం ప్రగతి సాధించగలిగాము. నేషనల్ లెవల్‌లో పారిశ్రామిక ప్రగతి 6.5 శాతం నుంచి 5.7 శాతానికి తగ్గిపోయిన విషయాన్ని గమనంలోకి తీసుకోవలసిందిగా ప్రతిపక్ష మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి కారణం మనకు తెలుసు. జాతీయ విధానంలో కూడా మనం సరిగ్గా ఆలోచించవలసిన అవసరం ఆసన్నమైంది. డబ్లు.టి.ఒ.లో ఆ నాడు పి.వి. నరసింహారావుగారు సంతకం పెట్టి టైమ్ బౌండ్‌లో ఇంప్లిమెంట్ చేసేలాగా ఆ రోజు చెప్పారు. కానీ ఈ రోజున ఇదే కాంగ్రెస్ నేతలు డబ్లు.టి.ఓ.లో సంతకం పెట్టడం ఏదో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన తప్పిదంగా చెప్పడం చాలా దురదృష్టకరం. రాబోయే పరిణామాలను ఆ రోజున వారు ఆలోచించలేదా అని నేను అడుగుతున్నాను.

విదేశాల నుంచి వ్యవసాయోత్పత్తుల దిగుమతుల వలన ఈ దేశంలోని రైతాంగం నష్టపోతున్నారనే విషయాన్ని ఆ రోజున వారు ఎందుకు గమనంలోకి తీసుకోలేదని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈ దేశంలో ఒకనాడు గింజలకు కూడా కరువై, కరువుకాటకాలతో వున్న సమయంలో ఎక్కడి నుంచో స్వేచ్ఛగా వ్యవసాయోత్పత్తులు వచ్చిన పరిణామంలో పంటల పరిస్థితి పెరిగింది. ఈ రాష్ట్రంలో కూడా అనేక పంటల ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. కానీ పండిన పంటను అమ్ముకోవాలంటే కష్టమైన పరిస్థితి వచ్చింది. ఒక రోజున రైతాంగం దగ్గర పంటలు తక్కువగా వున్న సమయంలో అవసరం కోసం ఇష్టారాజ్యంగా లెవీలు సేకరించిన ప్రభుత్వాలు ఆ రోజున బైట మార్కెట్‌లో రైతులకు ఎక్కువ ధరలు వచ్చే అవకాశం వున్నా కూడా ఎక్స్‌పోర్ట్ చేసుకోడానికి అవకాశం ఇవ్వని ప్రభుత్వాలు ఈ రోజున ఇబ్బడి ముబ్బడిగా పండిన పంటను రైతులు అమ్ముకోడానికి అవకాశం కల్పించవలసిన అవసరం కేంద్ర ప్రభుత్వం మీద వుందా, లేదా? ఏప్రిల్ నెల నుంచి వారు డబ్లు.టి.ఓ. ఒప్పందాన్ని అమలు చేస్తామంటున్నారు. నిర్బంధాలన్నీ తొలగిస్తాము, ఇష్టం వచ్చిన చోటుకు యథేచ్ఛగా తీసుకువెళ్లవచ్చని ఆ రోజున చెప్పకుండా ఈ రోజున చెబుతున్నారు. ఆ రోజున బైటకు వెళ్లినాయా, లేదా? ఈ రోజున మాత్రం కొనే నాథుడు లేని పరిస్థితులలో సబ్సిడీలన్నీ ఎత్తి వేస్తాము, మీ ఖర్మ మీరు అనుభవించండని రైతాంగానికి చెప్పడం సరైన విధానం కాదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. రాబోయే ప్రమాదాన్ని ఈ రోజుననే గమనంలోకి తీసుకోవాలి. ముఖ్యంగా ఈ రాష్ట్రం కానీ, ఈ దేశం కానీ రైతాంగం మీద ఆధార పడ్డ దేశం. గనుక రైతాంగం సమస్యలకు తక్షణం స్పందించి కార్యాచరణ తీసుకోకపోతే మనం నష్టపోతాము. వారు ఇంపోర్ట్ మీద విధిస్తున్న సుంకం వుండి తీరాలి. ఆ సుంకం ద్వారా వచ్చిన డబ్బును రైతాంగానికి ఖర్చు పెట్టాలి. వారు వసూలు చేసిన సుంకం అంతా కూడా వారి ఖజానాలో వేసుకుని రైతాంగం విషయానికి వచ్చే సరికి ఆ నిధులను కేటాయింపు చేయకపోవడం చాలా దురదృష్టకరమని నేను కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గత సంవత్సరం ద్రవ్య లోటు 5.5 శాతం నుంచి 5.1 శాతానికి తగ్గిందని కేంద్రం చెప్పింది. కానీ ఈ రోజున అది 5.7 శాతానికి పెరిగిందే కానీ తగ్గడం జరగలేదు. అంటే దేశం పోకడలను బట్టి రాష్ట్రం పోకడలు వుంటాయనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

ఆదాయ వనరుల మాట ఏమిటని అగుతున్నాను. ఈ రోజున 10 వేల 500 కోట్ల రూపాయలు సుంకం ద్వారా రాష్ట్రం నుంచి కేంద్రానికి డబ్బులు వెడుతున్నాయి. కానీ మనకు వచ్చేది కేవలం 4 వేల 500 కోట్ల రూపాయలు మాత్రమే. ఈ రాష్ట్రం నుంచి వెడుతున్న నిధులలో గణనీయమైన వాటా రాష్ట్రాలకు ఇవ్వకుండా కేంద్రం పెద్దన్న తరహాలో పాత్ర వహించడం సరైన విధానం కాదు. ఆ నాడు రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇదే సభలో తీర్మానాలు చేసి, రాష్ట్రాలకు ఎక్కువ

అధికారాలు వుండాలి, ఆర్థిక స్వాతంత్రం కూడా వుండాలి, వనరులు పెంచుకునే అవకాశం కల్పించాలి, అన్ని వనరులు వారే సమీకరించడం సరైన విధానం కాదని మనం తెలియజెప్పాము. కానీ ఇప్పటికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా, బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ఎన్.డి.ఎ. ప్రభుత్వం వున్నా కూడా ఈ విధానంలో మార్పు రాకపోవడం చాలా దురదృష్టకరం. వారు ఏదో పెత్తనం చేస్తామని చెప్పేది సరైనది కాదు.

ఆదాయ వనరుల మాట ఏమిటని అగుతున్నాను. ఈ రోజున 10 వేల 500 కోట్ల రూపాయలు సుంకం ద్వారా రాష్ట్రం నుంచి కేంద్రానికి డబ్బులు వెడుతున్నాయి. కానీ మనకు ఎచ్చేది కేవలం 4 వేల 500 కోట్ల రూపాయలు మాత్రమే. ఈ రాష్ట్రం నుంచి వెడుతున్న నిధులలో గణనీయమైన వాటా రాష్ట్రాలకు ఇవ్వకుండా కేంద్రం పెద్దన్న తరహాలో పాత్ర వహించడం సరైన విధానం కాదు. ఆ నాడు రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇదే సభలో తీర్మానాలు చేసి, రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు వుండాలి, ఆర్థిక స్వాతంత్రం కూడా వుండాలి, వనరులు పెంచుకునే అవకాశం కల్పించాలి, అన్ని వనరులు వారే సమీకరించడం సరైన విధానం కాదని మనం తెలియజెప్పాము. కానీ ఇప్పటికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా, బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, ఎన్.డి.ఎ. ప్రభుత్వం వున్నా కూడా ఈ విధానంలో మార్పు రాకపోవడం చాలా దురదృష్టకరం. వారు ఏదో పెత్తనం చేస్తామని చెప్పేది సరైనది కాదు.

ప్లానింగ్ కమీషన్ వారు ఇచ్చిన వివరాలు ఈ రాష్ట్రంలో దారిద్య్ర రేఖకు దిగువన వున్న వారి పర్సంటేజ్ 15.77 శాతం. అదే గత నాలుగు సంవత్సరాల క్రిందట 36 శాతంలో వున్న పేదరికం గత సంవత్సరం 24 శాతానికి తగ్గిందని మనకు వచ్చే నిధులలో కోత పెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పేద ప్రజానీకానికి అందడం వలననే పేదరికం తగ్గిందనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 36 శాతం నుంచి 15.77 శాతానికి కేవలం నాలుగు సంవత్సరాలలో చేయగలిగామంటే అది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడుగారు తీసుకున్న కార్యక్రమాల వలననే సాధ్యమైంది. పేదవారికి అందుబాటులోకి ఈ కార్యాచరణ పథకం వచ్చింది. ఇవాళ మనం సబ్సిడీ మీద బియ్యం , అదే విధంగా పక్కా గృహాలు కట్టడం ఇవన్నీ వాళ్ల పేదరికాన్ని తొలగించడం కోసం తీసుకున్న కార్యక్రమాలే. మనం హడ్కో ద్వారా లోన్స్ తెచ్చి గృహాలు నిర్మిస్తే అప్పు పెరిగిందని అంటే ఎలాగా? పేదరికాన్ని తొలగించి తిరిగి వారి దగ్గర నుంచి సర్వీసెస్ రూపేణా డబ్బులు తెచ్చి అప్పులు తీర్చే అభివృద్ధి పంథాలో ముందుకు వెళ్లాలి. 1990-91లో కేంద్ర నిధుల వాటా రాష్ట్ర రెవిన్యూ ఆదాయంలో 5.77 శాతం జి.ఎస్.డి.పి.లో కేవలం 1999-2000 సంవత్సరానికి వచ్చేసరికి ఇది 3.93 శాతానికి తగ్గిపోయిందంటే కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ ప్రైజెస్ పెంచుతున్నది. అక్కడ సుంకాలను పెంచుతున్నది. కేంద్రం దామాషాలో రాష్ట్రాలకు మాత్రం నిధులు ఇవ్వకుండా రాష్ట్రాలకు వచ్చే ఆదాయాన్ని కుదించడం వలన రాష్ట్రాల పరిస్థితి అగమ్యగోచరంగా వున్నది. అందుచేత అప్పులకు ఎగబడవలసిన పరిస్థితిలో మనం వున్నాము. మనకు సంబంధించిన రెవిన్యూలు సకాలంలో వసూలు చేసుకోవడాకి కార్యక్రమాలు తీసుకున్నాము. మన స్వంత రెవిన్యూ 1994-95లో 7.34 శాతం వుంటే 1999-2000లలో 8.47 శాతం మనం పెంచుకోగలిగాము. అంటే మన స్వంత ఆదాయాన్ని పెంచడంలో మనం సక్రమంగా వ్యవహరిస్తున్నాము. అయితే ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించుకోవడంలో మాత్రం కొన్ని ఇబ్బందులను మనం ఎదుర్కొన్న మాట యథార్థం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కూడా ప్రణాళికేతర వ్యయం 25 వేల 496 కోట్ల రూపాయలుగా వున్నది. ఇది ఆరోగ్యకరమైన విధానం కాదని మాత్రం తెలియజేస్తున్నాను. 20 వేల కోట్ల రూపాయలకు దీనిని కుదించబడి వుంటే ముందుకు వెళ్లి వుండే వాళ్లము. ప్రణాళిక ఖర్చులో కూడా 10 వేల కోట్ల రూపాయల నుంచి 15 వేల కోట్ల రూపాయలకు వెళ్లగలిగితే ఇది మంచి బడ్జెట్‌గా వుండి వుండేదని వక్కాణిస్తున్నాను. స్వంత రెవిన్యూ రాబడిలో కూ 1998-99లో 11.72 శాతం నుంచి 2001వ సంవత్సరం వచ్చేసరికి అది 13.65 శాతానికి మనం పెంచుకోవడం జరుగుతూ వున్నది. ఎన్నెన్నో సబ్సిడీలు ఇస్తూ కూడా ఇది మనం సాధించగలుగుతున్నాము. రెవిన్యూ వసూళ్లు లేవు గనుకనే మీరు అప్పులపాలవుతున్నారని మిత్రులు అంటున్నారు. ఇది వాస్తవం కాదు.

ఈ రోజున డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ విషయంలో మనం అగ్రస్థానంలో వున్నాము. 1999-2000లలో 15 వేల 8 వందల 76 కోట్ల రూపాయలు మనం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్‌కు ఖర్చు పెట్టడం జరిగింది. ఇదే యు.పి., మహారాష్ట్ర దామాషాలో మూడవ స్థానంలో వున్నాము. వైశాల్యంలోను, భౌగోళికంగాను, జనాభాలోను మహారాష్ట్ర పెద్ద రాష్ట్రం గనుక ముందు స్థానంలో వున్నా కూడా అభివృద్ధి ఖర్చులో మాత్రం మనం ద్వితీయ స్థానంలో వున్నాము. 20 వేల కోట్ల రూపాయలతో మహారాష్ట్ర ముందు స్థానంలో వున్నది. మహారాష్ట్ర అక్కడ వచ్చే వనరుల ద్వారా ప్రగతి సాధించగలుగుతున్నది. మరి మనం పరిమిత వనరులతో ముందుకు వెళ్లడం జరుగుతున్నది. ఎక్కడ అవసరాలు వున్నాయో అక్కడ క్రొత్త మార్గాలను సృష్టిస్తే కొత్త దారులు ప్రవేశ పెట్టడానికి దోహదపడతాయి Necessity is the mother of invention. గనుకనే ఈ రాష్ట్రం కూడా కొత్త విధానాలను కనుగొనడం కోసం కొత్త ప్రణాళికలకు రూపుదిద్ది ముందుకు సాగుతున్నది. అదే సమయంలో ఎక్కడైతే లోపాలు వున్నాయో వాటిని గమనంలోకి తీసుకుని భవిష్యత్తులో లోపాలు జరగకుండా ముందుకు వెళ్లాలనే ఆలోచనతో వెడుతున్నది. Failures are stepping stones for ఒఖిఛ్చిఒఒ మేము ఓపన్‌గా చెప్పాము. లోపాలు వున్న చోట ఆ పథకాలను తాత్కాలికంగా ఆపి వేసి దానిలోని లోటుపాట్లను సరిదిద్ది ముదుకు వెళ్లాలని, ఆదరణ, జన్మభూమి లాంటి కార్యక్రమాలలో వున్న చిన్న, చిన్న లోటుపాట్లను సరిదిద్దాలని, గతంలో జరిగిన లోటుపాట్ల నుంచి గుణపాఠం నేర్చుకుని ముందుకు సాగాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి వున్నది.

ఇక కనీస అవసరాల విషయానికి వస్తే ఇంత భారీ ప్రాజెక్టులు బహుశ ఏనాడు కూడా రాష్ట్రంలో చేపట్టబడలేదు. ప్రధాన రహదారుల కోసం రూ. 3,184. 48 కోట్లు వివిధ రంగాల నుంచీ మనం తెచ్చుకుని అభివృద్ధి చేసుకోగలుగుతున్నాము. ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో నేషనల్ హైవే ప్రాజెక్టును చేపట్టి 950 కిలోమీటర్లను అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే మన రాష్ట్రంలో స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద 3,128 కిలోమీటర్ల రహదారులను 18 వందల 20 కోట్ల రూపాయలతో మనం అభివృద్ధి చేసుకోగలుగుతున్నాము.

మ3.30

ఒక్కొ కిలోమీటర్ రోడ్డు వేయడానికి ఎందుకు యింత డబ్బు వెచ్చిస్తున్నారని మిత్రులు అడుగుతున్నారు. ఇప్పటివరకు వేసిన రోడ్లు వేసినవి వేసినట్లు పోవడం, రోడ్లు విశాలంగా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరగడం, వాహనాలు నష్టపోవడం, ముఖ్యంగా మానవ నష్టం విపరీతంగా వుండడం, మన నేషనల్ ఎకానమీ దెబ్బతినడం జరుగుతోంది. యంత్రాల అరుగుదల, టైర్స్ అరుగుదల వుండడమే కాకుండా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోతే దేశం ప్రగతిని సాధించలేదు. అందుకే ఈ రాష్ట్ర ప్రభుత్వం యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ప్రాధాన్యం యిస్తోంది. రహదార్లు, ట్యాంక్స్, పోర్ట్స్, సివిల్ యావియేషన్, మైనింగ్ అండ్ జుయాలజీ, కన్‌స్ట్రక్షన్ యిండస్ట్రీ, పవర్ సెక్టార్, వాటర్ సప్లయ్ అండ్ డ్రైనేజ్ మొదలైన వాటికి ప్రాధాన్యత యిచ్చి, వాటి కోసం నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకోగలుగుతున్నాము. కనుకనే రహదార్లను ఎ.పి. ఎకనమిక్ రిస్ట్రక్చర్ ప్రాజెక్ట్ క్రింద 1240 కిలోమీటర్ల రోడ్డును రు. 369 కోట్లతో మనం అభివృద్ధి చేస్తున్నాము. ఇసిఆర్‌పి క్రింద 833 కిలోమీటర్ల రహదార్లను రు. 197 కోట్ల ఖర్చుతో అభివృద్ధి చేస్తున్నాము. రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 1546 కిలోమీటర్ల రోడ్డును రు. 398.48 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాము. నాబార్డ్ నిధులతో 200 కిలోమీటర్ల రహదార్లను , రు. 400 కోట్లతో భవనాలను అభివృద్ధి చేయగలుగుతున్నాము. మనం అప్పుగా తెచ్చిన ప్రతి పైసా ఈ రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రగతి కోసం, యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చుచేయడం జరుగుతోందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు జరుగుతున్న పనులు చూస్తున్నాము. రాజమండ్రి, కాకినాడ మధ్య ఎడిబి రోడ్డు వేయకముందు బాగా ప్రమాదాలు జరిగేవి. రహదారి వేయడం కోసం కిలోమీటర్‌కు కోటి రూపాయలు ఖర్చు చేసి వేస్తే గత ఆరు సంవత్సరాల కాలంలో ఒక్క పెచ్చు కూడా వూడలేదు. అంటే రహదార్లను ఒకసారి తీర్చిదిద్దగలుగుతే రెగ్యులర్ మెయిన్‌టెనెన్స్ తగ్గడమే కాకుండా వేగంగా ప్రయాణం చేయడానికి యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు వీలవుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా పవర్ సెక్టార్ అత్యంత ప్రాధాన్యత కలిగిన సెక్టార్. ఈ రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు వేదికగా కొంతకాలం మారింది ఈ పవర్ సెక్టార్. దీనికి

సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం కాలక్షేపం చేయకుండా నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, కొన్ని గట్టి నిర్ణయాలు తీసుకొని అయినా సరే రాష్ట్రాన్ని ప్రగతి పంథాలో నడిపించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్పూన్ ఫీడింగ్, అంటే నోటి దాకా ముద్ద తేవడమే కాకుండా నోట్లో ముద్ద పెడతారనే విధానాలు మర్చిపోవలసిన అవసరం వుంది. హక్కులతోబాటు బాధ్యతలు కూడా వుంటాయనే విషయం వారు నేర్చుకోవాలి. ఈనాడు పవర్ సెక్టార్‌లో రు. 6224 కోట్లు తెచ్చి ట్రాన్స్‌మిషన్ లైన్స్ కొరకు, అదే విధంగా జెన్‌కో ద్వారా పవర్ సెక్టార్‌ను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ట్రాన్స్‌మిషన్ లైన్స్ కోసం ఒయస్ఇయఫ్ లోన్స్ క్రింద జపాన్ నుండి రు. 106 కోట్లు తెచ్చి గత రెండు సంవత్సరాల్లో ఖర్చు చేశాము. సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ సెకండ్ స్టేజ్ కోసం ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఎపియల్ఐ వరల్డ్ బ్యాంక్ స్కీమ్ ద్వారా చేయడం జరిగింది. పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ వీటన్నింటి మీద మనం రు. 6224 కోట్లు ఖర్చు చేసుకొని ప్రగతి పంథాలో ముందుకు సాగుతున్నాము. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ క్రింద హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టును రు. 25951 కోట్లతో చేస్తున్నాము. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కెటిపియస్‌ను అభివృద్ధి చేస్తున్నాము. చైనా నుండి ఆర్‌టిపిపి స్టేజ్ 2 కోసం రు. 750 కోట్లు తీసుకున్నాము. ఇదంతా దేని కోసం? ఈ రాష్ట్రం అంధకారంలో వుండకూడదనే ముందు చూపుతో , పవర్ జనరేషన్‌ను అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌ను కూడా అభివృద్ధి చేసి అటు నష్టాలను తగ్గించడమే కాకుండా యిటు రాష్ట్రాన్ని వెలుగుతో నింపాలని, పారిశ్రామిక ప్రగతిని సాధించాలని ఈ రాంష్ట్ర ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వచ్చిందని మనవిచేస్తున్నాను.

ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి కొందరు విమర్శలు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రిందట ఈ రాష్ట్రంలో పది లేక పన్నెండు కంపెనీలకు మించి లేవు. రు. 5 కోట్లకు మించిన స్థాయి ఎగుమతులు వుండేవి కాదు. 1999-2000 సంవత్సరంలో రు. 1054 కోట్ల ఎగుమతులను చేయడం జరిగింది. ఈ సంవత్సరం అది రు. 1800 కోట్లకు చేరుకుంది. ఐటికి సంబంధించి వారిని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. మనకంటే ఐటిలో చాలా ముందున్న కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల కంటే అతి స్వల్ప కాలంలోనే మనం ప్రగతి సాధించి ముందడుగు వేశాము. అతి స్వల్పకాలంలోనే 1200 కంపెనీలు ఈ రాష్ట్రంలో వచ్చే విధంగా రు. 1800 కోట్ల పైచిలుకు ఎక్స్‌పోర్ట్స్ ద్వారా వచ్చేటట్లు చేయడం ఇదంతా జరుగుతోంది. అంతే కాకుండా మన యువ నిపుణులు ప్రపంచంలోని ఏ ప్రాంతానికి పోయినా మంచి పేరు ప్రఖ్యాతులతో ముందుకు పోతున్నారు. ఈ రాష్ట్రంలోనే కాదు, తమిళనాడు, కర్నాటక, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, ఎక్కడికి వెళ్లినా యిక్కడున్న ఐటి నిపుణులు ఆయా దేశాలకు ఉపయోగపడుతూ అక్కడి ఆర్థికప్రగతికి దోహదపడుతున్నారు. కనుకనే వారి సేవలను ఈ రాష్ట్రంలో కూడా ఉపయోగించుకోవాలనే వుద్దేశంతో యిక్కడ కూడా ఐటిని అభివృద్ధి చేశాము. రాబోయే రెండు,మూడు సంవత్సరాల్లో వేల కోట్ల రూపాయల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు ఈ రాష్ట్రం నుండి జరగబోతున్నాయని మనవి చేస్తున్నాను.

మనం తెచ్చిన అప్పు రు. 622 కోట్లతో వైద్య విధాన పరిషత్ ద్వారా హాస్పిటల్ భవనాలను నిర్మించడం జరిగింది. రు. 302 కోట్లతో పిహెచ్‌సిలు, రు. 924 కోట్లతో ప్రాథమిక వైద్యశాలలను అభివృద్ధిపరచడమే కాకుండా కేవలం ఒకటిన్నర సంవత్సరాల కాలంలో ఆరు వేలమంది డాక్టర్స్‌ను కాని, ఎయన్‌యంస్‌ను కానీ భర్తీ చేసి ప్రాథమిక వైద్య రంగంలో అద్వితీయమైన మార్పులు తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. 1993-94 సంవత్సరంలో కేవలం రు. 491 కోట్ల బడ్జెట్ ఈ రంగానికి వుంటే ఈనాడు అది రు. 1131 కోట్లకు పెంచడం జరిగింది. ప్రాథమిక వైద్యానికి ప్రాధాన్యత యిచ్చి గ్రామీణ ప్రజానీకాన్ని వైద్య రంగంలో ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో వుండడమే కాకుండా, 1995లో 624 పిహెచ్‌సిలు నిర్మాణం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అటువైపు వారు బుచ్చయ్య చౌదరి గారికి ఆపవలసిందిగా సిగ్నల్స్ యిస్తున్నారు. వారి వెనుక గ్రూప్ డిస్కషన్ జరుగుతోంది. అందువల్ల వారు కంక్లూడ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: రఘువీరారెడ్డిగారూ, మీరు మీ పార్టీ వారు అవాకులు చెవాకులతో కాలక్షేపం చేశారు. మేము వాస్తవిక దృక్పథంతో వున్నది వున్నట్లు మాట్లాడుతున్నాము. నో హైడ్ ఔట్స్. మీలాగా చీకట్లో వుండవలసిన అవసరం మాకు లేదు.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, ఏమీ చేయని వారే ఎంతో మాట్లాడారు. అన్నీ చేస్తున్న మా ప్రభుత్వం గురించి చెప్పడం తప్పు కాదు.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: మధ్యలో యింటర్‌ఫియర్ కావాలనేది నా వుద్దేశం కాదు. మంత్రిగారు యివ్వవలసిన రిప్లయ్ వారే యిస్తే మంత్రిగారికి ఏమీ మిగలదు. వారు బడ్జెట్‌కు సంబంధించి ఏమీ మాట్లాడలేదు. మేము మాట్లాడిన దాన్ని కౌంటర్ చేస్తూ మంత్రిగారి బదులు వారు జవాబులు యిస్తున్నారు. వారు సీనియర్ సభ్యులు, వారికి చెప్పవలసిన అవసరం లేదు. సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ కమ్మనండి. ఇక సీతారాం గారికి రవీంద్రభారతి బెస్ట్ ప్లేస్. వారికి మంచి ప్రైజ్ కూడా వచ్చింది.
మ.3.40

శ్రీ టి. సీతారాం :- రఘువీరారెడ్డి గారు ఫారం చేసి యాదవుల నుంచి డిపాజిట్స్ కలెక్టు చేశారు. ఆ సంఘాల అడ్రసులు లేవు ఇపుడు. ఇప్పటికీ గ్రామాలలోకి వెడితే వాళ్లు మమ్మల్ని పట్టుకుంటున్నారు. అటువంటి పనులు మేము చేయలేదు. కన్సాలిడేటెడ్‌గా చేశాం.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, అతను స్పోర్ట్స్ మినిస్టరు. బహుశా నెక్స్ట్ టైమ్ వారికి యానిమల్ హస్బండరీ వస్తే సంతోషిస్తాను. అతనారోజు గొర్రెల సహకార సంఘాల గురించి మాట్లాడేరు. నిజమే. నేను మంత్రి గా ఉన్నపుడు 3000 సహకార సంఘాలను ఎస్టాబ్లిష్ చేశాను. చేశాక ప్రతి సహకార సంఘంలో చేరిన సభ్యుడూ దానిలో వంద రూపాయలు అక్కడున్న కోఆపరేటివ్ సొసైటీలో డిపాజిట్ చేశారు. ఆ డబ్బంతా ఆ సహకార సంఘాల వద్దనే ఉంది. వీళ్ల ఘనత ఏమిటంటే, వీళ్లు వచ్చేక ఆ మూడు వేల సంఘాలూ డీఫంక్ట్ అయిపోయాయి. ఆ విధంగా మళ్లీ ఫెడరేషను ఏర్పాటు చేయలేని స్థితిలో ఉన్నారు. వాటి కొరకు చేపట్టిన అనేక విధాలైన కార్యక్రమాలను గట్టిగా ఇంప్లిమెంటు చేయలేని ఘనకీర్తి ఈ ప్రభుత్వానికి ఉంది.

శ్రీ టి. సీతారామ్ :- దానికి ప్రణాళిక లేదు. మార్గదర్శక సూత్రాలు లేవు.

( అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, నేను వాస్తవ దృక్పథంతో మా రాష్ట్రప్రభుత్వం తెచ్చిన ప్రతిపైన గురించి చెబుతున్నాను. వారైతే విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. దానిని ప్రజలకు తెలియజెప్పడం కోసం వాస్తవాలను చెబుతున్నాను. మీరు అధికారంలో ఉన్నన్నాళ్లూ పదవుల కోసం కాట్లాడుకుని, ఉన్న డబ్బు దోచుకు తినడం తప్ప ఏం చేయలేదు. ఈ రాష్ట్రంలో ఏదైనా జరిగితే తెలుగుదేశం హయాములోనే జరిగింది. మీరు గుడిసెలు కూడా కట్టకుండా డబ్బులు కొట్టేశారు. లక్షలాది పక్కా గృహాలు తెలుగుదేశం ప్రభుత్వం ఇస్తోంది.

ఇరిగేషను విషయంలో మీరు అధికారం కోసం కలహాలు సృష్టించి, తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అంటూ విభజించే విధంగా మీ పార్టీ ఉంది. కాని ఈ రాష్ట్ర సమగ్రత కోసం అభివృద్ధి చేయాలనే పంథాలో తెలుగుదేశం ముందుకు పోతోంది. ఈరోజు సాగునీరు విషయంలో నాగార్జునసాగరు చేశాం, శ్రీశైలం చేశాం, పోచంపాడు చేశాం అని చెప్పడమే గాని ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా? పూర్తి చేసి వుంటే ఇంకా స్టెబిలైజేషను కోసం వందల కోట్ల రూపాయలు పెట్టవలసిన పరిస్థితి ఎందుకు మాకు? ఆనాడు ఎన్‌టి రామారావు గారు తెలుగుగంగ ప్రారంభిస్తే మీరేం చేశారు? అనవసరమైన వివాదాలు రేపి, కర్ణాటకకు వంత పాడింది కాంగ్రెసు పార్టీ కాదా? మిగులు జలాలు, నికర జలాలు అంటూ ఈనాడు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న రాజశేఖరరెడ్డి గారు, మైసూరారెడ్డి గారు పేచీలు పెట్టి , మేము ఒక బేస్ ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులను నీరు గార్చింది మీరు కాదూ? కేంద్రంలో ప్రధానమంత్రిది మీ పార్టీ. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మీ పార్టీ. అప్పుడు పి.వి. నరసింహారావు గారు ఏం చేశారు? ఏ ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్సు తెచ్చారా అని అడుగుతున్నాను. ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయకుండా ఈ ప్రభుత్వాన్ని విమర్శించడానికి అర్హులు కారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- సభలో లేని వారి పేర్లు తీశారు.

CHAIRMAN: It reflects their absence in the House.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- సభలో లేని రాజశేఖరరెడ్డి గారు, మైసూరారెడ్డి గారు ఏమో చేశారంటున్నారు. మేము ఆ రోజు ఉద్యమాలు చేశాము కాబట్టే తర్వాత తెలుగుగంగ వాళ్లు స్టార్ట్ చేయడం జరిగింది. గాలేరు, హంద్రీనీవా అపుడు ఎనౌన్సు చేశారు గానీ ఇంతవరకూ స్టార్టు చేయలేదు. ప్రధానమంత్రిగా పి.వి. నరసింహారావు గారున్నపుడు 5 ప్రాజెక్టులు క్లియర్ చేశారు. ఆ 5 ప్రాజెక్టుల్లో ఒక్కదానికి కూడా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. Karnataka is a very small State. వాళ్లు ఎంత ఖర్చు చేశారో అందులో 1/4 కూడా ఖర్చు చేయలేదు. ఇరిగేషను, అగ్రికల్చర్, పవర్ సర్వనాశనం చేసిన ఘనత కూడా వీరికి ఉంది. గవర్నమెంటు గురించి కన్నా తన గురించి మాట్లాడుకోమనండి .

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు కనుకనే ఆ స్థానం వారికి ఇచ్చారు ప్రజలు. కుక్కమూతి పిందెలుగా, ఆ మహానుభావులు పోయాక, ఇక్కడ తయారై రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేశారు. ఇప్పుడైనా సరైన విధానాన్ని అవలంభించకపోతే ఇంతకంటే కూడా తగ్గిపోతారు తమ్ముడూ, జాగర్త. జాగర్త సుమా.

అయ్యా, ఈ రాష్ట్రంలో 2,746 టిఎంసిల నీరుని ఉపయోగించుకోవలసిన అవసరం, అవకాశం మనకుంది. కాని 18,028 టిఎంసిలు మాత్రమే ఉపయోగించుకుంటున్నాము. ఇంకా 918 టిఎంసిల నీరును వాడుకోవలసిన అవసరం ఉంది. ఇంకా రూ.45 వేల కోట్లు కావాలి అవి ఒకరోజులో మొబిలైజు చేయకపోయినా, ప్రజల భాగస్వామ్యం ద్వారా ముందుకు తీసుకువెళ్లే అవసరం ఉంది. స్వల్పకాలంలో మీరు కేవలం రూ.395 కోట్లు ఖర్చు చేయలేకపోతే గత 3 సంవత్సరాలలో దాదాపు రూ.5 వేల కోట్లు స్పెషల్ ప్యాకేజెస్ తీసుకువచ్చి ఇరిగేషన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మీద్వారా మనవి చేస్తున్నాను. పోలీనా రూ.784 కోట్లు, రూ.836 కోట్లు ఖర్చు చేసింది. ఈ సంవత్సరం రూ.1100 కోట్ల ఖర్చుతో ముందుకు సాగుతోంది. మనం తెచ్చిన అప్పులు సద్వినియోగం చేసుకోగలుగుతున్నాము. ప్రపంచబ్యాంకు నుంచి రూ. 1990 కోట్లు, జపాన్ నుంచి జె.బి.ఐ.సి. నుంచి రూ.555 కోట్లు, నాబార్డు ఆర్ఐడిఎఫ్ కింద రూ.1045 కోట్లు, ఏఐబిపి సెంట్రల్ గవర్నమెంటు కింద రూ.1095 కోట్లు, ఇరిగేషను బాండ్సు ద్వారా రూ.307 కోట్లు ఇవన్నీ మనం నీటి పారుదల రంగానికి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు కేటాయించి, చేసుకోగలుగుతున్నాం. ఈరోజు ముఖ్యంగా రైతాంగ సమస్యల విషయంలో నాబార్డు ద్వారా, ఆప్కాబ్ ద్వారా భారీ ఎత్తున రైతాంగానికి అప్పులు ఇవ్వడమే కాకుండా మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా

రైతులను ఆదుకోవడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా చంద్రబాబునాయుడు గారి కృషి ఒక సారి చెప్పుకోవాలి. గతంలో కంటే ఎక్కువ దిగుబడి వచ్చేక కూడా పంటలు పూర్తిగా అమ్ముకోడానికి అవకాశం లేక రైతాంగం ఇబ్బంది పడుతూ వుంటే, కేంద్రప్రభుత్వం ఇన్‌వాల్వుమెంటు తగ్గినపుడు అవసరాన్ని బట్టి వారిని ప్రశ్నించి, నిలదీసి కొనుగోలు చేయించిన ఘనత మన చంద్రబాబునాయుడు గారిది. ఎక్కడైతే పంటలు అమ్ముడుపోకుండా వున్నాయో అక్కడ వాటిని కొనుక్కోడానికి రూ.100 కోట్లు కేటాయించి, అక్కడ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించిన ఘనత మన ఆంధ్రప్రదేశ్‌దే నని మనవి చేస్తున్నాను. నేను ఇప్పటివరకూ రెండు మూడు విషయాలే చెప్పడం జరిగింది. అంకెల వివరాలు చెప్పవద్దని రఘువీరారెడ్డి గారు చెప్పారు. వారి పంథాలోనే ఆలోచించాలి. ఈ రాష్ట్రం గురించి మీకు సరైన దృక్పథం, ఆలోచన ఉందా అని అడుగుతున్నాను. మీకు ఏదైతే విజన్ 2020 డాక్యుమెంటు వచ్చిందో దానిని ఒక్కసారి పరిశీలించి ఆలోచించి మీ ఆలోచనలు కూడా జోడిస్తున్నారా? ఏ దేశంలోనైనా ఎక్కడైనా ప్రజలు ఎలక్షన్సులో ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారు. ఈ రోజు తెలుగుదేశం ఉంది. రేపు కాంగ్రెసు రావచ్చు, బీజేపీ రావచ్చు, లేదా మళ్లీ తెలుగుదేశమే రావచ్చు. కాని ప్రతి దానినీ రాజకీయం చేయకూడదు. మీరు నెగెటివ్ ఆలోచనలతో ఏమీ సాధించలేరు. పాజిటివ్ థింకింగ్ ఉండాలి. ఎన్నికలలో చేసుకుంటాం. తర్వాత పాజిటివ్ థింకింగ్ ద్వారా ముందుకు పోవలసిన అవసరం ఉంది. అనవసర అపోహలతో, అవాకులు, చెవాకులు మంచివి కావు. ఉదయం రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి గారిపై ఏవేవో ఆరోపణలు చేశారు.

మ . 3 . 50

ఈ సభలో సభ్యులు ఆరోపణ చేశారు కనుకనే ఈ సభలో మాట్లాడుతున్నాను . బయట మాట్లాడడం లేదు . మీరు తప్పుడు ఆరోపణలతో పనిచేసే ముఖ్యమంత్రిని అభాసుపాలు చేయాలనుకుంటూ మాట్లాడారు . ఇప్పటికే బై ఎలక్షన్‌లో మీ కాలం ఐపోయింది . మీకు పట్టు ఉన్నచోటనే మిమ్ములను తీసివేసే పరిస్థితి వుందంటే ఆలోచన చేయండి . ఆంధ్రభూమి దినపత్రికలో ఈ రోజు వచ్చిన వార్త చూడండి, రాజశేఖర రెడ్డిగారిని తొలగించి మరెవరినో పెడతారనే భయంతో ఈరోజు డ్రామా ఆడారు తప్ప మీకు రాష్ట్రప్రగతి మీద చిత్తశుద్ధి లేదు . అప్పులు తెచ్చామంటే దానిని సద్వినియోగం చేశాము . తిరిగి సర్వీసు చార్జీలు తగ్గించడం కోసం, అప్పులు తగ్గించడం కోసం, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : అధ్యక్షా, నేను బుచ్చయ్యచౌదరి గారిని గౌరవిస్తాను . వయసులో పెద్దాయన . రాజశేఖర రెడ్డిగారు గానీ , మేము గానీ ముఖ్యమంత్రిగారి మీద చేసిన విమర్శలు చాలా తక్కువ . బుచ్చయ్యచౌదరి గారు దయచేసి 4 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారి మీద హౌస్‌లోనూ, బయట ఏవయితే విమర్శలు చేశారో వాటిని కరక్టు చేసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ జి . బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, అధికార మార్పిడి సందర్భంగా డిఫర్ అయిన మాట యదార్థమని ఇంతకుముందే ఈ సభలో చెప్పాను . కానీ వ్యక్తిగత ఆరోపణలు చేయలేదు . రికార్డులు తెప్పించుకుని చూడండి . అధికారమార్పిడిలో డిఫర్ అయ్యాము . అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడుగారు కష్టపడే విధానం, రాష్ట్రప్రగతికోసం ఆయన చేస్తునన విధానాలు చూచి ఆయనకు మద్దతు ఇవ్వడం జరిగింది . ఈరోజు ఇచ్చాను, రేపు ఇస్తాను, ఎప్పటికీ ఇవ్వడం జరుగుతుంది . రామారావుగారి కోసం ఎట్లా నిలబడ్డానో అదేవిధంగా చంద్రబాబు నాయుడిగారి కోసం కూడా నిలబడడం జరుగుతుంది . అంతేకాని పదవీ ప్రలోభాలకు లొంగి కాదు . ఆయన చేస్తున్న కృ

షి చూస్తున్నాము . ఏ ముఖ్యమంత్రి రాత్రింబగళ్లు సమస్యల మీద స్పందించి 24 గంటలు కష్టపడుతున్నారో చెప్పండి . అటువంటి ముఖ్యమంత్రికి తప్పకుండా సంపూర్ణమయిన మద్దతు అహర్నిశలూ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

SMT.DELLA GODFREY: Sir, while we are discussing on the Budget, I would like to draw your attention to the minorities census which was taken in the year 1991. According to 1991 Census, the population of Muslims Comprises of 80%, Christian population comprises of 18%, while Sikh, Buddhist and Zorastrian population comprises of 2%. While Muslims comprise a population of 59,23,000, Christians about 12 lakhs, Sikhs about 21 lakhs, Buddhists and Zorastrians comprised 23 lakhs population. The reason as to why I would like to bring the same to your notice is this. My main request today is to ensure and request the Government that in proportion to the population of the minorities, distribution of Budget allocation should be made.

Sir, when we talk of scholarships, the scholarships are not being disbursed as per the Budget allocated for the Backward Castes, Scheduled Castes and minorities. The Budget allocation for the year 2001-2002 is Rs.34.4 crores. Sir, I am not making a request to increase the Budget even though I would like to request to enhance the Budget to Rs.1.5 crores. Last year itself, the amount allocatedfor the minorities has not been given in total . When it comes to Minorities Finance Corporation, they have not been able to give equal distribution among the various minorities. I would like to once again reiterate and stress on a point that Chirstians also being the minorities, Zorastrians also being a minority, Sikhs also being a minority, distribution of allocation of Budget in various fields has to be given according to their numbers and in proportion. While we are talking of allocation of Budget for construction of Masjids, I would also like to mention here that under the Heritage buildings, wherein many of the churches which are more than 100 and 125 years of old, need repairs. They are taken care of by HUDA. But there is no allocation for restoration and maintenance of these buildings. It becomes very difficult for the churches to be able to raise such funds even for minor repairs. I would like to just give an example of the Church to which I go, i.e. St.Joseph's Cathedral. Just to have the roof repaired, we need Rs.1.5 crores to Rs.2 crores. They have been declared heritage buildings because they are more than 100 to 150 years old and for the restoration of these buildings, it will also be the heritage of Andhra Pradesh. Many tourists also visit these places. I think that a serious view has to be taken for their restoration just like in the case of Masjids. Also, when it comes to Gurdwaras, Zorashtrian temples, Buddhism temples, allocations have to be made separately.

Coming to Minorities Finance Corporation, many a time it is brought to my notice that when allocations are being made, or when Schemes are being advertised, they are being advertised only in Urdu newspapers such as Siasat and Milap. I would here like to mention that within this Budget, within the allocation made, an awareness must be brought in the public about the Schemes. As they would be read by other minorities communites also, they should be printed in English and Telugu newspapers as well. There are times when in the Minority Corporation offices, because the posters are in Urdu language, the christians were not able to get a fairer share or information about the Schemes that the Government is announcing and implementing. I also request that the Government creates a separate cell which will take care of the needs of the Christian minorities and that the same cell can also take care of the Zorashtrians, Buddhists and other minorities who are being neglected. In this connection, I would also request that of the allocations made, in case, they are not utilised by a particular community, the same should not be transferred to another community because that is the only way by which we will come to know that which particular community has availed the privileges that have been given so that there will not be a feeling that only one particular minority is taking the benefits being offered by the Government.

Sir, I would also like to talk about the tribal schools, the schools which are being looked after by missionaries in the tribal areas. For example,if we take a school in Yellareddy which comes under Panchayat, I request that uniformity should be there when it comes to tax being paid. Whatever is the tax amount being paid under Municipality, foreign institutions, or charitable institutions, they are tax exempt.

ు. 4.00

But in others, where we have missionary schools and there is a municipality, taxes are exempted. But in the schools that come under the Panchayat Raj or Gram Panchayat, heavy tax is being levied on the institutions. I would like to stress here a fact that most of these children are less privileged wherein the children cannot afford to pay for their education and also as the Government is laying focus that by the year 2005, the whole of Andhra Pradesh will be totally literate and that illiteracy would be eradicated, I would request the Government to review the same and see that uniformity is maintained irrespective of the fact that the institutions are grant-in-aid institutions, or the institutions are the tribal schools. I request that there should be uniformity when it comes to paying taxes for their institutions and the school buildings.

Sir, there is also a dearth of graveyards when it comes to Christian communtiy. In most of the places, people are facing difficulties because the graveyards are absolutely getting full. They were small areas allocated many years ago. In some places, they were allotted 50 years ago and in certain places 100 years ago like the one graveyard we have in Hyderabad at Narayanaguda. There is absolutely no place for any more further burials. I therefore request that wherever there is a concentration of Christian community, kindly allocate land for graveyards and also have these graveyards protected by compound walls. While shadikhanas are being given to the other community, the same facility should be extended to Christians by constructing some community centres so that the poor people can perform their functions in those centres. I request that this may be considered and see that the community centres be set up in the areas where the concentration of Christian population is more. Sir, compound walls should also be built around the graveyards so that the land is protected and a place for prayer should be constructed on the graveyard.

Sir, coming to the issue of minority certificates, many of the institutions are facing lot of difficulties. For institutions which are well established for more than 25 years, I think that the Government should not have any doubt with regard to the said institutions especially for those instituions which come under Registered Societies and also those institutions which come under well established missionary associations. For want of certificates, there are many institutions running from pillar to post many a time to provide some documents or the other to establish that they are long standing institutions. I would like to request the Government to facilitate this so that the certificates can be given to the well established institutions so that the problems as such get reduced.

With regard to the Dalit Christians, I have talked about this issue earlier also. We have made representations to the Government and we are still getting many more representations from these communities. Sir, the Dalit tribals who are living in small hamlets, many a time, they are being deprived of the basic facilities being offered by the Government because they are Christians. We have been strongly fighting for their cause and we feel that anyone who is economically backward should have as much privileges as the State Government is offering to others. I request the Government to review the matter because when people are applying for any scholarships, or for any Schemes or loans, the form still requires to state as to which religion they belong to. I think that religion should not be the reason for giving any kind of facility to a poor person. They should take economical backwardness as the criteria. The Government should consider them like anybody else who needs help for their betterment and as such, the relgion should not be the criteria for granting of any loans. The triabl harijans and economically backward people should be given all the economic benefits that are being offered to every other person in the same category.

Sir, when we talk about education, the Government is saying that by the year 2005, total literacy will be achieved in the State. I think that this is an excellent beginning where the Government is giving an opportunity to a lot of underprivileged children to be able to go to schools and to be able to advance themselves. The literary status of the minorities should be regularly monitored. Data should be submitted as to the advancement they are making in the field of education. When it comes to minorities institutions or the minorities, the privileges that they are getting and also as to the levels they have achieved, all these matters are vey important. Data should be collected in evey area in general

and particularly, in the areas where the Government is extending benefits to the minorities communities. I think that the Government must be able to collect the data and feed back to see that what privileges are being utilised by the minorities communities.

With regad to grant-in-aid institutions, which is again a matter pertaining to education, I would like to say that many of our institutions which come under the grant-in-aid Scheme, as a matter of fact, the other day some institutions met me and said that they were getting the salaries only three months later. For example, if it is going to be the salaries for the month of October, the salaries will only reach the school after three or four months later. I would like to know the reaons for the delay because the grant is available. I do not see the reasons for the delay in the Government Departments. When the concerned department was questioned, they said that the Finance Department is not releasing the funds. When the Finance Department is questioned in turn, they said that they had released the funds to the Government Departments. I would like to reiterate and stress the fact that the teachers working in the grant-in-aid institutions must get their salaries like any other Government employee on the first of every month. They should be given the same facilities. They should be treated on par with Government employees. Their salaries should be given on the due date. I would particularly like this to be noted and the concerned Department to take heed to my request in this matter because there are so many institutions which are facing this difficulty. When it comes to the salary date, they are putting in their funds till such time the funds are released from the Government.

Sir with regard to housing, 10% has been allotted towards minority housing. I regret to inform you that no Christian has got any housing allocation. There is no single christian who has availed or got the facility of 10% housing facility offered to the minorities. Here also, I would request that in proportion, I am repeating the word "in proportion" again and again, because when it comes to housing that percentage must be given to the Christian community.
సా.4.20

అధ్యక్షా, వెనకటికి ముఖ్యమంత్రి లాంటి ఒక పెద్దమనిషి రూ.12 కి ఒక బర్రెని కొన్నాడు. కొని, రెండు మూడు మాసములు దొడ్లో కట్టేసి, ఇంటికి అలవాటు పడిందన్న ఉద్ధేశ్యముతో ఎక్కడికీ పోదులే అని దానిని కట్టకుండా వదిలేశాడు. అది ఎక్కడికో పోయి తిరిగిరాలేదు. అతను నాలుగైదు ఊర్లు వెతికినప్పటికీ కనిపించలేదు. ఇంటికి తిరిగి వచ్చి అతను తన భార్యని గుడికి వెళ్లి దేవుణ్ణి ప్రార్థిస్తే దొరుకుతే దొరుకుతుందేమో చూద్దామని చెప్పగా ఇద్దరూ బయలుదేరి గుడికి వెళ్లారు. గుళ్లో పెద్ద మనిషి దేవుని ప్రార్థిస్తూ, స్వామీ నా బర్రెని రూ. 12లు పెట్టి కొన్నాను, ఆ బర్రె ఇప్పుడు కనిపించడం లేదు, అది దొరికితే నేను నీకు రూ. 13 ఖర్చు చేసి పూజ చేయిస్తానని అన్నాడు. భార్య రూ. 12 ఖరీదు చేసే బర్రె దొరికితే రూ.13 లు ఖర్చు చేసి పూజ చేయిస్తానంటారేమిటని భర్తని అడగ్గా, భర్త స్పందిస్తూ, ఓసి పిచ్చిదానా బర్రె దొరకాలేకానీ పూజ చేయిస్తామా ? అన్నాడు. అలాగే ఎన్నికల ముందు ఏ పథకం గుర్తు వస్తే ఆ పథకాన్ని ప్రకటించారు. ప్రజలను మభ్య పెట్టారు. ఎన్నికలైన తరువాత అధికారంలోకి వచ్చి బర్రె దొరికితే పెద్ద మనిషి దేవుడికి పూజ చేయిస్తానని చెప్పి చేయించని విధంగా మన ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మర్చే పోయి అమలు చేయడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ :- వారు ఒక కథ చెప్పారు బాగానే ఉంది. కానీ, 1995 లో బర్రెని పోగొట్టుకొంది కాంగ్రేస్ పార్టీ. 1999కి వచ్చే సరికి అన్ని ఉచితముగా ఇస్తామని చెప్పారు. వాళ్ల ఇంటి దగ్గర వాళ్లు అన్ని ఉచితముగా ఎట్లా ప్రజలకు ఇస్తారని అడిగితే, మేము ఫ్రీ గా ఇస్తామని చెప్పినంత మాత్రాన ఇచ్చేదుండా, చచ్చేదుండా ఎన్నికలలో గెలవడానికి చెప్పాము అన్నారు. 1994లో మీరు అధికారములో ఉన్నా మేము గెలిచాము. ఆనాడు ఫాల్స్ ప్రామిసెస్ మేము చేయలేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ :- అధ్యక్షా, గౌరవ న్యాయశాఖ మంత్రి గారు ఆత్మ విమర్శ చేసుకోవాలి. గుండెపై చెయ్యి వేసుకొని గత సంవత్సరం బలహీన వర్గాలకు, దళితులకు, మైనారిటీలకు, రైతులకు ఏమేమి కార్యక్రమాలు చేసారో ఒకసారి

పరిశీలించుకోండి. ఈ రోజు గ్రామాల్లో ఏ పథకమైనా అమలౌతోందా ? జన్మభూమి పథకం ద్వారా నిర్వర్తించిన పనులకు కూడా మీరు బిల్స్ చెల్లించడం లేదు. చంద్రబాబునాయుడు గారు ఎప్పుడు చూసినా ' సర్ణాంధ్రప్రదేశ్' అంటారు. కానీ స్వర్ణాంధ్రప్రదేశ్ ని, విజన్ 2020ని మనం కలలలో కూడా చూడలేము. స్వర్ణాంధ్రప్రదేశ్ అనే మకుటంలో రూ. 46 వేల కోట్లు ఋణం అనే కీర్తి పతకం ఉందని తెలియజేస్తున్నాను. 1991 జనాభా లెక్కల ప్రకారం, పుట్టిన ప్రతి వ్యక్తితో లె క్క చూస్తే, ఒక్కొక్కరికి రూ. 7 వేల చొప్పున అప్పుల భారం మీద పడుతుందని తెలియజేస్తున్నాను. అదే కాంగ్రేస్ ప్రభుత్వం 1994లో అధికారంములో ఉన్నప్పుడు రూ. 11 వేల కోట్లు మాత్రమే అప్పు ఉంది. అంటే రు. 15 వందలు మాత్రమే అప్పు పడుతోంది. మీ ప్రభుత్వం అధికారములో ఉన్న 6 సంవత్సరాలలలో ఒక్కో మనిషి పై 7 వేల రూపాయల చొప్పున అప్పు పడుతోంది. రాష్ట్రములో ఎక్కడా అభివృద్ధి లేదని మనవి చేస్తున్నాను. వ్యవసాయదారుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రైతాంగం ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని తెలియజేస్తున్నాను. ఎన్నికలైన పిమ్మట కిరోసిన్ రేటు మూడు రూపాయల నుండి రూ. 9కి పెంచారు. డీజిల్ రేటు రూ.10.30 పైసల నుండి రూ.18.50 పైసలకు పెరిగింది. కోటి మంది వైట్ కార్డ్ హోల్డర్లకు రూ. 3.50 పైసల చొప్పున ఇచ్చే బియ్యం ధరను రూ.5.50 పైసలకు పెంచారు. రైతులకు కావాల్సిన యూరియారేటు, డి.ఏ.పి. రేటు, క్రిమిసంహారక మందుల రేటు, విత్తనాల రేట్లను పెంచారు. కరెంటు ఛార్జీల విషయం చెప్పక్కరనే లేదు. విపరీతంగా పెంచారు. గ్యాస్ రేటు పెంచారు. ఈ విధంగా రేట్లను ఇబ్బడిముబ్బడిగా పెంచుకొంటూనే పోతున్నారు. రైతులు పండించిన వరికి, గత సంవత్సరం కల్లాలప్పుడు రూ.650లు గా ఉన్న ధాన్యం ఇప్పుడు రూ. 5 వందలకు గిట్టుబాటు ధర కంటే కూడా తక్కువ. మిర్చి ధర గత సంవత్సరం క్వింటాల్కి రూ.3,500 లు ఉండగా గుంటూరు మార్కెటులో నేడు రూ. 15 వందల నుండి 17 వందల కంటే ఎక్కువ పలకడం లేదు. గత సంవత్సరం కందులు రూ.15 వందలు ఉండగా ప్రస్తుత సంవత్సరంలో వెయ్యి రూపాయల కంటే ఎక్కువగా పలకడం లేదు. గత సంవత్సరం పసుపు మూడు వేల రూపాయలు కల్లాలప్పుడు రేటు పలుకగా నేడు వెయ్యి నుండి రూ. 13 వందల కంటే ఎక్కువగా లేదు. మొక్కజొన్న క్వింటాల్కి గత సంవత్సరం రూ. 5 వందలు ఉండగా నేడు రూ.280లు పెట్టి కొనే నాధుడే లేడు. రైతులు ఆత్మ హత్యలు చేసుకొనే విధంగా ప్రభుత్వం పరోక్షంగా కార్యక్రమాలు చేస్తోంది. రైతు జీవనం ఎట్లా సాగుతోందో ఒకసారి ఇక్కడ ఉన్న శాసనసభ్యులందరం ఆత్మావలోకనం చేసుకొనే సమయం ఆసన్నమయ్యింది. మన మందరం ఆలోచించి, రైతులకు న్యాయం చేయకపోతే మనని ఈ ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను. విద్యుత్ శాఖ వారు రోజుకి(24 గంటలకు గాను) 9గంటల సేపు నిరంతరాయంగా విద్యుత్ని సరఫరా చెస్తామని చెప్పినా కేవలం నాలుగు గంటలసేపైనా ఇవ్వడం లేదు. నేను మా డోర్నకల్కి ఆదివారమునాడు వెళ్లి చూశాను. మోటర్స్ కాలిపోతున్నాయి, ట్రాన్స్ఫారాలు కాలిపోతున్నాయి. పొలాలు ఎండిపోతున్నాయి ఈ విధంగానైతే, వ్యవసాయం ఎట్లా సాగుతుందో చూడాలి.

(అంతరాయం )

నేను చెప్పేది వాస్తవం. లేకపోతే మీరు సబ్ స్టేషన్స్కి వెళ్లి లాగ్ బుక్స్ని చూడండి తెలుస్తుంది. ఈ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత కనెక్షన్స్, పోల్స్, వైర్స్ ఇస్తామని చెప్పి రూ. 3,300లచొప్పున 3 హెచ్.పి. కి రాష్ట్రంలోని రెండు లక్షల మంది నుండి రూ.65 కోట్లు సొమ్ము సుమారు నాలుగైదు నెలల క్రితం కట్టించుకొన్నారు. బిల్స్ మాత్రం కట్టించుకొంటున్నారు, కానీ ఇంత వరకు పోల్స్కానీ, వైర్ కానీ, ఇవ్వలేదు. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారిని ఈ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్పెషల్ డ్రైవు ద్వారా రాష్ట్రములో ఉన్న 2లక్షల62వేల మంది రైతులు ' సి ' ఫామ్స్ కట్టుకొన్నారు. ఎందర్ని రెగ్యులరైజ్ చేశారు. 21 వేలు పంపు సెట్లను విద్యుదీకరణ చేసినట్లు భావించాలని ముఖ్యమంత్రి గారు స్పష్టముగా చెప్పారు. వారికి పోల్స్, వైర్స్, ట్రాన్స్ఫారాలు ఇచ్చారో లేదో అందరికి తెలుసు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధీష్టించినప్పటి నుండి ఇప్పటి వరకు గిరిజనులకు గానీ, దళితులకు గానీ, వీకర్ సెక్షన్స్ వారి కాలనీలకు గానీ ఇంత వరకు

విద్యుదీకరణ చేసిన పాపాన పోలేదు. దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. ఇది సిగ్గు పడాల్సిన విషయమని తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం విద్యుత్ విషయంలో అభివృద్ధి నిరోధక ప్రభుత్వం అయ్యిందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విజయరామారావు :- గౌరవ సభ్యులు వివిధ రంగాల గురించి బడ్జెటు విషయం పై మాట్లాడుతున్నారు. బడ్జెటు స్టేట్‌మెంట్‌లో చాలా క్లియర్‌గా ఏవేవి చేశారు, ఏ వేవి చేయాలనుకొంటున్న విషయాలు క్లియర్‌గా చెప్పడం జరిగింది. గిరిజనుల విషయం కానీ, ఎలక్ట్రిసిటీ విషయం కానీ అన్ని చెప్పడం జరిగంది. ఏ ఏ కార్యక్రమాలు చేశామో కూడా చెప్పడం జరిగింది. అవి చూసి ఎక్కడెక్కడ జరుగలేదో స్పెసిఫిక్ గా చెపితే ప్రభుత్వం చర్యలు తీసుకోడానికి వీలు ఉంటుంది. ఆయన మాట్లాడడం మొదలు పెట్టినప్పటి నుండి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని అనడం బాగాలేదు. ప్రభుత్వం స్పెసిఫిక్‌గా చర్యలు తీసుకోడానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయాలని కోరుతున్నాను.
సా.4.30

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ ః- అధ్యక్షా, పెద్దలు విజయ రామారావు గారు చాలా పెద్ద మనిషి. వారిని నేను చాలా గౌరవిస్తాను. ఎలక్ట్రిసిటీ విషయంలో, అగ్రికల్చర్ కనెక్షన్స్, పంప్‌సట్స్ ఎనర్జైజేషన్ విషయంలో నేను చెప్పేది నూటికి నూరుపాళ్లూ వాస్తవం . అలాగే స్ట్రీట్ లైట్స్ ఎలక్ట్రిఫికేషన్ విషయంలోనూ నూటికి నూరు పాళ్లూ వాస్తవమే. కావాలంటే మీరు ఒకసారి పరిశీలన చేసుకోండని మనవి చేస్తున్నాను. కరెంటు సరఫరా విషయంలో రోజుకు 4 గంటలకన్నా ఎక్కువ యివ్వడం లేదు. దయచేసి ఈ విషయాన్ని తెలుసుకోండి. గౌరవనీయులు విజయ రామారావు గారి శాఖలో గత సంవత్సరం నుంచి ఎస్.ఆర్.పి. ప్రోగ్రాము క్రింద కూడా నిధులు మంజూరు చేయలేదు. వారి శాఖను గూర్చి వారిని చెప్పమనండి.

శ్రీ కె. విజయ రామారావు ః- బడ్జెట్ డిమాండు వచ్చినప్పడు దానికి నేను జవాబు చెపుతాను. ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు పెట్టిందీ , బడ్జెటు ఎంత శాంక్షను చేసిందీ చెబుతాను. ప్రతి దానికి కూడా ఎస్టిమేట్ ప్రకారమే చేస్తున్నాము. ఈ అసెంబ్లీలో ఎంత డబ్బు పాస్ చేశామో, ఎంత డబ్బు ఖర్చు పెట్టిందీ నేను చెప్పడానికి సిద్ధంగా వున్నాను. ఒక్క పైసా కూడా ఎస్.ఆర్. కి యివ్వలేదని అంటున్నారు. అది కరెక్టే. స్పెషల్ రిపేర్స్‌కు ప్రత్యేకంగా ఇంతవరకూ యివ్వలేదు. చేపట్టిన వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. కొత్తవి తీసుకోలేదు. వారికా విషయమే తెలుపు తున్నాను. బడ్జెట్ ఎలకేషన్ ఎంత ఉందో అంత దానికి సక్రమంగా ఖర్చు పెట్టాము. నేను గౌరవ సభ్యులకు చిన్న సలహా యిస్తాను. స్పెసిఫిక్‌గా యిది చేశారని చెప్పినట్లయితే, దానిని దిద్దుకోవడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. నిర్మాణాత్మకంగా చెప్పమనీ, స్పెసిఫిక్‌గా చెప్పమని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ః- అధ్యక్షా, రోడ్స్ భవనాల శాఖలో ఏమీ చేయలేదని అనలేదు. స్పెషల్ రిపేర్స్ ప్రోగ్రాము క్రింద 2000-01 లో ఒక్క రూపాయి కూడా పెట్టలేదని అనడం జరిగింది. వారు అందుకు ఒప్పుకున్నారు. సంతోషం, ధన్యవాదాలు.

ఇకపోతే ఇరిగేషన్ విషయంలో మొత్తం రాష్ట్రం గురించి నేను చెప్పను కానీ, ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి మాత్రం పూర్తిగా అన్యాయం చేస్తున్నది. ఎన్నికల ముందు అసెంబ్లీ మొదలు పెట్టక ముందు ముఖ్యమంత్రి గారు ఇచ్చంపల్లి ప్రాజెక్ట్‌కు 6వ తారీకున శంకుస్థాపన చేస్తానని అన్నారు. ప్రజలు ఆశ్చర్యపోయారు. శంకు స్థాపన చేయక పోయినా, కనీసం ఈ బడ్జెటులో నామ మాత్రంగా పేరు రాశారు. దానికిగాను రూ. 500 దాకా కేటాయిస్తారని అనుకున్నాము. కానీ పేరు మాత్రమే రాశారు. అదే సంతోషం .

ప్రత్యేకంగా సి.డబ్లు.సి. లో మొత్తం ఆమోదం పొందిన స్కీములో మొదటి దశ ఎస్.ఆర్.ఎస్.పి , ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశ, ఫ్లడ్ ఫ్లో కెనాల్స్ ,వీటన్నింటికి నామ మాత్రంగా పేరు రాయడం జరిగింది కానీ, ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదు. ఈరోజు ఎస్.ఆర్.ఎస్.పి. రెండవ దశ ఖమ్మం, నల్గొండ, వరంగల్ ప్రాంతాలకు సంబంధించిన విషయం . మొదటి దశలో 235 కి.మీ. నుంచి 85 కి.మీ వరకు రావలసిన విషయం . ఫ్లడ్ ఫ్లో కెనాల్ మెట్ట ప్రాంతమైనటువంటి వరంగల్, కరీంనగర్ ప్రాంతాలకు సంబంధించిన విషయం . దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఈ ప్రభుత్వం వందల, వేలాది కోట్లాది రూపాయల కేటాయిస్తున్నానని అంటున్నది . కానీ తెలంగాణా ప్రాంతానికి డబ్బు కేటాయించలేదు. మేమలా అనడం, మీరు కేటాయించారనడం ఆశ్చర్యం కాదా? మీరు డబ్బును కేటాయించండి. తద్వారా మీ యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోండని చెప్పాను. దాని గూర్చి మాట్లాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. మీరు ఇన్‌ఫ్లూయెన్స్ చేసి ఎస్.ఆర్.ఎస్.పి.కి డబ్బులు, ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు డబ్బులు కేటాయించే విధంగా చేయాలి. వెన్నారం కాల్వ పూర్తి చేయడానికి డబ్బు కేటాయించ వలసిన అవసరం ఎంతైనా వుంది. వెన్నారం కాలువ డి.పి.ఎమ్. 48 పనులు చేయాలి. ఎస్.ఆర్.ఎస్.పి. లో మొదట చేయవలసిన పనులు చాలా నత్తనడక నడుస్తున్నాయి. అందుకు కారణం, పనులు చేసిన కంట్రాక్టర్లకు పే మెంట్ చేయక పోవడమే. అందు వల్లనే పనులు సాగడం లేదు.

గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. నిజంగా మీకు తెలంగాణా ప్రాంతం మీద చిత్తశుద్ధి వుంటే, దానిని అభివృద్ధి చేయాలన్న ఆలోచన వుంటే బాగుంటుంది. అక్కడ ఎక్కువ తీవ్ర వాదుల ప్రభావం వుందని మీకు తెలుసు. వరంగల్ జిల్లా కలెక్టరు గారి మీద ఈ మధ్య దాడి చేశారు. ఆ విషయం తమకు తెలుసు. అలాంటి కార్యక్రమాలు యిక ముందు జరగకుండా చేయాలి ఒక్క పైసా కూడా మీరు ఆ ప్రాంతానికి కేటాయించలేదంటే, ఆ ప్రాంతంపై మీకు ఎంత ప్రేమ వుందో తెలుస్తున్నది. అక్కడ అభివృద్ధి జరగాలంటే ఎన్నో చెరువులను త్రవ్వాలి, తెగిపోయిన కట్టలకు మరమత్తులు చేయవలసినవి వున్నాయి. రివిట్‌మెంట్స్ కట్టవలసి వుంది. స్లూయిస్ కన్‌స్ట్రక్ట్ చేయవలసి వున్నాయి. ఇన్ని రిపేర్స్ వుంటే ఒక్కదానికి కూడా నిధులు కేటాయించలేదు. ఇన్ని లోపాలు వుంటే మేము ఏవిధంగా ఆమోదం తెలుపగలమని అడుగుతున్నాను.

సోషల్ వెల్ఫేర్ విషయానికి వచ్చినట్లయితే, చంద్రబాబు నాయుడు గారు గానీ, మంత్రులు గానీ యిదే సభలో దళితులకు, గిరిజనులకు, మైనారిటీలకు, బి.సి.లకు మేము తప్ప ఎవరూ అభివద్ధి పనులు చేయలేమని అంటున్నారు .

నేను ప్రభుత్వాన్ని అడుగు తున్నాను గిరిజన శాఖకు గత సంవత్సరం రూ. 297 కోట్లు కేటాయించారు. అందులో రూ. 120 కోట్లు యింతవరకు రిలీజ్ చేయలేదు, ఖర్చు పెట్టలేదని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీములో యిచ్చిన రూ.48 కోట్లను డైవర్ట్ చేసి , ప్రభుత్వం వేరే పనులకు , పరిపాలన కొరకు ఖర్చు చేశారు. నిజంగా మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మనకు వున్న 6 శాతం గిరిజన జనాభాకు కేటాయించిన రూ. 9000 ల కోట్లలో రూ. 540 కోట్లు మాత్రమే యిప్పుడు కేటాయించే వారు కాదు. అందులో కూడా ముష్టిగా రూ.320 కోట్లు మాత్రమే కేటాయించడం జరిపే వారు కాదు. అందువల్ల వెంటనే 6 శాతం గిరిజన జనాభాకు తగిన నిధులను కేటాయించి అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. గౌరవ ఫైనాన్స్ మినిష్టరు గారు, ఈ విషయాలను వెరిఫై చేసుకోవాలి.

గత సంవత్సరం మార్చి నుంచి ఈ రోజువరకు జాయింట్ స్క్రీనింగ్ జరుపబడిన లబ్ధిదారులకు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ యివ్వలేదు. ఈ స్కీము క్రింద రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా రిలీజ్ చేయలేదని కూడా తెలియ జేస్తున్నాను. అలాగే , ల్యాండ్ పర్చేజ్ అన్నది ముందడుగు పథకం క్రింద గత సంవత్సరం నుంచి ఒక్క రూపాయి కూడా చేయలేదు. అలాగే హౌస్ సైట్స్ విషయంలో కూడా ఒక ఎకరం ల్యాండును కూడా కొనడం జరగలేదు.

అదేవిధంగా ఎన్.ఎమ్.డి.సి క్రింద సంవత్సరానికి 100 మంది గిరిజన, దళిత విద్యార్థులకు, డ్రైవింగ్ లైసెన్సులు వంటి కొన్ని యూనిట్స్ కూడా గ్రౌండ్ చేయలేదు. అలాగే ఇంతవరకూ ఎన్.ఎస్.ఎఫ్. స్కీములో ఒక్క స్కీమును కూడా గ్రౌండ్ చేయలేదు.

ఎస్.టి, ఎస్.సి, బి.సి.లకు రెండు సంవత్సరాలుగా జీవనధార వెల్స్‌ను ఒక్క దానిని కూడా మంజూరు చేయలేదని తెలియజేస్తున్నాను. అలాగే ఎస్.సి, ఎస్.టి, బి.సి. లకు గాను కనీసం మార్జిన్ మనీని కూడా రిలీజ్ చేయలేదని తెలియజేస్తున్నాను.

మైనారిటీలకు రూ.26 కోట్లు బడ్జెటులో పెట్టినప్పటికీ, ఇంతవరకూ రూ.6 కోట్లు కూడా రిలీజ్ చేయలేదని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ఈ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బి.సి.లకు పూర్తిగా అన్యాయం చేస్తున్నదని తెలియజేస్తున్నాను . అయితే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ఎన్నికలకు ముందు ఈ రాష్ట్రంలో వున్నటువంటి బ్యాక్ లాగ్ పోస్టులన్నిటినీ భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. అన్ని చోట్లా నోటిఫై కూడా చేశారు. అయితే యింతవరకూ ఏదో నామ మాత్రంగా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేసి వదిలేశారు. మొత్తం రాష్ట్రంలోని ఈ బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా వున్నవి 13,740. అందులో ఎస్.సి. పోస్టులు 7,034, ఎస్.సి. పోస్టులు 6,706. గ్రూప్ -1 ఎస్.సి పోస్టులు 192, ఎస్.టి.లవి 241 .
సా.4-40

గ్రూపు 11లో 1274 మంది ఎస్.టి.లు, 771 మంది ఎస్.సి.లు, ఆ విధంగా 13,740 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడం లేదు. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను ఎస్.టి. కమిటీలో స్పెషల్ ఇన్‌వైటీ మెంబరుగా కమిటితో విశాఖపట్టణం జిల్లాకు పర్యటనకు వెళ్లాము. ఆ జిల్లా కలెక్టరుగారు ప్రభుత్వం నుంచి బ్యాక్‌లాగ్‌పోస్టులు భర్తీ చేయమని ఆదేశాలు లేవు, ఫైనాన్సు నుంచి అప్రూవల్ వుంటే తప్పా భర్తీ చేయడానికి వీలులేదు. ప్రభుత్వం నుంచి భర్తీ చేయమని తగు ఆదేశాలు ఇప్పిస్తే భర్తీ చేస్తాము లేకపోతే లేదు అని చెప్పారు. ప్రభుత్వం దగ్గరు నుంచి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయవద్దు అని ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయా అని అడిగాము . కమీషనర్ దగ్గర నుంచి సెక్రటరీ దగ్గర నుంచి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయమని ఆర్డర్సు వస్తేనే భర్తీ చేస్తాము అని అన్నారు. మా కమిటీ చైర్మన్ గోపాలరావు గారిని అడగండి అవునో కాదో వారే చెబుతారు. ఇది ప్రభుత్వ పరంగా నోటిఫై చేసిన పోస్టులు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగిరేణి కాలరీస్‌లో వందలాది బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి, తిరుమల తిరుపతి దేవస్థానంలో వందలాది బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో 40 ప్రభుత్వ రంగ సంస్థ లు ఉన్నాయి ప్రభుత్వ రంగ సంస్థలలో 3 లక్షల 50 వేల మంది ఉద్యోగస్థులు ఉన్నారు. ఎస్.టి.లకు 6 శాతం చొప్పున చూస్తే 21 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయవలసిన అవసరం ఉన్నది. ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రభుత్వం వారు వెంటనే భర్తీ చేయండి. ఎస్.టి., ఎస్.సి. వెల్‌ఫేర్ స్కీమ్స్ అమలు చేయకుండా ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని కాలం వెళ్లబుచ్చుకొనే పరిస్థితి ఉంది. దయచేసి ఆర్థిక మంత్రిగారు జవాబు చెప్పాలి. మున్సిపల్ కార్పొరేషన్సులో వందలాది బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి అవి ఎప్పుడు భర్తీ చేస్తారు? ఈ రాష్ట్రంలో ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలు, ఆర్ట్సు సైన్సు కాలేజిలు, జూనియర్ కాలేజీలు, ఎంబిఎ, ఎంసిఎ కాలేజిలు, మెడికల్ కాలేజీలు ఇచ్చారు అందులో ఎస్.సి., ఎస్.టి.లలో ఎవరికైనా ఇచ్చారా?

ఇంజనీరింగ్, మెడికల్, ప్రయివేటు కాలేజిలలో ఖాళీగా పోస్టులలో ఎస్.సి., ఎస్.టి.లకు ఉద్యోగాలు కూడా ఇవ్వరా? ప్రభుత్వాన్ని ఒకసారి ఆలోచించమని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసన సభ్యులను ప్రజాప్రతినిధులుగా భావిస్తున్నారా అని అడుగుతున్నాను. అసలు మాకు ప్రజలకు సంబంధం ఉందా? లేదా? అని అడుగుతున్నాను. కాంగ్రేస్ పార్టీకి చెందిన 91 మంది ఎంఎల్ఎలము ఉన్నాము, బిజెపికి చెందిన వాళ్లు ఉన్నారు, మొత్తం వందకు పైన ప్రతిపక్ష పార్టీలకు చెందిన శాసన సభ్యులము ఉన్నాము ఇవాళ ప్రభుత్వం పూర్తిగా మాకు అన్యాయం చేస్తుంది. పరోక్షంగా

భవిషత్తులో మేము ప్రజల దగ్గరకు పోలేనటువంటి పరిస్థితి క ల్పిస్తున్నది. ఎ.సి.డి.ఎఫ్. ఇవ్వడం లేదు. చంద్రబాబునాయుడుగారికి చిత్తశుద్ధి వుంటే కేంద్ర ప్రభుత్వం ఎం .పి.లకు ఇవ్వకుండా ఉంటే తప్పా మాకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధి ఇవ్వాలని మరొకసారి మనవిచేస్తున్నాను. మొత్తం శాసన సభ్యులకు ఇచ్చే డబ్బు అంతా కలిపితే 147 కోట్ల రూపాయలు అవుతుంది . ఇవాళ ముఖ్యమంత్రిగారి మీద పేపర్లో వచ్చిన దాంట్లో 10 శాతం కూడా కాదు. 2 నుంచి 3 లక్షల మంది ప్రజలకు ప్రాతినిధ్యం వహించేటటువంటి శాసన సభ్యులకు ఒక్క బోర్ కూడా రిపేర్ చేసేటటువంటి పరిస్థితి లేదు. ఒక హైస్కూలుకు పోతే బాలికలకు ఒక యూరినల్స్ కట్టడానికి 10 వేల రూపాయలు ఇచ్చేటటువంటి పరిస్థితి లేదు. ఎంఎల్ఏలకు చంద్రబాబునాయుడు ఈ పరిస్థితి కల్పించారు. అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి నిధిని ఖచ్చితంగా పునరుద్ధరించవలసినటువంటి అవసరం ఉంది చెప్పి మనవిచేస్తున్నాను. నాబార్డు నుంచి వచ్చేటటువంటి రోడ్లకు, ఇరిగేషన్ స్కీమ్స్‌కు ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చేటటువంటి డబ్బు , ప్రతిపక్షపార్టీలకు చెందిన ఎంఎల్ఏకు ఒక్క ప్రాజెక్టు కూడా అప్రూవల్ కావడం లేదు. మా జిల్లాకు ప్రపంచ బ్యాంకు నుంచి వంద కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. ఈ వంద కోట్లరూపాయలలో తెలుగు దేశం ప్రజాప్రతినిధులు ఉండే చోట వారి నియోజకవర్గానికి 16,17 కోట్ల రూపాయలు మంజూరు చేసి నా నియోజకవర్గానికి కోటి 50 లక్షల రూపాయలు ఇచ్చారు. ఇది ఏపాటి న్యాయమో ఒకసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. నాబోర్డు రోడ్లు, ప్రధాన మంత్రి సడక్ యోజనలో మేము పెట్టి ప్రతిపాదనలు రావు. నాబార్డులో మేము పెట్టిన ప్రతిపాదనలు రావు,స్పెషల్ ఆర్.ఆర్.ఎం .లు రావు, ఆర్ఆర్ఎంలు రావు, ఇ.ఎ.ఎస్‌లు రావు మేము ఎందుకు, కాబట్టి దీనిని పరిశీలించాలి. ఇటువంటి అన్యాయం చేయకూడదు అందరిని ఒకేతీరుగా చూడాలి. ఈ ప్రపంచ బ్యాంకుకు, నాబార్డుకు కట్టే డబ్బు ఏమన్నా తెలుగుదేశం ప్రజాప్రతినిధులు ఉండే చోట ప్రజలే కడతారా? కాంగ్రెస్ శాసన సభ్యులు ఉన్న చోట ప్రజలు కట్టరా? దీనికి జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను. రోడ్సు అండ్ బిల్డింగ్స్ మంత్రిగారు న్యాయంగానే పోతున్నారు. స్పెషల్ రిపేరుకు సంబంధించిన విషయం వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఆర్ అండ్ బి మంత్రిగారి దగ్గరకు నేను పోయి సెంట్రల్ రోడ్డు ఫండ్సు డీజిల్ మీద వచ్చే సెస్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బు , మహబూబాబాద్ నుంచి ఎల్లందు వరకు ఒక రోడ్డు ఇచ్చాను. వేరే జిల్లాలు వాళ్లు కూడ అడిగి ఉండవచ్చు నేను కాదనను. మంత్రిగారు ఆ మోదం తెలిపారు వారికి ధన్యవదాలు. కాని నా నియోజకవర్గం పోర్షన్ 7 కిలోమీటర్లు వుంటే అది తీసివేశారు. నేను వారి దృష్టికి తీసుకొని వచ్చాను వారు న్యాయ చేస్తారని నమ్మకం నాకు ఉన్నది. ఇటువంటివి జరుగుతా వున్నాయి. దయచేసి ఇటువంటివి సరిచేయాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఒక్క గెస్టు హౌస్ కూడా మంజూరు చయడం లేదు. డోర్నకల్ పట్టణం, నా నియోజకవర్గం హెడ్ క్వార్టర్, రైల్వే జంక్షన్, గెష్టు హౌస్‌కు కావలసిన స్థలం ఇప్పిస్తాము కాబట్టి గెష్టుహౌస్ మంజూరు చేయమని కోరుతున్నాను. మంచినీటికి చాలా కటకట అవుతుంది. బోరువెల్సు రిపేరు చేసే నాధుడే లేడు, ఉండవచ్చు పాపం లేరని నేను అనను కాని ఒక్క పైపు లేదు, రాడ్ లేదు, చైన్ మ్యాచింగ్ మెటీరియల్ లేదు. పంచాయితీరాజ్ మంత్రిగారు క్రాస్ ప్రోగ్రాము పెట్టారు. ఉదాహరణకు చెబుతున్నాను , నా నియోజకవర్గంలో మరిపేడ మండలంలో 1300 బోర్‌వెల్సు ఉంటే 223 బోర్సు రిపేరులో ఉన్నాయి,35 మేజర్ రిపేర్సులో ఉన్నాయి 220 పైపులు అడిగితే 30 పైపులు ఇచ్చారు ఏ విధంగా రిపేరు అవుతాయని మనవిచేస్తున్నాను. ఇదే పరిస్థితి రాష్ట్రం అంతా ఉన్నది. మంజూరు చేసిన టెంటరు పిలిచేటటువంటి వాటర్ స్కీమ్సు , ఎఆర్.డబ్లు ఎస్, ఆర్‌డబ్లుఎస్, ఎంఎన్‌పి నార్మల్ ప్రోగ్రామ్ కాని మంజూరు అయిన ఒక్క పథకం పని ఏజెన్సీ ఫిక్సు చేసి అగ్రిమెంటు అయినా కూడా పనులు మొదలు పెట్టవద్దు అని అధికారులు ఆదేశించారు. ఒక్క పని కూడా జరగడం లేదు. ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు ఏమైనా జరిగివుంటే తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ఉన్నటువంటి వాళ్ల దగ్గర జరుగుతున్నాయి. ప్రతిపక్షపార్టీ శాసన సభ్యులు ఉన్నచోట ఒక్క పని కూడా జరగడం లేదు. ఎండా కాలం రాగానే మంచినీటి సంగతి గుర్తు వస్తుంది, తరువాత మనం మర్చిపోతాము. అందుకోసం యుద్ధ ప్రాతపదికన టెండర్సు నిర్వహించి అగ్రిమెంటు అయిన పనులు కొనసాగించాలి. అదే విధంగా బోరువెల్సు వెంటనే రిపేరు చేయాలి. ఎస్.సి., ఎస్.టి. హ్యామ్‌లెట్సులో వెంటనే మంచినీటి వసతి కల్పించాలి అని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఐఎవై హౌసింగ్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటటువంటి డబ్బు ఇది. ఉదాహరణకు మా వరంగల్ జిల్లాలో 3500 ఇళ్లు ఐఎవై క్రింద కేటాయించారు. కాని ఎం .డి. హౌసింగ్ ఒక ఉత్తర్వు ఇచ్చారు. ఆర్‌పిహెచ్‌లో మంజూరు అయినటువంటి 2 వేల ఇళ్లు ఐఎవై క్రింద చూపించారు. ఆ విధంగా మా జిల్లాలో 3,500 శాంక్షన్ అయిన ఇళ్లు చేయలేదని చెప్పి మనవి చేస్తున్నాను. ఆ విధంగా రాష్ట్రంలో 50,60 కోట్లరూపాయలు ఐఎవై డబ్బు ఆర్‌పిహెచ్‌కు డైవర్టు చేశారు. గత సంవత్సరం బ డ్జెట్‌లో 5 లక్షల ఇళ్లు కేటాయించారు. ఇంతవరకు ఆర్‌పిహెచ్ ప్రోగ్రాము క్రింద ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. ప్రభుత్వాన్ని 5 లక్షల ఇళ్లలో ఒక్కటి కూడా కట్టలేదు కావాలంటే వెరిఫై చేయవమనండి.

సా.4.50

అంతకుముందు సంవత్సరాలలో ఉన్న స్పిల్ ఓవర్ వర్క్స్ అన్నీ పూర్తిచేస్తామని చెబుతున్నారు. ఇది వాస్తవం కాదు. ఇక పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ విషయానికొస్తే పంచాయితీరాజ్ మినిష్టర్‌గారూ, నాబార్డ్ రోడ్లు నా నియోజకవర్గంలో వద్దా? ఆర్ .ఆర్.ఎమ్. వర్క్స్ మా నియోజకవర్గాల్లో వద్దా? పంచాయితీరాజ్ మంత్రిగారూ, మరీ ఇంత అన్యాయమైతే ఎట్లాసండీ? మెడికల్ అండ్ హెల్త్ విషయానికొస్తే గౌరవ ముఖ్యమంత్రిగారికి హార్ట్ పేషెంట్స్‌కొరకు, కేన్సర్ పేషంట్స్‌కొరకు, ఇతర రోగాలతో బాధపడే పేషంట్స్‌కొరకు ఆర్థిక సహాయం మంజూరుచేయమని దరఖాస్తులు పెట్టుకుంటే అందులో ఒకటి కూడా మంజూరుకాలేదు. హార్ట్ పేషంట్స్ చావు బ్రతుకుల్లో ఉన్నారు, కేన్సర్ పేషంట్స్ చావు బ్రతుకుల్లో ఉన్నారన్నా ఇవ్వటంలేదు. 7, 8 అప్లికేషన్స్ నేను స్వయంగా ఇచ్చాను. అయినప్పటికీ ఒక్క రూపాయి కూడా మంజూరుకాలేదు. ఈ రోజు హాస్పటల్‌కు వెళితే మందులు, స్కానింగ్ మొదలైనవన్నీ బయటకు వెళ్లి తీసుకురమ్మని చెబుతున్నారు. ఇంత అన్యాయం జరుగుతోంది. డాక్టర్స్ పోస్ట్స్, నర్సుల పోస్ట్స్ ఖాళీగా ఉన్నాయి. వరంగల్ జిల్లాలో ఉన్న ఎమ్.జి.ఓ. హాస్పటల్ రాష్ట్రంలోనే రెండవ ముఖ్యమైన హాస్పటల్. అయినప్పటికీ అక్కడ ఎటువంటి ఫెసిలిటీస్ లేవు. మండల కేంద్రమైన డోర్నకల్‌లో 5 సంవత్సరాల క్రితం రూ.40 లక్షలుపెట్టి 30 బెడెడ్ హాస్పటల్ కట్టారు. అక్కడ డాక్టర్స్ లేరు. డాక్టర్లను, నర్సులను, ఇంజనీరింగ్ సిబ్బందిని మంజూరుచేయటంలేదు. ఎందుకంటే అది కాంగ్రెస్‌పార్టీవారికి చెందిన కాన్‌స్టిట్యుయెన్సీ.

( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

మేడమ్ స్పీకర్: కంప్లీట్‌చేయండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: ప్రతిపక్షపార్టీకి సంబంధించిన వారెవరైనా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టాలన్నా కేసు రిజిష్టర్ చేసుకోవటంలేదు. ఆ తరువాత అధికారపార్టీవారు వచ్చి కేసు పెడితే కేసు రిజిష్టర్ చేసుకుంటున్నారు. ఒకవేళ మేము ముందుపోయి కేసు రిజిష్టర్ చేపించినప్పటికీ వారు వచ్చి దరఖాస్తు ఇస్తే కౌంటర్ కేసు రిజిష్టర్ చేసుకుంటున్నారు. ఈ ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి బాగోలేదు. చేస్తున్న తప్పులు సరిచేసుకోవలసిన అవసరం ఉన్నది. ఎస్.టి.లకు ఎంత అన్యాయం జరుగుతుందో ఒక్క విషయం ఉదాహరణగా చెబుతాను. ఎస్.సి., ఎస్.టి. అధికారులకు ఒక్క ఫోకల్ పాయింట్ కూడా ఇవ్వటంలేదు. ఆర్.పి. మీనా అనే ఒక డి.ఐ.జి. కేడర్ ఆఫీసర్, ఆనెస్ట్ ఆఫీసర్, స్ట్రిక్ట్ ఆఫీసర్‌ను ఈ.ఐ.ఎ ఏఽఉఖి అనే ఒక క్రొత్త పోస్టు క్రియేట్ చేసి అక్కడ వేశారు. అక్కడ ఒక కుర్చీ, ఒక టేబుల్ తప్ప ఏమీలేవు. కొంతమంది కలిసి వెళితే కూర్చోవటానికి కూడా అక్కడ అవకాశం లేదు. ఎస్.సి., ఎస్.టిలకు ఎస్.ఐ., సి.ఐ., డి.ఎస్.పి., ఎస్.పి. కేడర్లలో ఫోకల్ పాయింట్స్ ఇవ్వటంలేదు. కమర్షియల్ టాక్సెస్, రెవెన్యూల్లో కూడా పరిస్థితి ఈవిధంగానే ఉన్నది. ఆర్.డి.ఓ. పోస్ట్ వారికి ఇవ్వటంలేదు. హరిజన, గిరిజనులను హెరాస్ చేస్తున్నారు.

ఇక రెవెన్యూ మంత్రిగారిగురించి చెబుతాను. వారు రూల్స్ ప్రకారం ఉంటారు, చాలా సంతోషం. కాని ఇప్పటివరకు ఒక్క పాస్‌బుక్ కూడా ఇచ్చే నాథుడే లేడు. క్రింది స్థాయిలో పూర్తి అవినీతి ఉంది. గవర్నమెంట్ ల్యాండ్స్ ఎన్నో పంపిణీ చేయాలి. గవర్నమెంట్ ల్యాండ్స్, సీలింగ్ ల్యాండ్స్, పోరంబోకు భూములు ఎన్నో బినామీ పేర్లతో ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లు దాటిపోతున్నప్పటికీ పరిస్థితి ఈవిధంగా ఉందంటే చాలా బాధ కలుగుతోంది. రెవెన్యూ మంత్రిగారు వెంటనే వీటిని పరిశీలించి తగు చర్య తీసుకోవాలి. నీరుడు పోస్ట్స్ ఎన్ని ఉన్నాయో అన్నీ భర్తీచేయాలి. వీటి విషయంలో సి.ఎల్.ఆర్. వద్ద ప్రపోజల్స్ ఉన్నాయి. వాటిని పరిశీలించి ఆ పోస్ట్స్ అన్నింటినీ మంజూరుచేయాలి.

యానిమల్ హజ్బెండ్రీ విషయానికొస్తే ఈ ప్రభుత్వ హయాంలో పశువులకు జన్మభూమి రోజునే జబ్బులు వస్తాయి. ఆరోజునే ఎక్కడనుండో డాక్టర్లు వచ్చి మందులు వేస్తారు. జన్మభూమి అయిపోగానే రోగాలు పోతాయి. మరలా జన్మభూమి వచ్చిన తరువాతే రోగాలు వస్తాయంట. దయచేసి ఈ పద్ధతి పోవాలని మనవిచేస్తున్నాను. డాక్టర్స్ ఖాళీలన్నింటినీ భర్తీచేయండి. సివిల్ సప్లైస్ విషయంగురించి చెబుతాను. జనార్ధనరెడ్డిగారు ప్రతి విషయానికి ఎట్లా లేస్తారంటే, అవసరం లేకపోయినా లేస్తారు. కేంద్రప్రభుత్వం ''అంత్యోదయ'' పథకం క్రింద 6,27,000 మంది నిరుపేదలకు 30 కేజీల బియ్యం ఇవ్వాలి. జనార్ధనరెడ్డిగారు చాలా తెలివైనవారు. తెల్లకార్డువారిని తీసివేసి ఇస్తున్నారు. ఇదేమి అన్యాయం. తెల్లకార్డువారిని తీసివేయటానికి మీరెవరు? తీసేసిన వారందరికీ వేరే తెల్లకార్డు ఇస్తారా? బియ్యం ధర పెంచారు. బియ్యం ఇచ్చే క్వాంటిటి తగ్గించారు. ఇది న్యాయం కాదు. క్రొత్తవారిని తీసుకోవాలని కోరుతున్నాను. జన్మభూమి విషయానికొస్తే మావద్ద జన్మభూమిలో పనులు చేసినవారికి బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదు. జన్మభూమిలో పనులు చేసినవారందరికీ వెంటనే పేమెంట్ చేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం జన్మభూమిలో పనులు మంజూరుకావాలంటే 50% డబ్బు ముందుగా బ్యాంక్‌లో జమచేయాలి. రూ.1600 నుండి రూ.1800 కోట్లు విలువైన పనులు చేసినప్పుడు ఈ నిబంధన ఎందుకు పెట్టలేదు? ఇప్పటివరకు వారి కార్యకర్తలు బాగా జేబులు నింపుకున్నారు. ఇక ఇప్పుడు అవసరం లేదు. ఎస్.సి., ఎస్.టి.ల వారు కూడా 50% జమచేయాలి. వారిలో ఎవరికైనా ఇంత స్తోమత ఉంటుంది? దీనిని 15%కు తగ్గించి ఎస్.సి., ఎస్.టి. లొకాలిటీస్‌లో భవనాలు, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. వాటర్ సప్లై స్కీమ్స్ కూడా అక్కడ ఏర్పాటుచేయాలి. అంతేకాకుండా ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ వేకన్సీస్‌ను వెంటనే భర్తీచేయాలి. మా జనాభా ప్రాతిపదికపై మాకు న్యాయం చేయాలా, వద్దా? మిగిలిన వారి మాదిరిగానే వీరు కూడా ఈ రాష్ట్ర ప్రజలా, కాదా? వీరు కూడా పన్నులు కడుతున్నారు కదా? వీరికి ఉన్న కనీస రిజర్వేషన్ విషయంలో కూడా న్యాయం కల్పించకపోతే ఎట్లా? దయచేసి ఈ విషయాల్లో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. on 28-02-2001.

(Then the House adjourned at 4.49 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 28th February, 2001)

........